1981-2008

28 Anniversary

NAVEEN PRASAD
VISAKHAPATNAM
Cell · 9849070838

ఎం. హెచ్. భవన్ ప్రారంభోత్సవం

ప్రత్యేక సంచిక

ప్రజాశక్తి

ప్రతి అక్షరం - ప్రజల పక్షం

విశాఖపట్నం


ప్రజాశక్తి
28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
సమసమాజ స్థాపన కోసం
ప్రజల పిలుపుమేరకు రాజకీయ రంగ
ప్రవేశం చేసిన మెగాస్టార్
చిరంజీవిగారిని ఆదరించి
పట్టంకట్టాల్సిన బాధ్యత
ప్రతిఒక్కరిపై వుంది...
తమ్మిననాయుడు
జిల్లా ఆయిల్ ట్యాంకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, గాజువాక

Independence Day Greetings to Every Indian
- S.V. RAMANA (SVR)
SVR GROUP
PROPERTIES - HIGHRISE TOWERS - FILMS
50-22-1, T.P.T. Colony, Near The Hindu,
Seethammadhara, VISAKHAPATNAM-13.
Ph : 2703366, 2711499, 27148812597235,
2597236 (Fax), Website : www.svrgroup.com
MARCHING AHEAD WITH MODERN INDIA
GSK

THE APOLLO TEAM
YOU CAN TRUST
Interventional Cardiologists
Dr.D.K.BARUAH
MD.,DM. (CMC,VELLORE)
Dr.N.K.PANIGRAHI
MD.,D.M.,FICC
Cardio Thoracic Surgeons
Dr.P.V.NARESH KUMAR
M.S.,M.Ch., (CTVS-AIIMS)
Dr.C SAI KRISHNA
M.S.,M.Ch., (CTVS-AIIMS)
Cardiac Anesthetists
Dr.V.RAMESH BABU
M.D.,
Dr.RAM MOHAN
M.B.B.S.DA.,PDCC
Nephrologist
Dr.T.RAVIRAJU
M.D.,D.M
Dr.PHANI KUMAR
M.D.,D.M
Urologist
Dr.Ch.SUBBA R M.S.,M.Ch
General Physician
Dr.SESHA MOHAN DEBTA M.D.,
Heart Center
Apollo Hospitals
VISAKHAPATNAM
touching lives
WALTAIR MAIN ROAD,VISAKHAPATNAM - 02 ,PH:2727272 FAX2560858
E-MAIL: apollo_vizag@apollohospitals.com web: www.apollovizag.net

CARE Hospital

Institute of Medical Sciences

VISAKHAPATNAM

High Quality Care at Low Cost

Facilities

- Cardiology
- C.T. Surgery
- Neurology
- Neuro Surgery
- Nephrology
- Gastroentrology
- Anaesthesia & Critical Care
- Urology
- Plastic Surgery
- Orthopaedics
- General Medicine
- General Surgery
- Gynec & OBST & All Other Specialities

Referal Hospital for All State Govt. Employees (G.O. M.S. No. 223 dt. 16/6/2001)

✆ 2714016 (EPABX)
1061 Emergency

Organisations availing our services :

(1) Andhra Bank, (2) H.P.C.L., (3) Dock Labour Board (4) A.P.E.P.D.C.L., (5) LG Polymers Pvt. Ltd., (6) MMTC Ltd., (7) Employees Provident Fund (Regional Provident Fund Office), (8) Andhra Pradesh Police Department, (9) Visakhapatnam Port Trust, (10) Postal Department (Posts & RMs), (11) Dredging Corporation of India, (12) Hindustan Shipyard Ltd., (13) Naval Science Technology Laboratory, (14) Central Excise, (15) Central Customs, (16) Geological Survey of India, (17) National institute of Oceanography (18) Department of Atomic Energy, (19) AIR (Prashar Bharathi), (20) Income Tax Department, (21) NationalShip Design & Research Centre, (22) Eastern naval Command(Defence Civilians), (23) Air Port Authority of India Ltd., (24) NTPC, (25) NALCO, (26) Food Corporation of India, (27) Chief Engineer - NAVY, (28) Visakha Steel Plant, (29) NMDC, (30) SAIL, (31) B.S.N.L., and All Insurance Companies & T.P.A's.

అద్భుతమైన క్రొత్త ప్రీపెయిడ్ ప్లానులు

తక్కువ కాల్ ఛార్జీలు

BSNL MOBILE

సూపర్ వన్ ఇండియా | **సరళ్ అనంత్**

	సూపర్ వన్ ఇండియా	సరళ్ అనంత్
ఆంధ్రప్రదేశ్	50 పైసలు (బి.ఎస్.ఎన్.ఎల్. నెట్‌వర్క్) 80 పైసలు (ఇతర నెట్‌వర్క్)	రూ. 1/- (అన్ని నెట్‌వర్కులు)
ఆంధ్రప్రదేశ్ (వెలుపల)	రూ. 1/- (అన్ని నెట్‌వర్కులు)	రూ. 1.50/- (అన్ని నెట్‌వర్కులు)

తగ్గించిన రోమింగ్ ఛార్జీలు

- ఇన్ కమింగ్ మరియు లోకల్ ఔట్ గోయింగ్ రూ.1 మాత్రమే
- ఎస్.టి.డి.ఔట్ గోయింగ్ రూ. 1.50 మాత్రమే
- ప్రీ-పెయిడ్ జనరల్ ప్లానుకు కూడా ఇది వర్తిస్తుంది.

BSNL Connecting India

For Details Contact: 1991 / 94000 24365

V care for U
Hand in Hand
AMAR
CONCEPT SCHOOL
58-18-87, Near NSTL Backside Gate, NAD Kotha Road, Visakhapatnam.
Phones : 0891 - 2548898, 2548899, Cell : 98489 36937, 94413 22999.
email : gontuamar@gmail.com www.amarconceptschool.com
ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
పార్టీలు ఎన్ని వచ్చినా ముఖ్యమంత్రి
డా॥ వై.ఎస్. రాజశేఖరరెడ్డి చేస్తున్న
అభివృద్ధి కార్యక్రమాల ముందు
నిలబడలేవని, రానున్న ఎన్నికలలో
కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించి
తిరిగి రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి
కావాలని కోరుతూ ...
తిప్పల నాగిరెడ్డి
55వ వార్డు కార్పొరేటర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు


designer
Diamonds
IGI
Vaibhav presents the latest international designs in Diamond Jewellery!
Each Diamond that goes into these ornaments is chosen by an expert Gemologist
and then certified for its colour, clarity & cut by International Gemmological Institute, Belgium!
VAIBHAV
JEWELLERS
Dwaraka Nagar, Vizag 16.
V SQUARE
Ph.: 666 7777, 663 6666


PRAJASAKTI
28
YEARS
Celebration
ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలతో..
మీ...
శ్రేయోభిలాషి

Presenting the
Wedding Affair.

కళానికేతన్ వారి వివాహ వస్త్రాలంకరణతో
ఘనమైన వేడుకకి ప్రత్యేక ఆకర్షణీయం

కళానికేతన్®
షాపింగ్ మాల్
ద్వారకానగర్, విశాఖపట్నం, ఫోన్:2598888

With Best Compliment from...

SURYA HOSPITAL
Maharanipeta, Collector Office Jn.,
Visakhapatnam.

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన
నిలుపుతూ మంచి భవిత గల
పత్రికగా వెలుగొందుతూ
28వ వసంతంలోకి అడుగిడిన
శుభసందర్భంగా ప్రజాశక్తికి
శుభాభినందనలతో...

ఇందిరసాగర్ ప్రాజెక్టు డివిజన్ సిబ్బంది
విశాఖపట్నం

With Best Compliments from
ANY EMERGENCY ANY TIME

- ISO 9001 - 2000 accredited for comprehensive Medical facilities.
- ICRA H2 + Graded Hospital
- The Multi Super Speciality, 250 bedded Corporate Hospital
- Morning and Evening Out Patient clinics with full time Specilists & Super Specilists
- 24 hours emergency and trauma care services.
- State-of-the-art Diagnostic services
- Critical Care units with International standards and technologies.
- All critical surgeries and procedures like Brain Tumors, Joint replacements, Radical cancer surgeries, Laproscopic surgeries, Bypass surgeries, Kidney Transplantations, Angiogram, Angioplasty, Device closures etc. are being performed at a high success rate.

SevenHills Hospital
Visakhapatnam -530 002
Phone: 0891 2708090, Fax: 0891 2565635
Emergency :0891 2525757
Email info@sevenhillshospital.com
www.sevenhillshospital.com

గ్రామ ప్రజలకు, అధికారులకు, ప్రజానాయకులకు, భీమిలి ఎమ్మెల్యే
కర్రి సీతారామ్, ఎం.పి.పి. గోపిబాబు సహకారంతో గ్రామాన్ని
అభివృద్ధి తోడ్పడుతున్న అందరికీ మా యొక్క శుభాకాంక్షలతో..

కర్రి సీతారామ్
ఎమ్మెల్యే, భీమిలి

దంతులూరి
గోపాలకృష్ణంరాజు
ఎం.పి.పి. పద్మనాభం మండలం

ఆర్.ఎస్.దేముడుబాబు
ఉపసర్పంచ్, పాండ్రంగి
పద్మనాభం మండలం

పల్లి మహేష్
సర్పంచ్, పాండ్రంగి
పద్మనాభం మండలం


ప్రజాశక్తి
28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజానాయకుడు
చిరంజీవి గారికి
శుభాకాంక్షలు
పిళ్ళా జగన్‌మోహన్‌పాత్రుడు
వారది ప్రతినిధి
పెందుర్తి
ముమ్మన దేముడు
M.Com.,
మాజీ సర్పంచ్,
చినముషిడివాడ, విశాఖ
వేగి దివాకర్‌రావు
(దివాబాబు)
పెమిక్ విద్యాసంస్థలు అధినేత
మెగాసేన, పెందుర్తి
సెల్ : 9396412399

With Best Compliments From...

Divis

Divi's Laboratories Ltd.

Chippada (Village), Annavaram (PO), Bheemunipatnam (M),
Visakhapatnam (Dt) - 531 163. A.P. Tel : (08922) 245166

ప్రజాశక్తి 28వ వసంతంలోకి
అడుగిడిన సందర్భంగా
ప్రజాశక్తికి శుభాభినందనలతో...



శ్రీ యు.వి.ఆర్.రాజు
(కన్నబాబు)
ఎమ్మెల్యే,
యలమంచిలి

వి.నాగేశ్వరరావు డి.ఇ.ఇ.,
యలమంచిలి ఇరిగేషన్ సబ్ డివిజన్,
యలమంచిలి

ఎస్.మోహనరావు
అసిస్టెంట్ ఇంజనీర్
యలమంచిలి సెక్షన్, యలమంచిలి

N.V.S.S.S.V.PRASAD
Work Inspector (I.D),
Yellamanchili Section,
Yellamanchil

B.VEERAYYA DORA
President, W.U.A Tatakulpalem
Channel, System,
Murakada (V)

D.A.N.RAJU (Hari)
Contractor,, Rambilli (V)

A.RAMANA
Contractor, Yenugutuni (V),
Kasimkota(M)

N.SARADA
Vice M.P.P. Rambilli (M)

N.VARAPRASAD (Sai)
Sarpanch, Kothuru
Village,Rambilli (M)

N.SATYANARAYANA
Sarpanch, Mamidivada (v),
Rambilli (M)

K.A.RAMA RAO
Contractor, Yellamanchili

లోపలి పేజీల్లో...

ప్రజాశక్తి ప్రస్థానం ...8

విజయవంతంగా పథకాలు అమలు
జిల్లా కలెక్టర్ సంజయ్‌కుమార్ ఇంటర్వ్యూ ...10

ఉత్తరాంధ్ర అభివృద్ధే ధ్యేయంగా కృషి
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ ఇంటర్వ్యూ ...11

స్థానిక సంస్థల ఉద్యోగుల్లో వృత్తి నైపుణ్యం పెరగాలి
జివిఎంసి కమిషనర్ ముఖేష్‌కుమార్ మీనా ...12

గ్రేటర్ అభివృద్ధిపై సంతృప్తి
మేయర్ జనార్దనరావు ...13

నియోజకవర్గాలు రూపురేఖలు ...14

ప్రజాశక్తి పర్యాయపదమైన
సంపాదక సారధి ఎంహెచ్ ... 16

తెలుగు పత్రికారంగ పరిణామం ...20

పోరాటాల పొత్తిళ్ల నుంచే ప్రజాశక్తి పునరుజ్జీవం ...28

సాగునీటి వ్యవస్థపై కారుమబ్బులు ... 34

సమతుల్యత లేని అభివృద్ధి
సిపిఎం జిల్లా కార్యదర్శి నర్సింగరావు ఇంటర్వ్యూ ...38

కాంగ్రెస్ విజయానికి శక్తివంచన లేకుండా కృషి
డిసిసి అధ్యక్షుడు బలిరెడ్డి సత్యారావు ...40

ఈ ప్రభుత్వం ఉద్యమాలకు, అఖిలపక్షాలకు,
విలువనివ్వడం లేదు
టిడిపి రూరల్ జిల్లా అధ్యక్షుడు బండారు ...42

మావోయిస్టులను ఎదుర్కోవడంపై ప్రత్యేక దృష్టి
జిల్లా ఎస్పీ అకున్ సబర్వాల్ ఇంటర్వ్యూ ... 46

విస్తరణ దిశగా కమిషనరేట్
పోలీస్ కమిషనర్ సాంబశివరావు ...47

వన్నెతెచ్చిన విశాఖ ...48

ప్రగతిపథంలో ప్రభుత్వరంగ సంస్థలు ...50

మీడియా రెండుకోణాలు, రెండు ప్రయోజనాలు ... 64

సంకీర్ణ రాజకీయాలు ఎలా ఉండాలి ...71

ప్రజాశక్తి కెరటం కొరటాల ... 86

చట్టసభలు రెస్టారెంట్లు కారాదు ...88

వెలుగు చూడని గిరిజన బతుకులు ...92

మంచమెక్కిన ఆరోగ్య వ్యవస్థ ...100

మారుతున్న ప్రపంచం ... 108

ఉద్యమ పత్రికలతో సుందరయ్య అనుబంధం ...116

ప్రజాశక్తిమంతుడు బొమ్మారెడ్డి ... 124

సాంస్కృతికరంగంపై ప్రపంచీకరణ విషం ...132

అక్షర సమరానికి శిక్షణా కేంద్రం ...142

ముంచుకొస్తున్న ముప్పు ఆహార భద్రత ... 146

రాష్ట్ర కార్మికుల విలవిల ...154

ఉద్యోగుల తొలి శత్రువు ప్రపంచీకరణ ...168

మహిళాస్థానాన్ని దిగజార్చిన ప్రపంచీకరణ ...172

ఉపాధి హామీని అవినీతి హామీగా మార్చొద్దు ... 184

Published by **V. Krishnaiah** on behalf of Prajasakti Sahitee Samsta from D.No. 50-50-28/3, plot no. 13/B, Balaji Hills, Visakhapatnam-13, Printed ad Aamoda Publication Pvt.Ltd., at **"AAMODA PRESS"** at Akkayyapalem, P.B.No.424, Visakhapatnam-530 016 , Editor : **S. Vinay Kumar**, Phone : 2534895, 2534896, Fax:2534897, E-Mail:Visakha@Prajasakti.com, PRAJASAKTI, VISAKHAPATNAM-128, RNI Reg No. 70096/97

మా మాట...

తెలుగు మీడియా కొత్త పుంతలు తొక్కుతున్న దశలో ప్రజాశక్తి దినపత్రికగా 27ఏళ్లు పూర్తి చేసుకొంది. 28వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ 27 ఏళ్ల కాలంలో భారీ పెట్టుబడులతో, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వెలువడే బడా పత్రికలను తట్టుకొని మనుగడ సాగించడమే కాదు, బహుముఖంగా విస్తరించింది. పత్రికారంగంలో భీష్మ పితామహులైన ఎం. చలపతిరావు లాంటి వారు పత్రికలను గొలుసుకట్టు వ్యాపార సంస్థల కబంధ హస్తాల నుండి విముక్తి చేయాలని సూచించారు. అలా చేయలేకపోతే పత్రికా స్వేచ్ఛ బతికి బట్ట కట్టజాలదని ఆందోళన వ్యక్తం చేస్తూ వచ్చారు. వారి మాటలు అక్షర సత్యాలు. కాని వారి ఆశయాలకు, ఆకాంక్షలకు భిన్నమైన పరిణామాలు చోటు చేసుకొంటున్నాయి. అదీ గుక్కతిప్పకోలేనంత వేగంగా, పాత్రికేయుత కంటే పెట్టుబడిదే పైచేయి అయింది. వందలాది కోట్లు కుమ్మరించగల బడా పరిశ్రమాధిపతులు మీడియాలోకి రంగ ప్రవేశం చేస్తున్నారు. పత్రికాముఖంగా ప్రజలకు, దేశానికి సేవ చేయాలనే ఉదాత్త ఆశయాలకు సెలవు చీటి ఇస్తున్నారు. ధనార్జనకు, పదవుల సంపాదనకు, తమ ఇతర వ్యాపారాల లాభార్జనకు మీడియాను ఉపయోగించడం నేటి సంస్కృతిగా మారింది. తమ బొక్కసాల్లో మూలుగుతున్న మూటలను, పలుకుబడిని రంగంలోకి దించి ఇతర మీడియా సంస్థలను దెబ్బకొట్టే ప్రక్రియకు ద్వారాలు తెరిచారు. పాత్రికేయుల నిబద్ధత మృగ్యమయ్యే రోజులు దాపురించాయి. ధనం మూలం ఇదం జగత్. ధనం మూలం సత్యం అని చాటి చెప్తున్నారు. మీడియా విస్తరణ ఇది వరకే అనేక అవాంఛనీయ పరిణామాలను సృష్టించింది. మునుపెన్నడూ లేనంతగా మీడియా విమర్శలను ఎదుర్కొంటోంది. తమ కష్టాలను, కడగండ్లను చెప్పకోవడానికి కూడా ఖర్చులవుతున్నాయని వివిధ సంఘాలు, సంస్థలు చేసే ఫిర్యాదులు పెరిగిపోతున్నాయి. మరోవైపు మీడియా యాజమాన్యాలు తమ విధేయతలనూ రాత్రికి రాత్రి మార్చుకొంటున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంస్కరణల యుగంలో ఫైనాన్స్ పెట్టుబడులు, లాభాలను బట్టి తమ దిశను ఎప్పడంటే అప్పడు మార్చుకొంటాయి. మీడియా సంస్థలూ నేడు అదే పని చేస్తున్నాయి. జనహితం కన్నా

స్వంతలాభం ముఖ్యమైంది. పత్రికలు, ఛానళ్లు అసంఖ్యాకంగా పుట్టుకొస్తున్నాయి. పోటీ పెరిగిపోయింది. యుద్ధం సాగుతోంది. యుద్ధంలో మొదట చచ్చేది సత్యమేనని చెప్తుంటారు. మీడియా సంస్థల మధ్య నేడు జరుగుతున్న యుద్ధంలోనూ అదే కనిపిస్తోంది. పత్రిక లేదా ఛానల్ వారి అప్రకటిత రాజకీయ విధానాన్ని బట్టి కొంత మార్జిన్ ఇచ్చి వార్తలను, విశ్లేషణలను చదువుకోవడం పాఠకులకు మామూలే. నేడు ఆ మార్జిన్ల స్థలం పెరగడం ఇందులో కొత్తదనం. మీడియాలో వెలువడే పరస్పర విరుద్ధ వార్తలు, విశ్లేషణలను సామాన్య పాఠకులను గందరగోళానికి గురిచేస్తున్నాయి. కోట్లు కుమ్మరిస్తేగానీ లభించని ఆధునిక టెక్నాలజీ, వెలుగురేకలు విచ్చుకోక ముందే మూలమూలన ఉన్న పాఠకుడిని చేరుకోవాలనే వ్యూహంతో విస్తరిస్తున్న ముద్రణా కేంద్రాలు, పత్రికలను మోసుకెళ్లే వాహనాలు, వీటి కోసం చేయవలసిన వ్యయం భారీ పెట్టుబడులను సమకూర్చుకోలేని పత్రికలపాలిట యమపాశాలయ్యాయి. నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా న్యూస్ ప్రింట్ ధరలపై గతంలో ఉండిన అదుపు తొలగిపోయింది. ఫలితంగా పత్రికలు ముద్రించడానికి అవసరమయిన కాగితం ధర ఎప్పుడు పెరుగుతుందో తెలియని స్థితి ఏర్పడింది. న్యూస్ ప్రింట్ ధర ఈనాడు సాధారణ పత్రికల పాలిట సింహస్వప్నంగా మారింది. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో 'ప్రతి అక్షరం - ప్రజల కోసం' అన్న ధ్యేయంతో ప్రజాశక్తి పురోగమిస్తోంది. సెన్సేషనలిజానికి వెళ్లకుండా పాఠకులను ఆకట్టుకొంటోంది. వార్తలను యథాతథంగా ప్రచురిస్తూ ప్రజాదృష్టితో విశ్లేషణలను, వ్యాఖ్యలను ఇస్తోంది. ప్రజాస్వామ్యం, లౌకిక విలువల పరిరక్షణకు నిలబడుతోంది. సామాజికంగా, ఆర్థికంగా అట్టడుగున ఉన్న ప్రజల గొంతుకను వినిపిస్తోంది. హితులు, సన్నిహితులు, పాఠకులు, ప్రకటనకర్తలు ఇస్తున్న సహాయ సహకారాలే ప్రజాశక్తికి అండదండలు, ఉచ్ఛ్వాస నిస్వాసాలునూ, ముఖ్యమైన సందర్భాల్లో ప్రజాశక్తి ప్రచురించిన ప్రత్యేక సంచికలు అందరి ఆదరాభిమానాలను చూరగొన్నాయి. తమ అభిమాన పత్రికను రంగుల్లో చూడాలన్నది ఆ అభిలాష కూడా త్వరలో తీరనుంది. సర్వహంగులతో ప్రజాశక్తికి స్వంత కార్యాలయం ఏర్పడాలన్న చిరకాల స్వప్నం నెరవేరనున్న తరుణం ఇది. ప్రజాశక్తి పత్రిక వ్యవస్థాపక సంపాదకులు, నిష్కళంక రాజకీయవేత్త మోటూరు హనుమంతరావు పేర నిర్మిస్తున్న భవనం పూర్తయింది. ప్రజాశక్తి పత్రికకు ఇదొక మహత్తర సందర్భం. ఈ సందర్భంగా వెలువరిస్తున్న ఎంహెచ్ భవన్ ప్రత్యేక సంచికను కూడా అందరూ ఆదరిస్తారని ఆకాంక్షిస్తున్నాం.

ప్రజాశక్తి సిబ్బంది తరుఫున మీకు మరోసారి నమస్సుమాంజలులు తెలుపుకొంటూ..

ఎస్. వినయకుమార్
ఎడిటర్

కృతజ్ఞతలు

రెండు సెల్లార్లు, నాలుగు ఫ్లోర్లతో లక్ష అడుగుల విస్తీర్ణంలో మోటూరు హనుమంతరావు పేరిట నిర్మించిన భవనం ప్రజాచైతన్య కేంద్రంగా ప్రజలకు అంకితం కావడానికి సిద్ధమైంది. ప్రస్తుతం విడివిడిగా ఉన్న బుక్‌హౌస్, ప్రింటింగ్ ప్రెస్, అడ్మినిస్ట్రేటివ్, సంపాదక వర్గ కార్యాలయాలన్నీ ఈ భవనంలోకే చేరనున్నాయి. దినపత్రికకు అవసరమైన హంగులతో లైబ్రరీ, సమాజ శోధకుల తయారీకవసరమైన సిబ్బంది శిక్షణలో జర్నలిజం, మేనేజ్‌మెంట్ స్కూళ్లూ ఈ భవనంలోనే కొలువు తీరనున్నాయి. ఈ అవసరాల కేంద్రంగానే ఈ భవన నిర్మాణం జరిగింది. ప్రతి అక్షరం ప్రజల కోసం అంకితం చేసిన ప్రజాశక్తికి రాష్ట్ర రాజధాని నగరంలో ఈ అవసరాలు తీర్చే సొంత భవనం నిర్మించుకోవడం మహా యజ్ఞమే అయింది. ఆ యజ్ఞానికి 'మేము సైతం...' అంటూ భుజం తట్టి ముందడుగు వేయించిన దాతలందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. పత్రికా రంగమే కార్పొరేటీకరణ దిశగా మళ్లింది. ఈ స్థితిలో వ్యక్తిగత లాభాపేక్షలేని ప్రజాశక్తి సాహితీ సంస్థవంటి ట్రస్టులు ప్రజా జాగృతే పరమావధిగా ఎంచుకుని ఇలాంటివి చేపట్టడం సాహసమే అవుతుంది. అయినా ప్రజలే పోషకులన్న ధీమాతో చేపట్టిన యజ్ఞం కొలిక్కి వచ్చింది. సంస్థలో పనిచేసే విలేకర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ సిబ్బంది, ఏజంట్లు, ఉద్యోగులూ ఎక్కడికక్కడ నాయకత్వ బృందాలుగా ఏర్పడి నెల రోజుల పాటు నిర్విరామంగా శ్రమించి ప్రజల వద్దకెళ్లి విరాళాలు అర్థించారు. వివిధ ప్రజా సంఘాల కార్యకర్తలూ ఇందులో భాగస్వాములయ్యారు. అడిగిందే తడవుగా అందరూ స్పందించారు. చిన్నమొత్తాల నుండి భారీ మొత్తాల వరకు శక్త్యానుసారం ఉదారంగా ఇచ్చారు. తమంతట తాముగా భారీ మొత్తాలిచ్చి మా ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచారు. దాతల్లో రోజువారీ వేతన కూలీలున్నారు. వీధి వసూళ్లకు స్పందించిన పాదచారులూ, దుకాణదారులూ ఉన్నారు. మోటూరు హనుమంతరావుగారి బంధువులు, హితులు, సన్నిహితులూ ఉన్నారు. ఆయన నడిపిన ఉద్యమంలో భాగస్వాములైనవారు, ఆయన రచనలకు ఉత్తేజితులైనవారూ ఈ సందర్భంలో చేయూతనందించారు. ప్రగతిశీల భావాలకు స్పందించే వివిధ రాష్ట్రాల్లోనున్నవారూ, విదేశాల్లోనున్న భారతీయులూ అండగా నిలిచారు. ఇంకొందరు కొన్ని గదుల నిర్మాణ వ్యయాన్ని ఇవ్వడానికి ఉదారంగా ముందుకొచ్చారు. మరికొందరు ఇనుము, సిమెంటు, ఇసుక, పాలిష్ రాయి, చెక్క, విద్యుత్ సామాగ్రి, ఫ్యాన్లు వంటి వస్తువులను చౌకగా అందించారు. విరాళంగా ఇచ్చారు. ఆర్కిటెక్చర్ కుమార్ బిల్డింగుకు రూపకల్పన చేయడంలో మాలో ఒకరుగా శ్రమించారు. ప్రజా ఉద్యమ శ్రేయోభిలాషి దయాకర రెడ్డిగారు కష్టమైన, క్లిష్టమైన నిర్మాణ, నిర్వహణా బాధ్యతలు నిర్వర్తించారు. దాతల అందరీ పేర్లు ప్రకటించే సందర్భం కాకపోయినా పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం. ఇంతమంది చేయూతనిచ్చినా పెరిగిన నిర్మాణ సామాగ్రి వ్యయం మమ్ములను కలవరపర్చింది. అయినా అప్పుచేసి కర్తవ్యాన్ని పూర్తి చేస్తున్నాం. దాని నుంచి బయట పడడానికి ప్రజలూ, దాతలూ, హితులూ మున్ముందు కూడా ఇలాంటి చేయూతనే ఇస్తారన్న భరోసాతో దీన్ని పూర్తి చేశాం. దీన్ని సంపూర్ణం చేయడంలో కూడా ఇదే ఆదరణ అందిస్తారన్న కృత నిశ్చయంతో ముందుకు సాగుతున్నాం. అందుకు అందరూ ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నాం.

వి.కృష్ణయ్య, ఛైర్మన్,
ప్రజాశక్తి సాహితీ సంస్థ.

ముఖ్యమంత్రి
ఆంధ్రప్రదేశ్

ప్రజాదరణకు పాత్రం కాగలదు

'ప్రజాశక్తి'కి
శుభాకాంక్షలు

శ్రీ మోటూరు హనుమంతరావు గారు వ్యవస్థాపక సంపాదకులుగా ప్రారంభమైన "ప్రజాశక్తి", 2008 ఆగస్టులో 28వ వార్షికోత్సవాన్ని జరుపుకోవడం, ఆయన పేరుతో సొంత భవనాన్ని సమకూర్చుకోవడం హర్షణీయం. ఈ సందర్భంగా ప్రజాశక్తితో అనుబంధం గల ప్రతి ఒక్కరికీ నా హృదయ పూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నాను.

ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికారంగం పాత్ర ఎంతో కీలకమైంది. మార్క్సిస్టు భావాలకు అంకితమై తన సుదీర్ఘ ప్రజా జీవితంలో ఎన్నడూ ఉదాత్త విలువలు, ప్రమాణాలతో రాజీపడని మోటూరు హనుమంతురావు గారి ఆధ్వర్యంలో ప్రజాశక్తి నానాటికి అభివృద్ధి చెందుతూ ఈరోజున రాష్ట్రంలో 9 ఎడిషన్లతో విరాజిల్లుతోంది. ఇకముందు రంగుల్లో కూడా ప్రచురణకు సన్నాహాలు సాగడం హర్షణీయం.

ముందు ముందు ప్రజాశక్తి పత్రిక ప్రజానీకంలో తనకు గల ప్రత్యేక ప్రాధాన్యతలను పరిరక్షించుకుంటూ మరింతగా ప్రజలందరి ఆదరాభిమానాలకు పాత్రం కాగలదని అభిలషిస్తున్నాను.

వైఎస్ రాజశేఖరరెడ్డి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

పాఠకులను మరింతగా ఆకట్టుకోవాలి

దశాబ్దాలుగా తెలుగు పాఠకులతో అనుబంధం పెంచుకున్న ప్రజాశక్తి దినపత్రిక 28వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని హంగులతో నిర్మిస్తున్న మోటూరు హనుమంతరావు భవనంలోకి మారుతున్నందుకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రజాశక్తి వ్యవస్థాపకులైన శ్రీ మోటూరు హనుమంతరావు శ్రామికవర్గాల పక్షపాతిగా చివరి శ్వాస వరకు వారి అభ్యున్నతి కోసం పాటుపడిన నాయకులు. శాసనసభ, శాసన మండలితో పాటు అత్యున్నతమైన రాజ్యసభకు కూడా ఎన్నికై పేద ప్రజల సంక్షేమం కోసం ఆయన నిరంతరం శ్రమించారు. ప్రజాశక్తి నూతన భవనానికి ఆయన పేరు పెట్టడం ఎంతో సముచితం. కొత్త భవనంలోకి అడుగు పెట్టిన తర్వాత ప్రజాశక్తి మరిన్ని హంగులతో పాఠకులను మరింతగా ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాను.

ఆనం రామనారాయణ రెడ్డి
రాష్ట్ర సమాచార శాఖామాత్యులు.

జనహితమే అభిమతం

పత్రికలు సమాజానికి మార్గదర్శి వంటివి. రాగ, ద్వేషరహితంగా, జనహితాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకొని సామాజిక ప్రయోజనం కోసం పాటుపడే పత్రికలకు ప్రజాదరణ ఎల్లప్పుడూ ఉంటుంది. తెలుగునాట సోషలిజం, కమ్యూనిజం, సమానత్వం బాటలకు భావం తొడిగి విప్లవ కర్తవ్యాన్ని ప్రజాశక్తి పత్రిక సమర్థంగా నిర్వహిస్తోంది. రాజకీయ ప్రయోజనం కోసమే కాకుండా అభివృద్ధి నిరోధక, ఫ్యూడల్, కుల, మతతత్వాలకు వ్యతిరేకంగా ప్రజలను సమాయత్తపరచడంలో 'ప్రజాశక్తి' నిర్వహిస్తున్న పాత్ర అద్వితీయం. అభినందనీయం. స్వర్గీయ మోటూరు హనుమంతరావుగారి మానసపుత్రికగా రూపుదిద్దుకున్న 'ప్రజాశక్తి' దినదిన ప్రవర్ధమానమై ప్రస్తుతం రాష్ట్రంలోని తొమ్మిది కేంద్రాల నుంచి ప్రచురితమవుతుండడం ఎంతో సంతోషకరం. శ్రామికవర్గ విముక్తి కోసం, శ్రమదోపిడి, అణచివేత, ఆధిపత్య అవకాశం లేని సమాజం కోసం పోరాడిన స్వర్గీయ హనుమంతరావు స్ఫూర్తికి అనుగుణంగా 'ప్రజాశక్తి' మరింత ప్రగతి సాధించాలని ఆశిస్తున్నాను. 'ప్రజాశక్తి' 28వ వార్షికోత్సవ సందర్భంగా స్వర్గీయ హనుమంతరావుగారి పేరిట అన్ని హంగులతో కూడిన నూతన భవనం సిద్ధం కావడం సమయోచితంగా ఉంది. ప్రత్యేక సంచిక ప్రచురణ, పత్రిక కలర్ ప్రింటింగ్ సన్నాహాలు కూడా జరుగుతుండడం హర్షణీయం. ఈ వేడుకలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తున్నాను.

నారా చంద్రబాబునాయుడు
తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు

శ్రామిక జన వారధి

గౌరవనీయ మోటూరు హనుమంతరావు గారి సారధ్య, సంపాదకత్వంలో తనదైన గణనీయమైన ముద్ర వేసుకున్న ప్రజాశక్తి తెలుగు పాఠకలోకానికి లోతైన ఆలోచనాధారను అందిస్తోంది. 1968 నుంచి వార పత్రికగా, 1981 ఆగస్టు 1 నుంచి దినపత్రికగా వెలువడుతున్న ప్రజాశక్తి ప్రజాతంత్ర, ప్రగతిశీల, వామపక్ష సైద్ధాంతిక భావజాలానికి ఆధారంగానే గాక, శ్రామిక జన బాహుళ్యానికి ప్రతినిధిగా తన వంతు పాత్ర నిర్వర్తిస్తోంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకుని, తొమ్మిది ప్రచురణ కేంద్రాలతో తాజా పత్రికారంగ పోటీని తనదైన నిబద్ధతతో ఎదుర్కొంటూ నిలదొక్కుకుంటున్న ప్రజాశక్తి దినపత్రికకు యాజమాన్యానికి, పాత్రికేయ బృందానికి అభినందనలు. రంగుల పోటీ ప్రపంచంలో తనుకూడా సిద్ధమేనని అవసరమైన యాంత్రిక వసతులతో సంసిద్ధమైన ప్రజాశక్తి కలకాలం విశ్లేషణాత్మక, విశ్వసనీయ వార్త కథనాలతో తెలుగు పాఠకులను చైతన్య పరచాలన్నది నా ఆకాంక్ష. మోటూరు హనుమంతరావు గారి పేర భవనాన్ని సమకూర్చుకుని, దానిని ప్రజాశక్తి కేంద్ర కార్యాలయంగా మాత్రమే గాక, బహుళ ప్రయోజక స్థానంగా తీర్చిదిద్దుకున్నందుకు సంతోషం. శుభాకాంక్షలతో...

ధర్మపురి శ్రీనివాస్, అధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి

పేదలకు న్యాయం చేకూర్చే కేంద్రంగా విలసిల్లాలని ఆశిస్తూ...

ప్రజాశక్తి వ్యవస్థాపకులు, సమాజాన్ని జాగృత పరచడంలో, పేదలను దోపిడి నుండి కాపాడడంలో, పేదలను చైతన్యపరచడం, పేదలకు న్యాయం చేయడమే పరమావధిగా జీవితం సాగించిన మహనీయుడు మోటూరు హనుమంతరావుగారు. ఆ మహనీయుడు పరమ పదించినా, ఆయన పోరాట స్ఫూర్తిని ఆయన ఆశయమైన సమసమాజ నిర్మాణం కొరకు ఆయన స్థాపించిన ప్రజాశక్తి ఆయన నిర్దేశించిన మార్గంలో నిరంతరం సాగుతూ, నిత్యం ఆయనను మనకు జ్ఞప్తికి తెస్తూనే ఉంది. ఎం.హెచ్ గారికి ప్రజాశక్తికి ఉన్న అవినాభావ, అన్యోన్య, అవిభజన సంబంధం ఇంకా, ఇంకా బలోపేతం చేసే దిశగా ప్రజాశక్తి నూతన కార్యాలయం, సర్వ సౌకర్యాలతో ఎంహెచ్‌భవన్‌కు మార్చబడుతున్న శుభసందర్భంలో శుభాకాంక్షలు. ఎం.హెచ్.భవన్ పేదలకు న్యాయం చేకూర్చే కేంద్రంగా విలసిల్లాలని ఆశిస్తూ...

కె. చంద్రశేఖర్‌రావు
టిఆర్ఎస్ అధ్యక్షులు

అజేయంగా పురోగమించాలి



ప్రజాశక్తి దినపత్రిక స్వంత భవనంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. భవనం, దానిలోని సౌకర్యాలు సిబ్బంది మరింత ప్రశాంతంగా, సమర్ధవంతంగా పని చేసేందుకు తోడ్పడతాయనే దానిపై ఎలాంటి సందేహమూ లేదు. అయితే పత్రిక నిబద్ధత, నిజాయితీ, నిష్ఠ, భౌతిక హంగులు, ఆర్భాటాల మీద ఆధారపడదు. ప్రజాశక్తి ప్రజలకు, ప్రజాస్వామ్యానికి, లౌకికతత్వానికి, అంతర్జాతీయతకు, నీతికి, నిజాయితీలకు, సత్యసంధతకు పక్షపాతి. సౌకర్యాల్లో ఎన్ని మార్పులొచ్చినా, ఈ విలువల్లో మార్పులు రానంతవరకే దాని ఉనికి సార్ధకమవుతుంది. ఈ శుభ సందర్భంలో మరొకసారి సామాన్య ప్రజలకు ప్రజాశక్తి అంకితం కావాలని, అజేయంగా పురోగమించాలని ఆకాంక్షిస్తూ, శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

–బి.వి. రాఘవులు,
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి

ప్రజలవాణి



ప్రజలవాణి 'ప్రజాశక్తి' వ్యవస్థాపకులు కామ్రేడ్ మోటూరు హనుమంతరావు పేరిట ప్రజాశక్తి కార్యాలయాన్ని, అందులో పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఉద్దేశింపబడిన ఆరోగ్యకేంద్రాన్ని ఏర్పాటు చేయటం సముచిత నిర్ణయంగా భావిస్తున్నాను. ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ తరుణంలో భవనానికి కామ్రేడ్ మోటూరు హనుమంతరావు పేరిట నామకరణం చేయటం సముచితం. భవిష్యత్తులో ప్రజలవాణిని వినిపిస్తూ, ముఖ్యంగా వామపక్షాల ఐక్యతను మరింత ముందుకు తీసుకెళుతుందని భావిస్తున్నాను. సామ్రాజ్యవాదం, మతోన్మాదం పెద్ద ఎత్తున ప్రజాస్వామ్య శక్తులపై దాడిని ఉధృతం చేస్తోన్న ఈ దశలో ప్రజాశక్తి మరింత పట్టుదలతో, విప్లవదీక్షతో, ఒక ఆర్గనైజర్‌గా, ప్రచారకుడుగా, సిద్ధాంతకర్తగా, ఉద్యమకారుడిగా తన కృషిని కొనసాగిస్తుందని ఆశిస్తూ...

డాక్టర్ కె. నారాయణ,
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

ప్రజాస్వామ్య రక్షణకు కరదీపిక కావాలి

పత్రికలు ప్రజాస్వామ్య పరిరక్షణకు కర దీపికలు. ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గదర్శకత్వం చూపే వెలుగు రేఖలు. అలాంటి వెలుగు రేఖే 'ప్రజాశక్తి' దినపత్రిక. ఆ పత్రిక నూతన కార్యాలయంలోకి ప్రవేశిస్తున్న శుభ సందర్భంగా నా హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేస్తున్నాను. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ, రాజకీయాలకు అతీతంగా ప్రజాశక్తి మున్ముందుకు నడవాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. అభినందనలతో...

బండారు దత్తాత్రేయ,
బిజెపి రాష్ట్ర అధ్యక్షులు.

నిర్మాణాత్మక మార్పులకు తోడ్పడాలి

స్వతంత్ర భారతదేశంలో అక్షరం విలువను బాగా అర్థం చేసుకున్న రాజకీయపార్టీల్లో వామపక్షాలు మొదటివి. తమకున్న బలమైన భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లటానికి వారు అక్షరాన్ని ప్రధాన వాహకంగా చేసుకున్నారు. పాలకుల నిషేధాజ్ఞల మధ్య కూడా వామపక్షాల ముద్రణలు ఆగలేదు. ఆ నేపథ్యంలోనిదే 'ప్రజాశక్తి' పత్రిక! ... వ్యక్తిగత నిస్వార్థత, తమ భావజాలం పట్ల అపరిమిత విశ్వాసం గత నేతలు, కార్యకర్తలు ప్రజాశక్తి పత్రికకు వివిధ రూపాల్లో తోడ్పాటు నందించి నిలబెడుతూ వచ్చారు. అందులో పనిచేసే పాత్రికేయుల్లో చాలామంది పరిమిత వేతనాలతో సైతం నిబద్ధతతో పనిచేస్తూ ఆలోచనల వ్యాప్తికి కృషి చేయటం ముగ్ధులను చేస్తుంది. ప్రజాశక్తిలో దీర్ఘకాలం పనిచేసిన పాత్రికేయులు గురించి వింటున్నా, వారితో మాట్లాడుతున్నా ప్రశంసించకుండా ఉండలేం. రాజకీయాలంటే భావాల సంఘర్షణే తప్ప ఆధిపత్య పోరు కాదు, అధికార క్రీడ కాదు అని తెలియచెప్పేందుకు, మన ప్రజాస్వామ్య వ్యవస్థలో దూరదృష్టితో నిర్మాణాత్మక మార్పుల్ని తెచ్చేందుకు, ఆలోచనా పరులంతా కృషి చేయాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అన్ని హంగులతో రూపుదిద్దుకుంటున్న ప్రజాశక్తి దినపత్రిక అందుకు తోడ్పడాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను.

డా. జయప్రకాశ్ నారాయణ
అధ్యక్షుడు, లోక్‌సత్తా.

ప్రజాశక్తి ప్రస్థానం

మూల మలుపులు - ముఖ్య ఘట్టాలు

1981	ఆగష్టు 1. ప్రజాశక్తి దినపత్రిక ప్రారంభం
1983	మే1: నూతన భవన ప్రవేశం, ఆఫ్‌సెట్‌యంత్రం
1984	పెరిగిన ఖర్చుల కారణంగా నాలుగు పేజీలకు తగ్గింపు
1986	తిరిగి ఆరు పేజీలకు పెంపు
1990	మే : కంప్యూటరైజేషన్
1991	గోదావరి పుష్కరాల సందర్భంగా రంగుల స్పెషల్
1991	ఘనంగా దశమ వార్షికోత్సవాలు
1992	అయోధ్యపై ప్రత్యేక సంచికలతో రాజకీయ స్పెషల్స్‌కు నాంది
1994	నవంబర్ 7 హైదరాబాద్ ఎడిషన్ ప్రారంభం
1994	విశాఖపట్టణంలో తొలి కంప్యూటర్ సబ్ సెంటర్
1996	పత్రిక పదిహేనవ వార్షికోత్సవం
1996	ఎనిమిది పేజీలకు పెంపు, ప్రత్యేక శీర్షికలు
1997	విశాఖ ఎడిషన్ ప్రారంభం
1998	న్యూఢిల్లీలో కంప్యూటర్ సెంటర్ ప్రారంభం
1999	కేంద్ర కార్యాలయం హైదరాబాదుకు మార్పు
2001	తిరుపతి ఎడిషన్ ప్రారంభం
2001	20వ వార్షికోత్సవాలు
2001	ఇంటర్‌నెట్ ఎడిషన్
2001	పత్రిక డిజైన్, పేజీ విధానాల మార్పు, నూతనాకర్షణలు
2002	పుస్తక రూపంలో ఆదివారం అనుబంధం
2004	ఖమ్మం, కర్నూలు ఎడిషన్లు
2004	జిల్లాల టేబులాయిడ్లు ప్రారంభం
2005	రాజమండ్రి ఎడిషన్
2005	హైదరాబాద్ ప్రజాశక్తి కార్యాలయంగా మోటూరు హనుమంతరావు భవన శంకుస్థాపన
2005	రజతోత్సవం
2007	శ్రీకాకుళం ఎడిషన్
2008	మోటూరు హనుమంతరావు భవన ప్రారంభం

1981 జులై 31వ తేదీన విజయవాడలో ప్రజాశక్తి దినపత్రిక ప్రారంభ సభలో ప్రసంగిస్తున్న పుచ్చలపల్లి సుందరయ్య, వేదికపై ఇ.ఎం.ఎస్ నంబూద్రిపాద్, మోటూరు హనుమంతరావు

వారపత్రిక తొలి సంచిక-1942

దినపత్రిక తొలి సంచిక-1981

హైదరాబాద్ ఎడిషన్ ప్రారంభసభలో ప్రసంగిస్తున్న మోటూరు హనుమంతరావు వేదికపై బిఎన్‌రెడ్డి, కొరటాల

ప్రపంచ హృదయానికి అత్యంత చేరువ కావడానికే నేను జర్నలిస్టునయ్యాను -హెన్రీఆర్ లూస్

విశాఖ ఎడిషన్ ప్రారంభ సభ దృశ్యం

తిరుపతి ఎడిషన్‌ను ప్రారంభిస్తున్న సీతారాం ఏచూరి

దినపత్రికకు పూర్వం - స్వాతంత్రోద్యమ వారసత్వం

1937 డిసెంబర్ 15న 'నవశక్తి' పేరిట రాజమండ్రి నుండి, తరువాత విజయవాడ నుండి

1942 జూన్ 17న ప్రజాశక్తి వారపత్రికగా ప్రారంభం

1945 డిసెంబర్ 3న ప్రజాశక్తి దినపత్రిక విజయవాడ కేంద్రంగా

1948 ఏప్రిల్ 22న ప్రభుత్వ నిర్బంధకాండతో ప్రజాశక్తి మూత

1951 నవంబర్ 21 నుండి ప్రజాశక్తి వారపత్రికగా

1952 జనరల్ ఎన్నికల్లో ప్రజాశక్తి ద్వైవార పత్రికగా...

1952 జూన్ 22న 'విశాలాంధ్ర' లక్ష్యం కోసం 'విశాలాంధ్ర'గా ప్రారంభం

1966 సెప్టెంబర్ 1న జనశక్తి దినపత్రిక ప్రారంభం

1968 జూలై 28న ప్రజాశక్తి వారపత్రికగా 1981 వరకు....

ప్రజాశక్తి నగర్ : 1945 ప్రజాశక్తి దినపత్రిక వెలిశాక ప్రజలిచ్చిన విరాళాలూ కాట్రగడ్డ సోదరుల తోడ్పాటుతో విజయవాడ మొగల్రాజపురంలో ప్రజాశక్తి నగర్ వెలిసిది. పత్రికలో పనిచేసే వారు అక్కడే కాపురాలుండేవారు. అభిమానులకు ప్రజాశక్తినగర్ యాత్రా స్థలంగా ఉండేది. తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట యోధులకు రక్షణ కేంద్రంగా విలసిల్లింది.

'ప్రజాశక్తి' తొలి సంపాదకీయం

1942లో ప్రజాశక్తి ఉద్యమ పత్రికగా మొదలైంది. అటు స్వాతంత్ర్యోద్యమానికి ఊపునిచ్చింది. ఇటు కార్మిక, రైతాంగ పోరాటాలకూ బాసగా నిలిచింది. తెలుగుజాతి సమైక్యవాదాన్ని వినిపించింది. రెండో ప్రపంచ యుద్ధంలో ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా గర్జించింది. వాడుక భాషోద్యమం సాగుతున్నా గ్రాంథిక పద సంకెళ్ళు తెంచుకొని ఆ రోజుల్లోనే ప్రజాశక్తి అత్యంత సరళమైన భాషలో రాజకీయ ప్రచారానికి నడుం బిగించింది. ప్రజాశక్తి తొలి పత్రిక సంపాదకీయం ఇలా సాగింది.

"ఇది ప్రపంచ ప్రజల యుద్ధం. జర్మనీ, జపాన్, ఇటలీ, ఫాసిస్టు దుండగుల దురాక్రమణ నుండి విముక్తి పొందుటకు ప్రపంచ ప్రజలు సాగించుచున్న పవిత్ర స్వాతంత్ర్య యుద్ధమిది. నాజీ జర్మనీ ఆధ్వర్యాన ప్రపంచ సామ్రాజ్యవాదం ఒక ప్రక్కా, సోవియట్ యూనియన్ నాయకత్వాన ప్రపంచ ప్రజలు మరొక ప్రక్కా పోరాడుతున్నారు. ఈ యుద్ధ ఫలితంపైననే ప్రపంచ భవిష్యత్తు ఆధారపడి ఉంది. ప్రజా పక్షం జయిస్తే ప్రపంచ ప్రజలందరికీ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభిస్తుంది. ఫాసిస్టులే జయించితే ప్రపంచమంతా నీచాతినీచమైన బానిసత్వం పాలవుతుంది. అనగా దుర్భర బానిసత్వమా! లేక స్వాతంత్ర్యమా! అనే సమస్య నేడు ప్రపంచ ప్రజలనందరినీ ఎదుర్కొంటోంది...".

మానవ జాతి పురోగమన యాత్రలో పుస్తకాలు, పత్రికలు ఎంతో మహత్తర పాత్ర వహించాయి

\- ముల్క్‌రాజ్ ఆనంద్

విజయవంతంగా పథకాల అమలు

కలెక్టర్ సంజయ్ కుమార్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఇందిరమ్మ పథకం, గ్రామీణ ఉపాధి హామీ పథకం, గిరిజన అటవీ హక్కుల చట్టం, వెలుగు పథకం విజయవంతంగా అమలు చేస్తున్నామని, గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని జిల్లా కలెక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం తలపెట్టిన కోస్టల్ కారిడార్, సెజ్‌లు, మాకవరపాలెంలో ప్రభుత్వం నిర్మించతలపెట్టిన బాక్సైట్ రిఫైనరీ వంటి కీలక అంశాలపై మాట్లాడేందుకు కలెక్టర్ నిరాకరించారు. అది ప్రభుత్వం చూసుకుంటుందని చెప్పారు. ఎంహెచ్ భవన ప్రారంభోత్సవ ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆయన మాటల్లోనే...

ఇందిరమ్మ పథకం అమలులో మనమే ఫస్ట్. జిల్లాకు ప్రథమస్థానం లభించింది. తొలివిడత ఇందిరమ్మలో లక్షా 8 వేల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. సుమారు 90 వేల ఇళ్లు పూర్తి చేశాం. రెండో విడత లక్షా 18 వేలు లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటివరకూ 87 వేల ఇళ్లు గ్రౌండ్ అయ్యాయి. మూడో విడత ఇళ్లకు సంబంధించి సర్వే పూర్తయింది. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అభినందించింది. అధికారులు, ఉద్యోగులు, కలసికట్టుగా పనిచేయడం వల్లే ఇది సాధ్యమైంది. జిల్లాలో ఈ ఏడాది నుంచి ప్రారంభమైన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని విజయవంతంగానే అమలు చేస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా ఉన్న 944 పంచాయతీల్లో మూడు లక్షల 48 వేల కుటుంబాలకు జాబ్ కార్డులు మంజూరు చేశాం. వీరందరికీ ఏడాదిలో కనీసం వంద రోజులు పనికల్పించేందుకు వీలుగా 33,366 పనులు గుర్తించాం. ఇప్పటికే సుమారు రూ. 25 కోట్ల విలువైన పనులు పూర్తి చేశాం. గతంలో నిధుల కొరత ఉన్న మాట వాస్తవమే. కూలీలకు ఎలాంటి ఇబ్బందీ రానీయలేదు. ఇతర ప్రభుత్వ విభాగాల నుంచి డబ్బు తెప్పించి ఎప్పటికప్పుడు కూలి చెల్లించే ఏర్పాటు చేశాం. ప్రస్తుతం రూ. 43 కోట్లు విడుదలైంది. ఇక నుంచి డబ్బు కొరత ఉండదు.

గిరిజన అటవీ హక్కుల చట్టం అమలుకు అన్ని చర్యలూ తీసుకున్నాం. జూన్ 17 నుంచి జిల్లాలో ఆరోగ్యశ్రీ పథకం అమలవుతోంది. కెజిహెచ్, అనకాపల్లి ఏరియా ఆసుపత్రి, అరకు ఆసుపత్రి, మరో 13 కార్పొరేటు ఆసుపత్రుల్లో గుండె, కాలేయం, మూత్రపిండాలు వంటి ఎక్కువ ఖర్చుతో కూడుకున్న జబ్బులకయ్యే చికిత్స ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది. తద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుంది.

గిరిజన అటవీ హక్కుల చట్టం కింద గిరిజనులకు భూమి పంచేందుకు ఇప్పటికే లక్షా 40 వేల ఎకరాల భూమిని గుర్తించాం. తొలి దశలో 50 వేల ఎకరాల భూమి పంచాలని నిర్ణయించాం. అర్హులైన గిరిజనులందరికీ భూమిని దఫదఫాలుగా పంపిణీ చేస్తాం. గిరిజన ప్రాంతంలో గిరిజనేతరుల ఆగడాలు ఇక సాగవు. 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలుచేస్తాం. ఇటీవల అరకులోయలో గిరిజన చట్టాన్ని ఉల్లంఘించి ఆక్రమించుకున్న గిరిజనేతరులకు నోటీసులిచ్చాం. గిరిజనుల విద్య, వైద్య ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. గిరిజనాభివృద్ధికి అవసరమైన మేరకు నిధులు మంజూరు చేస్తున్నాం.

మైదాన ప్రాంతంలో...

మైదాన ప్రాంతమైన సబ్బవరంలో కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయాన్ని నిర్మించబోతోంది. ఇందుకు ఆ మండలంలో 700 ఎకరాల స్థలాన్ని కేటాయించాం. ఆ స్థలాన్ని ఇటీవల కేంద్ర బృందం చూసి వెళ్లింది. అదే ప్రాంతంలో ఉన్న 1,355 ఎకరాల ప్రభుత్వ భూమిని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. అక్కడే భారత్ హెవీ ఫోర్జ (బిహెచ్‌పి) నిర్మాణానికి, డెయిరీ ఫారం నిర్మాణానికి స్థలం అడుగుతున్నారు. ఇదే ప్రదేశంలో నాలెడ్జి ఫారం పెట్టే ఆలోచన కూడా ప్రభుత్వానికుంది. బాక్సైట్ రిఫైనరీ, సెజ్‌లు, కోస్టల్ కారిడార్ గురించి నేను మాట్లాడబోను. అది ప్రభుత్వ పాలసీ మేటర్.

రమేష్‌నాయుడు

మానవుల స్వేచ్ఛ అనేది పత్రికా స్వాతంత్ర్యంపైనే ఆధారపడి ఉంటుంది
- థామస్ జెఫర్సన్, అమెరికా మాజీ అధ్యక్షుడు.

ఉత్తరాంధ్ర అభివృద్ధే ధ్యేయంగా కృషి

ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధికి నిర్విరామ కృషి చేస్తున్నామని పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎంవిఎస్ శర్మ తెలిపారు. ప్రజాశక్తి ఎంహెచ్ భవన్ ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూ ఆయన మాటల్లోనే...

పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎంవిఎస్ శర్మ

ఉత్తరాంధ్రలోని పట్టభద్రుల అభివృద్ధికి ముఖ్యంగా మూడు అంశాలపై దృష్టి కేంద్రీకరించి పనిచేస్తున్నాను. ఉపాధి అవకాశాలు పెంచడం ద్వారా నిరుద్యోగ యువకుల భవితకు భరోసా ఇచ్చేందుకు కృషి చేస్తున్నాను. దీనిపై శాసన మండలిలో వచ్చిన ప్రతి అవకాశాన్నీ వినియోగించుకుని సమస్యలు లేవనెత్తుతున్నాను. నిరుద్యోగ యువతకు ప్రభుత్వం కంప్యూటర్ సెంటర్లు ఏర్పాటు చేసింది. వారికి శిక్షణ ఇప్పించి, ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. మండలిలో ప్రభుత్వాన్ని నిలేయడం వల్లే ఇది సాధించాం. ఉపాధి అవకాశాలకు సంబంధించి ఈ ప్రాంతం పలు రకాలుగా అభివృద్ధి అవ్వడం వల్లే సాధించగలుగుతాం. విద్య, యువతకు శిక్షణ, ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక విధివిధానాలు చాలా ముఖ్యం. విశాఖ నుంచి సెంట్రల్ యూనివర్సిటీని వేరొకచోటికి తరలించాలన్న ప్రభుత్వ యత్నాలను సమైక్యంగా అడ్డుకున్నాం. ఈ ప్రాంత అభివృద్ధికి విశాఖలో సెంట్రల్ యూనివర్సిటీ ఉండాలని భావిస్తున్నాం. విశాఖలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని 2008లోపు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా అమలు చేయలేదు. గట్టిగా ఆందోళన చేయడంతో ప్రభుత్వం దీనిపై స్పందించింది. ఏర్పాటుకు సిద్ధమైంది. శ్రీకాకుళంలో యూనివర్సిటీ ప్రతిపాదన అంటూ ఈ ఏడాది లేదంటూ ప్రభుత్వం వాదించింది. ఎంఎల్‌సిగా దీనిపై ప్రశ్నించడం, ఆందోళనకు పూనుకోవడం వల్ల అక్కడ యూనివర్సిటీ ప్రారంభించారు.

ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడేందుకు కృషి చేస్తున్నాను. వీరికి సంబంధించి అనేక సౌకర్యాల సాధనకు కృషి కొనసాగిస్తున్నాం. బిల్డింగ్ పీనలైజేషన్ పథకం గృహ యజమానులకు వర్తించేందుకు ప్రభుత్వం సవరణ చేసింది. ఇప్పుడు అపార్టుమెంట్లకు కూడా వర్తించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాం. మున్సిపాల్టీల్లో, నగర పాలకసంస్థల్లో వేకెంట్ లాండ్ టాక్స్ యాక్ట్‌పై ప్రజలకు ఇబ్బంది లేకుండా ఈ సమస్యపై పోరాడతాం. విద్యార్థుల కోసం డిగ్రీ కాలేజీల్లో కంప్యూటర్ సెంటర్లు ప్రభుత్వం ప్రారంభించింది. నిరుద్యోగులకు కూడా దీన్ని విస్తరించాలని డిమాండ్ చేస్తున్నాం. కమ్యూనికేషన్ స్కిల్స్‌ను నిరుద్యోగుల్లో పెంచేందుకు తగిన కృషికోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాను. ఇప్పటివరకూ సాధించినవి, భవిష్యత్తులో సాధించాల్సినవి పోరాటాల ద్వారానే సాధ్యమవుతాయి. మామూలుగా చెబితే పరిష్కరించే స్థితిలో ప్రభుత్వం తీరు లేదు. మరిన్ని పోరాటాలు చేయడం, ఒత్తిడి తేవడం వల్లే సమస్యలు పరిష్కారమవుతాయి. యువత దీనికి అనుగుణంగా మసలుకోవలసి ఉంది. వారి పక్షాన, వారికి ముందుండి పోరాడేందుకు తగిన కృషి చేస్తాను. రాష్ట్రప్రభుత్వం కార్యాలయాల్లో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులు, కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై భవిష్యత్తులో పోరాడి, వారి హక్కుల సాధనకు కృషి చేస్తాం.

-ప్రజాశక్తి ప్రతినిధి, విజయనగరం.

ఎల్లకాలం బతికి ఉంటామనుకుని అధ్యయనం చెయ్యి. రేపే చనిపోతాననుకున్నట్టుగా జీవించు.

-గాంధీ.

స్థానిక సంస్థల ఉద్యోగుల్లో

వృత్తి నైపుణ్యం పెరగాలి

జివిఎంసి కమిషనర్ ఎంకె మీనా

స్థానిక సంస్థల ఉద్యోగుల్లో వృత్తి నైపుణ్యం తక్కువగా ఉందని జివిఎంసి కమిషనర్ ముఖేష్‌కుమార్ మీనా అన్నారు. వృత్తి నైపుణ్యం పెంచేందుకు శిక్షణ అవసరమని చెప్పారు. ప్రజాశక్తి ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... మౌలిక సదుపాయాల కల్పన, ప్రజారోగ్యం తదితర అంశాల్లో అనేకమార్పులు వస్తున్నాయని చెప్పారు. వీటిపై కూడా స్థానిక సంస్థల ఉద్యోగులకు ఎప్పటికప్పుడు శిక్షణ అవసరమని అన్నారు. దీనిద్వారా మాత్రమే ఉద్యోగుల నుంచి మెరుగైన విధి నిర్వహణను ఆశించగలమని చెప్పారు. స్థానిక సంస్థల ఉద్యోగుల్లో ప్రస్తుతమున్న నైపుణ్యం తీవ్ర నిరాశ కలిగిస్తోందని అన్నారు.

విధాన నిర్ణయాల్లో మరింత స్వేచ్ఛ ఉండాలి

స్థానిక సంస్థల్లో విధాన నిర్ణయాల విషయంలో కమిషనర్‌కి ఇంకాస్త స్వేచ్ఛ అవసరమని మీనా అభిప్రాయపడ్డారు. విధాన పరంగా చాలా నిర్ణయాలు స్థాయీసంఘం, కౌన్సిల్ తీసుకుంటాయని అన్నారు. రోజువారీ వ్యవహారాల్లో కమిషనర్‌కి తగినంత స్వేచ్ఛ ఉందని అన్నారు. చట్టంలో ఫ్లెక్సిబిలిటీ ఉందని పేర్కొన్నారు. స్థాయీసంఘంతోనూ, కౌన్సిల్‌తోనూ కమిషనర్ ఇంటరాక్షన్ ఎక్కువ ఉండాల్సినవసరం ఉందని చెప్పారు. కౌన్సిల్ సమావేశాల్లో జాప్యం కారణంగా కొన్ని అంశాలను వేగంగా ముందుకు తీసుకెళ్లలేకపోతున్న పరిస్థితులు ఉన్నాయని అన్నారు.

చట్ట ప్రకారం ఏమైనా చేయగలిగిన పరిస్థితులు ఉన్నప్పుడు అధికారులు దాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారని కమిషనర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. టౌన్‌ప్లానింగ్‌లో అవినీతి ఎప్పటికీ తగ్గకపోవడానికి ఇదే కారణమని అన్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారాలను తగ్గించాలని, జవాబుదారీతనాన్ని పెంచాలని చెప్పారు. టౌన్‌ప్లానింగ్‌లో ఉండే అవినీతి కారణంగా వెలిసే అక్రమ నిర్మాణాలు భవిష్యత్తు తరాలకు ఇబ్బందిగా మారతాయని అన్నారు.

ప్రజారోగ్యంలో ఎన్నో మార్పులు రావాల్సినవసరం ఉందని అన్నారు. సాంకేతికంగా ఆధునికతను ఈ విభాగం సంతరించుకోవాలని చెప్పారు. పైస్థాయి అధికారుల్లో నైపుణ్యం, కిందిస్థాయి సిబ్బందిలో అంకితభావం పెరగాలని అన్నారు. పారిశుధ్య కార్మికులను పర్యవేక్షించే అధికారులు వారితో మర్యాదపూర్వక ప్రవర్తనను అలవాటుచేసుకోవాలని చెప్పారు. పారిశుధ్య కార్మికుల వేతనాలు పెరగాలని అన్నారు. పారిశుధ్య సొసైటీలు కార్మికుల వేతనాల నుంచి కొంత మొత్తాలను మినహాయించుకోవడం వంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు. పారిశుధ్య నిర్వహణకు ఆధునిక పరికరాలను సమకూర్చుకోవాలని అభిప్రాయపడ్డారు.

జెఎన్ఎన్‌యుఆర్‌ఎంలో టాప్

జెఎన్ఎన్‌యుఆర్‌ఎంలో చాలా నగరాలకంటే విశాఖ ముందుందని కమిషనర్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 62 నగరాల్లో ఈ పథకం అమలవుతోందని చెప్పారు. దేశంలో రెండో గ్రేడ్ కార్పొరేషన్లతోపాటు, రాష్ట్రంలోని హైదరాబాద్, విజయవాడలకంటే కూడా విశాఖ ముందుందని అన్నారు. ఇప్పటికి రూ.1500కోట్ల ప్రాజెక్టులు మంజూరయ్యాయని చెప్పారు. ఇది హైదరాబాద్, విజయవాడలకంటే కూడా ఎక్కువని అన్నారు. మరో రూ.2వేల కోట్ల ప్రాజెక్టులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. జెఎన్ఎన్‌యుఆర్‌ఎం కింద చేపట్టిన పది ప్రాజెక్టుల్లో ఏడింటిని డిసెంబరు నాటికి పూర్తిచేయాలని కేంద్రం ఆదేశించిందని తెలిపారు. ఎర్రిగెడ్డ ఆధునీకరణ, ఎస్ఎల్ కాలువ ఆధునీకరణ, తాటిపూడి పైప్‌లైన్, టిఎన్ఆర్-ఎండాడ- కొమ్మాది పైప్‌లైన్, ఓల్డ్ సిటీలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, యాతపాలెం, శ్రీనగర్, వడ్లపూడి రీసెటిల్‌మెంట్ పనులు డిసెంబర్‌నాటికి పూర్తవుతాయని చెప్పారు. • బిఆర్‌టిఎస్ 2010నాటికి, భూగర్భ డ్రైనేజీ 2010నాటికి పూర్తవుతాయని తెలిపారు. ఎన్‌యుఆర్‌ఎం ఇళ్లు 13వేలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇందులో 8వేల ఇళ్లు డిసెంబరు నాటికి, మిగతావి మార్చినాటికి పూర్తవుతాయని తెలిపారు.

ఎన్‌యుఆర్‌ఎంకి సంబంధించి ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ విభాగాన్ని ఏర్పాటుచేయకపోవడం లోపంగా పేర్కొన్నారు. చాలా కార్పొరేషన్లు ఈ విభాగాలను ఏర్పాటుచేసుకున్నాయని, ప్రాజెక్టుల విషయంలో మనం ముందున్నా, వీటిని ప్రత్యేకించి పర్యవేక్షించే ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ విభాగాన్ని ఏర్పాటుచేసుకోలేకపోవడం లోపమని అన్నారు. జెఎన్ఎన్‌యుఆర్‌ఎం పనుల్లో నాణ్యత పాటిస్తున్నామని, ప్రత్యేక ఏజెన్సీ ఈ బాధ్యతలు నిర్వహిస్తోందని చెప్పారు.

పత్రికలంటే నాకు చాలా భయం. కానీ నేను చనిపోయిన తరువాత కూడా ప్రతి పదేళ్లకోసారి సమాధి నుంచి లేచిమరీ కొన్ని పత్రికలు కొని చదవాలన్నది నా కోరిక. -లూయీస్ బున్యుయేల్, స్పానిష్ సినీ దర్శకుడు.



గ్రేటర్ అభివృద్ధిపై సంతృప్తి

మేయర్ పులుసు జనార్ధనరావు

గ్రేటర్ విశాఖలో జరుగుతున్న అభివృద్ధిపై మేయర్ పులుసు జనార్ధనరావు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆగస్టు 15 ప్రత్యేక సంచిక కోసం ప్రజాశక్తి ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, మేయర్‌గా మిగిలి ఉన్న పదవీకాలంలో మరింత అభివృద్ధికి కృషిచేస్తానని చెప్పారు. జెఎన్ఎన్‌యుఆర్ఎం నిధులతో గ్రేటర్ విశాఖ రూపురేఖలు మారిపోతాయని అన్నారు. నగరంలో భూగర్భ డ్రైనేజీ పనులు శరవేగంతో జరుగుతున్నాయని చెప్పారు. గ్రేటర్ విలీన ప్రాంతాల్లో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ముడసర్లోవలో ఎకో పార్క్, కన్వెన్షన్ సెంటర్, ఆడిటోరియం నిర్మించబోతున్నామని చెప్పారు. పన్నుల వసూళ్లను మెరుగుపరచడానికి జిఐఎస్ వ్యవస్థను ఏర్పాటుచేయబోతున్నామని అన్నారు.

గాజువాక అభివృద్ధిపై ఎక్కువ దృష్టిపెడుతున్నారన్న విమర్శపై మేయర్ మాట్లాడుతూ, గ్రేటర్‌లో కలిసిన గాజువాక, విలీన గ్రామాలు అభివృద్ధి చెందలేదుకాబట్టే ఆ ప్రాంతాల్లో ఎక్కువ పనులు చేస్తున్నామని చెప్పారు. ఈ ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సినవసరం ఉందని అన్నారు. పాత నగరపాలక సంస్థలో ఉన్న చాలా ప్రాంతాలు అభివృద్ధి చెందాయని, అందుకే అభివృద్ధి చెందని విలీన ప్రాంతాలపై దృష్టిపెడుతున్నామని చెప్పారు.

చట్టంలో మేయర్‌కి ఏ విధమైన అధికారాలూ లేవని అన్నారు. వివిధ ప్రాంతాల్లో పర్యటించినప్పుడు దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడం కోసం రూ.10 లక్షల వరకూ పనులను మంజూరుచేసే అధికారం మేయర్‌కి ఉండాలని అభిప్రాయపడ్డారు. రూ.20లక్షల వరకూ పనులకు కమిషనర్‌కి, మేయర్‌కి జాయింట్ పవర్ ఉండాలని చెప్పారు. కమిషనర్‌కి, మేయర్‌కి మధ్య సంబంధాలకు సంబంధించి సర్దుకుని వెళ్లకపోతే విభేదాలు తప్పవని, సమన్వయంతోనే ముందుకు వెళ్లాలని అన్నారు. కౌన్సిల్‌ని నడపడంపై తనకు సంతృప్తి ఉందని అన్నారు. క్లిష్టమైన పరిస్థితుల్లోనే కౌన్సిల్‌లో వివిధ అంశాలపై ఓటింగ్ పెడుతున్నానని చెప్పారు.

చిరు ద్వారానే బలహీనవర్గాలకు న్యాయం

జిల్లా ఆయిల్ ట్యాంకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తమ్మినాయుడు



మెగాస్టార్ చిరంజీవి ద్వారానే బడుగు, బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని జిల్లా ఆయిల్ ట్యాంకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తమ్మిన నాయుడు పేర్కొన్నారు. ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 61 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా రాష్ట్రంలో 80 శాతానికిపైగా బడుగు, బలహీన వర్గాలకు రాజకీయపరమైన అన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రజల కోరిక మేరకు రాజకీయాల్లోకి వస్తున్న నాయకునిగా చిరంజీవినే చూస్తున్నామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా చిరంజీవి పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. రాజకీయ నాయకులు ప్రజలను కేవలం ఓటర్లుగానే భావిస్తూ ఎన్నికల సమయంలో ఆచరణకు సాధ్యం కాని హామీలిచ్చి, గెలిచిన తరువాత సమస్యలు పరిష్కరించడం లేదని విమర్శించారు. కోట్లాది మంది ప్రజలు చిరంజీవి ప్రారంభించబోయే పార్టీ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. తాను కూడా చిరుబాటలో నడిచి పలు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు.

నాకు విజయరహస్యం తెలీదుకాని ఓటమికి రహస్యం తెలుసు. అందరినీ సంతోషపెట్టడానికి ప్రయత్నించటమే ఓటమికి కారణం. -బిల్‌కోస్బీ

నియోజకవర్గాలు రూపురేఖలు

పునర్విభజన తరువాత జిల్లా రూపు రేఖలు మారిపోయాయి. అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య **15కి,** లోక్‌సభ స్థానాలు **3కి** పెరిగాయి. పరవాడ, చింతపల్లి, విశాఖ-**1**, విశాఖ-**2** నియోజకవర్గాలు రద్దయ్యాయి. వీటిస్థానంలో అరకు, విశాఖ తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ, గాజువాక నియోజకవర్గాలు ఏర్పడ్డాయి.

జిల్లాలో అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన తరువాత వాటి రూపురేఖలు, స్వరూపస్వభావాలు మారిపోయాయి. దీంతో రాజకీయ పార్టీల బలాబలాల అంచనాల్లో కూడా మార్పులొచ్చాయి. పునర్విభజన తరువాత జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 13 నుంచి 15కి, ఎంపీల సంఖ్య రెండు నుంచి మూడుకు పెరిగింది. విశాఖ, అనకాపల్లి లోక్‌సభ స్థానాలకు కొత్తగా అరకు వచ్చి చేరింది. గతంలోనున్న పరవాడ, చింతపల్లి, విశాఖ-1, విశాఖ-2 అసెంబ్లీ నియోజకవర్గాలు రద్దయి వీటిస్థానంలో అరకు (ఎస్‌టి), విశాఖ తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ, గాజువాక నియోజకవర్గాలు ఏర్పడ్డాయి.

గతంలో విశాఖ వన్, టు, పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలుగా ఉండే నగరంలో కొత్తగా ఐదు నియోజకవర్గాలు ఏర్పడ్డాయి. విశాఖ తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గాలుగా ఏర్పాటయ్యాయి. గాజువాకలోని కొన్ని ప్రాంతాలు ఇప్పటివరకూ పెందుర్తి నియోజకవర్గంలో ఉండేవి. నగరంలోని వార్డులు 50 నుంచి 72కు పెరగడంతో వీటిలో గాజువాక మండలంలోని వార్డులను చేర్చి గాజువాక నియోజకవర్గంగా ఏర్పాటుచేశారు. మిగిలిన వార్డులను విభజించి నాలుగు నియోజకవర్గాలుగా విభజించారు. గతంలో వలే పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో పెదగంట్యాడ, పెందుర్తి మండలాలు కొనసాగుతున్నాయి. జిల్లాలోని 43 మండలాలు 15 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోనున్నాయి. ఇప్పటివరకూ చింతపల్లి నియోజకవర్గంలో ఉండే గొలుగొండ మండలం కొత్తగా నర్సీపట్నం నియోజకవర్గంలో చేరింది. నర్సీపట్నం నియోజకవర్గంలో ఉండే కోటవురట్ల మండలం పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో చేరింది. అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో యథావిధిగా కశింకోట, అనకాపల్లి మండలాలున్నాయి. చింతపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఉండే చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు మండలాలు పాడేరు నియోజకవర్గంలో చేరాయి. పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉండే ముంచింగుపుట్టు, పెదబయలు, డుంబ్రిగుడ, హుకుంపేట మండలాలతో పాటు విజయనగరం జిల్లా ఎస్.కోట అసెంబ్లీ నియోజకవర్గంలో ఉండే అరకువేలీ, అనంతగిరి మండలాలతో కలిపి కొత్తగా అరకు నియోజకవర్గం ఏర్పడింది. ఉత్తరాపల్లి నియోజకవర్గంలో ఉండే కె.కోటపాడు మాడుగుల నియోజకవర్గంలో చేరింది. చోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎటువంటి మార్పులేదు. భీమిలి నియోజకవర్గంలో ఆనందపురం, పద్మనాభం, భీమునిపట్నం మండలాలతోపాటు గతంలో పెందుర్తి నియోజకవర్గంలో ఉండే విశాఖ రూరల్ మండలం కూడా చేరింది. గ్రేటర్ విశాఖలో భాగమైన పెదగంట్యాడ, పెందుర్తి మండలాలతోపాటు పరవాడ, సబ్బవరం మండలాలతో కలిపి పెందుర్తి నియోజకవర్గం ఏర్పడింది.

జిల్లాలో విశాఖ, అనకాపల్లి లోక్‌సభ స్థానాలకు కొత్తగా అరకు లోక్‌సభ స్థానం వచ్చి చేరింది. విశాఖ లోక్‌సభ స్థానం పరిధిలో ఉండే పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం అనకాపల్లి లోక్‌సభ పరిధిలో చేరింది. విజయనగరం జిల్లాకు చెందిన ఎస్.కోట అసెంబ్లీ నియోజకవర్గం యథావిధిగా విశాఖ లోక్‌సభ పరిధిలోనే ఉంది.

కొత్తగా ఏర్పడే అరకు లోక్‌సభ పరిధిలో విజయనగరం జిల్లాకు చెందిన కురుపాం, పార్వతీపురం, సాలూరు, శ్రీకాకుళం జిల్లాకు చెందిన పాలకొండ, విశాఖజిల్లాకు చెందిన అరకు, ➤

పత్రికలు పదునైన పదాలతో వ్యాఖ్యానించగలిగినప్పుడే పత్రికా స్వాతంత్ర్యం గౌరవం పొందుతోందని భావించ వచ్చు. -గాంధీ

పాడేరు, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి.

అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ప్రాంతాలు

1. భీమిలి: ఆనందపురం, పద్మనాభం, భీమునిపట్నం, విశాఖపట్నం రూరల్ మండలాలున్నాయి.

2. విశాఖపట్నం తూర్పు: విశాఖ అర్బన్, మండలం (భాగం), విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటి నుంచి 11, 53 నుంచి 55 వార్డులు.

3. విశాఖ దక్షిణం: విశాఖ అర్బన్, మండలం(భాగం), కార్పొరేషన్ పరిధిలో 12 నుంచి 34 వరకు, 42,43, 46,48 వార్డులు.

4. విశాఖ ఉత్తరం: విశాఖ అర్బన్, మండలం(భాగం), కార్పొరేషన్ పరిధిలోని 36 నుంచి 41 వరకు, 44,45, 49 నుంచి 52 వార్డుల వరకు.

5. విశాఖ పశ్చిమ: విశాఖ అర్బన్, మండలం(భాగం) కార్పొరేషన్ పరిధిలోని 35, 56 నుంచి 71 వార్డుల వరకు.

6. గాజువాక: గాజువాక మండలం

7. చోడవరం: చోడవరం, బుచ్చయ్యపేట, రావికమతం, రోలుగుంట మండలాలు.

8. మాడుగుల: మాడుగుల, చీడికాడ, దేవరాపల్లి, కె.కోటపాడు మండలాలు

9. అరకులోయ (ఎస్టి): ముంచింగుపుట్టు, పెదబయలు, డుంబ్రిగుడ, అరకులోయ, హుకుంపేట, అనంతగిరి మండలాలు

10. పాడేరు (ఎస్టి): పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు మండలాలు.

11. అనకాపల్లి: కశింకోట, అనకాపల్లి మండలాలు.

12. పెందుర్తి: పెదగంట్యాడ, పరవాడ, సబ్బవరం, పెందుర్తి మండలాలు.

13. యలమంచిలి: రాంబిల్లి, మునగపాక, అచ్యుతాపురం, యలమంచిలి మండలాలు

14. పాయకరావుపేట (ఎస్‌సి): కోటవురట్ల, నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్.రాయవరం మండలాలు.

15. నర్సీపట్నం: నాతవరం, గోలుగుండ, నర్సీపట్నం, మాకవరపాలెం మండలాలు.

విశాఖ జిల్లాలోని పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనున్న అసెంబ్లీ నియోజకవర్గాలు:

విశాఖపట్నం: ఎస్.కోట, భీమిలి, విశాఖ తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గాలు.

అరకు (ఎస్టీ): పాలకొండ (ఎస్టీ), కురుపాం(ఎస్టీ), పార్వతీపురం(ఎస్సీ), సాలూరు(ఎస్టీ), అరకులోయ (ఎస్టీ), పాడేరు(ఎస్టీ), రంపచోడవరం (ఎస్టీ) అసెంబ్లీ నియోజకవర్గాలు.

అనకాపల్లి: చోడవరం, మాడుగుల, అనకాపల్లి, పెందుర్తి, యలమంచిలి, పాయకరావుపేట, నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గాలు.

ఆజాద్

ఆదాయ వనరుల పెంపునకు కృషి



భీమిలి మున్సిపల్ కమిషనర్ పురుషోత్తం

పట్టణ ప్రజలు, పాలకవర్గం సహాయ సహకారాలతో పురపాలక సంఘంలో ఆదాయ వనరుల పెంపునకు కృషి చేస్తున్నట్లు భీమునిపట్నం మున్సిపల్ కమిషనర్ పి.పురుషోత్తం తెలిపారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ, 2006-07 సంవత్సరంలో రూ.90లక్షల ఆస్తిపన్ను వసూలు చేయాల్సివుండగా, రూ.70 లక్షలు వసూలైందన్నారు. నీటిఛార్జీలు రూ.29 లక్షలకుగాను రూ.18 లక్షలు, ఖాళీ స్థలాల పన్ను (విఎల్‌టి) రూ.5లక్షలకు గాను రూ.4లక్షలు వసూలు చేశామన్నారు. 2007-08లో ఆస్తిపన్ను రూ. కోటీ 42 లక్షలు వసూలు చేయాల్సివుండగా, రూ. కోటీ 37 లక్షలు వసూలైందన్నారు. నీటిఛార్జీలు రూ.44 లక్షలకు గాను రూ.27లక్షలు, ఖాళీ స్థలాల పన్ను రూ.4.50 లక్షలకు గాను రూ.3.60 లక్షలు వసూలు చేశామన్నారు. మున్సిపాలిటీ ఆర్థిక పరిపుష్టికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు.

ఉద్యోగులు, కార్మికులు, పేద ప్రజల ప్రయోజనాల పరిరక్షణకు అంకితభావంతో అహర్నిశలూ కృషి చేస్తూ, దిగ్విజయంగా 28 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రజాశక్తి దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు. రాబోయే కాలంలోనూ ఇదే పంథాలో ముందుకుసాగాలని కోరుకుంటూ...

మానవుల స్వేచ్ఛ అనేది పత్రికా స్వాతంత్ర్యంపైనే ఆధారపడి ఉంటుంది.

-థామస్ జెఫర్సన్, అమెరికా మాజీ అధ్యక్షుడు

ప్రజాశక్తికి పర్యాయపదమైన సంపాదక సారథి ఎంహెచ్

ఎం హెచ్ రాజకీయ వాదోపవాదాలలో నిశితమైన వినూత్న శైలి ప్రవేశపెట్టారు. దానికి ప్రాణం వర్గ చైతన్యం కాగా దాని శక్తి రాజకీయ విధానం. మహాకవి శ్రీశ్రీ కవిత్వంలో తెలుగు భాషను పోరాట భాషగా చేస్తే ఎంహెచ్ కలం రాజకీయ వర్గ చైతన్య భరితమైన భావజాలానికి పద సంపద సమకూర్చింది.

తెలకపల్లి రవి

రాజధాని నగరంలో ప్రజాశక్తి సాహితీ సంస్థ భవన సముదాయం విశాల వినూత్న ప్రాంగణంగా మోటూరు హనుమంతరావు పేరిట రూపుదిద్దుకోవడం ఎంతైనా ముదావహం. ఆయన పేరిట భవనం ప్రారంభోత్సవం జరుపుకుంటున్న సందర్భంలో ఆయన విప్లవ జీవితంలో విలక్షణ వ్యక్తిత్వాంశాలూ మదిలో మెదులుతాయి. ప్రజాశక్తి స్థాపన, పరిరక్షణ, నిర్వహణ, విస్తరణ అన్నింటితో ఆయనది అవినాభావ సంబంధం. ఆయన ప్రజాశక్తికి పర్యాయపదం. సంపాదకుడుగానూ సారథిగానూ సుదీర్ఘకాలం పాటు ఆయన ఈ పత్రికకు ఆద్యుడూ బాధ్యుడూ కూడా.

1917లో గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా వెల్లటూరులో పేద రైతు కుటుంబంలో పుట్టిన ఎంహెచ్ పాఠశాల దశలోనే స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని అందిపుచ్చుకున్నారు. 1930 నుంచే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనడం ప్రారంభించారు. విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్రధారి. 1943లోనే గుంటూరు జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి అయ్యారు. రాష్ట్రంలోనూ దేశంలోనూ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేక స్థానం ఆక్రమించిన ఆ ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్రధారి అయ్యారు. కొరటాల సత్యనారాయణతో సహా ఎందరికో పార్టీ సభ్యత్వం ఇచ్చారు. కళా సాహిత్యాల పట్ల ప్రత్యేకాసక్తి గల ఎంహెచ్ ప్రజానాట్యమండలికి మార్గదర్శకుడుగా ప్రజా కళా సృజనకు దోహద పడ్డారు. శ్రీశ్రీ మొదలుకొని నిన్నమొన్నటి యువ రచయితల వరకూ ఎందరితోనో ఆయనకు అనుబంధముంది. జమున మొదలుకొని శారద వరకూ గుమ్మడి నుంచి మాదాల రంగారావు వరకూ భిన్నతరాల నటీనటులు ఆయనకు సుపరిచితులే. వాస్తవానికి ఆయనలో ఆఖరి



వరకూ కనిపించని కళాకారుడుండేవాడు. దిగంబర కవిత్వం నిరసన పేరుతో సభ్యతా ప్రమాణాలను కూడా తోసిపుచ్చే కసిత్వంగా తయారై తర్వాత విరసంలోకి పయనం కట్టినప్పుడు జరిగిన చర్చలో ఆయన పాత్ర చాలా కీలకమైంది. సాహిత్యోద్యమం పై మార్క్సిస్టు అవగాహన పేరుతో ఆయన రాసిన పుస్తకం చాలా విలువైంది.

ప్రపంచాన్ని మార్చడమే నీ లక్ష్యం అయినట్లయితే శక్తివంతమైన, సులువైన ఆయుధం పత్రికేనని నేను గాఢంగా విశ్వసిస్తాను.

- టామ్ స్టాపర్డ్

With Best Compliments from...
PRAJASAKTI
28 YEARS
Celebration
VEANKATA RAMANA
VR
DEVELOPERS PVT. LTD.
VEANKATA RAMANA
DEVELOPERS PRIVATE LIMITED
Site Office : Near Panchayati Office,
Purushottapuram Village, Pendurthi Mandal, Visakhapatnam
Cell : 94406 24222 Site : 0891 - 2750209
Corporate Office : Plot No. 1284, Road No. 64, Jubilee Hills,
Hyderabad. Ph: 040 - 23550355

1948లో అవిభక్త కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడుగా ఎన్నికైన ఎంహెచ్ అనేక కీలకమైన తీర్మానాలూ, నివేదికలు, పత్రాల రూపకల్పనలో ముఖ్య పాత్రవహించారు. నిర్బంధాల, నిషేధాల మధ్య రహస్యంగా పనిచేస్తూ వీర తెలంగాణా సాయుధ పోరాటానికి సహాయమందించారు. అప్పటి ప్రజాశక్తి పత్రిక ప్రభుత్వ దాడిలో ధ్వంసమైన తర్వాత 'జనత' పత్రిక తీసుకురావడానికి తొలి సన్నాహాలు చేశారు. ఇంతలోనే 1949 మేలో అరెస్టయ్యారు. నరక కూపాలుగా రాక్షసత్వ కేంద్రాలుగా వున్న నాటి జైళ్లలో కూడా వీరోచిత పోరాటాలలో పాల్గొని అమరులైన వారి సరసనే ఆయనా వున్నారు. 1952లో విడుదలైన వెంటనే రేపల్లె నియోజక వర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు పోటీ చేసి అప్పటి రాష్ట్ర మంత్రి కల్లూరి చంద్రమౌళిపై విజయం సాధించారు. విశాలాంధ్ర కోసం అనేక కరపత్రాలు, పుస్తకాలు రాశారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాసనసభలో ఉప నాయకులుగానూ బాధ్యతలు నిర్వహించారు. అప్పట్లో హోరాహోరీగా జరిగిన ఎన్నికల పోరాటంలోనూ, తర్వాత కూడా పార్టీ ప్రచారానికి శక్తివంతమైన ప్రచారాయుధాలందించారు. సమైక్య రాష్ట్ర సాధనకై పోరాడుతున్న నాటి సందర్భానికి తగినట్టు 'విశాలాంధ్ర' పత్రికను ప్రారంభించగా 1953 జూన్‌లో ఆయన సంపాదకుడుగా ఎన్నికయ్యారు. నాటి నుంచి అర్థశతాబ్ది పాటు వెలువడిన పార్టీ పత్రికలన్నింటిలోనూ ఆయన ప్రత్యక్ష పాత్ర వుంది. కారాగారంలో వున్నా రహస్య జీవితంలో వున్నా శాసనసభ్యునిగా వున్నా పార్టీ కార్యదర్శిగా వున్నా విశాలాంధ్ర, జనశక్తి, ప్రజాశక్తి దిన, వార పత్రికలన్నింటికీ ఆయన జీవనాడి అయ్యారు. రాజకీయ విధానాన్ని సూటిగా వివరించడంలోనూ, కమ్యూనిస్టులపై దుష్ప్రచారాలను శక్తివంతంగా తిప్పికొట్టడంలోనూ ఆయనది ఒక గొప్ప వరవడి.

యాభయ్యవ దశకంలో కమ్యూనిస్టులపై కాంగ్రెస్ అనేక నీచాతినీచమైన దాడులకు దిగినప్పుడు దాన్ని అక్షరాయుధాలతో వమ్ము చేయడంలో ఎంహెచ్ పాత్ర మరవురానిది. విశ్వవిద్యాలయాల్లో చదువుకోకపోయినా కుటుంబానికి కూడా పాండిత్య నేపథ్యం లేకపోయినా స్వయం కృషితోనే ఆయన భాషా పాటవం పెంచుకున్నారు. జనంలోంచి వచ్చిన మనిషి గనక మాటకు వుండే తూకం ఆయనకు బాగా తెలుసు. అంతకుముందు మద్దుకూరి చంద్రం కూడా సంపాదకుడుగా సులభ శైలిలో రాస్తాడని పేరున్నా ఎంహెచ్ రాజకీయ వాదోపవాదాలలో నిశితమైన వినూత్న శైలి ప్రవేశపెట్టారు. దానికి ప్రాణం వర్గ చైతన్యం కాగా దాని శక్తి రాజకీయ విధానం. మహాకవి శ్రీశ్రీ కవిత్వంలో తెలుగు భాషను పోరాట భాషగా చేస్తే ఎంహెచ్ కలం రాజకీయ వర్గ చైతన్య భరితమైన భావజాలానికి పద సంపద సమకూర్చింది. మార్క్సిస్టు మేధావులు పండితులూ అనేక మంది వుండొచ్చు. కాని ఆ భాషను సిద్ధాంత రాజకీయ ప్రచారానికి శక్తిమంతంగా వాడుకోదగిన వారు తక్కువే. ఈ విషయంలో ఎంహెచ్, మాకినేని బసవపున్నయ్య అగ్రగణ్యులు. గ్రామీణ జీవితంలోని సహజ భాషను ప్రాచీన శతకాలు, అధునిక సాహిత్యాలలోని భాషా ప్రయోగాలనూ మేళవించి దానికి ఆధునికాంగ్ల పోకడలను కలగలపి అన్నిటినీ మించి మార్క్సిస్టు భావజాలాన్ని మేళవించి వారు అతి శక్తివంతమైన రాజకీయ భాషను వాడుకలోకి తెచ్చారు. 'తీరు తెన్నులు' పేరుతో ఎంహెచ్ విశాలాంధ్రలో నిర్వహించిన శీర్షిక అప్పట్లో ప్రసిద్ధం. దారీ తెన్నూ అన్న మాట అంతకుముందు ఎక్కువగా వుంటే దాన్ని తీరు తెన్నులుగా ఆయన వాడుకలోకి తెచ్చిన మాటకు మొదట భాషావేత్తలు అభ్యంతరాలు పెట్టారు గాని అదే ఆచరణలో నిలబడిపోయింది.

విశాలాంధ్ర తర్వాత జనశక్తి కాలంలోనూ ఎంహెచ్ కలం పదునైన రచనలే అందించింది. రాష్ట్రంలో సిపిఎంకు ఆయన తొలి కార్యదర్శిగా ఎన్నికై పద్దెనిమిది సంవత్సరాలు ఆ బాధ్యతలు నిర్వహించారు. ఈ కాలంలోనే నక్సలైట్ విచ్ఛిన్నాన్ని సైద్ధాంతికంగానూ నిర్మాణ పరంగానూ ఎదుర్కొని పార్టీని కంటికి రెప్పలా కాపాడేందుకు అగ్రగామిగా నిలిచారు. వాస్తవానికి 1964, 1968 రెండు సందర్భాల్లోనూ రాష్ట్రంలో సిపిఎం పునాదిని పరిరక్షించడంలోనూ, రాజకీయ వైఖరిని చాటిచెప్పడంలోనూ ఆయనదే ప్రథమ పాత్ర. ఈ పోరాట క్రమంలోనే ఆయన భాష పదునెక్కింది. వర్గ నైశిత్యం ఇనుమడించింది. కమ్యూనిస్టు ఉద్యమంలో మితవాద అతివాదాలకు ఎడాపెడ ధోరణులని ఆయనే నామకరణం చేశారు. సూత్రబద్ధం, కంకణధారులుగా పనిచేయడం, నికరంగా నిలబడటం, సలాం గొట్టడం వంటి పదాలను ఆయన బాగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. పడికట్టు పదాలు, కమ్యూనిస్టు పరిభాష అని గేలి చేసే అనేకమంది దాని వెనక వుండే సిద్ధాంత బలాన్ని సహించలేకనే అలా మాట్లాడుతుంటారు. కాని మళ్లీ ఆ పదాలనే పట్టుకు వేళ్లాడుతుంటారు! పదాలమధ్య దీరాలివ్వడం ద్వారా అదనపు భావాన్ని స్ఫురింపజేయడం ఆయన విధానం. 'కష్టజీవుల కడుపు గొట్టడం ప్రజాస్వామ్యమూ, దాన్ని ప్రతిఘటించడం ఫాసిజమూనా?' అన్నప్పుడు వేరే వ్యాఖ్య లేకుండానే భావం చేరిపోతుంది. 'వీర తెలంగాణా యోధులు ఎత్తినవి తెల్ల జండాలు కాదు: ఎర్రజండాలు' వంటి శీర్షికలు రాజకీయంగా ఉర్రూతలూపేవి. 'సంక్షోభంలో సంక్రాంతి', 'యువతరానికి వెలుగుబాట సోషలిజం', 'కారు చీకటిలో కాంతిరేఖలు', 'విశాలాంధ్రలో విషాదఛాయలు' వంటి శీర్షికలన్నీ బాగా ఆకర్షించాయి.

విశాలాంధ్ర తర్వాత జనశక్తి కాలంలోనూ ఎంహెచ్ కలం పదునైన రచనలే అందించింది. రాష్ట్రంలో సిపిఎంకు ఆయన తొలి కార్యదర్శిగా ఎన్నికై పద్దెనిమిది సంవత్సరాలు ఆ బాధ్యతలు నిర్వహించారు. ఈ కాలంలోనే నక్సలైట్ విచ్ఛిన్నాన్ని సైద్ధాంతికంగానూ నిర్మాణ పరంగానూ ఎదుర్కొని పార్టీని కంటికి రెప్పలా కాపాడేందుకు అగ్రగామిగా నిలిచారు. వాస్తవానికి 1964, 1968 రెండు సందర్భాల్లోనూ రాష్ట్రంలో సిపిఎం పునాదిని పరిరక్షించడంలోనూ, రాజకీయ వైఖరిని చాటిచెప్పడంలోనూ ఆయనదే ప్రథమ పాత్ర.

నేను ఈ రోజు ఏ అంశంపైనైనా వందల కొద్దీ పదాలు రాయగలను. ఇది నాకు పాత్రికేయ వృత్తి వల్లే అబ్బింది - డేవిడ్ బెర్రీ

1964, 1966లలో కూడా ఎంహెచ్ మళ్లీ జైలు జీవితం అనుభవించారు. 1975-77 మధ్య ఇందిరాగాంధీ ఎమర్జన్సీ కాలంలో కఠోరమైన రహస్య జీవితం గడిపారు. ఆయనను అరెస్టు చేసేందుకు అప్పటి జలగం వెంగళరావు ప్రభుత్వం వారంటు జారీచేసి ఇంటిగోడపై అతికించి కక్షగట్టి వ్యవహరించింది. వాటన్నిటి మధ్య అజ్ఞాత జీవితం గడుపుతూనే ఆయన అత్యవసర పరిస్థితిపై అక్షరాయుధాలు కురిపించారు. 'అంజి' అన్న చిన్నప్పటి పేరుతో ఇందిరా, సంజయ్‌ల నిరంకుశ పాలనను అపహాస్యం చేసే రచనలు చేశారు. సంజయ్ గాంధీని బాలభానుడని కాంగ్రెస్ నేతలు ఆకాశానికెత్తుతుంటే 'రాజు వెడలె' పేరుతో ఆయన వ్యంగ్య రచన చేస్తూ 'అయితే సాయింత్రం కనిపించదు కదా' అని ప్రశ్నించారు! సెన్సార్ నిబంధనలను ధిక్కరించి ప్రజాశక్తి వారపత్రిక వాటిని ప్రచురించడం అప్పట్లో పెద్ద సంచలనం. మరో వైపున ఆ కాలంలోనే సిపిఎం 'రావు' పేరుతో రాజకీయంగా ఉత్తేజం కలిగించే పలు రచనలతో పాటు రోజెన్ బర్గ్‌ల జీవిత కథను ధారావాహికంగా రాసి ప్రచురించారు. 1981 అఖిలపక్ష ఉద్యమం సందర్భంలోనూ అదేవిధంగా ఉత్తేజమిచ్చారు. అదే సంవత్సరం ప్రజాశక్తి దినపత్రిక పున: ప్రారంభమైనప్పుడు రాష్ట్రకార్యదర్శిగానూ, శాసనమండలి సభ్యుడుగానూ వుంటూనే పత్రికా బాధ్యతలు కూడా నిర్వహించాలని పార్టీ చేసిన నిర్ణయాన్ని శక్తివంచనలేకుండా అమలు జరిపారు.

ప్రజాశక్తి దినపత్రికను ప్రజలందరి పత్రికగా తీర్చిదిద్దే సందర్భంలో సమతుల్యత దెబ్బతినకుండా చూసేందుకు ఆయన ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. వాస్తవికత, వార్తా ప్రాధాన్యత, రాజకీయ దృష్టి ఏదీ దెబ్బతినకుండా సమాచారం అందించాలని తాపత్రయపడేవారు. 1984లో ఎన్‌టిఆర్‌ను నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటు పొడిచిన సందర్భంలో సాగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమం నెలరోజులూ దానిపైనే సంపాదకీయాలు రాస్తూ వచ్చారు. మరో వైపున ఆ పోరాటంలో ఉపన్యాసకుడుగానూ అన్ని చోట్లా పర్యటించారు. ఈ ద్వంద్వ బాధ్యతా పోషణ ఆయన ఎప్పుడూ చేస్తూ వచ్చారు. మరీ ముఖ్యంగా పార్టీ కార్యకర్తలపై దాడులు, హత్యాకాండలు జరిగినప్పుడు హుటాహుటిన తరలివెళ్ళేవారు. అక్కడ దారుణాన్ని ఖండించి రావడంతో పాటు పత్రికలోనూ రాసేవారు. అందుకే ఆయన సవ్యసాచి. రాజీలేని వర్గ పటిమకు మారుపేరైన ఎంహెచ్, దివాళాకోరు ధోరణులను ఎప్పుడూ సహించేవారు కాదు. 'చచ్చిన చేప వాలున పడి కొట్టుకుపోతుంది. బతికిన చేప ఎదురీదుతుంది' అనేది ఆయన తరచూ చేసే ప్రయోగం. పార్టీపై దుష్ప్రచారం చేసేవారినుద్దేశించి 'గాజుకొంపల్లో కూచుని రాళ్లు రువ్వడం' అనేవారు(అద్దాల మేడలో అనకుండా గాజుకొంప అనడం ఆయన జీవద్భాషలో భాగం) 1986లో ఆయన రాజ్యసభకు ఎన్నికైనా పత్రిక బాధ్యతలను నిర్వహిస్తూ వచ్చారు. ఇంచుమించు అప్పుడే సోవియట్‌లో గోర్బచెవ్ నాయకత్వంలోకొచ్చాక ప్రవేశపెట్టిన దిగజారుడు విధానాలు ఆయనకు చాలా ఆగ్రహావేదనలు కలిగించాయి. వాటిని ఇక్కడ కొందరు ఆకాశానికెత్తుతుంటే ఆయన వాటి ప్రమాదకర పోకడలను గురించి హెచ్చరిస్తూ వచ్చారు. ధర్మరాజు జూదంలో ద్రౌపదితో సహా అన్నింటినీ పణంగా పెట్టినట్టు గోర్బచెవ్ సోషలిజానికే తిలోదకాలిస్తున్నాడని ముందుగా హెచ్చరించిన వారిలో ఆయన ముఖ్యులు. చివరకు 1991 ఆగష్టులో ఆ దేశమే విచ్ఛిన్నమైన తర్వాత కూడా సోషలిజం అజేయమని దృఢంగా ప్రకటించిన ధీమంతుడు ఎంహెచ్.

ప్రజాశక్తి సంపాదకుడుగానే గాక నిర్వాహక సంస్థ కన్వీనర్‌గానూ ఎంహెచ్ దానికి సంబంధించిన ప్రతి చిన్న నిర్ణయంలోనూ భాగస్వామిగా వున్నారు. ఏదైనా లోతుగా పరిశీలించి అన్ని కోణాల నుంచీ ఆలోచించి అడుగు వేయడం తప్ప హడావుడి ఆయనకు తెలియదు. మధ్యలో కొంత కాలం చిక్కులెదుర్కొని నాలుగు పేజీలకు తగ్గినా మళ్లీ నిలదొక్కుకుని మరింత విస్తరణ దిశగా ప్రజాశక్తిని నడవడంలో పార్టీ పత్రిక సహచరులతో పాటు ఆయన పాత్రా ప్రధానమైంది. రాజకీయ పత్రికలు నడపడం కష్టమన్న మాటను పూర్వపక్షం చేస్తూ ప్రజాశక్తి ఈ రోజు తొమ్మిది ఎడిషన్లుగా వెలువడుతున్నదంటే దీని వెనుక ఎంహెచ్ కృషి అమోఘం. పత్రికతో పాటు అందులో పనిచేసే సిబ్బందిని కన్నబిడ్డల్లా ప్రేమిస్తూ వారి కష్టసుఖాలకు ప్రతిస్పందిస్తూ ఆయన అందరికీ పెద్దదిక్కుగా నిలిచారు. మరోవైపున శ్రుతిమించిన స్వార్థంతో దిగజారిన వారిని అంతే గట్టిగా ఈసడించుకున్నారు.

ప్రజాజీవితంలో ప్రమాణాలకు ఆయన పెట్టింది పేరు. ఎన్ని బాధ్యతలు నిర్వహించినా వీసమెత్తు విమర్శలకు ఆస్కారమివ్వకుండా జీవితం గడిపారు. అందుకే ఆయన పట్ల కమ్యూనిస్టులే గాక అన్ని పార్టీల వారూ అమితమైన గౌరవం ప్రదర్శిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోనేగాక దేశవ్యాపితంగానూ కమ్యూనిస్టు ఉద్యమాన్ని సరైన దిశలో నడపడానికి అంకితమైన అగ్రనేతలలో ఆయన ఒకరుగా నిలిచిపోయారు. 1943లో గుంటూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా మొదలైన ఆయన జీవన ప్రస్థానం అరవయ్యేళ్ల పాటు అదే బాటలో అంకితభావంతో నడిచి 1998లో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యత్వం వరకూ సాగింది. ప్రజాశక్తి వ్యవస్థాపక సంపాదకుడైన ఎంహెచ్ దాని విస్తరణను కళ్లారా చూసి సంతోషించగలిగారు. ఆయన కుటుంబంయావత్తూ ముఖ్యంగా సతీమణి ఉదయంగారు, కుమార్తెలు డాక్టర్లు టాన్యా, ఉష, అల్లుళ్లు రంగారావు, సుధాకర్ తదితరులందరూ కమ్యూనిస్టు ఉద్యమ పథంలోనే కొనసాగుతున్నారు. ప్రజాశక్తిని, ప్రజా ఉద్యమాన్ని కుటుంబంగా భావించిన ఎంహెచ్ నుంచి స్ఫూర్తి పొందిన వారంతా ఆయన ఆశయాలను మరింత ముందుకు తీసుకుపోవడానికి దీక్షాబద్ధులై వున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో కలుషిత రాజకీయావరణంలో వ్యాపారాత్మక మీడియా విజృంభణకు ప్రత్యామ్నాయంగా ప్రజానుకూల పత్రికా నిర్వహణకు ప్రతీకగా ప్రకాశిస్తున్న ప్రజాశక్తి నూతన భవన ప్రవేశ సందర్భంలో ఎంహెచ్‌కిదే నివాళి. అరుణాంజలి.

జర్నలిజం నిన్ను చంపివేస్తుంది. కానీ నువ్వు అలాంటి స్థితిలో ఉన్నప్పుడు నిన్ను బతికించేది అదే - హోరేస్ గ్రీలీ

క్లుప్తంగా....

తెలుగు పత్రికారంగ పరిణామం

1914లో మద్రాసు నుంచి దినపత్రికగా కాశీనాథుని నాగేశ్వర్రావు సారథ్యంలో 'ఆంధ్రపత్రిక' ఆవిర్భావం అప్పటికి తెలుగు పత్రికా రంగంలో ఒక గొప్ప ముందడుగు. సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణాలో ప్రారంభించిన 'గోల్కొండ' పత్రిక నైజాం పాలన నిజస్వరూపాన్నీ, స్వాతంత్రోద్యమ ఆవశ్యకతనూ చాటిచెప్పింది.

తొలి తెలుగు పత్రిక : భారతదేశంలో పత్రికా ప్రచురణ ప్రారంభమైన యాభై ఏళ్ళ తరువాత 1832-35 మధ్య కాలంలో తొలి తెలుగుపత్రిక ప్రచురితమైంది. 1835లో ప్రచురితమైన 'వృత్తాంతి'నే అలా గుర్తించారు. దీనికి ముందు 'సత్యదూత', 1832లో 'మద్రాసు క్రానికల్' (తెలుగు, తమిళం కలిపి) పత్రికలున్నట్టు చెబుతున్నా ఆధారాల్లేవు. 1842లో స్థాపించిన 'వర్తమాన తరంగిణి' రెండో తెలుగు పత్రిక.

మత ప్రచారానికే ప్రాధాన్యత: 1835-60 మధ్య కాలంలో వెలువడిన పత్రికలన్నీ వార్తలనిస్తూనే మత ప్రచారాన్ని ప్రముఖంగా తీసుకున్నాయి. వృత్తాంతి, సత్యదూత, హితవాది వంటి పత్రికలు క్రైస్తవ మత ప్రచార కేంద్రాలుగా మారాయి. ముస్లిములు ప్రారంభించిన 'వర్తమాన తరంగిణి' హిందువుల భావాలకు కేంద్రంగా పనిచేసింది. వీటి రచనల్లో పరమత ద్వేషం కొట్టొచ్చినట్టుండేదని సిపి బ్రౌన్ పేర్కొన్నారు.



పత్రికా స్వాతంత్ర్యం ప్రజల స్వేచ్ఛకు రక్షణ కవచం వంటిది. నిరంకుశ ప్రభుత్వం పత్రికల నోరు నొక్కలేదు

- థామస్ జెఫర్సన్

గాడిచర్ల హరిసర్వోత్తమరావు

నిర్బంధాలకోర్చిన తొలి జర్నలిస్టు

తాను రచించిన వ్యాసాల కారణంగా మూడు సంవత్సరాలకు పైగా కఠిన కారా గార శిక్షనను భవించిన జర్న లిస్టు గాడిచర్ల హరిసర్వోత్తమ రావు. రాయలసీమ ప్రాంతంలో జన్మించిన గాడిచెర్ల మద్రాసు(చెన్నై) విద్యాలయంలో ఎంఎ పట్టా పొందారు. తరువాత రాజమండ్రిలో ఉపాధ్యాయ శిక్షణ పొందుతూనే వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్నారు. 'స్వరాజ్య' పత్రికలో 'విపరీత బుద్ధి' అనే శీర్షికతో "అరెరె ఫరంగీ క్రూరవ్యాఘ్రమా, నిష్కారణంగా నీవు ముగ్గురు భారతీయులను ఒక్కసారిగా పొట్టను పెట్టుకుంటివి గదా!" అంటూ తమిళనాడులో జరిగిన పోలీసుల కాల్పులను ఖండిస్తూ ఒక వ్యాసం రాశారు. దీనితోపాటు "సాత్విక ప్రతిఘటన-నిష్ఫలత్వం' పేర అప్పట్లో బెంగాల్‌లో ప్రవేశపెట్టిన "రాజద్రోహకర సభల చట్టాన్ని" నిరసిస్తూ మరో వ్యాసాన్ని రాశారు. "యుద్ధం అనివార్యం" అనే రీతిలో "మాతృ సందర్శనం- రాబోవు యుద్ధం" వ్యాసాన్ని కూడా రాశారు. మూడు వ్యాసాలూ బ్రిటీష్ పాలకులకు ఆగ్రహం కలిగించాయి. హరిసర్వోత్తమరావుపై రాజద్రోహం నేరాన్ని మోపుతూ 1908 జూన్ 18వ తేదీన అరెస్టు చేశారు. ఆయన చేసిన రాజద్రోహ నేరానికి కింది కోర్టు విధించిన శిక్ష ఏ మాత్రం చాలదని హైకోర్టు మూడు సంవత్సరాలకు శిక్షను పెంచింది. రాజద్రోహం నేరం కింద ఇంతటి దారుణ జైలు శిక్షను అనుభవించిన హరిసర్వోత్తమరావు గారితో మాట్లాడటానికి అనేకమంది భయపడిన రోజులవి. తొలి తెలుగు దినపత్రికను ప్రారంభించిన కాశీనాథుని నాగేశ్వరరావుగారు ఆయనను 'ఆంధ్రపత్రిక' దినపత్రికకు మొదటి సంపాదకుడుగా నియమించే సాహసానికి సిద్ధపడ్డారు. అప్పట్లో దత్త మండలాల పేర వాడుకలో వున్న ప్రాంతానికి రాయలసీమ అన్న పేరును ప్రచారం చేసింది గాడిచెర్లే. అలాగే 'ఎడిటర్' అన్న ఇంగ్లీషు పదాన్ని తెలుగులో "సంపాదకుడు" అని మొదట వాడినది కూడా ఆయనే. ఆ తరువాత కాలంలో ఆయన క్రియాశీల రాజకీయాల నుండి విరమించి గ్రంథాలయ ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేశారు. ఆంధ్ర గ్రంథాలయోద్యమ కార్యాలయాన్ని విజయవాడలో ఆయన పేరిట నిర్మించారు.

సాహిత్యం, సంఘ సంస్కరణల వైపు చూపు: 19వ శతాబ్ది రెండో భాగంలో పత్రికల దృష్టి సాహిత్యం, సంఘ సంస్కరణల వైపు మళ్ళింది. 1871లో భాషా సాహిత్యాభివృద్ధి లక్ష్యంగా 'ఆంధ్ర భాషా సంజీవని' మాస పత్రికగా మొదలైంది. ఈ పత్రికలోనే మొదటిసారి ప్రకాశం పంతులు 'ఆంధ్ర' అన్నపదం వాడారు. అభ్యుదయ భావాలకు కేంద్రంగా 1872లో బందరు నుండి 'పురుషార్థ ప్రదాయిని' ప్రారంభమైంది. కులాచారాలు, సంఘ సంస్కరణలు, వితంతు వివాహాల ఆవశ్యకత గురించీ, ప్రకృతి, పదార్థ విజ్ఞాన శాస్త్రాంశాల గురించీ ఇది చర్చించింది. ఆ తరువాత మద్రాసు, నెల్లూరు, విశాఖల నుండి ఇలాంటి పత్రికలు మొదలయ్యాయి.

పంతులు గారి పత్రికలు : సంఘంలోని దురాచారాలపై దాడిచేస్తూ సంస్కరణోద్యమాలకు కేంద్రంగా ప్రకాశం పంతులు ఆధ్వర్యంలో 1874లో 'వివేక వర్ధిని' అనే పత్రికను స్థాపించారు. ఆయన సహాయంతోనే సత్య సంవర్ధిని, చింతామణి, రాజయోగితో పాటు మహిళాభ్యుదయం కోసం 'సతీహిత బోధిని' హాస్యం పండిస్తూ 'హాస్య సంజీవని' పత్రికలు నడిపారు. వ్యవస్థ లోపాలను పెకిలించే ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం, సంపాదకీయం, సంఘ సంస్కరణల వంటి ఎన్నింటికో సానబట్టిన ఆయన కలం బ్రిటీష్ పాలనలోని దురాఘాతాలవైపుకు మళ్ళలేదు. వారి పాలన తెచ్చిన మార్పులు ఆ కోణాన్ని చూడనీయలేదు. 1887లో గురజాడ సారథ్యంలో వెలువడిన 'ప్రకాశిక'తో పాటు ఇలాంటి అనేక పత్రికలు వెలువడ్డాయి. 1885లో వెలువడిన 'ఆంధ్ర ప్రకాశిక' ఈ పరిధి దాటి తెలుగు ప్రజలను రాజకీయంగా తట్టిలేపింది.

స్వాతంత్ర్యం లక్ష్యంగా తరువాత పత్రికలు : 20వ శతాబ్ది ప్రసవించిన పత్రికలన్నీ రాజకీయ చైతన్య గీతికలాలపించాయి. స్వరాజ్యం, తెలుగుజాతి ఐక్యత అన్న భావాలు ఆ పత్రికల పేర్లలోనే తొణికిసలాడాయి. దేశ భక్తి కొండా వెంకటప్పయ్య ప్రారంభించిన 'కృష్ణా పత్రిక', గాడిచర్ల హరి సర్వోత్తమరావు చేపట్టిన 'స్వరాజ్య', ముద్దూరి అన్నపూర్ణయ్య, క్రొవ్విడి లింగరాజు నిర్వహించిన 'కాంగ్రెస్', భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 'జన్మభూమి' వ్యాపారం కోసమో, లాభాల కోసమో కాకుండా స్వాతంత్ర్య పిపాసతో, రాజకీయ లక్ష్యాలతో కదం తొక్కాయి. తరువాత వచ్చిన ఆంధ్ర పత్రిక, ఆంధ్రప్రభ, ప్రజాశక్తి, విశాలాంధ్ర ఇదే వరవడిలో మరిన్ని ముందడుగులేశాయి. వీటిలో కొన్నిటికి ఉద్యమకారులే పత్రికా సంపాదకులుగా నిలిచారు. దేశభక్తి, సంఘ సంస్కరణలు, భాషా వికాసం, వాడుక భాషోద్యమం, భాషా ప్రాతిపదికన ఐక్యత వంటి బీజాలను నాటడంలో నిర్బంధాలకు సైతం గురైన ఈ పత్రికలు లాభాల కోసం వెనుదిరిగి చూడలేదు. 1908లో బొంబాయి నుంచి

తాపీ ధర్మారావు

నూతన వరవడికి బాటలేసిన 'ఆంధ్ర విశారద'

ప్రముఖ సాహితీవేత్తగానూ, చక్కని సినీ రచయితగానూ ప్రఖ్యాతి చెందిన 'ఆంధ్ర విశారద' తాపీ ధర్మా రావుగారు కొత్త తరానికి కావలసిన కొత్త తరహా తెలుగు పత్రికలను అందించిన మేటి పాత్రికేయుడు. ఆయన అనేక పత్రికలకు సంపాదకత్వ బాధ్యతలను నిర్వహించిన సాహితీ పాత్రికేయుడు. నేటి ఒరిస్సాలోని బరంపురంలో 1887లో జన్మించిన తాపీవారు కందుకూరి వీరేశలింగం ప్రభావంతో సంఘ సంస్కరణ కాంక్ష వ్యక్తం చేశారు. తొలుత గ్రాంథిక భాష పట్ల మొగ్గుచూపారు. మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో 1909లో బిఏ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడైన ఆయన 1912లో 'కొండెగాడు' అనే పత్రికను నిర్వహించారు. ఆ తరువాత జస్టిస్ పార్టీ అధికార పత్రిక ' సమదర్శిని' ఎడిటర్‌గా నియమితులయ్యారు. రాజకీయాలను సాహిత్యాన్ని సముచిత రీతిలో కలగలిపే వారు. ఆ తరువాత పిఠాపురం రాజు స్థాపించిన పీపుల్స్ పార్టీ తరపున ప్రారంభించబడిన "జనవాణి" పత్రికకు సంపాదకుడిగా వ్యవహరించారు. ఆ పత్రికను పూర్తిగా వ్యవహారిక తెలుగులో నిర్వహించి నేటి జర్నలిజానికి బాటవేసిన తొలి సంపాదకుడాయన. 'జనవాణి' పత్రికలోనే నార్ల వెంకటేశ్వరరావు న్యూస్ ఎడిటర్‌గా పూర్తిస్థాయి పాత్రికేయుడిగా అభివృద్ధి చెందారు. 'జనవాణి' మూతపడిన తరువాత 'కాగడా' పేరుతో ఒక వారపత్రికను నిర్వహించారు. అది రెండేళ్ళే నడిచింది. కొన్నాళ్లకు 'జనవాణి' పేరిట వారపత్రికను ప్రారంభించారు. అది కమ్యూనిస్టు తదితర అభ్యుదయ శక్తులపై తీవ్ర నిర్బంధ విధానం సాగుతున్న కాలం. అలాంటి పరిస్థితుల్లో జనవాణి పత్రికకు, అంతకుముందు ప్రజాశక్తి దినపత్రికలో పని చేసిన తన కుమారుడు మోహనరావు, బొమ్మారెడ్డిగార్లను ఉప సంపాదకులుగా నియమించి, ప్రగతిశీల పత్రికగా వెలుగొందడానికి అవకాశం కల్పించారు. కాటూరు ఎలమర్రుల్లో జరిగిన ఘోర దురంతాలను బట్టబయలు చేయడానికి, కమ్యూనిస్టు తదితర అభ్యుదయవాదుల కార్యకలాపాల ప్రచురణకు అవకాశం కల్పించారు. 'కొండెగాడు', 'కొత్వాల్ సందేహి' అనే మారు పేర్లతో వందలాది వ్యాసాలను రాసేవారు.ఆయన రచించిన పలు విమర్శనాత్మక గ్రంథాలు- 'దేవాలయాల మీద బూతుబొమ్మలెందుకు? 'పెళ్ళి-దాని పుట్టుపూర్వోత్తరాలు', 'కొత్త పాళీ' 'ఇనుప కచ్చడాలు' వంటి గ్రంథాలను తెలుగు ప్రజలకు అందించారు. 'మాలపల్లి', 'రైతుబిడ్డ' వంటి సామాజిక కోణాలు చూపే చలనచిత్రాలకు సంభాషణలూ రాశారు. ప్రథమాంధ్ర అభ్యుదయ రచయితల మహాసభకు అధ్యక్షత వహించారు. 'తాతాజీ' అని అందరి ఆదరాభిమానాలను మెండుగా చూరగొన్న తాపీ ధర్మారావుగారు 1973 మే 8వ తేదీన కన్నుమూశారు.

భవిష్యత్తులో చరిత్ర మన గురించి ఏం చెపుతుందో తల్చుకుంటే కలవరమే. అయితే ఆధునిక మనిషి పత్రికలను ప్రేమించేవాడనే ఓ విశేషణం మాత్రం ఉండనే ఉంటుంది- అల్బర్ట్ కామస్

వారపత్రికగా 1914లో మద్రాసు నుంచి దినపత్రికగా కాశీనాథుని నాగేశ్వరరావు సారథ్యంలో 'ఆంధ్రపత్రిక' ఆవిర్భావం అప్పటికి తెలుగు పత్రికా రంగంలో ఒక గొప్ప ముందడుగు. సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణా ప్రాంతంలో ప్రారంభించిన 'గోల్కొండ' పత్రిక నైజాం పాలన నిజస్వరూపాన్నీ, స్వాతంత్రోద్యమ ఆవశ్యకతనూ చాటిచెప్పింది. ఈ పత్రికే తెలంగాణా ప్రాంతంలోని అనేక మంది అజ్ఞాత కవులనూ, రచయితలనూ పత్రికారంగ యవనికపై నిలిపింది. 1925లో అర్ధవార పత్రికగా 1947లో దినపత్రికగా మొదలైన ఇది 1966లో మూతపడింది. అడవి బాపిరాజు సంపాదకత్వంలో హైదరాబాద్ సంస్థానంలో నడిచిన 'మీజాన్' తెలుగు భాషకూ, జాతీయోద్యమ ప్రేరణకూ ఎన్నదగ్గ వన్నెలద్దింది. నార్ల సంపాదకత్వంలో గోయంకా ఆధ్వర్యంలో 1938లో ప్రారంభమైన 'ఆంధ్రప్రభ' ప్రతికారంగానికి నూతన సుగంధాలందించింది. ఇది నేటికీ నడుస్తోంది. తాపీ ధర్మారావు సారథ్యంలో నడిచిన 'జనవాణి' వ్యవహారిక భాషోద్యమ కేంద్రంగా భాసిల్లింది.

ఉద్యమ వారధులుగా పత్రికలు : 1947కు ముందు ప్రారంభమైన పత్రికలన్నీ జాతీయోద్యమ సారథులుగా నిలిస్తే అదే కాలంలో ఆ పరిధిని దాటి మరికొన్ని పత్రికలు పీడిత ప్రజా ఉద్యమాలకు వారధులు నిర్మించాయి. వీటి సారథులుగా నిలిచినోళ్ళు జైళ్ళపాలై ఆస్తులు పోగొట్టుకున్నారు. రహస్యంగా నడిచిన వాటిలో 'వీరభారతి', 'రెడీ', 'జయ భారతి', 'రామదుందుభి', 'రేపే', 'స్వతంత్ర భారతి' వంటి పత్రికలున్నాయి. దీని సంపాదకుడు మద్దూరి అన్నపూర్ణయ్య రాసిన రచనలకు రెండేళ్ళు జైలుపాలయ్యారు. భగత్‌సింగ్ ఉరిపై 'వీరబలి' పేరిట సంపాదకీయం రాసిన క్రొవ్విడి లింగరాజు రెండేళ్ళు జైలుపాలయ్యారు. తరువాత దీని సంపాదకత్వం చేపట్టిన రామచంద్రుని వెంకటప్పకు కూడా జైలు తప్పలేదు. మద్దూరితో పాటు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో ఉంటూ పుచ్చలపల్లి సుందరయ్య మార్క్సిస్టు బీజాలను నాటారు. ఈ లక్ష్యాల కోసం 1937లో 'నవశక్తి' పత్రికకు పురుడు పోశారు. అధికారికంగా ఇది కాంగ్రెస్ సోషలిస్టు పత్రికే అయినా దీన్ని నడిపింది పుచ్చలపల్లి సుందరయ్య, కంభంపాటి సత్యనారాయణ వంటి కమ్యూనిస్టు యోధులు. దీనిపై నిర్బంధం ప్రయోగించాక నాటి బెజవాడ (నేటి విజయవాడ) కేంద్రంగా 'స్వతంత్ర భారతి' పేరిట మరో పత్రికను రహస్యంగా నడిపారు. సైకిళ్ళపై రహస్యంగా దీన్ని పాఠకులకు అందిచడం కూడా అప్పటి విప్లవోద్యమంలో ఒక భాగమైంది. ఈ పని చేసినందుకు లంకా జోగారావు, కొండేపూడి లక్ష్మీనారాయణలను బందరు పోలీసులు చిత్రహింసలు పెట్టారు. విజయవాడ మొగల్రాజపురం కేంద్రంగా 1942లో 'ప్రజాశక్తి' కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రికగా వెలువడింది. ఇక్కడ వెలసిన ప్రజాశక్తి నగర్ తెలంగాణా పోరాట యోధులకు రక్షణ స్థావరంగా కూడా విరాజిల్లింది. ఇది స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా కార్మిక, రైతాంగ పోరాటాలకు, తెలుగు ప్రజల సమైక్యతా ఉద్యమాలకు బాసటగానూ ఫాసిస్టు వ్యతిరేక భావాల విస్ఫోటనంగానూ నిలిచింది. మద్దుకూరి చంద్రశేఖర్‌రావు, తుమ్మల వెంకట్రామయ్య, విద్వాన్ విశ్వం, సెట్టి ఈశ్వరరావు, అనిశెట్టి సుబ్బారావు, మహీధర రామ్మోహన్‌రావు తదితరులు ఈ పత్రికా సిబ్బందిగా ఉన్నారు. 1948లో ప్రభుత్వం ఈ ప్రెస్ మీద దాడిచేసి ధ్వంసం చేశాక పార్టీ ప్రచారావసరాల కోసం 'జనత' అనే మాసపత్రికను నడిపారు. తాపీ ధర్మారావు గారి 'జనవాణి'ని కూడా కమ్యూనిస్టులు తమ ప్రచార వేదికగా వాడుకున్నారు. తిరిగి 1951లో 'ప్రజాశక్తి' వారపత్రికగా మొదలై 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' నినాదం ముందుకొచ్చాక దీనికి 'విశాలాంధ్ర' అని పేరు పెట్టారు. ఈ దశలోనే మోటూరు హనుమంతరావు సంపాదక బాధ్యతలు చేపట్టారు. కమ్యూనిస్టు ఉద్యమ చీలికల్లో ఇది సిపిఐ పరమైనప్పుడు 1963లో 'జనశక్తి'ని ప్రారంభించి అది నక్సలైట్ల చేతుల్లోకెళ్ళాక తిరిగి 1968లో 'ప్రజాశక్తి' వారపత్రికగా ఆపై 1981 ఆగస్టు నుండి దినపత్రికగానూ నడుస్తోంది. ఆ తరువాత ప్రజాశక్తి సాహితీసంస్థ ఆధ్వర్యంలో తొమ్మిది కేంద్రాల నుండి ప్రచురితమౌతోంది.

సురవరం ప్రతాప్‌రెడ్డి

తెలంగాణాలో తొలిదినపత్రిక స్థాపకులు

తెలంగాణా ప్రాంతంలో తొలి దినపత్రికను స్థాపించి, నిర్వ హించిన ఘనత సురవరం ప్రతాపరెడ్డిగారిదే. ఈనాటి పరిశోధకులకు "ఆంధ్రుల సాంఘిక చరిత్ర" అనే ఆధార గ్రంథాన్ని రచించిన ప్రముఖ చరిత్రకారుడాయన. మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ తాలూకా ఇటికలపూడి గ్రామంలో 1896లో ఆయన జన్మించారు. కర్నూలు, మద్రాసులో విద్యాభ్యాసం చేసి న్యాయవాద వృత్తిని చేపట్టారు. ఆనాటి నిజాం ప్రభుత్వం పెట్టిన ఆంక్షలను అధిగమించి 1929 మే 10వ తేదీన గోల్కొండ పత్రికను ప్రారంభించారు. తొలుత ఆయన 'ఆంధ్ర' అనే పేరుతో పత్రికను స్థాపించడానికి ప్రయత్నించగా నిజాం ప్రభుత్వం నిరాకరించింది. విధిలేక 'గోల్కొండ' పేరుతో పత్రికను ప్రారంభించారు. ఆ పత్రికద్వారా ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలుగు ప్రజలను చైతన్యవంతం చేయడానికి కృషి చేశారు. వారానికి రెండుసార్లు వెలువడే 'గోల్కొండ' పత్రిక కొంతకాలానికి దినపత్రికగా మారింది. తన పత్రికద్వారా ప్రతాపరెడ్డి నిజాం రాష్ట్రంలో ఆంధ్రోద్యమ ఉధృతికి జీవితాన్ని అర్పించారు. అంతకుముందున్న 'ఆంధ్ర జనసంఘం"కు "ఆంధ్ర మహాసభ" అనే పేరును పెట్టింది ఆయనే. 1930 మార్చి 3వ తేదీన మెదక్‌జిల్లాలోని జోగిపేటలో జరిగిన మొట్టమొదటి ఆంధ్రమహాసభకు ప్రతాపరెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఆయనకు అండగా రాజాబహదూర్ వెంకటరామారావుగారు తోడ్పడేవారు. గోల్కొండ పత్రికను 1948 వరకు నిర్వహించారు. ఆ తర్వాత కొంతకాలం నూకల నరోత్తమరెడ్డి సంపాదకత్వం వహించారు. అది 41 ఏళ్ల అనంతరం 1966లో ఆగిపోయింది.

మానవుల స్వేచ్ఛ అనేది పత్రికా స్వాతంత్ర్యంపైనే ఆధారపడి ఉంటుంది

- థామస్ జెఫర్సన్, అమెరికా మాజీ అధ్యక్షుడు.

VIZAG ...ahead

చిన్న మొత్తాలు
అధిక రాబడులు

చిన్న మొత్తాలు పొదుపు పథకాలు అందిస్తాయి మీసొమ్ముకు అధిక వడ్డీ, అధిక భద్రత ఆదాయం పన్ను రాయితీలు

చిన్న మొత్తాలు పొదుపు పథకాలు	-	వడ్డీ రేటు
5 సం॥ల రికరింగ్ డిపాజిట్ ఖాతా	-	10.11%
(6 సం॥ల నెలసరి ఆదాయపథకంలోజోడించిన)		
సీనియర్ సిటిజన్ స్కీమ్	-	9.00% (పన్ను మినహాయింపు వర్తిస్తుంది)
నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (8వ విడత)	-	8.00% (పన్ను మినహాయింపు వర్తిస్తుంది)
5 సం॥ టైం డిపాజిట్ ఖాతా	-	7.50% (పన్ను మినహాయింపు వర్తిస్తుంది)
15 సం॥ ప్రజా భవిష్యనిధి ఖాతా (పి.పి.ఎఫ్)	-	8.00% (పన్ను మినహాయింపు వర్తిస్తుంది)
పోస్టాఫీసు నెలసరి ఆదాయం పథకం	-	8.00% బోనస్ 5%
కిసాన్ వికాసపత్రం	-	8 సం॥ల 7 మాసాల్లో పెట్టుబడి రెట్టింపు
5 సం॥ల రికరింగ్ డిపాజిట్ ఖాతా	-	7.50%
పోస్టాఫీసు టైం డిపాజిట్ ఖాతాలు (1 సం. 2 సం॥లు, 5 సం॥లు)		

6 సం॥లలో లక్షాధికారి ఆవడానికి నాలుగు మార్గాలు

పథకం	పెట్టుబడి	పొందే మొత్తం	సౌకర్యం
1. పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్	ప్రతి నెల రూ.1,100	రూ. 1,00,108	మీ నెలసరి బడ్జెట్‌కి సులువైన పొదుపు మార్గం
2. నెలసరి ఆదాయ పథకముతో జోడించబడిన ఆర్.డి.ఖాతా	ఏక మొత్తంగా రూ. 65,000	రూ. 1,04,133	మీ పెట్టుబడి వెనక్కి తీసుకున్నా లేదా ఆర్.డి. ఖాతాను ముగించినా. ఖాతాను/పథకమును కొనసాగించవచ్చు
3. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్స్	ఏకమొత్తంగా రూ. 65,000	రూ. 1,04,065	ఆదాయం పన్ను లాభాలు సెక్షను 80 (సి) ప్రకారం
4. కిసాన్ వికాస్ పత్రాలు	ఏకమొత్తంగా రూ. 65,000	రూ. 1,00,315	8 సం॥ 7 నెలలలో పెట్టుబడి రెట్టింపు / గడువుకి ముందే 2.1/2 సం॥ల తరువాత డబ్బు వెనక్కి తీసుకొనే సౌకర్యం

శ్రీ పోతురాజు
స్పెషల్ తహశీల్దార్

చిన్న మొత్తాలు
అధిక రాబడులు

మరిన్ని వివరాలకు సంప్రదించండి :
మీ దగ్గరలోని పోస్టాఫీసు / ఎస్.ఎస్.ఎస్.ఏజెంట్/
కలక్టరేట్‌లోని స్పెషల్ తహశీల్దారు

శ్రీ సంజయ్‌కుమార్ ఐ.ఎ.ఎస్.,
జిల్లా కలెక్టర్, విశాఖపట్నం

స్వాతంత్ర్యానంతరం పత్రికలు : స్వాతంత్ర్యానికి ముందు లక్ష్యం కోసం పత్రికలు నడవడంలో ఉద్యమకారులే కాదు, భాషా సంఘ సంస్కరణాభిలాషులూ, దేశభక్తులే కాదు, పత్రికారంగంలో కాలుపెట్టిన పెట్టుబడిదారులు సైతం చేతి చమురు వదిలించుకునే పత్రికలు నడిపారు. ప్రజా జీవితంలో ఉన్నత విలువలను ప్రతిష్టించారు. స్వాతంత్ర్యానంతరం ఇవే పత్రికలు వ్యాపార వర్గాల చేతుల్లోకెళ్ళాయి. ఆ క్రమంలో కొత్త పత్రికలూ పుట్టుకొచ్చాయి. నార్లవారు 'ఆంధ్రప్రభ'ను వీడాక ఆయన సంపాదకత్వంలో కెఎల్ఎన్ ప్రసాద్ పెట్టుబడితో 1960 జూలై ఒకటో తేదీన 'ఆంధ్రజ్యోతి' ప్రారంభమైంది. నార్ల వెంకటేశ్వరరావు వాడుక భాషతో తన కలాన్ని ప్రజలకు చేరువ చేసినా అది కమ్యూనిస్టు వ్యతిరేక భావజాలానికి కేంద్రంగా నిలిచింది. ప్రతికారంగ వ్యాపార ఒడిదుడుకులతో అది 2000లో మూతపడి ఆ తరువాత చేతులు మారి 2002లో కె. రామచంద్రమూర్తి సంపాదకత్వాన పున:ప్రారంభమైంది. పారిశ్రామికవేత్త రామోజీరావు 1974లో విశాఖ కేంద్రంగా ప్రారంభించిన 'ఈనాడు' దినపత్రిక తెలుగు జర్నలిజాన్ని కొత్త మలుపులు తిప్పింది. టాబ్లాయిడ్‌లతో వార్తా ప్రపంచాన్ని ప్రాంతీయంలోకి తీసుకెళ్ళింది. ప్రింటింగ్‌ను ప్రాంతీయం చేసింది. పాఠకాభిరుచికి తగిన మార్పులూ చేర్పులతో అది కొనసాగింది. దాసరి సారథ్యంలో ప్రారంభమైన 'ఉదయం' చేతులు మారి వ్యాపార నష్టాలతో మూతపడింది. నంఫీం పెట్టుబడితో ఎబికె సంపాదకత్వంలో 'వార్త' పత్రిక మొదలైంది. ఆపై 2007లో సూర్యప్రకాశరావు పెట్టుబడితో 'సూర్య' పత్రిక వెలువడింది. రాష్ట్ర ముఖ్యమంత్రి తనయుడు వైఎస్ జగన్ ప్రోద్బలంతో 2008 నుంచి 'సాక్షి' కూడా వెలువడుతోంది.

మారిన ధోరణులు - తప్పిన లక్ష్యం : పత్రిక ప్రారంభ లక్ష్యమే వ్యాపారంగా మారింది. ప్రజల అవసరాన్నీ ఆసక్తినీ వ్యాపార లాభానికి సాధనంగా మార్చుకున్నాయి. వారి పారిశ్రామికోత్పత్తుల ప్రమోషన్‌కు కేంద్రాలయ్యాయి. వ్యాపారంగా మారిన రాజకీయాలకు ఇవి వేదికలయ్యాయి. ఈ ధోరణి స్వాతంత్ర్యం వచ్చాక ప్రారంభమైందని 1952లో జస్టిస్ రాజాధ్యక్ష నేతృత్వంలో ఏర్పడిన తొలి ప్రెస్ కమిషన్ పేర్కొంది. పత్రికారంగం పెట్టుబడిదారుల గుప్పెట్లోకి పోయిందని రెండేళ్ల తరువాత ఎం. చలపతిరావు, గోయెల్ నాయకత్వాన ఏర్పడిన రెండో ప్రెస్ కమిషన్ వ్యాఖ్యానించింది. గుత్త సంస్థల అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన మహనలోబిస్ కమిటీ "మాస్ మీడియాపై నియంత్రణ ద్వారా కూడా అధికారం చెలాయించబడుతోంది. ఇందులో దేశీయ పత్రికలు చాలా కీలకమైన పాత్ర నిర్వహిస్తున్నాయి. అవి శక్తిమంతమైనవి. పారిశ్రామిక గ్రూపులకు అనుబంధంగా పనిచేస్తున్నాయి. పత్రికల ప్రత్యక్ష యాజమాన్యం, భాగస్వామ్యం, అడ్వర్టయిజ్‌మెంట్ల ద్వారా అవి తమ అదుపులో ఉంచుకుంటున్నాయి." అని 1962లో ప్రధాన మంత్రికి సమర్పించిన నివేదికలో హెచ్చరించింది. 1964లో నియమించిన జస్టిస్ కెసి దాస్ గుప్తా కమిటీ కూడా "పత్రికలపై గుత్త సంస్థల అదుపాజ్ఞలు కొనసాగుతున్నాయి. ఇవి ప్రజాభిప్రాయాన్ని స్వేచ్ఛగా వెల్లడించడానికి ప్రతిబంధకంగా ఉంటున్నాయి. వ్యాపార వర్గాల ప్రయోజనాలకనుగుణంగా ప్రజల మనసులను మలచడానికి ప్రయత్నిస్తున్నాయి." అని కుండ బద్దలు కొట్టినట్లు వ్యాఖ్యానించింది. పారిశ్రామికవేత్తలయిన రామ్‌నాథ్ గోయెంకా 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్', టాటాలు 'స్టేట్స్ మెన్', బిర్లాలు 'హిందుస్థాన్ టైమ్స్', జైన్స్ 'టైమ్స్ ఆఫ్ ఇండియా', ఎంఆర్ఎఫ్ కంపెనీ 'మళయాళ మనోరమ', 'ది వీక్' మ్యాగజైన్ నడుపుతున్నాయి. రాష్ట్రంలోని పత్రికాధిపతులు కూడా ఇలాంటి వారే. కంప్యూటర్ల మొదలు ప్రింటింగ్ యంత్రాల వరకూ వచ్చిన సాంకేతిక మార్పులు నిర్వహణలోనూ పై తరహా లక్షణాలకు పునాదులేశాయి. ఆర్థిక రంగంలో మొదలైన సంస్కరణలు కూడా ఈ మార్పుల్ని వేగవంతం చేశాయి. ఈ

ముట్నూరి కృష్ణారావు

కలాన్ని ఖడ్గంగా మలిచిన సంపాదకులు

కృష్ణాపత్రిక సంపాదకత్వ బాధ్యతలను చిరకాలం నిర్వహించిన ముట్నూరి కృష్ణారావు ఒక విలక్షణమైన సంపాదకుడుగా పేరు ప్రతిష్టలను సంపాదించుకొన్న వ్యక్తి. స్వాతంత్ర్య ఉద్యమకాలంలో ఆయన సంపాదకత్వంలో నడిచిన కృష్ణాపత్రిక స్వాతంత్ర్య పిపాసకులను ఎంతగానో ఉత్తేజపరిచేది. ఆ రోజుల్లో స్వాతంత్ర్య ఉద్యమానికి పట్టుగొమ్మగా వ్యవహరించిన ఆంధ్ర పత్రికను మితవాద పత్రికగానూ, కృష్ణా పత్రికను అతివాద పత్రికగానూ చాలామంది భావించేవారు. ఆనాడు కృష్ణా, గుంటూరు జిల్లాలు కలిసే ఉండేవి. మచిలీపట్నం ముఖ్య పట్టణంగా ఉండేది. అక్కడినుండి 1902లో కృష్ణాజిల్లా అసోసియేషన్ తరపున దేశభక్త కొండా వెంకటప్పయ్యగారు కృష్ణా పత్రికను వార పత్రికగా ప్రారంభించారు. వేడినందుకుంటున్న వందేమాతరం ఉద్యమకాలంలో కృష్ణా పత్రిక తెలుగు పాఠకులను తన శక్తివంతమైన వ్యాసాలతోనూ, వ్యాఖ్యలతోనూ ఉత్తేజాన్ని కలిగించేది. ఆ పత్రికలో సహాయ సంపాదకుడుగా ముట్నూరి కృష్ణారావు 1903లో చేరారు. కొండా వెంకటప్పయ్యగారు తన న్యాయవాద వృత్తిని వదులుకొని గుంటూరు వెళ్లిపోవడంతో ఆ పత్రికకు కృష్ణారావుగారు ఎడిటర్‌గా పూర్తి బాధ్యతలను స్వీకరించారు. కృష్ణారావుగారి సంపాదకత్వంలో కృష్ణా పత్రిక ఆనాడు దేశవ్యాప్తంగా ఉన్న అతి గొప్ప పత్రికల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. కలాన్ని ఖడ్గంగా ఝుళిపించుతూ నిద్రాణమైన మారు మూలగల తెలుగు ప్రజలను కూడా తట్టిలేపిన మహనీయ సంపాదకుడాయన. ఆయన వద్ద ఎందరెందరో భావి ప్రఖ్యాత జర్నలిస్టులుగా శిక్షణ పొందగలిగారు.

ప్రజలు పత్రికల నుండి చాలా ఆశిస్తారు. కేవలం సరదా కోసం మాత్రమే కాదు.. వారు వాస్తవాలు కూడా కోరుకుంటారు - లూయిస్ హెచ్.లాఫమ్

మార్పుల వల్లే ఎలక్ట్రానిక్ మీడియా, వెబ్ ఎడిషన్ల మొదలు ఇ-పత్రికల వరకు పరిణామం చెందుతున్నాయి. అయినా ప్రింటు మీడియా తన ప్రత్యేకతను నిలుపుకుంటూనే ఉంది.

స్వచ్ఛత, నిష్పాక్షికత పేర ఉద్యమ పత్రికలపై దాడి : పత్రికా రంగం వ్యాపారమయమైందని చెప్పినంత మాత్రాన అవి ప్రజలకేమీ చేయలేదని చెప్పడం ఉద్దేశం కాదు. ప్రకృతి వైపరీత్యాలు, వ్యాధులు, అవినీతి, అక్రమాలు వెలికి తీయడం, పాలకుల రాజకీయ వైఫల్యాలను ఎండగట్టడం వంటి పాత్రలు నిర్వహిస్తున్నాయి. అయినా పత్రికా యజమానులకున్న రాజకీయ అనుబంధాల పరిధిలోనే చివరి రెండు పనులూ చేస్తున్నాయి. ఈ పనికే అవి 'వార్తకు స్వచ్ఛత, నిష్పాక్షికత' పేరిట ఇప్పటికీ ప్రజలకోసమే పనిచేస్తున్న ఉద్యమ పత్రికలు రాజకీయ అనుబంధాలంటూ దాడికి దిగుతున్నాయి. ఈ పేరిట వాస్తవంగా వాటికున్న అనుబంధాన్ని కప్పెట్టుకుంటున్నాయి. ప్రజల పేరిట పాలకులు చేసే నిర్ణయాలు ఎవరికి ఆస్తులు దోచిపెడుతున్నాయి? ఎవరిని దౌర్భాగ్య స్థితికి నెడుతున్నాయి? అనే విషయాలను

మద్దుకూరి అన్నపూర్ణయ్య

జైళ్ళకు వెరవని 'నవశక్తి' స్థాపకులు

తెలుగునాట స్వాతంత్ర్యోద్యమం జనంలోకి చొచ్చుకుపోవడానికి ఆనాడు పత్రికలు చేసిన కృషి అపారమైంది. కృష్ణాపత్రిక, ఆంధ్రపత్రిక ఆనాడు తమదైన శైలిలో పాఠకుల్లో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించడానికి కృషి చేస్తుండగా మరోవైపున ఆనాడు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తగా వున్న మద్దూరి అన్నపూర్ణయ్యగారు "కాంగ్రెస్" అనే పేరుతో ఒక వారపత్రికను ప్రచురించారు. ఆయన ఆ పత్రికలో రాసిన కొన్ని రచనల కారణంగా జైలుశిక్షను అనుభవించవలసి వచ్చింది. గాడిచెర్ల అనంతరం రచనల కారణంగా జైలుశిక్ష అనుభవించింది అన్నపూర్ణయ్య గారే. ఆ తరువాత అన్నపూర్ణయ్యగారు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో చేరిన అనంతరం "నవశక్తి" అనే పేరుతో డిక్లరేషన్ తీసుకొని మరోపత్రికను ప్రచురించారు. ఈ పత్రిక 1937లో తన తొలి సంచిక ముఖపత్రంలో కారల్‌మార్క్స్ చిత్రాన్ని ప్రచురించడం విశేషం. నవశక్తి పత్రికను ప్రచురించడానికి తనకు పిత్రార్జితంగా వచ్చిన రెండెకరాల ఆస్తిని అమ్మి దీనిని నడిపారు. ఆ పత్రిక ఆ తరువాత తను సభ్యుడుగా వున్న కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ పక్షాన ప్రచురించినా, ఆ తర్వాత ఆ పార్టీలో కమ్యూనిస్టుల ఆధిపత్యం వుండటం మూలంగా అది తొలి కమ్యూనిస్టు పత్రికగానే పరిగణించబడింది. తొలుత రాజమండ్రి నుండి ప్రచురించబడిన ఆ పత్రిక ఆ తర్వాత విజయవాడ నుండి మద్దుకూరి చంద్రశేఖరరావు ప్రధాన సంపాదకుడుగా వెలువడింది. ఆయనతోపాటు కంభంపాటి సీనియర్, తుమ్మల వెంకట్రామయ్య, సుందరయ్యగార్లు సంపాదకత్వ బాధ్యతను నిర్వహించారు.

కాశీనాథుని నాగేశ్వరరావు

తొలి తెలుగు దినపత్రిక స్థాపకులు

తెలుగులో పూర్తిస్థాయి దినపత్రిక ఆంధ్రపత్రికను స్థాపించి, నిర్వహించిన కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు చిరకాలం స్మరించుకోదగిన మహనీయుడు. నాగేశ్వరరావు గారు 1908 ఆగస్టు 8వ తేదీన ఆంధ్రపత్రికను తెలుగు వారపత్రికగా స్థాపించారు. ఆయన స్వదేశీ పరిశ్రమలను స్థాపించాలన్న వాంఛతో బొంబాయిలో అమృతాంజనం పరిశ్రమను నెలకొల్పారు. తెలుగువారిలో స్వాతంత్ర్య కాంక్షను పెంపొందించాలనే లక్ష్యంతో ఆంధ్రపత్రికను స్థాపించారు. ఆంధ్రపత్రికను 1914 ఏప్రిల్ 1వ తేదీన మద్రాసుకు తరలించి, దానిని దినపత్రికగా వెలువరించారు. రాజద్రోహం నేరం కింద మూడు సంవత్సరాలపాటు కఠిన కారాగార శిక్ష అనుభవించిన గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారితో మాట్లాడేందుకే కొందరు భయపడే ఆ రోజుల్లో ఆయన్ను 'ఆంధ్రపత్రిక' దినపత్రికకు మొదటి సంపాదకునిగా నియమించారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ యజమాని రామనాథ్ గోయెంకా మద్రాస్‌లో 1938లో తెలుగు దినపత్రికగా 'ఆంధ్రప్రభ'ను స్థాపించేవరకూ తెలుగువారికి ఆంధ్రపత్రిక ఏకైక దినపత్రికగా వెలుగొందింది. ఆంధ్రపత్రిక ద్వారా తెలుగు ప్రజలను రాజకీయంగానూ, సాంఘికంగానూ చైతన్య పరిచారు. అంతేకాదు. 'భారతి' అనే సాహిత్య పత్రికను కూడా నెలకొల్పి సాహిత్య, సాంస్కృతిక, కళారంగాలను ప్రోత్సహించారు. తన పత్రిక ద్వారా అనేక మంది పాత్రికేయులను, రచయితలను పెంపొందించడానికి సహాయపడ్డారు. దినపత్రికను నిర్వహించడం ఆ రోజుల్లో ఎంతగానో నష్టదాయకమైనప్పటికీ నాగేశ్వరరావుగారు వెనుకాడకుండా ఆంధ్రపత్రికను కొనసాగించారు. తెలుగు ప్రజలకు దినపత్రికను తొలిసారిగా అందించి మహత్తర సేవచేసిన కాశీనాథుని నాగేశ్వరరావుగారు అత్యంత పూజనీయుడనీ, ఆయన ఫొటోను ప్రజాశక్తి కార్యాలయంలో వుంచడం సముచితమని సుందరయ్యగారు సలహా ఇచ్చారంటే ఆయన కృషి పట్ల ఎంతగా గౌరవాభిమానాలున్నాయో గ్రహించవచ్చు. నాగేశ్వరరావుగారు కృష్ణా, ఉభయగోదావరుల సంయుక్త నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా కేంద్ర శాసనసభకు పెద్ద మెజారిటీతో ఎన్నికయ్యారు.

రిపోర్టర్ కావడం అంటే ప్రపంచయానానికి టికెటు తీసుకోవడమే -జాక్వలిన్ కెన్నెడీ ఒనాసిస్

ఇవి పట్టించుకోవు. ప్రజాశక్తి సాహితీ సంస్థ ఆధ్వర్యంలో నడిచే ప్రజాశక్తితో పాటు విశాలాంధ్ర వంటి పత్రికలు ఈ వాస్తవాన్ని వెలికితెచ్చే ప్రత్యామ్నాయ జర్నలిజానికి, ప్రజా జర్నలిజానికి పునాదులేస్తున్నాయి. బెంగాల్‌లో 'గణశక్తి', కేరళలో 'దేశాభిమాని', తమిళనాడులో 'తీక్కదీర్' వంటి పత్రికలు ఇలాంటి కృషినే చేస్తున్నాయి. ఇవి ఏ పెట్టుబడిదారుల చేతుల్లోనూ లేవు. కనుకే ప్రజల వాస్తవిక సమస్యల వెలికితీత ప్రాతిపదికగా పనిచేస్తున్నాయి.

మద్దుకూరి చంద్రశేఖర్

'ప్రజాశక్తి' తొలి సంపాదకులు

కృష్ణాజిల్లా వెంట్రప్రగడ గ్రామంలో 1907లో జన్మించిన మద్దుకూరి చంద్రశేఖరరావుగారు స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి అనేకసార్లు జైలుశిక్షను అనుభవించారు. ఆ తరువాత అంచెలంచెలుగా కాంగ్రెసు పార్టీలో ఎదిగి 1935-36లో కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికైనారు. ఆ పిమ్మట కొంతకాలం కాంగ్రెసులోనే వామపక్షవాదిగా ఉండి కాంగ్రెసు సోషలిస్టు పార్టీలో చేరారు. అటు పిమ్మట కమ్యూనిస్టు పార్టీలో చేరి నాయకత్వ స్థాయికి ఎదిగారు. కమ్యూనిస్టుపార్టీ ప్రాబల్యంలో ఉన్న కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ నాయకత్వంలో 1937లో రాజమండ్రిలో నెలకొల్పిన 'నవశక్తి' వారపత్రికకు మద్దుకూరి చంద్రశేఖరరావుగారు సంపాదకులుగా వ్యవహరించారు. ఆ తరువాత ఆ పత్రికను విజయవాడకు తరలించారు. నిర్బంధ కాలంలో రహస్యంగా నిర్వహించిన 'స్వతంత్ర భారత్'కు ఆయన సంపాదకుడిగా ఉన్నారు. కమ్యూనిస్టుపార్టీకి బహిరంగంగా పనిచేయడానికి అవకాశాలు ఏర్పడిన తరువాత పార్టీ అధికార పత్రికగా ప్రారంభమైన 'ప్రజాశక్తి' వారపత్రికకు 1942 నుండి 45 వరకూ సంపాదకులుగా ఆయన పనిచేశారు. అటుపిమ్మట 1952లో విశాలాంధ్ర దినపత్రికగా మారినప్పుడు దాని సంపాదకత్వ బాధ్యతలను ఆయన నిర్వహించారు. ప్రారంభంలో ప్రచురించిన నవశక్తి, ప్రజాశక్తి, విశాలాంధ్ర పత్రికలకు సంపాదకత్వాన్ని నెరపిన కారణంగా ఆయనను కమ్యూనిస్టు పత్రికల పితామహుడుగా పేర్కొనడం జరిగింది. పత్రిక సంపాదకుడుగా ఉంటూనే తన వ్యాసాలద్వారా ఆయన అభ్యుదయ సాహిత్య ఉద్యమానికి ప్రజానాట్యమండలి కృషికి ఎంతగానో తోడ్పడ్డారు. తెలుగుప్రజల సాంస్కృతిక పునరుజ్జీవనానికి సహాయపడిన వారిలో ఆయన ప్రముఖులు.

నార్ల వెంకటేశ్వరరావు

తెలుగు జర్నలిజాన్ని మలుపుతిప్పిన సంపాదకులు

తెలుగు దిన పత్రికారంగంలో పెను మార్పులను తెచ్చి, పాఠకుల్లో పత్రికా పఠనం పట్ల ఆసక్తి కలిగించి పత్రికను జనరంజకం చేసిన గొప్ప జర్నలిస్టు నార్ల వెంకటేశ్వరరావు. శీర్షికలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంలోనూ, చూడముచ్చటగా ఉండేలా పేజీ మేకప్‌ను రూపొందించడంలోనూ ఆవిధంగా పత్రికా పాఠకుల సంఖ్యను పెంచడంలో నిశ్చయంగా నార్ల విశిష్టమైన సంపాదకులుగా పేరు ప్రతిష్టలను సంపాదించుకొన్నారు. జనబాహుళ్యంలోకి తెలుగు పత్రిక చొచ్చుకొని పోయేలా నార్ల చేసిన ప్రయత్నాలతో తెలుగు పత్రికారంగం ప్రగతి ముడిపడి ఉందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. నేటి మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌లో 1908 డిసెంబరులోజన్మించిన నార్ల వెంకటేశ్వరరావుకు ఏడేళ్ల వయస్సు వరకూ తెలుగురాదు. ఆ తరువాత ఆయన కుటుంబం 1914లో కృష్ణాజిల్లా కవుతవరం గ్రామంలో స్థిరపడింది. విద్యార్థి దశనుండే నార్ల పత్రికా రంగానికి చేరువయ్యారు. పత్రికల్లో వ్యాసాలు రాయడం ప్రారంభించారు. 'స్వదేశీ సంస్థానాలు' అనే పుస్తకం రాశారు. దానిపై కృష్ణా పత్రికలో ముట్నూరి కృష్ణారావు సంపాదకీయం రాసి ప్రశంసించడంతో 'నేటి రష్యా' అనే మరో పుస్తకం రాశారు. ఆ పుస్తకం కేవలం నెల రోజుల్లోనే నిషేధానికి గురైంది. అనేక చిన్న పత్రికలలో వ్యాసాలు రాసినా ఆయనకు నికరమైన ఉద్యోగం చాలాకాలం వరకూ లభించలేదు. చివరికి తాపీ ధర్మారావుగారి సంపాదకత్వంలో నిర్వహించబడిన 'జనవాణి' దినపత్రికలో న్యూస్ ఎడిటర్‌గా పనిచేయడంతో ఆయన స్థిరమైన పాత్రికేయ జీవితం ఆరంభమైంది. ఆ తరువాత గొయెంకా యాజమాన్యంలో నిర్వహించబడిన ఆంధ్రప్రభ దినపత్రికలో నార్ల చేరి, దాని ఎడిటర్ కావడంతో పత్రిక రూపురేఖల్లో పలుమార్పులను తేగలిగారు. ఆయన సంపాదకత్వంలోనే ఆంధ్రప్రభ సర్క్యులేషన్ బాగా పెరిగింది. ఆ విధంగా నార్ల జర్నలిస్టు జీవితం 1938లో స్థిరత్వం పొందింది. ప్రభ నుండి వైదొలగిన తరువాత 1960లో విజయవాడ నుండి ఆయన కోసమే కె.ఎల్.యస్. ప్రసాద్ ప్రభృతులు స్థాపించిన ఆంధ్రజ్యోతి దినపత్రికకు నార్ల సంపాదకత్వాన్ని నిర్వహించారు. 1977 సంవత్సరంలో ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకత్వానికి ఆయన రాజీనామా యిచ్చి వైదొలిగారు. ఆ స్థానంలో అంతకుముందు నుండి సహసంపాదకుడుగా ఉన్న నండూరి రామమోహనరావు సంపాదకుడుగా వ్యవహరించారు. పాత్రికేయుడుగా నార్ల ఎంత పేరు సంపాదించుకున్నప్పటికీ ఆయన కమ్యూనిస్టు వ్యతిరేకిగా పేరు తెచ్చుకున్నారు. పత్రికల్లో కమ్యూనిస్టు వ్యతిరేక దుష్ప్రచారానికి ప్రాధాన్యత ఇచ్చేవారు.

ఎంత చెడ్డ పత్రిక అయినా మూతపడితే దేశం మరింతగా నియంతృత్వానికి చేరవవయినట్లే. అయితే న్యూయార్క్ హెరాల్డ్ వంటి గొప్ప పత్రికలు ఆగిపోవడం అంటే ఓ అంకితభావపు సాక్షిని చరిత్ర కోల్పోయినట్లే - రిచర్డ్ క్లగర్

Late.Dr.S.JOHN DAVID
Founder

1968 2006

AMG
INDIA INTERNATIONAL

H.O. : CHILAKALURIPETA, GUNTUR DISTRICT

Dr.ARUN KUMAR K.MOHANTY
President & Director

A voluntary Native Christian Organisation, founded by Late Evg.Dr.S.John David, Committed to the service of downtrodden, poor, orphans suffering and aged, irrespective of caste, creed and community. Free food, clothing, education and medi-care to the needy. Running hospitals and educational institutions in 7 Coastal Andhra Districts, Orissa and Tamilnadu.

AMG Director Dr.Arun Kumar Mohanty distributing relief material to Tsunami victims at Nellore

Some 79,100 Beneficiaries of AMG Service Projects

1.	Child Welfare, Education	14,400
2.	Milk Projects	3,300
3.	Day Care Centres	7,000
4.	Health Projects	21,000
5.	Adult Education	13,100
6.	Technical Education	1,600
7.	Old Age Homes	6,700
8.	Rehabilitation Programmes	6,100
9.	Rehabilitation for lepers	3,100
10.	Community Workers	1,600
11.	Prisoners Children	200
12.	Suicide Farmers Children	1,000
	Total Beneficiaries	79,100

AMG PROJECTS

CHILAKALURIPET : • AMG High School • AMG Junior College • AMG Degree College • AMG Deichmann ITC • AMG B.Ed. College • AMG Bible College • Daycare Centres • Milk Projects • Free Clinic / Hospitals • Old Age Homes • Adult Education Centres • Ration for TB. Leprosy Patients **GANAPAVARAM** : • TB. Chest Diagnos Hospital **VISAKHAPATNAM** : • AMG English Medium High School (Bhimili) • AMG English Medium Junior College (Bhimili) • B.Ed College (Bhimili) • Sewing Training Centre (Anakapalli) • Milk Projects • Rehabilitation for Lepers (Vijayanagaram, Simhachalam) • Literature Ministry **KAKINADA** : • AMG Sewing Training Centres • Day Care Centres • AMG English Medium School • Milk Project • Adult Education • Free Clinic • Old Age Home **ELESWARAM** : • AMG English Medium School • Vocational Training Centre • Free Health Clinic • Adult Education Centre **PARIMITADAKA** : • AMG English Medium School • Vocational Training Centre • Free Health Clinic • Adult Education Centre **CHIRALA** : • AMG Street Children Home • Day Care Centre • AMG English Medium School • Free Clinic • Adult Education Centre • Nursing School • Community Developments **VIJAYAWADA** : • AMG Street Children Home • Milk Project • Day Care Centre • Free Clinic **RAJAVOLU** : • AMG High School • Eye Hospital **KADIYAM**: • AMG Eye Hospital **BOMMURU** : • AMG High School • AMG Junior College **RAJAHMUNDRY**: • AMG Day Care Centre • Free Clinic • Sewing Training Centres • Adult Education Centre • Street Children Home • Home of Hope Centre • Ration for Leprosy patients **PEDDAPURAM**: • AMG Old Age Home • AMG Sewing Training Centre **SAMALKOT**: • AMG Home of Hope Centre • Street Children Home **TITLAGARH**: • Leprosy Project • TB project • Children Home

MEDI-CARE SECTOR A.M.G. Hospital, Visakhapatnam A Multi - disciplined hospital expecially intended for slum dwellers.

AMG CLINIC, CHILAKALURIPET Service to the poor and fishermen of nearby Chirala in Prakasam District.

AMG EYE HOSPITALS, KADIAM & RAJAVOLU Treats all Eye ailments. About 2000 Eye Surgeries per year performed and provided lenses free of cost.

LEPROSY HOSPITALS AMG is running Leprosy Hospitals in Visakhapatnam, Titlagarh, Chengizkhanpet and Vijayanagaram.

MILK DISTRIBUTION CENTERS Chilakaluripet, Narasaraopet, Vijayawada and Kakinada, where 3,155 poor kids are provided free milk.

HOMES OF HOPE 103 centres in coastal Andhra Pradesh where more than 1800 children from rural areas are taken care of.

OLD AGE HOMES Kakinada, Peddapuram, Chilakaluripet and Gullapalli, where aged people are provided free food shelter and clothing.

Distributing fishing nets to Tsunami victims by Dr.Arun Kumar Mohanty, Director, AMG India International

AMG Contributions to Govt. Development Programmes

Drinking Water Scheme, Chilakaluripet	4.50 Crore
Drinking Water Pipe Lines in Slum Areas, Chilakaluripet	50.00 Lac
Developmental Scheme in Slum Areas	2.00 Crore
Electricity for Mother Teresa Colony	6.00 Lac
Residential Houses for Scavengers	11.52 Lac
Drainage System in Ward 4	1.00 Lac
Town Development	3.00 Lac
Free Opticals for Poor Women	7.00 Lac
Chandrababunaidu Housing Colony, Narasaraopet	21.00 Lac
C.T.Scan for Kakinada General Hospital	50.00 Lac
Drinking Water Scheme	30.00 Lac
Roads and Drainage, Eleswaram	2.50 Lac
Women Development Programme, Amalapuram	10.00 Lac
School Building, Jagatsinghpur, Orissa	4.00 Lac
District T.B.Hospital, Guntur	10.00 Lac
Slum Area Development, Narasaraopet	1.00 Crore
Nagarjuna University Auditorium	1.00 Crore
Community Hall, Gudawalli	5.40 Lac



Mrs. KEZIA MOHANTY
Dy. Director, AMG India International

పోరాటాల పొత్తిళ్ల నుంచే ప్రజాశక్తి పునరుజ్జీవం

ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకు కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురణకు అప్పటి సంపాదకుడు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తలతో వచ్చిన ప్రజాశక్తి మార్కెట్లో పెద్ద సంచలనమైంది.

వి.కృష్ణయ్య

అది 1979-82 మధ్య కాలం. రాష్ట్రం ప్రజాపోరాటాలకు నిలయంగా నిలిచింది. విద్యార్థి ఉద్యమం ఉవ్వెత్తున సాగింది. కూలి పెంపుకోసం పోరాటాలు పలు ప్రాంతాలకు విస్తరించాయి. భూపోరాటం రాష్ట్రాన్ని కుదిపేసింది. వీటికి అఖిలపక్ష రైతాంగ ఉద్యమం తోడయ్యింది. ఇదే కాలంలో చెదురుమదురుగా కార్మిక పోరాటాలూ సాగాయి. ప్రజల పోరాట పటిమ ఇతర పత్రికల్లో ప్రతిబింబించలేదు. అందుకు కేంద్రంగా నిలిచిన ప్రజాశక్తి వార పత్రికగా ఉండటంతో పోరాట వాణిని ప్రజలకు చేరువ చేయలేకపోయింది. ఈ పరిస్థితుల్లో వారపత్రికను దినపత్రికగా మార్చాల్సిన అవశ్యకత ముందుకొచ్చింది. వారపత్రిక యంత్రాంగాన్ని దినపత్రికగా మార్చడానికి మూడు నెలల ముందు నుండే సన్నాహాలు ప్రారంభమయ్యాయి. వీటిని పుచ్చలపల్లి సుందరయ్య గారు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు గారు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

పత్రిక ప్రారంభంనాటికే తెలుగు దినపత్రికలలో కొత్త పోకడలు పూవందుకుంటున్నాయి. ఆంధ్రప్రభ స్థానంలో ఈనాడు అగ్రశ్రేణి దినపత్రికగా అవతరించింది. జర్నలిజంలో కొత్త ధోరణులు తీసుకొస్తోంది. ఇందుకనుగుణమైన సాంకేతిక మార్పులను చేసుకుంది. పార్టీ సంబంధమైన వార్తలను కూడా ప్రజాశక్తిని మరపించేలా ఇవ్వాలన్నది దాని వ్యూహం. ఈ స్థితిలో ఆఫ్ సెట్ యంత్రాన్ని సమకూర్చుకోవడంతోపాటు ప్రజాశక్తికి నూతనభవనం అవసరమని భావించారు. అలాంటి సమయంలో ఉద్యమ శ్రేయోభిలాషులైన కాట్రగడ్డ శ్రీనివాసరావుగారు నవరంగ్ టాకీస్ పక్కనున్న విలువైన స్థలాన్ని ప్రజాశక్తికి ఇచ్చేందుకు ముందుకొచ్చారు. 1983 మే 1. ఆ రోజు మేడే మాత్రమే కాక సుందరయ్యగారి జన్మదినం కూడా. ఆయనకు మహాభిమాని, సన్నిహితుడు అయిన శ్రీనివాసరావుగారు ఆ రోజునే భవనాన్ని అంకితం చేయాలని నిర్ణయించారు. సీనియర్ నాయకులైన బిటి రణదివే వచ్చి భవన ప్రారంభోత్సవంతోపాటు ప్రధానోపన్యాసం చేశారు. నూతన భవనంలో అమర్చిన ఆఫ్‌సెట్ యంత్రంపై అందంగా ముద్రించిన పత్రికను చూసి పాఠకులు ఎంతగానో ఆనందించారు. అసలు ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్తే వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహం కలిగించింది. నాయకుల ద్వారా దాతలు సహాయసహకారాలు అందజేశారు. దీనికి ఊపునిస్తూ పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఇ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్యగారు కమ్యూనిస్టులు పత్రికలను

ఒక మంచి వార్తా పత్రిక అంటే జాతి తన గురించి తాను మాట్లాడుకోవటమని నేను భావిస్తాను.

- అర్థర్ మిల్లర్

ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపర్‌గా గాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. దాన్ని సంపూర్ణం గావించటానికి చాలా కాలం పట్టింది. దీని తరువాత 2000 సంవత్సరంలో మరింత లోతైన చర్చ జరిగింది. వార్తలో ప్రజాదృష్టి లేకుంటే అది పాక్షిక దృష్టితో కూడిన సమాచారంగా విశ్లేషించింది.

పత్రిక నిలదొక్కుకోవడానికి తోడ్పడిన అంశాలు

ప్రజాశక్తి ప్రారంభమైన కొద్దిరోజుల్లోనే కారల్ మార్క్స్ శత వర్ధంతి ఉత్సవాలు, విజయవాడలో సిపిఐ(ఎం) మహాసభలు అపూర్వంగా జరిగాయి. వీటిపై ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం వామపక్ష వాదులకు ఉత్తేజాన్నిచ్చింది. దీంతో స్ఫూర్తి పొందిన యువ సంపాదక సిబ్బంది పెద్దల సలహాలు తీసుకుంటూ రెట్టించిన ఉత్సాహంతో పనిచేసింది. ఇంతలో నాదెండ్ల వెన్నుపోటుతో ఎన్‌టిఆర్ ప్రభుత్వం కూలిపోయింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమం మొదలైంది. ప్రజాశక్తి ఆ ఘట్టంలో ఒక ముఖ్యభాగస్వామి అయింది. ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమం విజయవాడ నుంచి ప్రారంభమయ్యే రోజునే ప్రత్యేక సంచికను విడుదల చేయడంతో ప్రతివారి చేతిలోనూ అదే కనిపించింది. అప్పటినుంచి నెలరోజుల పాటు మోటూరు హనుమంతరావుగారు ప్రతిరోజూ అదే విషయంపై సంపాదకీయాలు రాశారు. దానికి తోడు కదం తొక్కించే శీర్షికలు పాఠకాభిమానానికి పాత్రమయ్యాయి. నాదెండ్ల మంత్రివర్గాన్ని విస్తరించినప్పుడు 'కీలుబొమ్మ మంత్రివర్గంలో తోలు బొమ్మలు' అని పెట్టిన హెడ్డింగ్ ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే ఆ నెలరోజులు ప్రజాశక్తి ప్రజాస్వామ్య ఉద్యమాభిమానుల ఆదరణకు పాత్రమైంది. ఎన్‌టిఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా ప్రతిష్టించిన తరుణంలో అన్నిటికన్నా ముందు ప్రజాశక్తి మార్కెట్లో విడుదలై సంచలనం సృష్టించింది. ఈ అనుభవం నుంచి ఆ తరువాత కాలంలో ముఖ్యమైన రాజకీయ సందర్భాలలో నిర్ణీత కేంద్రాల్లో సాయంత్రం పత్రికలు వెలువరించింది. 1990వ దశకంలో ఈ కృషి ఎక్కువగా జరిగింది. పరీక్షా ఫలితాలు వంటివి కూడా పోటీ పడి ముందే విడుదల చేయడానికి కృషి జరగడంతో పత్రికను సీరియస్‌గా తీసుకునే ధోరణి పెరిగింది. ఆ రోజులలో సత్తెనపల్లి సమీపంలోని కోళ్లూరు దగ్గర ఒక పెద్ద పడవ ప్రమాదం జరిగిన వార్తను ప్రజాశక్తి ఒక్కటే ఇవ్వడం పత్రికారంగంలో సంచలనమైంది. దీనికి ముందు సుందరయ్య మృతి సందర్భంగా పత్రిక స్పందించిన తీరు మరో మైలురాయిగా నిలిచింది. 1985 మే 19న సుందరయ్య గారు కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. ఆయనను చూసేందుకొచ్చిన లక్షలాది మంది జనవాహినిని గురించి రాసిన వార్తకు 'చితినైనా చూద్దామని...' అంటూ ఇచ్చిన శీర్షిక అనేక మంది హృదయాలను తాకింది. సుందరయ్యగారి చిన్ననాటి ఫోటో కింద 'భరతమాత ముద్దుబిడ్డ సుందరయ్యరా' అంటూ ప్రచురించిన గీతం ఉద్వేగాన్ని నింపింది.

1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా సామాజిక వివక్షతను తవ్వి తీయడంలో విశేషకృషి జరిగింది. 1998లో రాష్ట్రవ్యాపితంగా దళితుల స్థితిగతులపై చేసిన సర్వే దీనికి తలమానికంగా నిలిచింది. ఫీచర్స్ పేజీలో ఇప్పుడు దీని కోసం 15 రోజులకో పర్యాయం ప్రత్యేక శీర్షికనే ప్రవేశపెట్టేంత వరకూ ఇది వెళ్లింది. మహిళల అణచివేతపై కూడా ఇలాగే స్పందించింది. సామాజికాంశాల్లో వివక్షలకు మూలాలపై పదును పెట్టడంతో పాటు కుటుంబ సభ్యులను సంతృప్తిపరిచే దిశగా కూడా ఆలోచనలు సాగించింది. అందుకు తగిన శీర్షికలు ప్రవేశపెట్టింది. 1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్య, అనంతరం అల్లర్లు తీవ్రమైన ఉద్రిక్తతకు దారితీశాయి. సంయమనంతో సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ సహసంపాదకుడుగా వున్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకు కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకుడు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి సాయంత్రం మార్కెట్‌లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలో తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్టయిజ్‌మెంట్లు ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

వీటితోపాటు ప్రజాశక్తి ప్రత్యేకతను చాటిచెప్పిన అంశాలు మరికొన్ని ఉన్నాయి. ప్రపంచంలో సోషలిజానికి ఎదురుదెబ్బలు తగిలాయి. సోవియట్ యూనియన్ వంటి వటవృక్షం నేలకొరిగింది. ప్రస్తుత సమాజ సమర్థకులు అన్ని 'ఇజాలకూ' కాలం చెల్లిందంటూ చంకలెగరేశారు. ఏం జరుగుతుందో తెలీని ప్రగతిశీలురు బెంబేలు పడ్డారు. ఈ స్థితిలో 'పతనమైంది సోషలిజం కాదు, సోషలిజం నిర్మాణంలో వైఫల్యాలే పతనమయ్యాయన్న' వాస్తవాన్ని ప్రజాశక్తి సుబోధకంగా చాటిచెప్పింది. సోషలిస్టు శ్రేయోభిలాషులకు పునరుత్తేజాన్నిచ్చింది. అంతర్జాతీయంగా మారిన ఈ నేపథ్యంతో పాటు దేశంలోకి స్వాగతించిన 'సంస్కరణలు' సామాన్యుల కోసం కాదనీ, సంపన్నుల సంపద వృద్ధి కోసమే' అన్న భావజాలాన్ని విస్తృత ప్రజానీకంలోకి తీసుకెళ్లడంలో ప్రజాశక్తి విజయవంతమైంది. ఒకవైపు పెట్టుబడిదారీ విధానం, ఆపై వచ్చిన సంస్కరణలు ప్రజల ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీశాయి. ఇది తీవ్రమైన అసంతృప్తికి దారితీసింది. ఈ అసంతృప్తిని దారిమళ్ళిస్తూ భారత రాజకీయరంగంపై మతశక్తులు ముందుకొచ్చాయి. బాబ్రీమసీదు

జర్నలిజంలో ఎప్పుడూ ఉత్కంఠే...! మొట్టమొదట మనమే ఇవ్వాలి - అది కూడా సరిగ్గా ఇవ్వాలి అనే అంశాల మధ్య... - ఎల్లెన్ గుడ్‌మాన్

విధ్వంసంతో అవి మరింత ఊపందుకున్నాయి. 'అయోధ్య వివాదం – అసలు నిజాలు' వెల్లడిస్తూ ప్రజాశక్తి ప్రత్యేక సంచికను వెలువరించింది. బాబ్రీమసీదు విధ్వంసం వెనుకనున్న విచ్ఛిన్న శక్తుల పాత్రనూ, మతోద్రిక్తతలు ప్రజల ప్రయోజనాలకు కలిగించే నష్టాలనూ వెల్లడిస్తూ అనేక కథనాలు ప్రచురించింది. అయోధ్య సంచిక రెండు లక్షల కాపీలు అమ్ముడయ్యాయి. అది విశేష ప్రజాదరణను చూరగొంది. తాజాగా అణుఒప్పందంలోని ప్రజావ్యతిరేక ధోరణులను వెల్లడించడంలో తనదైన పాత్ర నిర్వహించింది. అది ప్రజల కోసం కాదు, అమెరికా కోసమేనన్న సత్యాన్ని సామాన్యుల దరిచేర్చింది. దీనివల్ల భారత సార్వభౌమత్వం అమెరికా పాదాక్రాంతం కాబోతుందన్న నిజాన్ని వెలుగులోకి తెచ్చింది. ఇలాంటి సందర్భాలన్నీ 'ప్రజాశక్తి'ని కాపాడుకోవలసిన అవసరాన్ని ప్రజల్లో గుర్తింపుకు తెచ్చాయి.

బాలారిష్టాలు దాటి నడకకు ఊపునిచ్చిన మలుపు

పత్రికలు నడవడం వ్యాపారంగా మారిన దశలో ప్రజాప్రయోజనాలకు కట్టుబడి పనిచేసే ప్రజాశక్తి పత్రికల మనుగడ కష్టమైంది. ఆ దశలో ఆరును నాలుగు పేజీలకు కుదించారు. ప్రధాన విషయాలేవీ దెబ్బతినని రీతిలో నడవడంపై కేంద్రీకరించింది. రాజకీయ నిబద్ధత విడనాడకుండా పాఠకాభిమానం నిలబెట్టుకుంటూ తిరిగి ఆరు పేజీలకూ ఆపై ఎనిమిది పేజీలకు పెరిగింది. ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యానూ ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. 1990 ప్రజాశక్తి చరిత్రలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం, మరొకటి రంగురంగుల ప్రత్యేకసంచికల ప్రారంభం. అప్పటికే వివిధ దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశపెట్టాయి. కాస్త ఆలస్యంగానే అయినా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమశ్రేయోభిలాషి కొండయ్య గారు అందుకు దోహదపడ్డారు. 1990 మే19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకున్నది సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకు కంప్యూటర్‌పై చేసి, లేఔట్ పేస్టింగ్ చేసేవి. కాని ప్రజాశక్తి ఒకేసారి పేజినేషన్ చేయడం ప్రారంభించడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలు అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది. 1991లో దశమవార్షికోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎన్.రామ్ చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు నేరుగా వెళ్ళిన ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులు చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. దశమవార్షికోత్సవం వాస్తవానికి రాజకీయంగానూ, పత్రికాపరంగానూ కొత్త దశకు సూచన.

ఎడిషన్లతో పురోగమనం

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలామంది భయపడ్డారు. కాని అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమై జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అతధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిదిపేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1997లో విశాఖపట్టణంలో మూడోఎడిషన్ మొదలైంది. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాదుకు మారింది. 2001లో 20 వార్షికోత్సవ తరుణంలో ఇంటర్‌నెట్ ఎడిషన్ కూడా ప్రారంభమైంది. 2002లో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం ఎడీషన్లు వచ్చాయి.

కొత్తపుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరగడమేకాక మరింత జనరంజకంగా మారింది. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా వున్న లోగోతో సహా అనేక మార్పులు జరిగాయి. ఈ దశలోనే పాఠకదృష్టి, ప్రజాదృష్టితో పత్రికపై జరిపిన చర్చ పత్రికను కొత్తపుంతలు తొక్కించడానికి తోడ్పడింది. ఇంతేగాక పెద్ద సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్‌సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబులాయిడ్లు కూడా మొదలైనాయి. సిబ్బంది పెరిగింది. ఈ సంఖ్య దాదాపు వెయ్యిమందికి చేరింది. ఢిల్లీ, కొల్‌కత, భువనేశ్వర్, ముంబయి, చెన్నయ్, బెంగుళూరులలో విలేకర్లనూ ఇతర సిబ్బందినీ సమకూర్చుకుంది. ఇతర రాష్ట్రాల దిశగానూ ఆలోచనలు సాగుతున్నాయి. పెరిగిన సిబ్బందికి శిక్షణనిచ్చేందుకు ప్రజాశక్తి ఆధ్వర్యంలో జర్నలిజం స్కూలు ఏర్పాటైంది. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన దృక్పథం ఇవన్నీ కలసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ఠ, ప్రజాదరణ పెరిగాయి. ఎప్పటికప్పుడు పత్రిక అభిమానులు, శ్రేయోభిలాషులు, ఉద్యమ బాధ్యులు ప్రత్యేక కాంపైన్లతో దాన్ని మరింతగా ప్రజలలోకి తీసుకెళ్లేందుకు కృషిచేస్తూనే వున్నారు. ఫలితంగా 1100 మండలాలకు పత్రిక చేరుతోంది. ఉన్న పరిమితుల్లోనూ ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి ప్రతీకగా వెలుగొందుతోంది. ప్రతి అక్షరం ప్రజల పక్షం అని చాటుతూ 2004 ఆగస్టు నుంచి 2005 ఆగస్టు 1 వరకు 'రజతోత్సవ' సంవత్సరంగా నిర్వహించింది.

ఎంహెచ్ భవన నిర్మాణం

పెరుగుతున్న అవసరాలకు అశోక్‌నగర్‌లోని పాత కార్యాలయం సరిపోలేదు. ఫీచర్స్ డెస్కు మూడో పేజీ, స్పోర్ట్సు, సినిమా, ఆర్థిక రంగం డెస్కులు ఏర్పడ్డాయి. లైబ్రరీ విస్తరించింది. నిర్వహణకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చింది.

జర్నలిజంతో నువ్వు ఒక మనిషిని చిత్తు చేయవచ్చు - రాండాల్ఫ్ హియర్స్ట్

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ : పాడేరు

విద్య : (1) 2007-08 విద్యా సంవత్సరములో 18010 మంది గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు రూ. 931.80 లక్షలను పోస్టుమెట్రిక్ ఉపకారవేతనాలుగా పంపిణీ చేయడం జరిగింది. రూ. 1335.67 లక్షలను 35319 మంది ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలలో చదువుచున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు భోజన వసతికి మరియు ఇతర సౌకర్యములు కల్పించుటకు గాను ఖర్చు చేయడం జరిగింది.

రాజీవ్ గిరిబాల రక్ష పథకం : గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలు / వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్యభీమా పథకం 5 డిసెంబరు 2006 నుండి అమలులోకి వచ్చింది. దీని క్రింద మొత్తం 42 వేల మంది విద్యార్థులు ఆరోగ్య భీమా పథకం క్రింద ప్రయోజనం పొందుతున్నారు. కులాంతర వివాహము చేసుకున్న 25 మంది గిరిజన వధూవరులకు రూ. 2.50 లక్షలు ప్రోత్సాహకముగా మంజూరు చేయుట జరిగినది.

వైద్యం మరియు ఆరోగ్యం : (1) ప్రత్యేకమైన ముందుస్తు కార్యాచరణ ప్రణాళికను అమలు చేయడం జరుగుతుంది. పిన్‌పాయింట్ ప్రోగ్రాంను సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుంది. (2) పాడేరులో సబ్ డ్రగ్ స్టోర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. 3 సామాజిక ఆరోగ్య కేంద్రాలలో (సి.హెచ్.సి) బ్లడ్ స్టోర్ యూనిట్లను ఏర్పాటుచేయడం జరిగింది (3) ఆర్.సి.హెచ్-2 కార్యక్రమంలో 24 గంటలు పనిచేసే తల్లిబిడ్డల ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేయడం జరిగింది. (4) ఆర్.ఐ.ఏ.డి. గ్రామాల్లో వైద్య సేవలు అందించుటకు 6 మొబైల్ మెడికల్ యూనిట్లను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించి నడపడం జరుగుతుంది.

వ్యాధుల నివారణకు ముందుస్తు ప్రణాళిక (2006 సం॥ నుండి) (1) గిరిజన ప్రాంతంలో ప్రతి ఏటా ప్రబలుతున్న వ్యాధులను అదుపు చేయుటకు గాను ఏప్రిల్ నెల నుండే అన్ని శాఖలను సమన్వయపరుస్తు ముందుస్తు వ్యూహాత్మక చర్యలు చేపట్టడం జరిగింది. (2)ప్రజలకు అవగాహన కలిగించుటకు విద్యార్థులు, స్వయం సహాయక సంఘాలు,వివిధ వర్గాల ద్వారా ఈ ప్రాంతంలో ఎక్కువగా ప్రబలే వ్యాధులపై ముద్రించిన మన గ్రామం, మన కుటుంబం, మన ఆరోగ్యం బ్రోచర్లతో అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

ఆహార భద్రత : 2006-07 సం॥లో ఆహార భద్రత కార్యక్రమాన్ని 457 గ్రామ సంఘాలకు చెందిన4,145 స్వయం సహాయక సంఘాలలోని 45,048 మంది సభ్యులకు రూ. 333.23 లక్షల విలువతో అమలు చేయడం జరిగింది.

గ్రైన్ బ్యాంకులు: (1) 11 మండలాలలో 238.63 లక్షల రూపాయలతో 1,904 గ్రైన్ బ్యాంకులు ఏర్పాటు చేయడం జరిగింది. ఒక్కొక్క కుటుంబానికి 100 కేజీల చొప్పన 76,160 కుటుంబాలకు బియ్యం సరఫరా చేయడం జరిగింది.

ఇంజనీరింగ్ : 2008-09 సం॥నకు గాను (1) సంక్షేమ బాట : 682.60 లక్షలతో 114 పాఠశాలలకు ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ఫెసిలిటీస్ కల్పించడమైనది. (2)రెసిడెన్షియల్ స్కూల్లు/ఆశ్రమ స్కూల్లకు బాత్‌రూమ్‌లు మరియు వాషింగ్ ప్లాట్ ఫారములు కొరకు 359.50 లక్షలతో 30 పనులు ప్రారంభించడమైనది. (3) గురుకులములలో బాత్‌రూమ్‌లు మరియు వాషింగ్ ప్లాట్‌ఫారములు కొరకు 87.50 లక్షలతో 9 పనులు ప్రారంభించడమైనది.

గృహ నిర్మాణం : (1) ఇందిరమ్మ మొదటి దశలో 30,482 గృహాలను రూ. 54.31 కోట్ల అంచనా వ్యవయంతోచేపట్టబడినవి మరియు సెప్టెంబరు వరకు చేపట్టుటకు అన్ని సన్నాహాలు చేయబడినవి. (2) రెండవ దశ ఇందిరమ్మ కార్యక్రమంలో 37,029 గృహాలు మంజూరైనవి. (3) మొత్తం 130 గ్రామాలలోని 3,133 కుటుంబాల కొరకు 29 మోడల్ కాలనీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

కాఫీ ప్రాజెక్టు : (1) కాఫీ ప్రాజెక్టులో భాగంగా మొత్తం 39,959 ఎకరాలలో సాగు చేయడం జరిగింది. (2) ఏజెన్సీ పరిధిలో 11వ పంచ వర్ష ప్రణాళిక ద్వారా రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు మంజూచేసిన 60 వేల ఎకరాలలో రూ. 144 కోట్ల రూపాయల లక్ష్యంతో కాఫీ తోటలు పెంపకం చేపట్టడం జరుగుచున్నది. (3) ఈ పథకం ద్వారా 2007-08 సంవత్సరంలో 12 వేల ఎకరములలో కాఫీ తోటలు మరియు 20 వేల ఎకరములలో నీడతోటలు చేపట్టుట జరిగినది.

వ్యవసాయఋణాలు : (1) వాణిజ్యబ్యాంకుల ద్వారా 12,881 మంది రైతులకు రూ. 774.31 లక్షలు, గిరిజన సహకార సంస్థ ద్వారా 1,161 మంది రైతులకు రూ. 28.89 లక్షలు పంపిణీ చేయడం జరిగింది.

ఇందిర ప్రభ : ఇందిరప్రభ (సమగ్ర భూఅభివృద్ధి కార్యక్రమం)ను ఆర్.ఐ.డి.ఎఫ్-9 మరియు 10లలో 7,801.85 ఎకరాలలో రూ. 707.45 లక్షల అంచనా వ్యయంతో చేపట్టడం జరిగింది. దీనికి గాను ఇప్పటివరకు రూ. 332.94 లక్షలు విడుదలైనవి. తద్వారా 4991 మంది రైతులు ప్రయోజనం పొందినారు.

ఉద్యానవనాలు : (1)2006-07 సంవత్సరంలో ఐ.హెచ్.డి.పి. క్రింద రూ. 17.50 లక్షలతో725 మంది రైతులతో మామిడి, జీడిమామిడి, అనాస పనస, అరటి తదితర పంటలను 506.50ఎకరాలలో చేపట్టడం జరిగింది.

ఇందిరా క్రాంతి పథం : (1)1,09,210 నిరుపేద కుటుంబాలతో 8232 స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయడం జరిగింది. (2) ఇందిరా క్రాంతి పథం ద్వారా ఇప్పటివరకు 1904 గ్రెయిన్ బ్యాంకులను స్థాపించి వాటి ద్వారా 76180 కుటుంబాలకు, కుటుంబం ఒక్కంటికి 100 కేజీలు చొప్పన బియ్యాన్ని అందజేయటం జరిగింది. ఇందుకు గాను 2.38 కోట్ల వ్యచించడం జరిగింది. (3) గత సంవత్సరం వివిధ బ్యాంకుల ద్వారా 131 గ్రామైఖ్య సంఘాలలోని 1173 స్వయం సహాయక సంఘాలకు 17 కోట్లును ఋణంగా అందజేయడం జరిగింది. (4) ఈ సంవత్సరం 30 కోట్లు రూపాయలు బ్యాంకుల ద్వారా ఋణాలు అందజేయుటకు చర్యలు చేపట్టడమైనది. పావలా వడ్డీ పథకం క్రింద స్వయం సహాయక సంఘాలకు రూ. 15.29 లక్షలు మంజూరు చేయడమైనది. (5) యువతకు ఉద్యోగ కల్పనా కార్యక్రమం క్రింద ఇప్పటి వరకు 3698 మందిని గుర్తించి వారికి వివిధ రంగములలో శిక్షణను ఇచ్చి 2638 మందికి వివిధ సంస్థలలో ఉద్యోగాలను కల్పించడం జరిగింది.

ఆర్థిక సహాయ పథకాలు : (1) 2006-07 సం॥లో వివిధ యూనిట్ల క్రింద 14,585 మంది లబ్ధిదారులకు రూ. 1361.81 లక్షలతో మంజూరు చేయడం జరిగింది. (2) 2007-08 సం॥లో వివిధ యూనిట్ల క్రింద 5103 మంది లబ్ధిదారులకు రూ. 517.13 లక్షలతో మంజూరు చేయడం జరిగింది.

ఎ.శరత్
ప్రాజెక్టు అధికారి, ఐ.టి.డి.ఏ., పాడేరు

సంజయ్‌కుమార్ ఐ.ఏ.ఎస్.,
జిల్లా కలెక్టర్ మరియు అధ్యక్షులు, ఐ.టి.డి.ఏ., విశాఖ జిల్లా



విజయవాడలో ఆఫ్‌సెట్ యంత్రాన్ని ప్రారంభించిన బి.టి.రణదివె, సుందరయ్య, జోగారావు

అడ్వర్టయిజ్‌మెంట్ యంత్రాంగం, వాటి డిజైనింగ్ విభాగం, హ్యూమన్ రిసోర్స్ విభాగం, అక్కౌంట్సు విభాగం... ఇలా యాజమాన్యం పనిలోనూ వివిధ విభాగాలేర్పడ్డాయి. కలర్ ప్రింటింగ్‌కు వెళ్ళాలని నిర్ణయించడంతో ఇంకా కొత్త విభాగాలను ఏర్పరచాల్సి వచ్చింది. ఈ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బాగ్‌లింగంపల్లి ఎంఆర్‌ఓ ఆఫీసు పక్కన 2005లో మోటూరు హనుమంతరావు భవన శంకుస్థాపన జరిగింది. ప్రారంభంలో వేసుకున్న అంచనా వ్యయం రెట్టింపు అయింది. అయినా ప్రజా ఉద్యమ శ్రేయోభిలాషులు, ప్రజాశక్తి పోషకులైన దాతలు తామున్నామని వెన్నుతట్టి ముందుకు నడిపించారు. వారిచ్చిన ప్రోత్సాహంతో ముందడుగు వేశాం. భవనాన్ని పూర్తి చేశాం. ఇందులో ఇంకా యాజమాన్య సిబ్బందికి శిక్షణనిచ్చే స్కూలు, చౌకగా వైద్యమందించేందుకు ఆస్పత్రి ఏర్పాటు చేయాల్సి ఉంది. ప్రజాశక్తి ప్రచురణాలయం కూడా ఇందులోకే మారింది. తక్షణం నాలుగు కేంద్రాలలో కలర్ ప్రింటింగ్‌కు సన్నాహాలు పూర్తికావచ్చాయి. తరువాత దశలో మిగిలిన ఎడిషన్లకూ దీన్ని విస్తరించనున్నాం. అన్ని ఎడిషన్లలో సొంతభవనాల ఏర్పాటుకూ, అచ్చుయంత్రాలు సమకూర్చుకోవడానికీ, ఉన్న కంప్యూటర్ల ఆధునీకరణకూ సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి.

ఒకవైపు ప్రగతిశీలురైన శ్రేయోభిలాషుల, దాతల సహకారంతో ముందడుగు వేస్తున్నా ఇంకా ఎదురీదాల్సిన అంశాలు మిగిలే ఉన్నాయి. మీడియాలో ప్రవేశించిన కార్పొరేట్ ధోరణులు పత్రిక నాణ్యతను తీవ్రంగా ప్రభావితం చేశాయి. ఐటి తరువాత అత్యధిక వేతన సంస్థలుగా మారడం కేవలం లాభదృష్టితో కాక ప్రజా ప్రయోజనాలే పరమార్థంగా నడిపే ప్రజాశక్తి వంటి ఉద్యమ పత్రికకు పెద్ద సవాలునే విసిరింది. అయినా అంకిత భావం ఉన్న సిబ్బంది, నాయకత్వం దీన్ని తట్టుకుని ముందుకు సాగుతోంది. 21వేల గ్రామ పంచాయతీలుంటే అందులో మూడోవంతుకు పత్రిక చేరని లోపాన్నీ, తెల్లవారు ఝామున ఐదు గంటలకే పాఠకుల ముంగిటికి చేర్చాల్సిన ఆవశ్యకతనూ గుర్తించింది. ఈ కల సాఫల్యం కావాలంటే ప్రజలకు చేరువగా ఎడిషన్లు ప్రారంభించాల్సి ఉంది. వీటిని జిల్లాకొకటి స్థాయికి తీసుకెళ్ళాల్సి ఉంది. వీటితోపాటు పార్శిళ్ళ రవాణా కోసం సొంత వాహనాలు సమకూర్చుకోవలసి ఉంది. అన్ని రాష్ట్రాలకూ ప్రజాశక్తి యంత్రాంగాన్ని విస్తరించాల్సి ఉంది. విలేకర్లకు కెమెరాలు అందించాల్సి ఉంది. ఆధునిక లైబ్రరీని సమకూర్చుకోవల్సి ఉంది. సత్వరం సమాచార సమీకరణకు అవసరమైన ప్రత్యేక ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ పనులు చేయాలంటే ఎవరో ఇచ్చే పెట్టుబడుల్లేవు. అయినా అన్నింటినీ సాధించగలమన్న విశ్వాసం ముందుకు నడిపిస్తోంది. ప్రజలు, దాతలు, ఉద్యమకారులే మా విశ్వాసాన్ని నిజం చేస్తారన్న ధీమాతో పురోగమిస్తున్నాం. సిబ్బంది కృషి, అంకితభావమే పెట్టుబడిగా ముందడుగు వేస్తున్నాం. ఇందుకు అందరి ఆశీర్వచనాలు అందుతాయని ఆశిస్తున్నాం.

నువ్వు వార్తా పత్రిక చదవకపోతే నీకేమీ విషయాలు తెలియవు. నువ్వు పత్రికలు చదువుతూ ఉంటే ఏం తెలుసుకుంటున్నావో అర్థం కాదు - మార్క్ ట్వైన్ (బహుశా)

ప్రగతిమార్గం పట్టిన... ప్రజల మనిషి
మా బాజ్జీ అన్నయ్యకు
జన్మదిన
శుభాకాంక్షలు
రుత్తల శ్రీనివాసు
జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి
రుత్తల సర్వేశ్వరరావు (సర్వం)
ఉపసర్పంచ్, మాకవరపాలెం

రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుత్ యోజన పథకం క్రింద రూ. 137/-లకు విద్యుత్ కనెక్షన్
మరణించిన సంఘ వినియోగదారుని వారసులకు ఇందిరకరుణ
తరంగిణి పథకం క్రింద రూ. 5000/- ఆర్థిక సహాయం
RECS
బొడ్డేడ ప్రసాద్
చైర్మన్
పి.వి.సత్యన్నారాయణ
B.Com
మేనేజింగ్ డైరెక్టర్
RURAL ELECTRIC CO-OPERATIVE SOCIETY
ANAKAPALLE
అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంఘము
లిమిటెడ్, రి॥నెం. బి.1539, కశింకోట, విశాఖ జిల్లా

28వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...

ప్రగతి పథంలో పెదబొడ్డేపల్లి మేజర్ గ్రామపంచాయతీ

కాళ్ళ పైడియ్య
సర్పంచ్

28వ వార్షికోత్సవ సందర్భంగా ప్రజాశక్తి సిబ్బందికి, పాఠకులకు
మా యొక్క హృదయపూర్వక శుభాకాంక్షలతో...

వార్డు సభ్యులు		
		పొన్నపు శకరమ్మ
గుడివాడ లక్ష్మి	కొల్లి లక్ష్మి	ఈరెల్లి చింతల్లి
పెట్లబోయాలమ్మ	చిటికెల కొండబాబు	అధికారి సరోజిని
సబ్బవరపు అప్పలనాయుడు	గుడివాడ రామకృష్ణ	ఇటంశెట్టి సత్యవతి
పాకలపాటి శ్రీనివాసరాజు	పెంకె సత్తిబాబు	అడిగర్ల వెంకునాయుడు
గుడివాడ లక్ష్మీరామ్	అధికారి కన్నారావు	కిల్లాడ రమణ

బొంతు అప్పారావు
గ్రామకార్యదర్శి

చేసిన అభివృద్ధి పనులు : (1) ఎస్.జి.ఆర్.వై. నిధులతో పెద్దబొడ్డేపల్లిలో పెంకే సింహాచలం ఇంటి నుండి నకనబోయిన కృష్ణ ఇంటి వరకు సి.సి.రోడ్డు నిర్మాణం రూ. 65,000/- (2) పెద్దబొడ్డేపల్లిలో అధికారి కన్నారావు ఇంటి వద్ద కల్వర్టు నిర్మాణం రూ. 20,000/- (3) 12వ ఫైనాన్స్ నిధులతో పెద్దబొడ్డేపల్లి గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద సి.సి.డ్రైన్ రోడ్డు నిర్మాణం రూ. 1,50,000/-

చేయవలసిన పనులు : ఎస్.జి.ఆర్.వై. నిధులతో పెద్దబొడ్డేపల్లిలో గంగిరెడ్ల కోలనీలో కోనేరు వరకు సి.సి.రోడ్డు నిర్మాణం అంచనా రూ. 60,000/- (2) పెద్దబొడ్డేపల్లిలో డబ్బాడ అప్పలనాయుడు ఇంటి వద్ద నుండి చిటికుల కన్నాబ్బాయి ఇంటి వరకు డ్రైను మరియు సి.సి.రోడ్డు నిర్మాణం అంచనా రూ. 1,00,000/- (3) ఎస్.సి.కోలనీలో ఈరెల్లి ముసిలి ఇంటి నుండి కాళ్ళ పైడిరాజు ఇంటి వరకు సి.సి.రోడ్డు నిర్మాణం అంచనా రూ. 1,00,000/- (4) 12వ ఫైనాన్స్ నిధులతో ప్రగడ సత్తిబాబు ఇంటి వద్ద నుండి కోటవురట్ల రోడ్డు కొళాయి వరకు కల్వర్టు మరియు సి.సి.రోడ్డు నిర్మాణం అంచనా రూ. 70,000/- (5) జోగినాధునిపాలెంలో పైలశ్రీరామమూర్తి ఇంటి వద్ద నుండి కొల్లి గంగరాజు ఇంటి వరకు సి.సి.రోడ్డు నిర్మాణం అంచనా రూ. 50,000/-

28వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...

అభివృద్ధి పథంలో బలిఘట్టం మేజర్ గ్రామపంచాయతీ

గవిరెడ్డి బెన్నయ్యనాయుడు
(బాబులు) సర్పంచ్

ఉపసర్పంచ్ శ్రీమతి కర్రి నాగశేషు

వార్డు సభ్యులు	
జాజుల రమణబాబు	గవిరెడ్డి రాజుబాబు
శ్రీమతి లోలభట్టు దుర్గాప్రసన్న	శెట్టి నాగవెంకటగణేష్
బోశెం సత్యనారాయణమూర్తి	శ్రీమతి ముంజులూరి దుర్గ
పెట్ల శేషుకుమార్	శ్రీమతి బీమవరపు రామలక్ష్మి
ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు	భీమవరపు మధన వరహా
అల్లంపల్లి రాంబాబు	అప్పలనాయుడు
సుర్ల బెన్నయ్య	శ్రీమతి బైపురెడ్డి వరహాలమ్మ
శెట్టి పైడిరాజు	సామల జోగారావు

బొంతు అప్పారావు
ఇన్‌ఛార్జీ గ్రామ కార్యదర్శి

2007-08 సంవత్సరములో చేసిన అభివృద్ధి పనులు : (1) బి.అప్పారావు ఇంటి నుండి ఎస్.పద్మ ఇంటి వరకు కర్బ్‌వాల్స్ నిర్మాణం రూ. 46,024.00 (2) రిలయన్స్ పెట్రోల్ బంక్ వెనుక కర్బ్‌వాల్స్ నిర్మాణం రూ. 45,443.00 (3) బోర్‌వెల్స్ నిర్వాహణ మరియు మోటార్లు రిపేర్లు రూ. 20,438.00 (4) బలిఘట్టం 1వ వార్డులో పైపులైన్ విస్తరణ రూ. 46,372.00 (5) బలిఘట్టం వి.డబ్ల్యు.ఎస్., స్కీమ్స్ రిపేర్ రూ. 24,635.00 (6) కె.మంగయ్యమ్మ ఇంటి వద్ద కల్వర్టు నిర్మాణం రూ. 36,559.00 (7) కె.రాము ఇంటి నుండి ముస్లీమ్ బరియల్ గ్రౌండ్ వరకు కర్బ్‌వాల్ నిర్మాణం రూ. 27,743.00 (8) డి.అప్పలనాయుడు ఇంటి నుండి పి.డబ్ల్యు.డి.కల్వర్టు వరకు కర్బ్‌వాల్ మరియు గ్రావెల్ రోడ్డు నిర్మాణం రూ. 93,079.00

చేయవలసిన పనులు : (1) నిరుపయోగంగా ఉన్న 3 ఎకరాల భూమిని అభివృద్ధి చేసి, కొబ్బరి, మామిడి ఫలసహాయ అభివృద్ధి (2) స్మశానవాటిక అభివృద్ధి

హృదయపూర్వక శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం చేసిన
నిజమైన ప్రజల నేస్తంగా
28 ఏళ్ళు పూర్తి చేసుకున్న
ప్రజాశక్తికి
శుభాకాంక్షలు

గొన్నాబొర్రయ్యనాయుడు (జి.బి.నాయుడు)

B.Com., PGDC

మోగా అభిమాని, గొన్నవానిపాలెం, పరవాడ మండలం

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...

ప్రగతి పథంలో

నర్సీపట్నం మేజర్ గ్రామపంచాయతీ

28వ వార్షికోత్సవ సందర్భంగా ప్రజాశక్తి సిబ్బందికి, పాఠకులకు
మా యొక్క హృదయపూర్వక శుభాకాంక్షలతో...

సిహెచ్.సన్యాసిపాత్రుడు
సర్పంచ్,

రావాడనాయుడు ఉపసర్పంచ్

సభ్యులు	మాకిరెడ్డి అప్పలనాయుడు	మనమంతు దేముడు
శ్రీమతి ఆరుగొల్లు చిట్టమ్మ	ఇటంశెట్టి వెంకటరమణ	కక్కులూరి వెంకటరమణ
సుతాపల్లి అప్పలరాజు	రుత్తల నాగరత్నం	తలారి సత్యనారాయణ
శ్రీమతి ఏక రమణమ్మ	శిరసపల్లి వేణుగోపాల్	కోన పార్వతి
లంక గోవిందరావు	కాళ్ళ వెంకట లోవరాజు	ఈటికొండ శ్రీలక్ష్మి
రుత్తల తాతయ్యలు	మామిడి శ్రీను	దన్నిన పద్మ
రుత్తల రాజుబాబు	పీలా నాగవెంకటలక్ష్మి	

ఎం.వి.ఎస్.లవరాజు
గ్రామకార్యదర్శి,

2007-08లో (ఎస్.జి.ఆర్.వై.) చేసిన పనులు: (1) 1వ వార్డులో పంటకాలువ నుంచి కొరుప్రోలు బంగారయ్య ఇంటి వరకు సి.సి.రోడ్డు నిర్మాణం 2 లక్షలతో (2) సి.బి.ఎం. కాంపౌండ్ ఏరియా ఎల్.మనోహరం ఇంటి నుంచి కె.రామారావు ఇంటి వరకు 2 లక్షలతో సి.సి.రోడ్డు ఏర్పాటు (3) కొత్తవీధిలో కూండపు చెల్లునాయుడు ఇంటి నుంచి లాలంపైడియ్య ఇంటి వరకూ 2 లక్షలతో సి.సి.రోడ్డు నిర్మాణం (4) మూడో వార్డులో సిహెచ్.తాతబ్బాయి ఇంటి నుంచి ఆడారి అనిల్‌కుమార్ ఇంటి వరకు 2 లక్షలతో సి.సి.రోడ్డు నిర్మాణం

2007-08 చేయవలసిన అభివృద్ధి పనులు (ఎస్.జి.ఆర్.వై): (1) ఎస్.జి.ఆర్.వై.నిధులతో 1వ వార్డు శివాలయం నుంచి కోనా అప్పారావు ఇంటి వరకు 4లక్షలతో మెటల్, సి.సి.రోడ్లు నిర్మాణం (2) 1వ వార్డులో కోరెడ్డి వెంకటస్వామి ఇంటి నుంచి మున్సిబ్‌గారి కల్లాల వరకు 1.50 లక్షలతో మెటల్‌రోడ్డు ఏర్పాటు (3) 3వ వార్డులో నల్లకొండయ్య మాస్టర్ ఇంటి నుంచి పి.వి.సత్యనారాయణ ఇంటి వరకు 1లక్షతో సి.సి.రోడ్డు నిర్మాణం (4) వెంకునాయుడుపేటలో ఎం.వి.రమణ ఇంటి నుంచి తనికెళ్ళ సరస్వతి ఇంటి వరకు 1.50 లక్షలతో సి.సి.రోడ్డు నిర్మాణం

28వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
గొర్రిపాటు పెదఎర్రినాయుడు
ఎం.పి.టి.సి. అనంతవరం, పద్మనాభం మండలం


ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలతో..
PRAJASAKTI
28
YEARS
Celebration
ఓ... అభిమాని
EX.
గోపాలపట్నం

Prajasakti 28th Years
Celebrations Greetings...
ABA
APARTMENT BUILDERS ASSOCIATION
Estd. : 1989
VISAKHAPATNAM
Regd No. 474/89
Shop-1, 1st Floor, K.S.R. Complex, Opp. Rythu Bazar Seetammadhara,
Visakhapatnam - 13. Fax : 2739612, 98488 54448

With Best Compliments from...
TIRUMALA CONSTRUCTIONS
Bhimavaram

స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...

అభివృద్ధి పథంలో గంభీరం గ్రామపంచాయితీ

● బోయపాలెంలో రామాలయం వీధిలో సి.సి. రోడ్ నిర్మాణం	1,00,000
● బోయపాలెం ఇంటర్నల్ రోడ్స్ నిర్మాణం	1,00,000
● గంభీరం గెడ్డ వద్ద ప్రొటక్షన్ వాల్ నిర్మాణం	1,45,000
● బోయపాలెం రచ్చబండ నుండి సి.సి. రోడ్	1,00,000
● బోయపాలెం పంపాన సన్యాసి ఇంటి నుంచి కె. అప్పలరాజు ఇంటివరకు సి.సి. రోడ్	1,00,000
● బోయపాలెం సీరసాదు ఇంటి నుంచి టి. సూరి ఇంటివరకు సి.సి. రోడ్	1,00,000
● బోయపాలెం టి. సూర్రాజు ఇంటి నుంచి బి. వెంకటరావు ఇంటివరకు సి.సి.రోడ్	1,00,000
● బోయపాలెం వానపల్లి ఎర్రన్న ఇంటి నుంచి రచ్చబండవరకు సి.సి. రోడ్	1,00,000
● యాతపేట కోలని వద్ద బోర్ వెల్, ● బోయపాలెం బోర్‌వెల్,	90,000
● కల్లివానిపాలెంలో బోర్‌వెల్, ● హౌసింగ్ కోలనీలో బోర్‌వెల్	90,000
● కల్లివానిపాలెం లో సిమ్మింటు రోడ్	1,80,000
● హౌసింగ్ కోలనిలో సి.సి. రోడ్ నిర్మాణం	1,70,000

ప్రతిపాదన ఉన్న పనులు :

✿ చుక్కునిపాలెంలో సి.సి. రోడ్లు నిర్మాణం నిమిత్తం	6,00,000
✿ కోమటిపాలెంలో సి.సి. రోడ్లు	2,00,000
✿ బోయపాలెం నకు వాటర్ స్కీమ్ నిమిత్తం	4,00,000
✿ దుక్కవానిపాలెం వాటర్ స్కీమ్ విస్తరణ	60,000



వానపల్లి ముత్యాలరావు

గంభీరం (సర్పంచ్

GAYATRI VIDYA PARISHAD COLLEGE OF ENGINEERING

(Affiliated to JNT University and Accredited by NBA, AICTE)

WITH A MISSION TO PRODUCE HIGH QUALITY ENGINEERS WITH SOCIAL AWARNESS

Madhurawada, Visakhapatnam- 530 041

(O)0891- 2739507; (D) 0891-2739632 (fax) 0891-2739605; (R) 0891-2784356

Estd : 1996

e-mail: gvpce@yahoo. com

- ❖ A fast emerging center of excellence in Andhra Pradesh
- ❖ Spread over 30 acres
- ❖ Well furnished Library works 7am to 7pm with a collection of about 28,250
- ❖ 24Hrs internet facility
- ❖ Separate Hostels for Boys(for 200) and Girls (for 250)
- ❖ On hand AICTE Reaserch Projects worth Rs. 40.00 lakhs

PLACEMENTS In 2007-2008 (till date) 402/ 480 Eligible Candidates

FACULTY

Professors	28
Assoc Prof	30
Asst Prof	94
Guest Faculty	03
Ph. D' s	32
M.Tech/ MCA	87
B.Tech	36

UG Courses

B.Tech	Intake (07-08)	%of pass (07-08)
Chemical	60	98
Civil	60	97
C.S.E	120	94
E.C.E	120	97
E.E.E.	60	91
I.T.	60	98
Mechanical	60	93

PG Coures

Branch	Intake
M.Tech-Chemical	18
M.Tech- C.S.E	18
M.Tech-Power Systems	18
M.Tech-CAD/CAM	18
M.Tech-Software Engg.	18
M.Tech-Infrastructure Engg. & Mgmt.	18
M.C.A	60



సాగునీటి వ్యవస్థపై కారుమబ్బులు

జిల్లాలో ఉన్న జలసంపదను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంలో పాలకుల నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఏళ్ల తరబడి జలాశయాల్లోనూ, కాలువల్లోనూ పేరుకుపోయిన పూడికలను తొలగించకపోవడం, మరమ్మతులకు నోచుకోకపోవడం, నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల నిర్మాణం పూర్తయిన పథకాల నుంచి కూడా సాగునీరు సక్రమంగా అందడంలేదు.

జిల్లాలో శారదా, వరహా, తాండవ, గోస్తనీ నదులున్నాయి. వీటిపై ఏడు జలాశయాలున్నాయి. ఇవన్నీ మధ్యతరహా ప్రాజెక్టులే. భారీ నీటిపారుదల ప్రాజెక్టు ఒక్కటి కూడా జిల్లాలో లేదు. చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో ఎక్కువ జలాశయాలున్నాయి. పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా జిల్లాలోని నీటిపారుదల వ్యవస్థపై కారుమబ్బులు కమ్ముకుంటున్నాయి.

పెద్దేరు

మాడుగుల మండలం రావిపాలెం వద్ద రూ.38 కోట్ల నాబార్డు నిధులతో పెద్దేరు జలాశయాన్ని నిర్మించారు. 1989లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి శంకుస్థాపన చేశారు. 19 వేల 969 ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో నిర్మించారు. కాలువ పనులు నేటికీ పూర్తి కాకపోవడంతో సుమారు 13 వేల ఎకరాలకే సాగునీరందుతోంది.

రైవాడ

దేవరాపల్లి మండలం రైవాడ వద్ద రైవాడ రిజర్వాయర్ నిర్మాణానికి 1975లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కృషి చేశారు. ఐదో పంచవర్ష ప్రణాళిక నిధులతో రైవాడ రిజర్వాయర్‌ని నిర్మించారు. డిజైన్ ప్రకారం 15 వేల 344 ఎకరాలకు సాగు నీరందించాల్సి ఉంది. జలాశయంలోని కుడి, ఎడమ కాలువల్లో పూడిక పేరుకుపోవడం, గోడలు శిథిలావస్థకు చేరుకోవడం వంటి కారణాల వల్ల సుమారు నాలుగు వేల ఎకరాల చివరి ఆయకట్టు భూములకు నేటికీ నీరు అందడంలేదు. రైవాడ నీటిని విశాఖ ప్రజల తాహార్తిని తీర్చేందుకు ప్రతిఏటా మళ్లిస్తున్నారు. దీనివల్ల కూడా రైతులకు ఇబ్బందులు తప్పడంలేదు. రైతుల ఆందోళన మేరకు కాలువల ఆధునీకరణకు ప్రభుత్వం ఇటీవల రూ.22 కోట్లు మంజూరు చేసింది. ప్రస్తుతం ఈ పనులు జరుగుతున్నాయి.

కోనాం

చీడికాడ మండలంలోని గిరిజన గ్రామమైన కోనాం వద్ద 101.25 మీటర్ల నీటి నిల్వ సామర్థ్యంతో కోనాం రిజర్వాయర్‌ను నిర్మించారు. 1975లో ఐదో ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన ఈ రిజర్వాయర్‌కు అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు శంకుస్థాపన చేశారు. ఆయకట్టు భూములు 12,638 ఎకరాలుండగా, తొమ్మిది వేల ఎకరాలకు నీరందడం కష్టతరంగా మారింది. కాలువలు పూడుకుపోవడం, మరమ్మతులకు నోచుకోకపోవడం, రిజర్వాయర్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం వంటి కారణాల వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. కాలువల ఆధునీకరణకు గత ఏడాది రూ.10 కోట్లు మంజూరైనా పనులు నేటికీ పూర్తి కాలేదు.

కల్యాణపులోవ : రావికమతం మండలం కల్యాణపులోవ గిరిజన ప్రాంతంలో కల్యాణపులోవ రిజర్వాయర్‌ను నిర్మించారు. ప్రధాన కాలువకు చివర ఉన్న మర్రివలస, కన్నంపేట, ఆర్.కొత్తూరు, మత్స్యవానిపాలెం తదితర గ్రామాల్లో ఈ రిజర్వాయర్ ఆధారంగానే వ్యవసాయం సాగాల్సిన పరిస్థితి నెలకొంటోంది. రిజర్వాయర్ అటవీ విస్తీర్ణం తగ్గిపోవడంతో వర్షపాతం తగ్గి నీటిమట్టం ప్రతీ ఏటా తగ్గుతోంది.

తాండవ

ఈ జలాశయం పరిధి ➤

ఘనవిజయాలు సాధించాలనుకునేవారు నిష్ప్రయోజనమైన ఆలోచనలతోనూ, గొప్పవైన ఆలోచనలతోనూ సమయాన్ని వృథా చెయ్యరు. వాళ్లు నిర్మాణాత్మకంగా ఆలోచిస్తారు. తమ ఆలోచనాస్థాయి తమ విజయాన్ని నిర్ధారణ చేస్తుందని వారికి తెలుసు.
-డాక్టర్ సేమర్ ఎప్‌స్టెయిన్

వరుస సంఖ్య	రిజర్వాయర్ పేరు	పూర్తి సామర్థ్యం	ఆయకట్టు విస్తీర్ణం
1.	తాండవ (శ్రీ రాజా సాగి సూర్యనారాయణ రాజు)	380.00 అడుగులు	51,265 ఎకరాలు
2.	రైవాడ (వారాడ నారాయణమూర్తి)	1140.00 మీటర్లు	72 ఎండిజిల నీరు జివిఎంసి తాగునీటి అవసరాలకు
3.	కోనాం (శ్రీ వెంకటాచలం పాలవెల్లి)	101.25 మీటర్లు	12,638 ఎకరాలు
4.	వరహా (శ్రీ గుడివాడ గుర్నాథరావు)	460.00 అడుగులు	4,484 ఎకరాలు
5.	గంభీరంగెడ్డ	126.00 అడుగులు	250 ఎకరాలు + 2 జిఎండిల నీరు జివిఎంసి తాగునీటి అవసరాలకు
6.	మేఘాద్రిగెడ్డ (శ్రీద్రోణంరాజు సత్యనారాయణ)	61.00 అడుగులు	8 ఎండిజిల నీరు తాగునీటి అవసరాలకు
7.	పెద్దేరు రిజర్వాయర్ (శ్రీ తెన్నేటి విశ్వనాథం)	137.00 అడుగులు	19,969


కల్యాణపులోవ రిజర్వాయర్

విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల్లో ఉంది. తాండవ నదిపై ఈ జలాశయాన్ని నిర్మించారు. జిల్లాలో ఎక్కువ భూమి ఆ జలాశయం కిందే సాగవుతోంది. గంభీరంగెడ్డ, మేఘాద్రిగెడ్డ జలాశయాలు జిల్లాలో ఉన్నాయి. సాగునీటి అవసరాల కోసం నిర్మించిన ఈ రిజర్వాయర్ల నీటిని ప్రస్తుతం తాగునీటి అవసరాలకు వాడుతున్నారు.

విశాఖ జిల్లాలో మధ్యతరహా, చిన్నతరహా నీటిపారుదల వనరుల కింద 3.46 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. నాబార్డు ఆర్థిక సహాయంతో జరుగుతున్న పనులు, ఈ ఏడాది జులై నాటికి ఖర్చుచేసినట్లు చెప్తున్న నిధుల వివరాలిలా ఉన్నాయి. పెద్దేరు నదిపై మాడుగుల మండలం రావిపాలెం వద్ద రూ.43.72 కోట్లతో పనులు చేపట్టారు. 19,969 ఎకరాలకు నీరు విడుదల చేశారు. చిన్నతరహా ప్రాజెక్టు కింద మాడుగుల మండలం తాటిపర్తి గ్రామం వద్ద తాచేరు నదిపై ఎన్‌టిఆర్ జలాశయ నిర్మాణ పనులు రూ.8.35 కోట్లతో చేపట్టారు. రూ.814.18 లక్షలు ఖర్చు చేశారు. 3,444 ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో జరుగుతున్న ఈ పని ఇంకా కొంత మిగిలి ఉంది. కశింకోట మండలం పరవాడపాలెం వద్ద రంగుబోలుగెడ్డపై జలాశయ నిర్మాణ పనులు రూ.835 లక్షల అంచనా వ్యయంతో ప్రారంభమయ్యాయి. రూ.205.27 లక్షల ఖర్చయ్యాయి. 732 ఎకరాలకు సాగునీరందించాలనేది లక్ష్యం. ఎడమ కాలువ పనులు పూర్తి చేసి నీరు విడుదల చేశారు. కుడికాలువ పనులు పూర్తి కావచ్చాయి. మాడుగుల మండలం శంకరం వద్ద ఉరకగెడ్డపై రూ.954.45 లక్షల అంచనా వ్యయంతో జలాశయాన్ని నిర్మిస్తున్నారు. రూ.897.51 లక్షల ఖర్చు చేశారు. 1,630 ఎకరాలకు సాగునీరు అందించాలనేది లక్ష్యం. ప్రధాన పనులు పూర్తయ్యాయి. కాలువల పనులు జరుగుతున్నాయి. మండల కేంద్రమైన మాడుగులలో పాలగెడ్డపై రూ.94.67 లక్షల అంచనా వ్యయంతో జలాశయం పనులు ప్రారంభించారు. రూ.91.95 లక్షలు ఖర్చుచేశారు. 432 ఎకరాలకు సాగునీరు అందించాలనేది లక్ష్యం.

ఆనందపురం మండలం కుశులువాడ గ్రామం వద్ద జగ్గమ్మగెడ్డపై రూ.211.40 లక్షలతో జలాశయం నిర్మాణానికి ప్రతిపాదనలు తయారుచేశారు. రూ.45.75 లక్షల ఖర్చు చేశారు. 450 ఎకరాలకు సాగునీరు అందించాలనేది లక్ష్యం. టెండర్లు ఖరారయ్యాయి. భూసేకరణకు స్థానిక గిరిజనులు అడ్డుచెప్పడంతో పనులు ప్రారంభంకాలేదు. ఈ సమస్య పరిష్కారమైన వెంటనే పనులు ప్రారంభిస్తామని అధికారులు చెప్తున్నారు.

మాకవరపాలెం మండలం చినరాచపల్లి వద్ద జలాశయ నిర్మాణ పనులు రూ.79 లక్షల అంచనా వ్యయంతో ప్రారంభమయ్యాయి. రూ.53.73 లక్షలు ఖర్చయ్యాయి. 220 ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మిస్తోన్న ఈ జలాశయం పనులు పూర్తికావచ్చాయి. దేవరాపల్లి మండలం బుచ్చెయ్యపేట గ్రామం వద్ద ఇసుకగెడ్డపై రూ.208 లక్షల అంచనా వ్యయంతో జలాశయ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. రూ.97.08 లక్షలు ఖర్చు చేసినట్లు అధికారులు చెప్తున్నారు. పనులు కొనసాగుతున్నాయి. 593 ఎకరాలకు సాగునీరందించాలనేది లక్ష్యం. తాండవ నదిపై ప్రస్తుతం ఉన్న రెండు గ్రోయిన్లస్థానే ఆనకట్టలను రూ.754.25 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నారు. పనులు పూర్తయితే 25 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అధికారులు చెప్తున్నారు. భూమి ఆనకట్ట పనులు 90 శాతం పూర్తయ్యాయి. రూ.195.28 లక్షలు ఖర్చయినట్లు అధికారులు చెప్తున్నారు. ముఠా ఆనకట్ట పనులు 85 శాతం పూర్తయ్యాయి. రూ.376.19 లక్షల ఖర్చు చేసినట్లు ➔

మనం ఇప్పుడు చెయ్యవలసింది గడిచిపోయిన సమయాన్ని గురించి తప్పలెన్నటం కాదు. భవిష్యత్తులో చేయాల్సిన పనులకు మార్గాల్ని వెతుక్కోవటం. -జాన్ ఎఫ్ కెన్నడీ.

చెప్తున్నారు. శారదానదిపై మూడు ఆనకట్టలను రూ. 3,893.78 లక్షలతో నిర్మించి 20,117 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు ప్రతిపాదించారు. ఇందులో తుమ్మపాల ఆనకట్టు పనులు ప్రగతి పథంలో సాగుతున్నాయి. రూ. 84.34 లక్ష ఖర్చు చేశారు. నరసాపురం ఆనకట్ట పనులకు రూ. 205.08 లక్షలు ఖర్చయినట్లు చెప్తున్నారు. గోడారి ఆనకట్ట డిజైన్ మార్పునకు ఉన్నతాధికారుల ఆమోదం కోసం పంపారు.

వరహా నదిపై ఏటికొప్పాక గ్రోయిన్ వద్ద రూ. 339.22 లక్షలతో ఆనకట్ట నిర్మాణం జరుగుతోంది. 9,300 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించాలనే లక్ష్యంతో జరుగుతున్న ఈ పనులకు రూ. 143.18 లక్షలు ఖర్చు చేశారు. రూ. 55 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించిన తాండవ జలాశయ ఆధునీకరణ పనులకు రూ. 748.17 లక్షలు ఖర్చుచేశారు. రూ. 21.42 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభమైన రైవాడ కాలువల ఆధునీకరణ పనులకు రూ. 238.25 లక్షలు ఖర్చయినట్లు చెప్తున్నారు. కోనాం ఆధునీకరణ పనులు రూ. 10.08 కోట్లతో జరుగుతున్నాయి. రూ. 224.27 లక్షలు ఖర్చుచేసినట్లు అధికారులు చెప్తున్నారు.

రమేష్‌నాయుడు

ముంపు నివారణకు ప్రణాళికలు

యలమంచిలి ఇరిగేషన్ డివిజన్ డిఇఇ వి.నాగేశ్వరరావు

మైనర్ శారదా నది గోకివాక రెగ్యులేటర్ నుంచి ప్రారంభమై దాదాపు 19.50 కిలోమీటర్ల దూరం పయనించి మాలగెడ్డలో కలిసి చివరిగా బంగాళాఖాతంలో విలీనమవుతుంది. మైనర్ శారదా కాలువ ప్రతి ఏటా పూడికతో నిడివితగ్గుతోంది. వర్షాకాలంలో వరద నీటి ఉధృతికి కాలువకు గండ్లు పడుతున్నాయి. పంటలకు, గ్రామాలకు ముంపు వాటిల్లుతోంది. ఈ సమస్యలు ముఖ్యంగా కట్టపాలెం, తెరుగుపల్లి, మర్రిపాలెం గ్రామాల్లో ఎక్కువగా ఉన్నాయి. సమస్య శాశ్వత పరిష్కారానికి ఎమ్మెల్యే కన్నబాబు చొరవ తీసుకున్నారు. మైనర్ శారదా ఆధునీకరణకు ప్రతిపాదనలు తయారుచేశారు. తొలివిడతగా ఆరు కిలోమీటర్ల పొడవును ప్రమాదభరితంగా గుర్తించారు. ఆ ప్రదేశాల్లో పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని యలమంచిలి ఇరిగేషన్ డివిజన్ డిఇఇ వి.నాగేశ్వరరావు తెలిపారు.

గత నాలుగేళ్లలో యలమంచిలి నీటిపారుదల ఉప విభాగం పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు

గత నాలుగేళ్లలో యలమంచిలి నీటిపారుదల ఉప విభాగం పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ సబ్‌డివిజన్ పరిధిలో తాండవ, వరహా, శారదా నదులపై పూర్వపు రాతి గ్రోయిన్లస్థానే పక్కా ఆనకట్టల నిర్మాణం జరుగుతోంది.

తాండవ నదిపై ముఠా ఆనకట్టు : తాండవ నదిపై పాయకరావుపేట గ్రామం వద్ద పాతరాతి గ్రోయిన్ స్థానంలో సుమారు రూ. 485 లక్షల అంచనా వ్యయంతో కొత్త ఆనకట్టు నిర్మాణం ప్రారంభమైంది. దీని నిర్మాణంవల్ల పాయకరావుపేట, నక్కపల్లి మండలాల్లోని మొత్తం 28 గ్రామాలకు చెందిన దాదాపు 10,166 ఎకరాలకు సేద్యపు నీరు అందుతుంది. అదనపు రక్షణ పనుల ప్రతిపాదనల వల్ల అంచనా వ్యయం మరో 15 శాతం పెరిగింది. ఈ ఖరీఫ్ సీజన్‌కు ఇంకా ఎక్కువ నీరు అందించాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు.

భూమి ఆనకట్టు : తాండవ నదిపై తాండవ సుగర్ ఫ్యాక్టరీ దగ్గర పాయకరావుపేట వద్ద భూమి గ్రోయిన్ స్థానంలో శాశ్వత కట్టడాన్ని చేపట్టారు. దీని నిర్మాణం వల్ల పాయకరావుపేట, నక్కపల్లి మండలాలకు చెందిన 11 గ్రామాల పరిధిలోని 2,332 ఎకరాల సాగు భూములకు సంవృద్ధిగా నీరు అందుతుంది. రూ. 304 లక్షల అంచనా వ్యయంతో పనులు చేపట్టారు. ఇంకా 15 శాతం పనులు మిగిలి ఉన్నాయి.

వరహా నదిపై ఏటికొప్పాక వద్ద ఆనకట్ట : వరహా నదిపై ఏటికొప్పాక వద్ద బ్రిటీష్ ప్రభుత్వ హయాంలో ఆనకట్టు నిర్మించారు. దీని స్థానంలో నూతనంగా శాశ్వత కట్టడాన్ని వరహానదిపై దాదాపు రూ. 260 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నారు. దాదాపు 70 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ ఆనకట్టు వల్ల ఎస్.రాయవరం మండలంలోని 10 గ్రామాలకు చెందిన 4,200 ఎకరాలకు సాగునీరు అందుతుంది. పాత ఆనకట్ట ద్వారా ఈ ఖరీఫ్‌కు నీరందిస్తున్నారు.

శారదా నదిపై నర్సాపురం వద్ద ఆనకట్టు : శారద నదిపై నర్సాపురం గ్రోయిన్ స్థానంలో సుమారు రూ. 16.17 కోట్ల అంచనా వ్యయంతో భారీ ఆనకట్ట నిర్మాణం జరుగుతోంది. దీనివల్ల యలమంచిలి, కశింకోట మండలాల్లోని 13 గ్రామాలకు చెందిన 3,400 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఇంతవరకు 30 శాతం పనులు పూర్తయ్యాయి. 2009 పూర్తికానుంది.

ఇతర పనులు : ఇవికాక రూ. 140 లక్షల అంచనా వ్యయంతో 18 ప్రాంతాల్లో వరద ఆనకట్టలను పటిష్టం చేసేందుకు అంచనాలు తయారు చేసి ప్రభుత్వ ఆమోదం కోసం ప్రతిపాదనలు పంపారు. ఇందులో ముఖ్యంగా దెబ్బతిన్నవాటికి ప్రాధాన్యత ఇచ్చారు. ప్రధానంగా శారద, వరహా పటిష్టతకు రూ. 130 లక్షల అంచనా వ్యయంతో 32 పనులకు ప్రభుత్వం నుంచి ఆమోదం లభించింది. వరదకట్టు రక్షణ పనులు కూడా ప్రారంభమయ్యాయి.

ఒక మనిషి బుద్ధికి మటుకు విద్యనిచ్చి, నైతిక విలువల గురించి ఏమీ నేర్పకపోతే అతను సమాజానికి చీడపురుగులాగ తయారవుతాడు. -థియోడర్ రూజ్‌వెల్ట్.

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

వివేకానంద

జూనియర్ & డిగ్రీ కళాశాల

ఫోన్ : 08932-224451

నర్సీపట్నం, విశాఖ జిల్లా

విలువలు మా సంస్కృతి-విశ్వసనీయత మా సంపద- విజయాలు మా సాంప్రదాయం

16 విద్యాసంవత్సరములు పూర్తి చేసుకున్న సంస్థ-ఉన్నత ప్రమాణాలు గల సంస్థ

ఇంటర్మీడియట్ కోర్సులు : M.P.C., Bi.P.C., C.E.C., H.EC., M.E.C.,

వృత్తి విద్యాకోర్సులు : M.P.H.W., M.L.T., P.T.

డిగ్రీ కోర్సులు

- మేథ్సు, ఫిజిక్సు, కెమిస్ట్రీ
- మేథ్సు, ఫిజిక్సు, కంప్యూటర్సు
- బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ
- బయోటెక్నాలజీ
- బి.కాం., బి.ఏ.,

- స్కాలర్‌షిప్ సౌకర్యం
- కాలేజీ బస్సు సౌకర్యం

జి.రామచంద్రరాజు ప్రెసిడెంట్

శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం

గవరపాలెం, అనకాపల్లి, విశాఖ జిల్లా. ఫోన్ : 08924-226823

స్థలపురాణం

శ్రీ కొణతాల రామకృష్ణ
వాణిజ్య పన్నులు శాఖామాత్యులు

శతాబ్దాల చరిత్ర కలిగిన అనకాపల్లి పుణ్యక్షేత్రంలో శ్రీ నూకాంబిక అమ్మవారు పూర్వం నుండి వివిధ కాలాల్లో విభిన్న నామాలతో పూజలందుకున్నట్లు స్థలపురాణం ద్వారా తెలుస్తోంది. నవశక్తులలో ఒకటైన 'అనఘాదేవి' తొలుత ఇక్కడ ప్రతిష్టమై భక్తుల పాలిట కల్పవల్లిగా ఆరాధించబడింది. ఆ దేవి పేరుమీదనే ఈ క్షేత్రం 'అనఘావల్లి'గా వెలసింది.. అదే కాలక్రమంలో 'అనకాపల్లి'గా నామాంతరం చెందింది. అలనాటి పాలకులు అమ్మవారిని తమ ఇలవేల్పుగా ఆరాధించారు. కాకతీయ రాజుల ప్రాభవంతో 'అనఘాదేవి' ని 'కాకతాంబ'గా కొలిచేవారు. అనంతరం అర్కాట్ నవాబు ఆస్థానంలో సేనాధిపతిగా వున్న కాకర్లపూడి అప్పలరాజు కళింగాంధ్రప్రభువైన బహు బహేంద్రుని ఓడించి, అనకాపల్లి కేంద్రంగా రాజ్యాన్ని స్థాపించాడు. అప్పటికే శిధిలమైన 'కాకతాంబ' ఆలయస్థానే కాకర్లపూడి అప్పలరాజు తమ ఇలవేల్పయిన శ్రీ నూకాంబిక అమ్మవారిని పునఃప్రతిష్టించాడు. నాటి నుండి సకల శక్తిస్వరూపణిగా మహిమాన్విత దివ్యతేజస్సుతో అమ్మవారు అలరారుతోంది. తనను కొలిచే భక్తుల పాలిట బాసటగా నిలిచి అష్టైశ్వర్యాలు ప్రసాదిస్తోంది.

పాలకడలిలో ఉద్భవించిన మహాలక్ష్మీదేవి అంశగా అనకాపల్లి క్షేత్రంలో శ్రీ నూకాంబిక అమ్మవారు అవతరించారు. సిరులిచ్చే దేవతగా నాలుగు భుజాలు కల ఆ జగన్మాత అభయహస్తంతో భక్తులను ఆశీర్వదిస్తోంది. శ్రీ నూకాంబిక అమ్మవారిని కొలిచిన వారికి సకల సౌభాగ్యాలు.. 'సుఖ సంతోషాలు... ధనకనక వస్త్ర వాహనాలు సిద్ధిస్తాయని ప్రతీతి. నిత్యం రాష్ట్రం నలుమూలల నుండి అశేషంగా భక్తులు అమ్మవారిని దర్శించి తమ మొక్కుబడులు కానుకలు సమర్పించుకుంటారు. ఆలయ ప్రాంగణంలోనే భక్తులు వంటలు చేసి అమ్మవారికి నైవేద్యం చెల్లిస్తారు. అక్కడే కుటుంబసమేతంగా అన్న ప్రసాదాన్ని స్వీకరించటం ఇక్కడ ఆనవాయితీ.

శ్రీ పిల్లా కొండయ్యనాయుడు
చైర్మన్, ధర్మకర్తల మండలి

శ్రీమతి ఎన్.సుజాత
సహాయ కమీషనర్ & కార్యనిర్వహణాధికారి

సమతుల్యతలేని అభివృద్ధి



సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిలో సమతుల్యత లేదు. పారిశ్రామికీకరణ పేరుతో వ్యవసాయ భూములను సేకరించడంతో ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గుతుంది. రైతులు నిర్వాసితులై వీధినపడుతున్నారు. ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. ఐటిరంగం, ఎన్ఇజెడ్, బాక్సైట్, కోస్టల్ కారిడార్ పేరుతో సంపన్నవర్గాలకు కారుచౌకగా భూములను అప్పగిస్తున్న ప్రభుత్వం ఇళ్లులేని పేదలకు గజం స్థలమివ్వడానికి నిరాకరిస్తుంది. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అర్హులు కంటే పాలకపక్ష నేతలకు, ఆశ్రితులకు, కాంట్రాక్టర్లకు ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి. ప్రభుత్వరంగ పరిశ్రమల గొంతునులిమి ప్రయివేటు పరిశ్రమాధిపతుల సేవలో ప్రభుత్వం తరించిపోతోంది. 1/70 చట్టాన్ని సక్రమంగా అమలుచేయకపోవడంతో ఏజెన్సీలో గిరిజనేతరుల ఆక్రమణలు పెరిగిపోతున్నాయి' అని విశాఖ జిల్లా సిపిఎం కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు. జిల్లాలోని పలురంగాలకు సంబంధించి...

ప్ర: జిల్లా అభివృద్ధి పట్ల మీ అభిప్రాయం?

జ: జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి అసమానతలతో కూడినది. ప్రభుత్వ గణాంకాల్లో కన్పించినంత ఆకర్షణీయమైన అభివృద్ధి పేదల జీవితాల్లో కన్పించడంలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిలేక కూలీలు నానా అవస్థలు పడుతున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వ్యవసాయ కూలీలను ఆదుకోలేకపోతోంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా వైద్య సౌకర్యాన్ని మెరుగుపర్చడంలేదు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల్లో 80 శాతం మంది రక్తహీనతతో బాధపడుతుండగా, మరోవైపు ప్రయివేటు స్కూళ్లలో ఎల్‌కెజి విద్యకు ఏడాదికి రూ.20 వేల నుంచి రూ.40 వేలు ఫీజు కొంతమంది కట్టగల్గుతున్నారు. వేలాది ఎకరాల బంజర్లను పెత్తందార్లకు ధారాదత్తం చేస్తున్న ప్రభుత్వం పేదలకు గజం స్థలమివ్వడంలేదు. పట్టణాల్లో ఇళ్లసమస్య తీవ్రంగావుంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధివుంటే సిపిఎం గుర్తించి చూపించిన వందలాది ఎకరాల్లో పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి. ప్రభుత్వం గొప్పగా చెప్పుకొనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అవినీతికి అడ్డూఅదుపూ లేకుండాపోయింది. ఇచ్చిన నిధులు సరిపోక ఇళ్ల లబ్ధిదారులు అప్పులపాలయ్యారు. వివిధ సంక్షేమ పథకాలు ద్వారా జిల్లా ప్రజలు పొందే లబ్ధి కంటే మద్యం ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయమే ఎక్కువగావుంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై పాలకులకు చిత్తశుద్ధిలేదు.

ప్ర: పారిశ్రామిక రంగం గురించి వివరిస్తారా?

జ : రాష్ట్ర పారిశ్రామిక రాజధానిగా విశాఖను పిలుస్తారు. ఇక్కడ గతంలోనున్న ప్రభుత్వరంగ పరిశ్రమలు తప్ప కొత్తగా ఏర్పడినవి పెద్దగాలేవు. గత పదేళ్లలో ఎన్‌టిపిసి మాత్రమే వచ్చింది. ఐటిరంగం అభివృద్ధి అవుతుందని భూములుతీసుకున్నారు తప్ప అందుకుతగ్గట్టు పరిశ్రమలను ఏర్పాటుచేయలేదు. విఇపిజెడ్‌లో ఆర్భాటంగా 17 యూనిట్లు ప్రారంభించినా తొమ్మిదే ➛

పత్రికా స్వాతంత్ర్యం ప్రజల స్వేచ్ఛకు రక్షణ కవచం వంటిది. నిరంకుశ ప్రభుత్వం పత్రికల నోరు నొక్కలేదు.

-థామస్ జెఫర్సన్, అమెరికా మాజీ అధ్యక్షుడు

పనిచేస్తున్నాయి. ఈ కాలంలోనే ప్రభుత్వ విధానాలు వల్ల చిన్న పరిశ్రమలు మూతపడ్డాయి. ఉపాధి అవకాశాలు పొందిన వారికంటే కోల్పోయినవారే ఎక్కువగా ఉన్నారు. ప్రభుత్వరంగ పరిశ్రమల్లో కార్మికుల సంఖ్య క్రమేణా తగ్గుతుంది. విశాఖ పోర్టుట్రస్టు, హిందూస్తాన్ షిప్‌యార్డు, బిహెచ్‌పివి లాంటి ప్రభుత్వరంగ పరిశ్రమల్లో 20వేల మందికిపైగా ఉపాధి కోల్పోయారు. విఆర్‌ఎస్ పేరుతో ఆరువేలమంది ఉద్యోగాలు కోల్పోయారు. సంఘటితరంగంలో ఉపాధి అవకాశాలు తగ్గుతుండగా, ఏ సౌకర్యాలూ లేని అసంఘటితరంగంలో పనిచేసేవారి సంఖ్య పెరుగుతోంది.

ప్ర: నిర్వాసితుల సమస్య ఎలావుంది?

జ : నిర్వాసితుల సమస్య జిల్లాలో చాలా తీవ్రంగానేవుంది. నిర్వాసితుల పట్ల పాలకులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రభుత్వం 2004 ఆగస్టు 21న ప్రకటించిన పునరావాస ప్యాకేజీని అమలుచేయడంలేదు. కల్పిస్తామన్న ఉపాధి చూపించడంలేదు. స్టీల్‌ప్లాంట్ నిర్వాసితులకు ఇప్పటికీ ఉపాధి చూపించలేదు. ప్లాంట్ విస్తరణలో పనులు కూడా కల్పించడంలేదు. గంగవరం పోర్టు నిర్మాణం వల్ల 25వేల మంది నిర్వాసితులుకాగా, వీరిలో 300 మందికి ఉద్యోగాలిస్తామని ఒక్కరికీ కూడా ఇవ్వలేదు. మత్స్యకారుల వేటకు జెట్టీ కూడా నిర్మించలేదు. ఎస్ఇజెడ్‌లో నిర్వాసితులైన అచ్యుతాపురం పరిసర గ్రామస్తులకు స్థలం కూడా చూపించలేదు. నిర్వాసితులకు కనీస సౌకర్యంగానీ, ఉపాధిగానీ చూపించకపోవడంతో పరిశ్రమలకు భూములివ్వడానికి రైతులు ముందుకురావడంలేదు.

ప్ర : వ్యవసాయ రంగం ఎలా వుంది?

జ : జిల్లా అవసరాలకు సరిపడా సాగు, తాగునీటి సౌకర్యంలేదు. మైనర్, మీడియం తప్ప ఒక్క భారీ నీటిపారుదల ప్రాజెక్టు లేదు. జిల్లాలో గ్రామీణ ప్రాంతం నిత్యం కరువుబారినపడుతోంది. జిల్లాలో సాగుయోగ్యమైన 10 లక్షల 31 వేల ఎకరాల్లో 9,49257 ఎకరాలు సాగవుతుంది. ఇందులో కేవలం 2 లక్షల 15వేల ఎకరాలకే సాగునీరందుతోంది. ఉన్నవాటిని సరిగ్గా మరమ్మతు చేయకపోవడంతో సాగునీటి సౌకర్యం క్రమంగా తగ్గుతుంది. 1991లో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరందించగా, 2001 నాటికి 2 లక్షల 15వేల 690 ఎకరాలకు పడిపోయింది. ఇదే సమయంలో ప్రజల తాగు, సాగునీటి అవసరాలను తీర్చకుండా ప్రయివేటు పరిశ్రమలకు నీటిని కేటాయించింది.

ప్ర: ఏజెన్సీ ప్రాంత పరిస్థితి?

జ : 1/70 చట్టాన్ని కచ్చితంగా అమలుచేయకపోవడం వల్ల ఏజెన్సీలోని అన్ని మండలాల్లో గిరిజనుల స్థలాలను గిరిజనేతరులు ఆక్రమించుకున్నారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనులను కబళించాలని చూస్తున్నారు. పక్కా భవనాలు, లాడ్జిలు కట్టారు. దీంతో గిరిజనుల్లో తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ ఏడాది జులై 21న అక్రమ కట్టడాలను గిరిజనులు కూల్చివేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అపారమైన ఖనిజ సంపద ఉన్నా, గిరిజన బతుకులు దుర్భరంగానే ఉన్నాయి. దేశంలోనే అత్యంత వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లో విశాఖ ఏజెన్సీ ఒకటి. 5,56,743 మంది గిరిజన జనాభాలో న్యాయవాద వృత్తిలో ఒకరు, ఇంజనీరింగ్‌లో ఒకరు, వైద్యవిద్యనభ్యశించిన వారొకరు మాత్రమే వున్నారంటే ఉన్నతవిద్య గిరిజనులకు ఎంతదూరంలో ఉందో తెలుసుకోవచ్చు. వైద్యసౌకర్యం అందుబాటులోలేక ప్రతి ఏడాదీ అనేకమంది మలేరియాతో చనిపోతున్నారు. నీటివనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ 244 పంచాయతీలకు 57 మాత్రమే రక్షిత మంచినీటిపథకాలున్నాయి. 56 పంచాయతీల్లో 1200 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం నేటికీ లేదు. నేటికీ మట్టిరోడ్డులేని గ్రామాలు 1157 ఉన్నాయి. బస్సు సౌకర్యం కల్గిన గ్రామాలు 260 మాత్రమే ఉన్నాయి. గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించి, ఉత్పత్తుల ఆధారపరిశ్రమలను ఏర్పాటుచేసి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలి. విద్య, వైద్యం అందుబాటులో ఉండాలి.

ప్ర: జిల్లా అభివృద్ధికి సిపిఎం చూపే ప్రత్యామ్నాయం ఏమిటి?

జ: ప్రభుత్వ విధానాలు మారకుండా జిల్లా సర్వతోముఖాభివృద్ధి సాధ్యంకాదు. కరువుకు గురవుతున్న మండలాల్లో మినీ రిజర్వాయర్లు, చెక్‌డ్యామ్‌లు నిర్మించాలి. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు అవసరమైన ముడిసరుకు, సహాయాన్ని ప్రభుత్వం అందజేయాలి. నిర్వాసితులకు ఆయా పరిశ్రమల్లో ఉపాధి గ్యారెంటీ చేయాలి. సమగ్ర గిరిజనాభివృద్ధి కోసం స్వయంపాలిత గిరిజన కౌన్సిల్ ఏర్పాటుచేయాలి. ఏజెన్సీకి ఆనుకొనివున్న 261 గిరిజన గ్రామాలను షెడ్యూల్ ప్రాంతాలుగా ప్రకటించాలి. గిరిజన సంపదను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టకుండా గిరిజనుల అభివృద్ధికి తోడ్పడేవిధంగా వనరులను ఉపయోగించాలి. బాక్సైట్ తవ్వకాల పేరుతో అడవి నుంచి గిరిజనులను వేరుచేసే ప్రయత్నాలను విడనాడాలి. పట్టణాల్లోని మురికివాడల అభివృద్ధికి ప్రత్యేక పథకం చేపట్టాలి. తీరప్రాంత మత్స్యకారుల వృత్తిని రక్షించాలి. గోదావరి నీటిని విశాఖకు మళ్లించాలి. విద్య, వైద్య రంగాల్ని ప్రజలకు అందుబాటులోకి తేవాలి. కబ్జాలోనున్న ప్రభుత్వ భూమిని స్వాధీనంచేసుకోవడంతోపాటు ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీచేయాలి. ఆకట్టుకొనే పథకాలకు బదులు దీర్ఘకాలిక ప్రయోజనాలతో కూడిన పథకాలను అమలుచేయాలి.

ఆజాద్

మానవజాతి పురోగమన యాత్రలో పుస్తకాలు, పత్రికలు ఎంతో మహత్తరపాత్ర వహించాయి.

-ముల్క్‌రాజ్ ఆనంద్.

కాంగ్రెస్ విజయానికి శక్తివంచనలేకుండా కృషి

డిసిసి అధ్యక్షుడు బలిరెడ్డి

వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని డిసిసి అధ్యక్షులు బలిరెడ్డి సత్యారావు తెలిపారు. పార్టీలో యువకులు, ఉత్సాహవంతులు ఉన్నప్పటికీ డిసిసి అధ్యక్ష పదవి తనకు ఇచ్చి, గురుతరమైన బాధ్యతను పిసిసి తనపై పెట్టిందని ఆయన తెలిపారు. ప్రజాశక్తి ఎంహెచ్‌భవన ప్రారంభోత్సవ ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆయన మాటల్లోనే..

2004లో పిసిసి అధ్యక్షులుగా డి. శ్రీనివాస్, డిసిసి అధ్యక్షులుగా నేను పార్టీని విజయపథంలో నడిపాం. మరోసారి అటువంటి విజయాలు పునరావృతమవుతాయి. 1999 ఎన్నికలలో జిల్లాలో ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను. 2004లో పార్టీని విజయపథాన నడిపినా కొన్ని ప్రత్యేక కారణాల వల్ల చోడవరం నియోజకవర్గంలో ఓడిపోయాను. 2009 ఎన్నికలకు ఎక్కువ సమయం లేనందున మంత్రి కొణతాల రామకృష్ణ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కలిసి సాధ్యమైనంత త్వరగా జిల్లా కమిటీలు ఏర్పాటు చేస్తాను. క్యాడర్‌ను బలోపేతం చేస్తాను. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలు ప్రతి గడపకీ చేరాయి. ప్రజలు కాంగ్రెస్ పార్టీని సంపూర్ణంగా విశ్వసిస్తున్నారు. రానున్న రోజుల్లో కార్యకర్తలకు శిక్షణ ఇచ్చి, ప్రభుత్వ పథకాల వల్ల జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలిసేటట్టు కార్యక్రమాన్ని రూపొందిస్తాను. ఆయాప్రాంతాల కాంగ్రెస్ కార్యకర్తల అభిప్రాయం ప్రకారం పార్టీపట్ల అంకితభావంతో పనిచేస్తున్న వారికి పదవులిస్తాం. అభివృద్ధిని ఆకాంక్షించినప్పుడు చిన్నచిన్న నష్టాలను బేరీజువేసుకోకుండా పొందబోయే ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఎటువంటి అభివృద్ధికీ నోచని వందలాది గిరిజన గ్రామాలు విశాఖ ఏజెన్సీలో ఉన్నాయి. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారి జీవన స్థితిగతుల్లో మార్పురావడం లేదు. బాక్సైట్ తవ్వకాలపై అసత్య ప్రచారం అభివృద్ధిని అడ్డుకోవడమే. మాకవరపాలెం దగ్గర నిర్మాణమయ్యే అల్యూమినియం కర్మాగారం వల్ల నిర్వాసితులయ్యేవారికి ఏ ప్రభుత్వం ఇంతవరకూ ఇవ్వని నష్టపరిహారం, ప్రత్యేక ప్యాకేజీని ప్రభుత్వం ఇచ్చింది. కోస్టల్ కారిడార్ నిర్మాణం వల్ల రాబోయే తరాలవారికి బంగారు భవిష్యత్ కలుగుతుంది. చిరంజీవి పార్టీ వల్ల కాంగ్రెస్‌కు ఎటువంటి నష్టం లేదు. మన రాష్ట్రంతోపాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లోనూ ఎందరో సినీ ప్రముఖులు ఓటమి చవిచూశారు. నాలుగున్నరేళ్ల రాజశేఖరరెడ్డి పాలనలో రాష్ట్రం ఎంతో పురోభివృద్ధిని సాధించింది. రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను వైఎస్ ప్రవేశపెట్టారు. జలయజ్ఞం పేరిట కోట్లాది రూపాయలు వెచ్చించి లక్షలాది ఎకరాలను సాగులోకి తీసుకొచ్చి, ఆంధ్రప్రదేశ్‌ను అన్నపూర్ణ చేశారు.

నర్సింహమూర్తి,
చోడవరం విలేకరి

వేచివున్న వారికే మంచి ఫలితాలు లభిస్తాయి. కానీ అవి ఏమిటో తెలుసా? తొందరపాటు వల్ల కొంతమంది వదిలేసినవే అవి.

-అబ్రహాంలింకన్.

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు

THE VISAKHAPATNAM PORT EMPLOYEES' UNION

(Registered No. 2611)

(AFFILIATED TO ALL INDIA PORT & DOCK WORKER'S FEDERATION, H.M.S. & I.T.F.)

Dharmsakti Bhavan, 26-15,204, Visakhapatnam - 530 001.

Ph : (Off) 2552592, 2561153, 2569443 (Res) 2551106, 2750223. Fax : 0891 - 2561153



Founder, General Secretary & Former Trustee Port Trust :

Late **Sri B. Dharma Rao**

G. Jagannadha Rao, President

D.K. Sarma, B.A., D.I.L.L.M.,
General Secretary & Trustee, Port Trust

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు

JANATA PORT & DOCK EMPLOYEE'S UNION

(Regd. No. D - 344/77) Estd : 1978

Recognised Vide Lr. No. F2/491/JP & DEU/2000(228) Dt. 27-8-2003

Affiliated to : All India Port & Dock Workers Federation (Workers)

Office : D.No. 21-30-18, Punja Junction - Chengalarao Peta, Visakhapatnam - 530 001. Ph : 0891 - 2784349

Hon President	President	Working President	General Secretary	Treasurer
T.V.Ramana, B.A.	N. Kanaka Rao	K. Chinna Rao	Ch. Rama Rao	Ch.V.Prasanna Kumar
Ph : 2763722 Cell : 9866539331	Ph : 2564596 Cell : 9849813096	Ph : 2714421 Cell : 9441215969	Cell : 9247873492	Cell : 9440596433

Y. Simhachalam Orgnising Secretary, Ph : 2569784	Mahaboob Hakkani Orgnising Secretary, Ph : 5525071	G. Hanumantha Rao Orgnising Secretary, Ph : 2733142
G. Jayanthu Orgnising Secretary, Ph : 5530855	A. Madhusudhana Rao Legal Advisor, Ph : 2736220	K. Bhairagi Murthy Advisor, Cell : 94410 75671
P. Narsaiah Advisor, Ph : 2735351	Pentakota Venkata Rao Advisor, Ph : 2507411	Smt. M. Bhagyavathi Advisor, Ph : 2520980

ఈ ప్రభుత్వం ఉద్యమాలకు, అఖిలపక్షాలకు విలువన్విడంలేదు

టిడిపి రూరల్ జిల్లా అధ్యక్షుడు బండారు సత్యనారాయణమూర్తి

రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా ఉద్యమాలకు, అఖిలపక్షాలకు విలువనివ్వడంలేదని టిడిపి రూరల్ జిల్లా అధ్యక్షుడు బండారు సత్యనారాయణమూర్తి విమర్శించారు. రాష్ట్రంలో చిరంజీవిలాంటి వారు ఎంతమంది రాజకీయాల్లోకి వచ్చినా తమ పార్టీకి ఢోకా ఉండబోదని ధీమా వ్యక్తం చేశారు. ఎంహెచ్ భవన ప్రారంభోత్సవ ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే...

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా ఉద్యమాలకు, అఖిలపక్షాలకు విలువ లేకుండా పోయింది. ప్రజాప్రయోజనాలను ఏమాత్రమూ లెక్క చేయడంలేదు. ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలపై ఎదురుదాడికి దిగుతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పెట్రో ఉత్పత్తులు, గ్యాస్ ధరలతో పాటు, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారంపడింది. జిల్లాలోని రైతాంగాన్ని, మత్స్యకారుల్ని, గిరిజనుల్ని, వ్యవసాయ కూలీలను అనాధలుగా చేయడానికి ప్రభుత్వం పూనుకుంది. సెజ్‌ల పేరిట అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లో వేలాది ఎకరాల భూమిని సేకరించి వేలమంది రైతులను, వ్యవసాయ కార్మికులను నిరాశ్రయులను చేసింది. ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. ఏజెన్సీలో బాక్సైట్ తవ్వకాలు చేపట్టి గిరిజనులను దిక్కులేనివారిగా తయారు చేయడానికి ఈ ప్రభుత్వం పూనుకుంది. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకునేదిలేదు. బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేయడానికి పార్టీ నిర్ణయించింది. మాకవరపాలెంలో బాక్సైట్ శుద్ధి కర్మాగారం కడితే ఎస్ఇజెడ్ రైతుల్లాగే అక్కడి రైతులూ నష్టపోవాల్సి వస్తుంది. దీనికితోడు పర్యావరణ సమస్యలేర్పడతాయి. దీనికి కూడా టిడిపి వ్యతిరేకం. కోస్టల్ కారిడార్‌కు మేం వ్యతిరేకం కాదు. కావలసిన భూమిని ప్రయివేటు కంపెనీలే రైతుల వద్ద కొనుక్కోవాలి. అలాంటప్పుడు దళారుల ప్రమేయం ఉండదు. పెట్రో, రసాయన, కెమికల్ ఫ్యాక్టరీల ఏర్పాటుకు మేం వ్యతిరేకం. రైవాడ నీరు రైతులకే ఇవ్వాలి. దీనిపై రైతు ఉద్యమం చేపడతాం. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలేదు. ఈ ప్రభుత్వ పాలనలో వర్షాలుపడినా ఆహార సంక్షోభం ఏర్పడింది. టిడిపి తొమ్మిదేళ్ల పాలనలో ఆదాయం పెరిగింది. మౌలిక నదుపాయాలు సమకూర్చాం.

చిరంజీవి రాజకీయాల్లోకి వచ్చినా మా పార్టీపై పెద్దగా ప్రభావం ఉండబోదు. నాయకులతోపాటు, కార్యకర్తలకు కూడా విలువనిచ్చే పార్టీ మాది. 'మీ కోసం' యాత్రలో భాగంగా జిల్లాకు వచ్చిన పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రతి కార్యకర్తనూ కలుసుకున్నారు. టిడిపికి పటిష్టమైన ఓటింగ్ ఉంది. పార్టీ ఆవిర్భవించిన నాటినుంచి కొన్ని సామాజిక వర్గాలు వెన్నంటి ఉన్నాయి. కొత్త పార్టీలు ఆవిర్భవించినప్పుడు ప్రజల్లో సహజంగా కొంత ఆసక్తి ఉంటుంది. అన్ని పార్టీల నుంచి కొందరు అటువైపు మొగ్గుచూపడం పరిపాటే. అలాగని ఎన్‌టిఆర్‌తో పోల్చుకోవడం సరికాదు. ఎన్‌టిఆర్ తర్వాత ఎంతోమంది రాజకీయాల్లోకి వచ్చినా ఆయన స్థానాన్ని ఎవరూ సంపాదించలేకపోయారు. పార్టీలో ఎలాంటి కలహాలూ, గ్రూపులూ లేవు. సాధారణ కార్యకర్తల నుంచి నాయకుల వరకూ అంతా సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తున్నారు.

గొప్ప పనులు చెయ్యాలనుకునేవారికి ఒక లక్ష్యం ఉంటుంది. మిగతా వారికి కోరికలుంటాయి.

-వాషింగ్‌టన్ ఇర్‌వింగ్.

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ 28వ వసంతంలోకి అడుగిడిన శుభసందర్భంగా ప్రజాశక్తికి శుభాభినందనలతో...

అభివృద్ధి పథంలో

ధర్మసాగరం గ్రామపంచాయతీ

నర్సీపట్నం మండలం, విశాఖ జిల్లా

సుకల రమణమ్మ

సర్పంచ్

బొంతు అప్పారావు

గ్రామ కార్యదర్శి

పాలకవర్గ సభ్యులు

భీమిరెడ్డి లక్ష్మి 1వ వార్డు	జి.వి.రమణ 6వ వార్డు
బి.గోవింద 2వ వార్డు	కల్లెంపూడి రాజేశ్వరి 7వ వార్డు
మఠం రమణమ్మ 3వ వార్డు	కాళ్ళ బైరాగి 8వ వార్డు
బి.బోగాల నాయుడు 4వ వార్డు	నల్లబిల్లి వెంకట అచ్చియ్యమ్మ 9వ వార్డు
దాట్ల అప్పలరాజు 5వ వార్డు	నిద్దర ఎరుకునాయుడు 10వ వార్డు

చేసిన అభివృద్ధి పనులు : (1) ధర్మసాగరంలో స్వజలధార పథకం కింద 6 లక్షలు ఖర్చుతో రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు (2) ధర్మసాగరంలోని కృష్ణమూర్తి ఇంటి నుంచి సైడ్‌వాల్స్ మరియు నిర్మాణానికి 1.8 లక్షలు ఖర్చుతో సి.సి. కల్వర్టులు ఏర్పాటు (3) ధర్మసాగరం పంచాయతీలో దొంగబాబు ఇంటి నుంచి ఎర్రా అప్పలరాజు ఇంటి వరకు1.10 లక్షలు ఖర్చుతో సి.సి. డ్రైయిన్ నిర్మాణం

చేయవలసిన అభివృద్ధి పనులు : (1) స్వజలధార పథకం కింద 6 లక్షలు ఖర్చుతో మరో రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు (') పంచాయతీ నిధులు 12వ ఫైనాన్స్, ఎస్.జి.ఆర్.వై. నిధులు 2 లక్షల ఖర్చుతో రోడ్లు ఏర్పాటు

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ 28వ వసంతంలోకి అడుగిడిన శుభసందర్భంగా ప్రజాశక్తికి శుభాభినందనలతో...

అభివృద్ధి పథంలో

రోలుగుంట గ్రామపంచాయతీ

సుర్ల సత్యవతి

సర్పంచ్

సిహెచ్. సీతామహాలక్ష్మి

కార్యదర్శి

మడ్డు తాతబాబు ఉపసర్పంచ్

వార్డు మెంబర్లు

సుర్ల రామకృష్ణ	దనమిరెడ్డి వరహాలమ్మ
పిల్లి మంగ	అల్లు నూకరాజు
శీరం అప్పారావు	మడ్డు అచ్చియ్యమ్మ
మడ్డు సత్యన్నారాయణ (గైరమ్మ)	బండారు వెంకటరమణ
మడ్డు భవాని	రుత్తల శ్రీనివాసరావు
	కొప్పల రాజు

చేసిన అభివృద్ధి పనులు : (1) రుత్తల వారి వీధిలో రోడ్డు పార్మెషన్, డ్రైనేజీ నిర్మాణం, మెటల్‌రోడ్ (2) ఎస్.సి.కోలనీలో అల్లురాజు ఇంటి దగ్గర నుండి బూడిద సాంభశివరావు ఇంటి వరకు మెటల్ రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ (3) ఎస్.సి.కోలనీలో వాటర్ ట్యాంకు వద్ద ఇరువైపులా డ్రైనేజీ (4) క్రొత్తగా 16 కొళాయిలు నిర్మించడం జరిగింది.

ప్రతిపాదనలు : (1) స్వజలధార పథకం 6 లక్షలతో పైపులైను, (2) సి.సి.రోడ్లు-12 (3) ఎస్.సి.కోలనీ, ఎస్.టి.కోలనీ, బి.సి.కోలనీ, బండారు వారి వీధి, రుత్తలవారి వీధి

అసమానతలతో కూడిన

అభివృద్ధి

సిపిఐ జిల్లా కార్యదర్శి సత్యనారాయణమూర్తి

'నగరంలోనూ, దీనికి ఆనుకొనివున్న ప్రాంతాల్లోనూ జరిగిన అభివృద్ధి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో కన్పించదని సిపిఐ జిల్లా కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి అన్నారు. ప్రజాశక్తి ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూ ఆయన మాటల్లోనే...

నగరంలోని పరిశ్రమలను చూసి గ్రామీణప్రాంతం కూడా అభివృద్ధి జరిగినట్లు చూపించడంలో పాలకుల మోసం దాగుంది. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు పెరుగుతున్నాయి. 11 గిరిజన మండలాల్లో ఉపాధి అవకాశాల్లేవు. తాగునీటి సౌకర్యం లేక ఏటా వందలాది మరణాలు సంభవిస్తున్నాయి. ఉపాధి దొరక్క అనేకమంది ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు జరిగేనాటికే వలసబాట పట్టారు. ఈ వాస్తవాల్ని మరుగున పర్చేందుకు నగరంలోని పారిశ్రామికాభివృద్ధిని జిల్లా అభివృద్ధిగా పాలకులు చూపిస్తున్నారు. బయట నుంచి చూసేవారికి అంతర్జాతీయంగా విశాఖ అభివృద్ధి చెందిన జిల్లాగా కన్పించవచ్చు. గ్రామీణ ప్రాంతాలు పరిశీలించిన వారికే ఈ అభివృద్ధి ఫలాలు ఎంత దూరంలోనున్నాయో అర్థమవుతుంది. ప్రభుత్వ విధానాలు జిల్లా ప్రజల జీవన స్థితిగతులను

దిగజార్చాయి. గంగవరంపోర్టు, ఎస్ఇజెడ్, ఫార్మాస్యూటికల్స్ రంగాల్లో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి లభించడంలేదు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న పారిశ్రామికీకరణ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే తప్ప సాధారణ ప్రజల కోసం కాదని అనుభవం చెబుతోంది.

పోర్టు నిర్మాణం వల్ల దిబ్బపాలెం, గంగవరం మత్స్యకారులు ఉపాధి కోల్పోయారు. సెజ్‌ల్లో భూములు కోల్పోయిన రైతులు కూలీలయ్యారు. నిర్వాసితులకు వచ్చే ఉపాధి కంటే నష్టమే ఎక్కువగా జరిగింది. రైతుల నుంచి కారుచౌకగా సేకరించిన భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకొని పెట్టుబడిదారులు లాభాలు సంపాదిస్తున్నారు. బాక్సైట్ పరిశ్రమ వల్ల గిరిజనులు, మైదాన ప్రాంత రైతులు నష్టపోగా, ఈ పరిశ్రమలను నెలకొల్పబోయే రస్అల్‌ఖైమా, జిందాల్ కంపెనీ యజమానులు లాభపడుతున్నారు. కోస్టల్ కారిడార్ వల్ల కెమికల్ పరిశ్రమలొచ్చి మత్స్యకారుల జీవనోపాధిని, పరిసర ప్రాంతాల వారి జీవనాన్ని దెబ్బతీయనున్నాయి.

ప్రభుత్వానికి సమగ్ర దృక్పథం లేకపోవం వల్ల అభివృద్ధిలో అసమానతలు పెరుగుతున్నాయి. సహజ వనరుల సద్వినియోగం ద్వారా సమతుల్యతతో కూడిన అభివృద్ధిని సాధించడంలో ప్రభుత్వాలు శ్రద్ధ చూపడంలేదు. మధ్యతరహా, చిన్నతరహా ప్రాజెక్టులు తప్ప భారీ ప్రాజెక్టులేవీ జిల్లాలో లేవు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రజల తాగు, సాగునీటి అవసరాలను తీర్చకుండా పరిశ్రమలకు నీటిని కేటాయించాలని చూస్తోంది. దీనివల్ల సాగువిస్తీర్ణం తగ్గి ఆహార కొరత ఏర్పడే ప్రమాదముంది. మరోవైపు మద్దతు ధరలేక రైతులు దివాళాతీస్తున్నారు. 62 శాతం మందికి వ్యవసాయమే ప్రధాన ఉపాధిగా. ఉన్నప్పటికీ ప్రభుత్వం మాత్రం వ్యవసాయాన్ని నిర్వీర్యం చేస్తోంది.

– అజాద్‌జీ

నాకు తెలిసింది నా అజ్ఞానం మాత్రమే.

-సోక్రటీస్.

Sai Priya Beach Resorts

**Rushikonda,
Beach Road, Visakhapatnam**

*With Best Compliments
from...*

VISAKHA CONSTRUCTIONS

TRANSPORT & HANDLING CONTRACTORS

26-40-3, CHAITANYA NAGAR, OLD GAJUWAKA,
VISAKHAPATNAM - 26.
Ph : 516968, Tele fax : 516961

మావోయిస్టులను ఎదుర్కోవడంపై ప్రత్యేక దృష్టి

ఎస్‌పి అకున్ సబర్వాల్

విశాఖ ఏజెన్సీలో మావోయిస్టుల సమస్య తీవ్రంగా ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని జిల్లా ఎస్‌పి అకున్ సబర్వాల్ అన్నారు. మైదానప్రాంతంలో శాంతి భద్రతల సమస్య పెద్దగా లేదని చెప్పారు. ఎంహెచ్ భవన ప్రారంభోత్సవ ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే...

ఒరిస్సా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు ఆనుకుని మన జిల్లా ఏజెన్సీ ఉండడం వల్ల మావోయిస్టుల నుంచి ఎక్కువగా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. రాష్ట్రంలో నల్లమల అడవుల తరువాత విశాఖ ఏజెన్సీ మావోయిస్టులకు రెండో స్థావరంగా ఉంది. అందువల్ల మన జిల్లా ఏజెన్సీలో మావోయిస్టులు ఎక్కువగా విధ్వంస చర్యలకు పాల్పడుతున్నారు. వారి చర్యలను ఎదుర్కోవడానికి ప్రత్యేక దృష్టి సారించాం. గిరిజనులను చైతన్యవంతులను చేస్తున్నాం. శాంతికోసం పేరిట ఏజెన్సీలో పలు కార్యక్రమాలు నిర్వహించి గిరిజనులకు బాహ్యప్రపంచం గురించి తెలియజేస్తున్నాం. అందులో భాగంగానే ఇటీవల టీవీలు, రేడియోలు పంపిణీ చేశాం. తద్వారా మావోయిస్టుల గిరిజన వ్యతిరేక చర్యలను వివరిస్తున్నాం. ఈ నేపథ్యంలో కొంతకాలంగా మావోయిస్టు పార్టీలో రిక్రూట్‌మెంట్లు చాలా వరకూ తగ్గాయి. ఏడాది కాలంలో 35 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారందరికీ పునరావాసం కల్పించాం. ఇకముందు లొంగిపోయే వారికి కూడా ప్రత్యేకంగా ఆర్థిక సాయమందించి ఆదుకుంటాం. జికె వీధి, కొయ్యూరు గిరిజన ప్రాంతాల్లో చాలావరకూ మావోయిస్టుల కార్యకలాపాలను నియంత్రించగలిగాం. జి.మాడుగుల, ముంచంగిపుట్టు గిరిజన ప్రాంతం ఇంకా అదుపులోకి రావాల్సివుంది. మావోయిస్టు ఇన్ఫార్మర్ల పేరిట గిరిజనులను పోలీసులు వేధిస్తున్నారన్న వాదన సరైంది కాదు. అనుమానం వచ్చిన గిరిజనులను అదుపులోకి తీసుకుని విచారించి అవసరమైన సమాచారాన్ని రాబట్టుకున్నాం తప్ప, ఇప్పటి వరకూ ఒక్క అమాయక గిరిజనుణ్ణి కూడా అరెస్టు చేయలేదు. బలిమెల సంఘటన దురదుష్టకరం. ఆ ఘటనలో మృతి చెందిన ప్రతి కుటుంబాన్నీ ప్రభుత్వం ఆదుకుంది. ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలుల, ఇంటి స్థలం ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఘటనపై ఉన్నతస్థాయిలో దర్యాప్తు జరుగుతోంది. మైదాన ప్రాంతంలో శాంతిభద్రతల సమస్య పెద్దగా ఏమీలేదు. అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం వంటి పట్టణాల్లో కొంత సమస్యగా ఉంది. ఇవి పట్టణ ప్రాంతాలైనప్పటికీ ఆ స్థాయిలో పోలీస్ సిబ్బంది లేకపోవడంవల్ల ఈ సమస్య ఏర్పడింది. దీన్ని అధిగమించడానికి కృషి చేస్తున్నాం. తప్పుచేసిన వారు ఎంతటి వారైనా కేసునమోదు చేస్తున్నాం. ఇక ముందు కూడా ఇదే జరుగుతుంది.

ప్రజాశక్తి
28వ వార్షికోత్సవం
శుభాకాంక్షలు

నిరంతరం ప్రజల పక్షాన నిలిచి, ప్రజా సమస్యలను ఎలుగెత్తి చాటుతున్న ప్రజాశక్తి దినపత్రిక 28వ వార్షికోత్సవం మరియు ఎం.హెచ్.భవనం ప్రారంభం సందర్భంగా సిబ్బందికి, యాజమాన్యానికి, పాత్రికేయులకు ఇవియే నా యొక్క హృదయపూర్వక శుభాకాంక్షలు

గుడివాడ అమర్‌నాధ్
రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి



విస్తరణ దిశగా కమిషనరేట్

పోలీస్ కమిషనర్ సాంబశివరావు

విస్తరణ దిశగా కమిషనరేట్‌ను ముందుకు తీసుకెళ్తున్నామని పోలీస్ కమిషనర్ సాంబశివరావు తెలిపారు. ఎంహెచ్ భవన్ ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూ ఆయన మాటల్లోనే...

10 పోలీస్‌స్టేషన్లు ఉన్న కమిషనరేట్ నేడు 16 స్టేషన్లుకు చేరుకుంది. హైదరాబాద్ మాదిరిగా ఇక్కడ కూడా ప్రత్యేక క్రైమ్, టాస్కుఫోర్సు విభాగాలను బలోపేతం చేయటానికి చర్యలు తీసుకుంటున్నాం. 2004కి ముందు ఇద్దరు ఏసిపిలే ఉండేవారు. ప్రస్తుతం ట్రాఫిక్ ఏసిపితోపాటు ముగ్గురు ఏసిపిలు ఉన్నారు. లా అండ్ ఆర్డర్‌కు ఒక డిసిపిని, ట్రాఫిక్ అండ్ సెక్యూరిటీ విభాగానికి మరొక డిసిపిని నియమించాం. సిబ్బంది కోసం రూ.65 లక్షలతో ఆసుపత్రి నిర్మించాం. సిబ్బంది కుటుంబసభ్యుల కోసం రూ.70లక్షలతో వెల్ఫేర్ కాంప్లెక్సు అండ్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించాం. సిబ్బందికి శిక్షణ నిమిత్తం ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశాం. సమస్యలపై పలు రాజకీయ పార్టీలు నిరంతరం ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. వీరిని అదుపు చేయటానికి మహిళా బెటాలియన్‌ను ఏర్పాటుచేశాం. ఇప్పుడు కొత్తగా వెయ్యి మంది పోలీసులు నగరానికి రానున్నారు. ప్రతిష్ఠాత్మకమైన గ్రేహౌండ్సు ట్రైనింగ్ సెంటర్‌ను విశాఖపట్నం శివార్లో ఏర్పాటు చేశాం. జాతీయ అంతర్జాతీయస్థాయి పరిశ్రమలు, విద్యాసంస్థలు విశాఖపట్నంలో వెలుస్తున్నాయి. గంగవరం పోర్టు నిర్మాణం కావటం వల్ల విశాఖపట్నం పారిశ్రామిక ప్రాంతం భద్రతాపరంగా అత్యంత ముఖ్యమైనది. అందులో స్టీల్‌ప్లాంటు, రెండు పోర్టుట్రస్టులు విశాఖలో ఉన్నాయి. వీటివల్ల విదేశానికి రవాణా నిరంతరం జరుగుతుంటుంది. ఈ నేపథ్యంలో నగరంలోని మరింత నిఘా పెంచాల్సివుంది. శిథిలావస్థకు చేరుకున్న కమిషనరేట్ కార్యాలయాన్ని విస్తరించడానికి కోటి రూపాయల వరకూ ఖర్చు చేయనున్నాం. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే పంపాం.

అభివృద్ధి పథంలో జిల్లా రవాణా శాఖ

డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ వెంకటేశ్వరరావు

జిల్లా రవాణా శాఖ అభివృద్ధి పథంలో పయనిస్తోందని డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. రవాణాశాఖలో వినూత్న చర్యలు చేపట్టడం వల్ల ప్రతి ఏటా ఆదాయం రెట్టింపు అవుతుందని తెలిపారు. 2007-08లో రవాణా శాఖ ఆదాయం రూ.103 లక్ష్యం కాగా, రూ. 105 కోట్లు వసూలు చేశామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ. 132 కోట్లు లక్ష్యం కాగా, జూన్ 30 వరకు రూ.31 కోట్లు సాధించినట్లు తెలిపారు. 2002లో రవాణా శాఖ పూర్తిస్థాయిలో కంప్యూటీకరణ జరిగిందని, అప్పటినుంచి దళారుల బెడద తగ్గిందని చెప్పారు. 2006లో 2741 ప్రమాదాలు జరిగాయని, 714 మంది చనిపోగా, 3604 మంది గాయపడ్డారని తెలిపారు. 2007లో 2634 ప్రమాదాలు జరిగాయని, 695 మంది చనిపోగా 3481 మంది గాయపడ్డారని చెప్పారు. రోడ్డు భద్రతా వారోత్సవాలు పట్టణాలకే కాకుండా గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరింపజేయడం వల్ల ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాల్లో రోడ్ల డిజైన్ మార్చాలని ఆర్ అండ్ బికి సూచించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్లను, లైసెన్సులను ఆన్‌లైన్‌లోకి మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు.

మీరు అవసరమైన దాన్ని చేయటంతో మొదలుపెట్టండి. ఆ తరువాత చెయ్యగలిగింది చేయండి. మీరు చెయ్యలేనని అనుకున్నది చేస్తున్నట్టు హఠాత్తుగా గ్రహిస్తారు. -సెంట్‌ఫ్రాంసిస్ ఆఫ్ అసీసి.

వన్నె తెచ్చిన విశాఖ



అభివృద్ధి చెందుతున్న నగరాల్లో విశాఖ ఒకటి. ఈ పట్టణానికి ఎనలేని ఖ్యాతి ఉంది. పర్యాటకంగా కూడా ఎంతో అభివృద్ధి చెందింది. దేశంలో తొలి జలాంతర్గామి విశాఖలోనే ఏర్పాటు చేశారు. సింహాచలం, కైలాసగిరి, జూపార్కు తదితర పర్యాటక ప్రాంతాలున్నాయి.

పత్రికలు లేకుండా ప్రభుత్వం మాత్రమే ఉండాలా? ప్రభుత్వం లేకుండా పత్రికలు మాత్రమే ఉండాలా? ఈ రెండింటిలో ఒకదాన్ని ఎంచుకోవాల్సి వస్తే నేను రెండోదాన్నే ఎంచుకుంటా.

-థామస్ జెఫర్సన్, అమెరికా మాజీ అధ్యక్షుడు

టివిల సంగతి సరే సరి. రోజుకు 24 గంటలు సమయం ఉంటే టివి ఛానళ్ల సంఖ్య వందల్లో ఉంటోంది. గతంలో కేవలం రాజకీయ వార్తలను ప్రేక్షకులకు చేరవేయటానికి టివిలు పరిమితమయ్యేవి. ప్రస్తుతం ఒక్కో టివి ఛానల్ పత్రికల ధోరణిలోనే అనుబంధ ఛానళ్లను ప్రారంభిస్తున్నాయి. ఇందులో మహానగరాల్లో జీవన విధానం గురించి కేంద్రీకరించే ఛానళ్లు కొన్నైతే, కేవలం ఆర్థికరంగ వార్తలకు పరిమితమవుతున్న ఛానళ్లు కొన్ని, ఆధ్మాత్మికరంగానికి పరిమితమవుతున్న ఛానళ్లు కొన్ని, వినోదానికి పరిమితమవుతున్న ఛానళ్లు కొన్ని ఉన్నాయి. ఒక వైపున ప్రపంచీకరణ వివిధ రంగాల్లో సరిహద్దులు కూలదోస్తుంటే, మరోవైపున ఈ ప్రపంచీకరణ యుగంలో మీడియా పాఠకులను బావిలో కప్పల్లా మార్చేస్తోంది. ఈ పత్రికల్లో ప్రపంచీకరణను ప్రశ్నించే వార్తలకు, విశ్లేషణలకు తావుండటం లేదు. ఫలితంగా గణనీయమైన పాఠకలోకానికి ప్రపంచీకరణ లోతుపాతులు, వారి నిత్యజీవిత సమస్యలు-ప్రపంచీకరణ మధ్య సంబంధం తెలుసుకునే అవకాశం లేకుండాపోతోంది.

ప్రత్యామ్నాయ ప్రసార సాధనాలు దీనికి పూర్తిగా భిన్నమైనవి. ప్రత్యేకించి మన దేశంలో వామపక్ష పత్రికలు ప్రధాన స్రవంతికి చెందిన ప్రసార సాధనాలు పోషించే పాత్రకు భిన్నమైన పాత్రను పోషిస్తున్నాయి. ప్రత్యామ్నాయ ప్రసార సాధనాలు, వామపక్ష పత్రికలు పాఠకుడిని ప్రజల్లో ఒకడిగా భావిస్తాయి. మిగిలిన ప్రజల జీవన స్థితిగతుల గురించి, అందుకు గల కారణాల గురించి, ఆయా పరిస్థితులనుండి బయటపడటానికిగల మార్గాల గురించి తెలియచేయటానికి కృషిచేస్తున్నాయి. నిర్దిష్ట పరిస్థితి గురించి ప్రజలకు సమాచారం అందిస్తున్నాయి. దీంతో పాటు ప్రజల ఆలోచనలకు పదును పెట్టేలా వామపక్ష పత్రికలు, ప్రత్యామ్నాయ ప్రసార సాధనాలు వాస్తవాలను గుర్తింపచేసే పూర్వాపరాలను రాస్తున్నాయి. వామపక్ష పత్రికలు నిజమైన ప్రజల పక్షపాతులు.

వామపక్ష పత్రికలు దీనికి భిన్నంగా వ్యవహరిస్తాయి. ప్రజలను (పాఠకులను) సమాజం నుండి విడదీయలేని అంతర్భాగంగా చూస్తాయి. ఆ దృష్టితోనే తమ వార్తలను ఎంచుకుంటాయి. ఈ అవగాహన నేపథ్యంలో మొత్తం సమాజం గురించి రేఖామాత్రంగానైనా తెలియజేయాలన్న నిబద్ధత వామపక్ష పత్రికల్లో కనిపిస్తుంది. భిన్న సామాజిక తరగతులకు ఆసక్తిగా ఉండే వార్తలు, కథనాలు వెలుగులోకి తెస్తూనే వాటి మధ్య పూసల్లో దారంలాగా ఉన్న అవినాభావ సంబంధాన్ని, వ్యక్తిగత జీవితానికి, రోజువారీ పరిణామాలకు, సామాజిక దశ, దిశలకు మధ్య ఉన్న సంబంధాన్ని తెలియజెప్పేందుకు ప్రత్యేక విశ్లేషణలకు వామపక్ష పత్రికల్లో తగిన పాత్ర, ప్రాధాన్యత ఉంటోంది. ప్రజల సాధక బాధకాలు, వాటికి గల కారణాలను వామపక్ష పత్రికలు విస్పష్టంగా వివరిస్తాయి. సమకాలీన పాఠకలోకం ఎదుర్కునే సామాజిక సమస్యలకు ప్రతిబింబాలుగా ఉంటాయి. తద్వారా మొత్తంగా సమాజానికి, ప్రజలకు మధ్య ఉండాల్సిన సంబంధాలను నిరంతరం గుర్తు చేయటానికి ప్రయత్నం చేస్తుంటాయి. ఈ విధంగా వాస్తవిక సమాచారం అందుబాటులోకి తేవటం ద్వారా ప్రజల నిర్ణయాలను ప్రభావితం చేయటం వామపక్ష పత్రికల కర్తవ్యం. ఇటువంటి జర్నలిజం ప్రజలను కార్యోన్ముఖం చేస్తుంది. దానికి కావల్సిన సైద్ధాంతిక సామగ్రిని ప్రజలకు చేరుస్తుంది. సమకాలీన సమాజం ఎదుర్కొనే సమస్యలపై వెలుగులు ప్రసరిస్తుంది. దిగువ ఉదాహరణ అందుకు తోడ్పడుతుంది.

మొదటి శ్రేణి పత్రికలు వ్యవస్థకు బయట ప్రత్యామ్నాయం లేదని నూరిపోస్తుంటే వామపక్ష పత్రికలు అటువంటి ప్రత్యామ్నాయానికి గల అవకాశాల గురించి పాఠకులకు తెలియజేస్తాయి. దీనికి సంబంధించి తాజా ఉదాహరణలు ఇవి. సరళీకరణ, నూతన ఆర్థిక విధానాలు, ప్రపంచ వాణిజ్య సంస్థ, గాట్ గురించి విస్తృతంగా సమాచారాన్ని, స్వేచ్ఛా వాణిజ్యం వల్ల తలెత్తే ఇబ్బందుల గురించి దేశంలో మొదటిసారిగా వాస్తవిక చిత్రం ప్రజల ముందుంచిన ఘనత వామపక్ష పత్రికలదని చెప్పాలి. ఈ విధానాలను విమర్శిస్తూనే ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందుకు తెచ్చింది. నేడు జాతీయ రాజకీయాలను కుదిపివేస్తున్న భారత్ - అమెరికా అణు ఇంధన సహకార ఒప్పందం గురించి కూడా సామాన్య పాఠకులకు అర్థమయ్యే రీతిలో విడమర్చి మొదటిసారి చెప్పింది వామపక్ష పత్రికలే. ప్రత్యేకించి కేంద్రంలో యుపిఎ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వివిధ రంగాల్లో వామపక్షాలు రూపొందించిన ప్రత్యామ్నాయ విధానాలను ప్రజలకు చేరవేయటం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచటంలో వామపక్ష పత్రికలు కీలక పాత్ర పోషించాయి.

వామపక్ష పత్రికలకు, ప్రధాన స్రవంతి పత్రికలకు మరో వ్యత్యాసం కూడా ఉంది. పైన చెప్పుకున్నట్లు ప్రధాన స్రవంతి మీడియా ప్రజలను భౌతికంగా విభజించటమే కాదు, వారి ఆలోచనలను కూడా విభజిస్తుంది. ఒక వర్గానికి, మరో వర్గానికి ఎటువంటి సంబంధమూ లేదని చెప్తోంది. తద్వారా భిన్న వర్గాలు, సామాజిక బృందాల మధ్య ఉమ్మడి సమస్యలపై ఐక్య కార్యాచరణకు అడ్డుగోడలు నిర్మిస్తోంది. వామపక్ష పత్రికలు దీనికి భిన్నంగా మొత్తం సమాజంలో పాఠకులను అంతర్భాగంగా గుర్తిస్తాయి. వారెదుర్కొనే సమస్యల మధ్య ఉన్న అంతస్సంబంధాన్నీ వారి మధ్య ఐక్యతావశ్యకతకున్న ప్రాతిపదికనూ వివరిస్తాయి. తద్వారా ఏయే వర్గాలు, సామాజిక బృందాల మధ్య సంఘీభావానికి అవకాశముందో వారినందరినీ ఒకేరకమైన మానసిక చట్రం పరిధిలోకి తెచ్చేందుకు కృషిచేస్తాయి. తద్వారా జరగబోయే ఉమ్మడి కార్యాచరణ నిర్దిష్ట ఫలితాలనిచ్చేలా దిశానిర్దేశం చేస్తాయి. స్థూలంగా చెప్పాలంటే ప్రధాన స్రవంతి పత్రికలు ప్రజల్లో రాజకీయం, కార్యాచరణ పరమైన నిష్క్రియాపరత్వాన్ని బోధిస్తాయి. వామపక్ష పత్రికలు దీనికి భిన్నంగా రాజకీయంగానూ, కార్యాచరణలోనూ క్రియాశీలతత్వాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తాయి.

అంతా కథనం ఇదే జర్నలిజం -టామ్ బ్రోకా

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

జె. శాంతీశ్వరరావు, డి. ఇ.ఇ

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ 28వ వసంతంలోకి అడుగిడిన శుభసందర్భంగా ప్రజాశక్తికి శుభాభినందనలతో...

బి. శ్రీరామమూర్తి, ఎ.ఇ పాడేరు
పి. వీర్‌రాజు, ఎ.ఇ.ఇ, హుకుంపేట
టి. కె. పడాల్, ఎ. ఇ. ఇ, జి. మాడుగుల
ఎస్. సింహాచలం, ఎ. ఇ., పెదబయులు
డి. చక్రపాణి, ఎ. ఇ., ముంచింగిపుట్

ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ పాడేరు

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, అనధికారులకు, శ్రేయోభిలాషులకు, ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి ప్రజాశక్తి వార్షికోత్సవ శుభాకాంక్షలు...

ప్రజాశక్తి అభిమాని
అనకాపల్లి, విశాఖ జిల్లా

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, అనధికారులకు, శ్రేయోభిలాషులకు, ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి ప్రజాశక్తి వార్షికోత్సవ శుభాకాంక్షలు...

శెట్టి పైడి నాయుడు సర్పంచ్
కొండుపాలెం గ్రామ పంచాయతీ

డి. విజయరాజు
కార్యదర్శి, మరియు వార్డు మెంబర్లు,

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కుండల లక్ష్మి సర్పంచ్
రేఖా రమణమూర్తి
మడక లక్ష్మి సర్పంచ్
బర్నికాన శీనయ్య
బాదపు రమణ సర్పంచ్
బర్నికాన సన్యాసమ్మ
పల్లా అబ్బాయినాయుడు
ఎర్రంశెట్టి అప్పారావు
వియ్యపు పోతురాజు
బొట్టా చినతల్లి
బర్నికాన ఆదినారాయణ
ఆడారి రామారావు కార్యదర్శి

సుందరయ్యపేట పంచాయతీ
అనకాపల్లి మండలం

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర
గృహ నిర్మాణ సంస్థ పాయకరావుపేట

శ్రీ పి. గోవిందరాజు (బాబూరావు)
అసిస్టెంట్ ఇంజనీరు, ఎ.పి.ఎస్.హెచ్.సి
మరియు సిబ్బంది, పాయకరావు పేట



విజయవాడలో తొలి ప్రధాన కార్యాలయం

శ్రీకాకుళం ఎడిషన్ ప్రారంభోత్సవ దృశ్యం



ప్రజాశక్తి జిల్లా అనుబంధాలను విడుదల చేస్తున్న అప్పటి మంత్రి ఎస్ చంద్రమోహనరెడ్డి, చిత్రంలో వినయకుమార్, కృష్ణయ్య, ఎం.వి.ఎస్‌రెడ్డి, వి.శ్రీనివాసరావు

హైదరాబాద్‌లో ఎంహెచ్ భవన్ శంకుస్థాపన కార్యక్రమంలో సోమనాథ్ ఛటర్జీ, వైఎస్ రాజశేఖరరెడ్డి, కొరటాల సత్యనారాయణ తదితరులు

హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన ప్రజాశక్తి రజతోత్సవ కార్యక్రమంలో ప్రధాని మన్మోహన్‌సింగ్, కొరటాల సత్యనారాయణ, ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి

1981-2005

సిల్వర్ జూబ్లి లోగో

సంకీర్ణ రాజకీయాలు ఎలా ఉన్నాయి? ఎలా ఉండాలి?

ఎంవిఎస్ శర్మ



కొన్నేళ్ల క్రితం వరకూ భారత దేశాన్ని ఏకఛత్రాధిపత్యంతో ఏలింది కాంగ్రెస్ పార్టీ. వివిధ చారిత్రక కారణాల కలయిక సంకీర్ణాలకు తెరతీసింది. దేశంలో మొట్టమొదటి కాంగ్రెసేతర ప్రభుత్వం కేరళలో కమ్యూనిస్టుల నాయకత్వాన వెలిసింది. ఆ ఒరవడి వివిధ రాష్ట్రాల్లోకి పాకి కేంద్రాన్ని కుదిపివేసింది. కాంగ్రెస్ సంకీర్ణాలకు సిద్ధపడక తప్పని పరిస్థితి ఏర్పడింది. దేశంలో సంకీర్ణ రాజకీయాలు మొదలైన నాటి నుండి నేటివరకూ ఉన్న పరిస్థితిని వివరిస్తుంది ఈ వ్యాసం.

కాంగ్రెస్ ఎన్ని ముక్కలైందో లెక్కలేదు. జాతీయ స్థాయిలో 1968లో (ఇండికేట్-సిండికేట్) 1972లో (ఇందిర-బ్రహ్మానందరెడ్డి) 1978లో (కాంగ్రెస్(ఐ) - కాంగ్రెస్ (ఆర్)) 1988లో (రాజీవ్ - వి.పి సింగ్) 1999లో (పి.వి - శరద్‌పవార్) చీలికలు వచ్చాయి. ఇక రాష్ట్రాలలో లెక్కలేదు.

దేశంలో సంకీర్ణ రాజకీయాల శకంలో మనమున్నాం. ఏదో ఒక రాజకీయ పార్టీ కేంద్రంలో మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల పరిస్థితి మారిపోయి దాదాపు ఇరవై సంవత్సరాలవుతోంది. ఇందిరాగాంధీ హత్యానంతరం సానుభూతి వెల్లువలో నాలుగొందలకు పైబడిన స్థానాలతో రికార్డు స్థాయిలో సీట్లను గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ రాజీవ్‌గాంధీ నాయకత్వంలో ఏర్పరచిన ప్రభుత్వమే ఆఖరి ఏకపార్టీ మెజారిటీ ప్రభుత్వం. ఆ తర్వాత కాంగ్రెస్‌ను అధికారంలోకి రానివ్వరాదంటూ ప్రజలు తీర్పునిచ్చిన పర్యవసానంగా వి.పి సింగ్ నేతృత్వంలోని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడింది. ఒకవైపు బిజెపి, ఇంకోవైపు వామపక్షాలు మద్దతునిచ్చిన ఆ ప్రభుత్వం 11నెలలకే బిజెపి మద్దతు ఉపసంహరణతో కుప్పకూలింది. దానిస్థానే కాంగ్రెస్ మద్దతుతో చంద్రశేఖర్ ప్రధానిగా 5 నెలల కీలుబొమ్మ ప్రభుత్వం నడిచింది. 1991లో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేబట్టింది. రాజీవ్‌గాంధీ హత్యానంతరం వ్యక్తమైన సానుభూతి తోడైనా కాంగ్రెస్ మెజారిటీ సాధించలేకపోయింది. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఇద్దరు ప్రధానులతో (దేవెగౌడ, గుజ్రాల్) నడిచింది. కాంగ్రెస్ మద్దతు ఉపసంహరణతో యునైటెడ్ ఫ్రంట్ 19 నెలలకే ముగిసింది. 1998లో వాజ్‌పేయి ప్రధానిగా ప్రభుత్వం స్వంతంగా ఏర్పాటు చేయగలమని అనుకున్న బిజెపికి 180 సీట్లు మాత్రమే వచ్చాయి. దానితో ఎన్డీయే కూటమి ఏర్పడింది. ఆ కూటమికి మొదట్లో మద్దతిచ్చిన జయలలిత

పత్రికలంటే నాకు చాలా భయం. కానీ నేను చనిపోయిన తర్వాత కూడా ప్రతి పదేళ్లకోసారి సమాధి నుంచి లేచి మరికొన్ని పత్రికలు కొని చదవాలన్నది నా కోరిక

- లూయిస్ బున్యుయెల్

తర్వాత ఉపసంహరించింది. వాజ్‌పేయి ప్రభుత్వం పడిపోయింది. 1999 ఏప్రిల్‌లో స్వంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న కలను బిజెపి వదులుకుంది. మిత్రులను కూడగట్టింది. కార్గిల్ యుద్ధాన్ని ఆసరా చేసుకుని అధికారాన్ని తిరిగి చేజిక్కించుకుంది. తామే దేశానికి దిక్కు అనుకుంటూ 2004 వరకు వ్యవహరించిన కాంగ్రెస్ సైతం సంకీర్ణ రాజకీయాల వాస్తవికతను అంగీకరించి యుపిఎ కూటమిని ఏర్పరిచింది. అయినా మెజారిటీ రాని నేపథ్యంలో వామపక్షాల మద్దతుతో ఉమ్మడి విధానాలకు విలువనిచ్చినంత వరకు పరిపాలించగలిగింది. సంకీర్ణ ధర్మానికి తిలోదకాలిచ్చాక వామపక్షాల మద్దతును కోల్పోయింది. ప్రస్తుతం లోక్‌సభలో ప్రధాన పార్టీలు, అధికారం చలాయించిన పార్టీలు కాంగ్రెస్, బిజెపి. కాంగ్రెస్‌కు 153, బిజెపికి 130 సీట్లు ఉన్నాయి. రెండూ కలిపితే బొటాబొటిగా మెజారిటీ ఉన్న పరిస్థితి ఏర్పడింది. రాబోయే ఎన్నికలలో కూడా ఈ రెండు పార్టీలూ మిత్రుల్ని కూడగట్టి సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పరచగలవే తప్ప స్వంతంగా ప్రభుత్వాలు ఏర్పరచలేవు. పైగా ఈ రెంటినీ మినహాయించి మూడో ఫ్రంట్ ఏర్పరచగలిగితే ఆ కూటమి సైతం కీలకపాత్ర పోషించే అవకాశాలున్నాయి. మొత్తంమీద సంకీర్ణాలు మన జాతీయ రాజకీయాలలో అందరూ అంగీకరించాల్సిన వాస్తవికత.

రాష్ట్రాలలో సంకీర్ణ ప్రభుత్వానికి ఇంకా దీర్ఘకాల చరిత్ర ఉంది. ముఖ్యంగా 1967లో కాంగ్రెస్ రాజకీయ గుత్తాధిపత్యం బద్దలై ఎనిమిది రాష్ట్రాలలో ఓడిపోయినప్పుడు అనేక రాష్ట్రాలలో సంకీర్ణ ప్రభుత్వాలేర్పడ్డాయి. ఇప్పుడు దేశంలో ఏకపార్టీ మెజారిటీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలు ఒక వంతు ఉంటే సంకీర్ణ ప్రభుత్వాలున్న రాష్ట్రాలు రెండొంతులున్నాయి. కాంగ్రెస్, కమ్యూనిస్టు ప్రధాన జాతీయ పార్టీలుగానూ, స్వతంత్ర, సోషలిస్టు, జనసంఘం వంటివి తక్కిన జాతీయ పార్టీలుగానూ ఉండి 1960 దశకం నాటి పార్లమెంటుకూ, ఒక్కో రాష్ట్రం నుండీ నాలుగైదు పార్టీల ప్రతినిధులున్న నేటి పార్లమెంటుకూ అసలు పోలికే లేకుండా పోయింది. ఈ మార్పుకు కారణమేమిటి? పైకి చూస్తే నాయకుల పదవీ కాంక్షలు, కుర్చీ కోసం కుమ్ములాటలు, వెన్నుపోట్లు, ఫిరాయింపులు, డబ్బుకి అమ్ముడుపోయే నీచత్వం, కుల, మత, ప్రాంతీయ సంకుచిత ధోరణులు ప్రధాన కారణాలుగా కనపడతాయి. ఈ కారణాలను కొట్టి పారెయ్యలేం కూడా. కాని లోతుగాచూస్తే అంతకన్నా ముఖ్యమైన అంశాలు కనపడతాయి.

మొదట్లో ప్రధాన పాత్ర పోషించిన జాతీయ పార్టీలన్నీ చీలికలకు గురయ్యాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్ని ముక్కలైందో లెక్కలేదు. జాతీయ స్థాయిలోనే 1968లో (ఇండికేట్ - సిండికేట్) 1972లో (ఇందిర - బ్రహ్మానందరెడ్డి) 1978లో (కాంగ్రెస్ (ఐ) - కాంగ్రెస్ (ఆర్)) 1988లో (రాజీవ్ - వి.పి సింగ్) 1999లో (పి.వి - శరద్‌పవార్) చీలికలు వచ్చాయి. ఇక రాష్ట్రాలలో లెక్కలేదు. కేరళ, ఒరిస్సా, బెంగాల్, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు వంటి రాష్ట్రాలలో నిలువునా చీలి ముక్కలైంది. ఇక సోషలిస్టు పార్టీని చూస్తే అది ప్రజా సోషలిస్టు పార్టీ, సంయుక్త సోషలిస్టు పార్టీ ఇలా చీలి చీలి మళ్ళీ ఆ ముక్కలన్నీ జనతాపార్టీలో విలీనమయ్యాయి. తిరిగి జనతా పార్టీ సైతం అనేక ముక్కలైంది. ప్రాంతీయ పార్టీలుగా వివిధ రాష్ట్రాలలో రూపాంతరం పొందాయి. స్వతంత్ర పార్టీ అదృశ్యమైపోగా జనసంఘం జనతాపార్టీలో కలిసి అది ముక్కలైనాక బిజెపి అవతారమెత్తింది. బిజెపికి కూడా ఉమాభారతి, ఖురానా, కళ్యాణ్‌సింగ్, నరేంద్ర వంటి నేతల నుండి విచ్చిన్నాలు ఎదురయ్యాయి.

1976లో అకాలీదళ్, డి.ఎం.కె వంటివి ఏర్పడినా ప్రాంతీయ పార్టీలు ప్రధానంగా 1980 దశకంలో దేశంలో చాలా రాష్ట్రాలలో ఏర్పడ్డాయి. మొత్తం రాష్ట్రం అంతటి కోసం పనిచేసే పార్టీలే కాకుండా రాష్ట్రంలో ఒక ప్రాంతం కోసమే ఏర్పడిన పార్టీలు సైతం నేడు పుట్టుకొస్తున్నాయి. కొన్ని సామాజిక తరగతుల కోసమే ఏర్పడిన పార్టీలూ ఉన్నాయి. శివసేన, హిందూ మున్నాని, ముస్లింలీగ్, ఎం.ఐ.ఎం వంటి మితవాద ప్రాతిపదికనేర్పడిన పార్టీలూ ఉన్నాయి.

కమ్యూనిస్టు పార్టీకి సైతం చీలికలు ఎదురయ్యాయి. ఐతే ప్రధానమైన చీలికలు రెండే రెండు. ఈ రెండింటికీ సైద్ధాంతిక రాజకీయ అంశాలే ప్రధాన కారణం తప్ప ఇతరేతరాలు కావు. ఆ చీలికలు కూడా 1964-1969 మధ్య కాలానికే పరిమితం. వీటిలో ప్రధాన కమ్యూనిస్టు పార్టీలైన సిపిఎం, సిపిఐ ఐక్యంగా పనిచేస్తున్నాయి. దశాబ్దాల తరబడి ప్రభుత్వాలను కలిసి నడుపుతున్నాయి. వామపక్షాలను మినహాయించితే బూర్జువా పార్టీలలో ఇలా చీలికలు, పీలికలు కొన్ని దశాబ్దాలుగా నిరంతరాయంగా ఎందుకు సాగుతున్నాయి.

మొదటిది : వీటిలో ఏ ఒక్కపార్టీ కూడా మెజారిటీ ప్రజల ప్రయోజనాలను నెరవేర్చే విధానాల ప్రాతిపదికన ఏర్పడలేదు. గ్రామీణ ప్రధానమైన మనదేశంలో గ్రామీణ భారతంలోని పేదల మౌలిక సమస్యల పరిష్కారానికి - ముఖ్యంగా భూ సమస్యను పరిష్కరించడానికి - ఈ పార్టీలలో ఏ ఒక్కటీ సంసిద్ధంగా లేదు. దీని పర్యవసానంగా ప్రజలలో అసంతృప్తి పెరుగుతోంది. ఈ అసంతృప్తిని సొమ్ము చేసుకోడానికి మరో కొత్త బూర్జువా రాజకీయ పార్టీ అవతరిస్తుంది.

రెండవది : దేశంలో బ్రిటిష్ పాలన ఫలితంగా అసమానాభివృద్ధి జరిగింది. కలకత్తా, బొంబాయి, మద్రాసు, కాన్పూర్, ఢిల్లీ వంటి కొన్ని పారిశ్రామిక కేంద్రాలలో కొంత అభివృద్ధి జరిగి తక్కిన ప్రాంతాలు వెనకబడ్డాయి. స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి జరిగినా, ప్రాంతీయ అసమానతలను తొలగించడంలో వైఫల్యం ఉంది. పైగా ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాల అధికారాలను కుదించే విధానాన్ని కాంగ్రెస్ అనుసరించింది. ఇది ప్రాంతీయ పార్టీల ఏర్పాటుకు దారితీసింది. వివిధ ప్రాంతాలలో కొత్తగా బలపడిన పెట్టుబడిదారీ వర్గం తన రాజకీయ అస్థిత్వాన్ని ప్రాంతీయ పార్టీల రూపంలో వ్యక్తం చేసింది. ఒక దశలో ప్రజాస్వామ్యం కోసం, లౌకిక విలువల కోసం, ఫెడరల్ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రాంతీయ పార్టీలు వ్యవహరించాయి. 1984లో ప్రాంతీయ పార్టీలన్నీ కొన్ని ఉమ్మడి అంశాలను

పత్రికల లక్ష్యాలలో ఒకటి... ప్రజాస్వామ్య భావనలను గ్రహించి వాటిని వ్యక్తీకరించడం. రెండవది.... ప్రజలలో కొన్ని వాంఛనీయమైన ఆకాంక్షలు మొలకెత్తేటట్లు చేయడం. మూడవది... సర్వత్రా కనిపించే దోషాలను నిర్భయంగా బట్టబయలు చేయడం. - మహాత్మాగాంధీ

28వ వసంతంలోకి అడుగిడిన శుభసందర్భంగా
ప్రజాశక్తికి శుభాభినందనలతో...



Sign DIGITALS

Behind Sangam Sarat Theatres,
Visakhapatnam

28వ వసంతంలోకి అడుగిడుతూ
శుభసందర్భంగా ప్రజాశక్తికి
శుభాభినందనలతో...

aiiea

VIZAG REGION GENERAL INSURANCE EMPLOYEES ASSOCIATION

D.No. 30-15-133/18, Pavan Enclave,
Dabagardens, Visakhapatnam-20
Ph: 0891-2741546

స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



రి.నెం.2020

రక్తదానం చేయండి
ప్రాణదాతలు కండి

నేత్రదానం చేయండి
మరోసారి జీవించండి



చిరంజీవి సేవా సమితి
పాయకరావుపేట నియోజకవర్గం, విశాఖపట్నం జిల్లా

బైపా అరుణ్‌కుమార్ M.A.B.L., DIH
లీగల్ అడ్వైజర్, సెల్ : 98481 99328, 93928 69928

శ్రీగెడ్డం బుజ్జి గారు గౌరవ అధ్యక్షులు సెల్: 98498 56383, 93964 94363

ముందుకు తీసుకొచ్చాయి. జాతీయ స్ఫూర్తితో వ్యవహరించడానికి వామపక్షాలకు సహకరించాయి.

ఐతే ప్రపంచీకరణ విధానాలు అమలులోకి వచ్చాక ప్రాంతీయ పార్టీలన్నీ ఆ విధానాలను సమర్థించాయి. ప్రపంచీకరణ విధానాలు సంపన్నులను మరింత పెంచాయి. సామాన్యుల నడుం విరిచాయి. దీంతోపాటు ప్రాంతీయ అసమానతలను, సామాజిక అంతరాలను పెంచాయి. ఇందువల్ల అణగారిన సామాజిక తరగతుల్లో అసంతృప్తి పెరిగింది. దీన్ని వ్యక్తీకరిస్తూ కొత్త రాజకీయ పార్టీలూ వచ్చాయి. ఆ అసంతృప్తిని ప్రతిబింబిస్తూనే వెనుకబాటుతనానికి మూలమైన ప్రపంచీకరణను మాత్రం సమర్థిస్తున్నాయి. ప్రజల వెనుకబాటుతనానికి మూలమైన ఆర్థిక, సామాజిక కారణాలను విడిచిపెట్టి వారి అసంతృప్తిని మతం రూపంలో వ్యక్తీకరించి సొమ్ము చేసుకుందామనుకునే మతోన్మాద పార్టీలూ వచ్చాయి.

అందుచేత దేశంలో అనుసరించిన పెట్టుబడిదారీ, భూస్వామ్య అనుకూల విధానాలు పాలక పార్టీలను ఐక్యంగా ఉండనీయలేదు. ఆయా వర్గాల ప్రయోజనాల మధ్య తలెత్తిన వైరుధ్యాలు పాలకపార్టీల్లో చీలికలకు దారితీశాయి. ఆ విధానాల వల్ల ప్రజల్లో తలెత్తిన అసంతృప్తి ఈ చీలికలను ఇంకా పెంచాయి. ఈ క్రమంలోనే ప్రాంతీయ పార్టీలూ పుట్టుకొచ్చాయి. ఏ ఒక్క పార్టీ ప్రజానుకూల విధానాలతో వారి విశ్వాసాన్ని పొందలేని స్థితినుంచే వివిధ పార్టీల కలయికగా సంకీర్ణ రాజకీయాలు, ప్రభుత్వాలు పుట్టుకొచ్చాయి. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలు చూపలేని కారణంగానే బిజెపిని కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ప్రజలు స్వీకరించలేదు. కాంగ్రెస్, బిజెపి లేదా ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రజలు ఒకసారి పరిపాలించిన పార్టీని రెండోసారి గెలవనివ్వడం లేదు. దీన్ని సమర్థించుకునేందుకు 'పాలనా వ్యతిరేక ఓటు'గా సిద్ధాంతీకరించుకున్నాయి. దీనికి భిన్నంగా ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలను వామపక్షాలు ప్రజలకు చూపగలిగిన రాష్ట్రాలలో ప్రజలు ఆ పార్టీల వెన్నంటే ఉన్నారు. ఇక్కడ వామపక్ష పార్టీల ఎత్తుగడలనూ (ఇతర పార్టీలతో కలవడం), ఇతర పార్టీల కలయికనూ ఒకటిగానే చూసే, చూపే ధోరణి పెరిగింది. ఇది సరైంది కాదు. వామపక్షేతర పార్టీలు అధికారం కోసం, తద్వారా సిద్ధించే ప్రయోజనాల కోసం కలుస్తుంటాయి. వామపక్షాలు ఇందుకు భిన్నంగా మెజార్టీ ప్రజల ప్రయోజనాల కోసం వీటిని వినియోగించుకుంటాయి. బడాపెట్టుబడిదారుల, భూస్వాముల ప్రాబల్యం నుండి, వారికి ప్రాతినిధ్యం వహించే పార్టీల ప్రాబల్యం నుండి విస్తారమైన ప్రజలను సమీకరించేందుకూ, వారిని ఐక్యపరిచేందుకూ ఈ కలయికలను ఉపయోగించుకుంటాయి. అంతిమంగా ప్రజానుకూల విధానాలు చేపట్టే ప్రభుత్వాల ఏర్పాటుకు మార్గం సుగమం చేసుకుంటాయి. బెంగాల్, త్రిపుర, కేరళల్లో ఇందుకోసమే తమ ఎత్తుగడలనుద్దేశించాయి.

అందువల్ల నేటి సంకీర్ణ రాజకీయాల శకంలో అస్పష్టత, గందరగోళం, అనిశ్చిత పరిస్థితి నుండి బైటపడాలంటే ప్రజానుకూల ప్రత్యామ్నాయ విధానాల ఆధారంగానే అది వీలవుతుంది. అటువంటి విధానం కొరవడిన కారణంగానే ఏ బడా పెట్టుబడిదారీ, భూస్వామ్య అనుకూల పార్టీలోనూ సూత్రబద్ధ వైఖరి మనకు కనపడదు. ఎన్డీయేను మొదట బలపరిచి, తర్వాత పడగొట్టిన జయలలిత మళ్లీ ఎన్డీయే వైపు మొగ్గుచూపుతోంది. యునైటెడ్ ఫ్రంట్‌ను నిలబెట్టి, దానిని విచ్ఛిన్నం చేసి ఎన్డీయేను బలపరిచిన చంద్రబాబు దానిని వ్యతిరేకించి యుఎన్‌పిఎను ఏర్పరిచారు. దానిలో ఒడిదుడుకులొచ్చినా మళ్లీ కొత్త కలయికలతో పని చేస్తోంది.

కాంగ్రెస్, బిజెపిలకు ప్రత్యామ్నాయం అని ఒకప్పుడు చెప్పుకున్న ప్రాంతీయ పార్టీలు ఇప్పుడు ఈ రెంటిలో ఏదో ఒక పార్టీని బలపరచడమనేది ఇప్పుడు వ్యక్తమౌతున్న ఒక ధోరణి. ఆయా రాష్ట్రాలలో తమ ప్రధాన ప్రత్యర్థిగా మరో ప్రాంతీయ పార్టీ ఉన్నప్పుడు దానిని ఓడించడమే ఇవతలి ప్రాంతీయ పార్టీ ప్రధాన లక్ష్యం అయిపోయింది. డి.ఎం.కె - ఎ.ఐ.ఎ.డి.ఎం.కె (తమిళనాడు), ఎస్.పి - బి.ఎస్.పి (యు.పి), ఆర్.జె.డి - జె.డి.యు (బీహార్), ఎన్.సి.పి - శివసేన (మహారాష్ట్ర) ఇందుకు ఉదాహరణలు. అవతలి ప్రాంతీయ పార్టీని దెబ్బతీయడానికి బిజెపి/కాంగ్రెస్‌లలో ఏది ఉపయోగపడితే అటువైపు పోడానికి ఇవతలి ప్రాంతీయ పార్టీ వెనకాడటం లేదు. సమాజ్‌వాది పార్టీ వైఖరే ఇందుకు తాజా ఉదాహరణ. దీనికితోడు ప్రత్యేక రాష్ట్రం డిమాండుతో ముందుకొస్తున్న కొత్త ప్రాంతీయ పార్టీలూ ఉన్నాయి. అవకాశవాదంలో ఇవి కూడా దేనికీ తీసిపోడం లేదు.

ఈ నేపథ్యంలో స్పష్టత కోసం, దేశానికి దిశానిర్దేశం కోసం జాతీయస్థాయిలో ఒక ప్రయత్నం, ఒక పిలుపు అవసరం. సి.పి.ఎం 'తృతీయ ప్రత్యామ్నాయం' లక్ష్యం ఈనాటి పరిస్థితుల్లో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ తృతీయ ప్రత్యామ్నాయం కేవలం అధికారం కోసం కొన్ని పార్టీలకు వ్యతిరేకంగా, కొన్ని పార్టీలను కలుపుకుని ఎన్నికలలో వ్యవహరించే లక్ష్యంతో ప్రకటించింది కాదు. ప్రజానుకూల ప్రాతిపదికగా ఏర్పడాలి. అలాంటి లక్ష్యం ఈనాటి కప్పలతక్కెడ రాజకీయాలలో నిలవదు. అటు కాంగ్రెస్, ఇటు బిజెపి రెంటికీ తాము ప్రత్యామ్నాయం అని ఏర్పడిన యు.ఎన్.పి.ఎ పరిస్థితి నేడేమయిందో చూస్తూనేడన్నారు. మొదట్లోనే అన్నా డిఎంకె ఎన్డీయేవైపు మొగ్గుచూపితే నేడు ఎస్.పి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపింది. తమతమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడమే తప్ప వేరే ఇతర అంశాలకు విలువివ్వని ఇటువంటి కూటమి తృతీయ ప్రత్యామ్నాయం కాజాలదని సి.పి.ఎం ఆనాడే స్పష్టంగా చెప్పింది. మరి తృతీయ ప్రత్యామ్నాయం ఏమిటి? ఎలా సాధ్యం? ఎవరితో ఏర్పడుతుంది?

దశాబ్దాలుగా స్థిరంగా ప్రజానుకూల విధానాలను అమలుచేస్తున్న వామపక్ష ప్రభుత్వాలు, వాటిని నడుపుతున్న వామపక్ష పార్టీలు తృతీయ ప్రత్యామ్నాయంలో ముఖ్యమైన భాగం. బడా పెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గాలకు ప్రాతినిధ్యం వహించే ప్రాంతీయ పార్టీలు వామపక్షాల విధానాలను అంగీకరించవు. మాటవరసకు అంగీకరించినా అమలుచేయవు. కనుక వామపక్ష విధానమే తృతీయ ప్రత్యామ్నాయం అని సిపిఎం చెప్పలేదు. దేశసార్వభౌమాధికారం, ధరల అదుపు, ఉపాధి కల్పన, లౌకిక విధానం, సామాజిక న్యాయం - ఈ అంశాల ప్రాతిపదికన తృతీయ ప్రత్యామ్నాయం ఏర్పడాలని చెప్పింది. అంతేగాదు ఆచరణలో ఈ అయిదు అంశాలపైన

పత్రికలు లేకుండా ఈ నాటి జీవితాన్ని మనం ఊహించుకోను కూడా లేం.
ఇవాళ నుంచీ పత్రికలను నిషేధిస్తే జనం అల్లాడి పోతారు - కొడవగంటి కుటుంబరావు

28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అభివృద్ధిపథంలో

ధర్మవరం గ్రామపంచాయతీ

విశాఖ జిల్లా

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ 28వ వసంతంలోకి అడుగిడుతూ శుభసందర్భంగా ప్రజాశక్తికి శుభాభినందనలతో...

ఉద్దండం నాగేశ్వరరావు
సర్పంచ్

యేరుబండి రంగప్రసాద్ ఉపసర్పంచ్

వార్డుమెంబర్సు	
కపా రంగ	కనిగట్ల దారకొండ
కర్రి షేషారత్నం	కనిగట్ల బాబూజి
కలిగట్ల సర్వలక్ష్మి	మైచెర్ల అప్పలనర్స
ఇందుల విజయలక్ష్మి	
వెదుళ్ళ బంగారి	
కర్రి శ్రీకృష్ణ వరహాలరావు	మందా అన్వారీ (సెక్రటరీ)

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ 28వ వసంతంలోకి అడుగిడుతూ శుభసందర్భంగా ప్రజాశక్తికి శుభాభినందనలతో...

వాకపాడు గ్రామపంచాయతీ

కారే కోటమ్మ
సర్పంచ్

దమ్ము సన్యాసమ్మ
ఉపసర్పంచ్

వార్డుమెంబర్లు	
గొన్నాభత్తుల మనేష్	కారే దేముడు
చేబ్రోలు లక్ష్మి	బొమ్మిడి అప్పారావు
కొత్తపల్లి అప్పారావు	మైలిపిల్లి అప్పలరాజు
చెల్లూరి అప్పలరాజు	చోడిపిల్లి అప్పలరాజు
వాసిపిల్లి తాతారావు	చొక్కా సోయేష్
	ఎం.వి.రమణ (సెక్రటరీ)

అభివృద్ధి కార్యక్రమాలు: (1) 3 మెటల్ రోడ్లు 75 వేలుతో నిర్మాణం (2) 5 సి.సి.రోడ్లు 3.5 లక్షలుతో నిర్మాణం (3) 1 చైడువాలు 1 లక్షలతో నిర్మాణం (4) 8 చేతి పంపులు హెడ్ పైపులు 2 లక్షలతో నిర్మాణం (5) 3 టాపులు పైపులైను 40 వేలుతో నిర్మాణం



ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ 28వ వసంతంలోకి అడుగిడిన శుభసందర్భంగా ప్రజాశక్తికి శుభాభినందనలతో...

మీ...
శ్రేయోభిలాషి
అనకాపల్లి

ప్రజాఉద్యమాలు నిర్వహించి, ఆ క్రమంలో ప్రజలముందు తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటేనే ప్రజలు తృతీయ ప్రత్యామ్నాయాన్ని స్వీకరిస్తారని కూడా స్పష్టం చేసింది. మన రాష్ట్రంలో సైతం రాజకీయాలు క్రమంగా సంకీర్ణం వైపు నడుస్తున్నాయి. కాంగ్రెస్, టిడిపి రెండూ పొత్తుల్లేకుండా స్వంతంగా గెలుస్తామని ధైర్యంగా చెప్పగలిగే స్థితిలో లేవు. దేవేందర్‌గౌడ్, చిరంజీవి పెట్టబోయే పార్టీలు సంకీర్ణ రాజకీయాల పరిణామాలను మరింత ముమ్మరం చేస్తాయి. తమ గాలానికి ఏ పార్టీ చిక్కుతుందా అని బిజెపి కాచుకుకూర్చుని ఉంది.

ఈ పరిస్థితుల్లో ప్రతి బూర్జువా పార్టీ ప్రజలను ఎలా తనవైపు తిప్పుకోవాలన్నదే ఆలోచిస్తుంది. అంతే తప్ప ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం గురించి ఆలోచించదు. వామపక్షాలు దీనికి భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. బడా పెట్టుబడిదారీ, భూస్వామ్య పాలకవర్గాల్లో రాజకీయంగా ఇన్ని చీలికలున్నప్పుడు ఆ చీలికల మధ్యనుండి ప్రజా ఉద్యమ రథాన్ని ఏ విధంగా ముందుకు నడిపించాలన్నదే వామపక్షాల ప్రధాన ధ్యేయం. ఉద్యమాల వేగం, దూకుడు పెరిగితే ప్రజలకు అనుకూల ఫలితాలు వస్తాయి. ఏ పార్టీ తమ సమస్యలపై సానుకూలంగా వ్యవహరించిందో, ఏ పార్టీ వ్యతిరేకించిందో, ఏ పార్టీ మోసపూరితంగా నాటకమాడుతున్నదో ప్రజలకు ఆచరణలో ప్రత్యక్షంగా అర్థమౌతుంది. ఆయా సామాజిక తరగతులకు, ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సెంటిమెంట్లను ఎవరు వాడుకోజూస్తున్నారో, ఎవరు వాస్తవంగా తమ నిజమైన సమస్యలను చేపట్టి పరిష్కారం కోసం కృషిచేస్తున్నారో ప్రజలు ఈ ఉద్యమాల ఆధారంగానే తెలుసుకుంటారు. ఈ క్రమంలోనే ప్రజానుకూల రాజకీయ ప్రత్యామ్నాయాలు రూపుదిద్దుకుంటాయి. ప్రజానుకూల సంకీర్ణాలు వస్తాయి.

రచయిత : విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ

వన్నె తగ్గని ప్రింట్ మీడియా

ప్రపంచంలో ఎలక్ట్రానిక్ మీడియా మెరుపులు మెరిపిస్తోంది. స్వల్పకాలంలో అశేష పాఠకాదరణ పొందింది. ప్రపంచ వ్యాప్తంగా టివి ఛానళ్ళూ, ఇంటర్నెట్‌లూ విస్తరించాయి. ఇ-పేపర్ ప్రవేశించింది. ఇంత పోటీ ఉన్నా ప్రింటు మీడియా వన్నె తగ్గ లేదని 2008 జూన్‌లో స్వీడన్‌లోని గోతెన్‌బర్గ్‌లో జరిగిన ప్రపంచ పత్రికల సదస్సులో విడుదల చేసిన వాన్ అధ్యయన నివేదిక వెల్లడించింది. దినపత్రికలపై అది జరిపిన అధ్యయనంలో 80 శాతం దేశాల్లో పత్రికలు పెరుగుతూనే ఉన్నాయని పేర్కొంది. అమెరికా, ఐరోపా దేశాల్లో ఉచిత పత్రికలు, డిజిటల్ మీడియాల కారణంగా పత్రికలు కొంతమంది పాఠకులను కోల్పోయినట్టు తెలిపింది. దాని అధ్యయనం ప్రకారం... గత ఏడాది దినపత్రికల అమ్మకాలు 2.57 శాతం పెరిగాయి. ఉచితంగా ఇచ్చే పత్రికలను కూడా కలుపుకుంటే 3.65 శాతం సర్క్యులేషన్ పెరిగింది. దీంతో ప్రపంచ పత్రికల అమ్మకాలు 53.20 కోట్ల ప్రతులకు చేరాయి. ప్రపంచంలో అత్యధికంగా అమ్ముడుపోయే వంద దిన పత్రికల్లో 74 ఆసియా ఖండంలో ప్రచురితం అవుతున్నాయి. ఇందులో 62 పత్రికలు చైనా, భారత్, జపాన్‌ల నుంచి వెలువడటం విశేషం. చైనాలో రోజుకు 10.70 కోట్ల దినపత్రికల ప్రతులు అమ్ముడవుతున్నాయి. భారత్ 9.90 కోట్ల ప్రతులతో రెండో స్థానంలో ఉంది. జపాన్ 6.80 కోట్లతో మూడో స్థానంలో, అమెరికా 5.10 కోట్లతో నాలుగో స్థానంలో ఉన్నాయి. ప్రపంచ ప్రకటనల మార్కెట్‌లో 40 శాతం వాటాతో ఇప్పటికీ పత్రికలదే పైచేయిగా ఉంది.

భారతదేశంలో ప్రింటయ్యే పత్రికలన్నీ కలిపి 2007లో 14 శాతం సర్క్యులేషన్‌ను పెంచుకున్నాయి. దినపత్రికల సర్క్యులేషన్ కేవలం గతేడాదిలోనే 11.2 శాతం పెరిగింది. గత ఐదేళ్ళలో ఈ పెరుగుదల 35.51 శాతంగా ఉంది. పత్రికలకు ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం కూడా గత ఐదేళ్ళలో 64.8 శాతం పెరిగింది. మొత్తం మీద భారత్‌లో పత్రికా రంగ మార్కెట్ విలువ 14,900 కోట్ల రూపాయలకు చేరుకుందని కేంద్ర, సమాచార, ప్రసార శాఖా మంత్రి పిఆర్ దేశ్ మున్షీ చెప్పారు. పార్లమెంటరీ కన్సల్టేటివ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరో ఐదేళ్ళలో ఇది 24,300 కోట్లకు చేరవచ్చునన్న అంచనాను ప్రకటించారు. పెరుగుతున్న అక్షరాస్యతతో పాటు సంపన్నవర్గంలో పెరుగుతున్న ఆదాయాలూ, విశ్రాంతీ ఇందుకు కారణంగా గుర్తించారు. ప్రజా చైతన్యం కూడా పత్రికాధ్యయనాన్ని పెంచిందని భావించారు.

పత్రికలు లేకుండా ప్రభుత్వం మాత్రమే ఉండాలా? ప్రభుత్వం లేకుండా పత్రికలు మాత్రమే ఉండాలా?
ఈ రెండింటిలో ఒక దాన్ని ఎంచుకోవాల్సి వస్తే నేను రెండో దాన్నే ఎంచుకుంటా - థామస్ జెఫర్సన్, అమెరికా మాజీ అధ్యక్షుడు

28వ వసంతంలోకి అడుగిడుతూ శుభసందర్భంగా
ప్రజాశక్తికి శుభాభినందనలతో...

చెట్లు పెంచండి... పర్యావరణాన్ని కాపాడండి

M/s. HYGREEVA GREENS
Contractor, GVMC,
Visakhapatnam

Sri DAVID RAJU
Contractor, GVMC,
Visakhapatnam

M/s. HANUMAN ENTERPRISES
Contractor, GVMC, Visakhapatnam

PRAGATHI PARK
Ward No. 52, Cell : 98481 91963

Sri PRASAD Sri CHANDARAO
Cell : 98851 89993

Sri M.V.SATYANARAYANA
Contractor, GVMC, Visakhapatnam

వైవిధ్యభరితం, విజ్ఞాన పూరితం

ఎన్నెన్నో ప్రత్యేక సంచికలు

ఇండియా టుడే తప్ప దినపత్రికలు ఆ విధమైన బృహత్ సాహిత్య సంచికలు ప్రచురించిన సందర్భం లేదు. ఆ నేపథ్యంలో దర్పణం వివిధ సాహిత్యప్రక్రియల పూర్వాపరాల విశ్లేషణ, అత్యధిక మంది ప్రముఖుల ఇంటర్వ్యూలతో తెలుగు సాహితీ సీమను సాక్షాత్కరింపజేసింది.

తెలకపల్లి రవి

వార్తాపత్రికల దైనందినత అని జార్జిబెర్నార్డ్ షా ఒకచోట అంటాడు. దినపత్రిక నిరంతరాయంగా అన్ని రకాల అంశాలూ అందిస్తూనే వుంటుంది. వాటిపై వార్తా నివేదికలు, వ్యాఖ్యానాలు అన్నవి దాని రెండు పార్శ్వాలు. ఏదేమైనా దినపత్రిక ఆయుష్షు 24 గంటలే. శ్రద్ధగలవారు అవసరమైన అంశాలు తీసి భద్రపరుచుకుంటారు. అయితే వార్తాపత్రికల మరో పార్శ్వం ప్రత్యేక సంచికలు. ఇవి ఒక్కరోజు ఘటనలకో, తాత్కాలికాంశాలకో పరిమితం కాకుండా ఏదో ఒక కోణం నుంచి సమగ్ర సమాచారం అందజేస్తాయి. వాటిని భద్రపరుచుకోవడం కూడా తేలిక. కనక చాలా మంది రెఫరెన్సులుగా ఉపయోగిస్తారు.

సాధారణంగా ప్రత్యేక సంచికలు ఏవైనా పండుగలకు లేదా ప్రత్యేక సందర్భాలలో వెలువడుతుంటాయి. తెలుగువారి తొలి దినపత్రిక ఆంధ్ర పత్రిక ఆ రూపంలో రాకముందు కూడా ప్రతి ఉగాదికి ప్రత్యేక సంచికగా వస్తుండేది. దినపత్రికగా మారాక కూడా ఆ సంప్రదాయాన్ని వారు కొనసాగించారు. చాలా మంది పరిశోధకులు తమ వనరుగా దాన్ని వాడుకున్నారు. తర్వాత కాలంలో కూడా పండుగలకే ముఖ్యంగా ప్రత్యేక సంచికలు వచ్చేవి. ఉద్యమ పత్రికలైతే మహాసభల వంటి సందర్భాలలో అనుబంధాలు వేసేవి. కొన్ని సందర్భాలలో జిల్లాలపై గాని, ఏవైనా రంగాలపైగాని కేంద్రీకరించి దినపత్రికల ప్రత్యేక సంచికలు రూపొందేవి. ఇక వారపత్రికలైతే ముఖ్యమైన పండుగలకు ఎక్కువ పేజీలతో వెలువడడమే కాక ఏవైనా పోటీలు నడిపేవి. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలకు సంబంధించిన ఈ పద్ధతులలో తనదైన కొన్ని ప్రత్యేకతలు ప్రవేశపెట్టింది. వరవడి మార్చింది కూడా.

మహాసభ,మార్క్స్

దినపత్రిక ప్రారంభమైన కొద్ది రోజులలోనే 1982లో సిపిఎం 11వ అఖిలభారత మహాసభ జరిగింది. ఆ సందర్భంలో ప్రజాశక్తి అమరవీరుల అరుదైన ఫొటోలతో ప్రత్యేక సంచిక తెచ్చింది. మేడే 1982 సంచిక వున్నంతలో ఎర్రరంగుతో ప్రత్యేకంగా రావడం ఒక ఆనందమైంది. 1983లో ప్రపంచమంతటా కారల్ మార్క్స్ శతవర్ధంతి జరిగినప్పుడు మరో మంచి ప్రత్యేక సంచిక వెలువరించింది. దాంట్లోనే మార్క్సిజం విశిష్టతనూ, మారుతున్న ప్రపంచాన్ని అది అర్థం చేసుకునే తీరునూ కళ్ళకు కట్టినట్టు వివరించింది.

పారిశ్రామిక సంచిక, స్వాతంత్ర్య దిన సంచిక.

1983లోనే ప్రజాశక్తి పారిశ్రామిక ప్రత్యేక సంచిక ప్రచురించింది. అప్పటివరకూ హిందూ పత్రిక మాత్రమే అలాటి ప్రయత్నం చేస్తుండేది. తెలుగులో ప్రజాశక్తి వంటి పత్రిక చేసిన ఈ ప్రయత్నాన్ని అందరూ దానితోనే పోల్చారు. పత్రికలో వారే గాక బయటి నుంచి పలువురు నిపుణులు కూడా దానిలో రాశారు. అడ్వర్టయిజ్‌మెంట్లు కూడా ఇచ్చారు. చైనా నుంచి తిరిగి వచ్చిన సుందరయ్య గారు అక్కడ వస్తున్న మార్పులను తెలిపే వ్యాసాలతో చైనా విప్లవ ప్రత్యేక సంచిక వెలువడింది. 1983,

జర్నలిజం ఎప్పుడూ మౌనంగా ఉండకూడదు. అది దాని అత్యంత పెద్ద పొరపాటవుతుంది. అది మాట్లాడాలి... అద్భుతం జరిగినప్పుడూ, విజయం సంభవించినప్పుడూ, భయం చెలరేగినప్పుడూ...

హెన్రీ అనటోలె గ్రున్వాల్డ్

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ మంచి భవిత గల పత్రికగా
వెలుగొందుతూ 28వ వసంతంలోకి అడుగిడిన శుభసందర్భంగా
ప్రజాశక్తికి శుభాభినందనలతో...

ఓండ్రు చినతల్లి
సర్పంచ్, వి.మాడుగుల

పెరుమాళ్ళ వెంకట్రావు
ఉపసర్పంచ్, వి.మాడుగుల

టి.కనకరాజు గ్రామ కార్యదర్శి, వి.మాడుగుల

పాలకవర్గ సభ్యులు గ్రామపంచాయతీ
వి.మాడుగుల

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ మంచి భవిత గల పత్రికగా
వెలుగొందుతూ 28వ వసంతంలోకి అడుగిడిన శుభసందర్భంగా
ప్రజాశక్తికి శుభాభినందనలతో...

వి.కనకేశ్వరి
H.W.O.
B.C. Girls Hostel

ఎల్. శ్రీదేవి
H.W.O.
S.C. Girls Hostel

కె.నాగేశ్వరరావు
H.W.O.
S.C. Boys Hostel

రావికమతం మండలం, విశాఖ జిల్లా

28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మంగళాపురం గ్రామ పంచాయితీ

బుచ్చయ్యపేట మండలం, విశాఖ జిల్లా

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ
మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ
28వ వసంతంలోకి అడుగిడుతూ
శుభసందర్భంగా
ప్రజాశక్తికి శుభాభినందనలతో...

అల్లంకి వెంకట అప్పారావు
సర్పంచ్, మంగళాపురం

గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు



పి.అప్పారావు
గ్రామకార్యదర్శి, మంగళాపురం

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ మంచి భవిత గల
పత్రికగా వెలుగొందుతూ 28వ వసంతంలోకి అడుగిడిన
శుభసందర్భంగా ప్రజాశక్తికి శుభాభినందనలతో...

పప్పల చలపతిరావు
ఎం.పి.

గంటా శ్రీనివాసరావు
ఎమ్మెల్యే, చోడవరం



కె.ఎస్.ఎన్.ఎస్. రాజు
ఎం.పి.పి., చోడవరం



పల్లా అర్జున యాదవ్
సర్పంచ్, కె.గంధవరం పంచాయితీ,
బి.సి. సంఘం జిల్లా కార్యదర్శి

బి.సత్యన్నారాయణ కార్యదర్శి

గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజలు

శ్రీ కృష్ణ యువజన సంఘం
చోడవరం మండలం, విశాఖ జిల్లా

ఆగస్టు15కు స్వాతంత్ర్య దిన సంచిక కొన్ని ప్రత్యేక వ్యాసాలతో రావడం అభినందనలు తెచ్చింది. ఆ స్ఫూర్తితో మరింత పెద్ద ఎత్తున 1984, ఆగష్టు15కు వందకు పైగా పేజీలతో, ఫొటోలతో విలక్షణమైన ప్రత్యేక సంచిక రావడం ఒకవిధంగా సంచలనం కలిగించింది. మాకినేని బసవపున్నయ్య, బిటి రణదివే, నంబూద్రిపాద్, నండూరి ప్రసాదరావు, మోటూరు వంటి హేమాహేమీలు దానికోసం ప్రత్యేకంగా వ్యాసాలు పంపించారు. స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన ఎన్నో విశేషాలు విశ్లేషణాత్మకంగా అందించడం అందరి మన్నన పొందింది. వివిధ సందర్భాలలో సేకరించిన ఫొటోలతో కీర్తిశేషులు మైనేని వెంకటరత్నం వ్యాఖ్యానంతో ఆ సంచిక మరో ప్రత్యేకత చూపింది. పుస్తకంగాగాక టాబులాయిడ్‌లోనే అయినా 1985లో ఫాసిజంపై విజయం నలభయ్యవ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక కూడా చెప్పుకోదగింది. ఆ ఏడాది పారిశ్రామిక సంచిక కూడా వచ్చింది.

తెలంగాణా పోరాటం, మేడే, సోవియట్, చైనా విప్లవ దినోత్సవాలు, ప్రజా సంఘాల మహాసభలు ఇలాటి సందర్భాలన్నింటా అదనపు పేజీలతో ప్రత్యేక అనుబంధాలు వెలువడుతూనే వచ్చాయి.

గోదావరి పుష్కరాలతో....

1990లో కంప్యూటరైజేషన్ తర్వాత ప్రత్యేక సంచికల ప్రక్రియ బాగా వూపందుకోవడమే కాక కొత్త పుంతలు తొక్కింది. రంగురంగుల ముఖచిత్రాలతో వందలాది పేజీలతో ఎప్పటికప్పుడు వివిధ రకాల ప్రత్యేక సంచికలు తేవడమే కాక వాటిలో నిజమైన ప్రత్యేకత ప్రతిబింబించింది.

1991లో గోదావరి గైడ్ పుస్తకం ఇందుకు నాంది. పుష్కరాలకు, కమ్యూనిస్టులకు సంబంధమేమిటన్నవారు కూడా ఆ సంచిక చూశాక అభినందించకుండా వుండలేకపోయారు. తర్వాత ఏడాది 1992లో కృష్ణా పుష్కరాలకు కృష్ణా తరంగిణి వచ్చింది. ఈ రెండింటిలోనూ పుష్కర మహత్యాలు కాక నదీ పరివాహక ప్రాంతాలూ, చరిత్ర, నాగరికత, అక్కడి ప్రజా వుద్యమాల చరిత్ర వగైరాలను అందించడం ప్రత్యేకతగా కనిపించింది. ప్రజాశక్తి మాత్రమే కాక ఇతర పత్రికలలోనూ వస్తున్న ప్రత్యేక సంచికల శైలిని గోదావరి గైడ్ సమూలంగా మార్చి వేసింది.

అయోధ్య, సోవియట్..

ఇదే కాలంలో రాజకీయ ప్రత్యేక సంచికలు కూడా కొత్త మలుపు తిరిగాయి. 1991 ఆగష్టు21న సోవియట్ విచ్ఛిన్నమైన తర్వాత తొలి నవంబరు విప్లవ సంచిక స్ఫూర్తిదాయకంగా వెలువడింది. గత చరిత్ర విశేషాలతో పాటు రాజకీయంగా సైద్ధాంతికంగా సోషలిజంపై జరుగుతున్న దాడులను ఆ సంచిక గట్టిగా తిప్పికొట్టింది. ఇక 1992 డిసెంబరు అయోధ్యలో బిజెపి మతతత్వ రాజకీయాలు పరాకాష్టకు చేరిన తరుణం. అనేక కట్టుకథలు చలామణి చేయబడుతున్నాయి. వాటన్నిటినీ పటాపంచలు చేస్తూ ఈ విషయంలో అప్రమత్తత అవసరాన్ని నొక్కి చెబుతూ డిసెంబరు ఆరుకు ముందే ఒక ప్రత్యేక సంచిక 24 పేజీలతో విడుదల చేస్తే 60 వేల కాపీలు అమ్ముడు పోయాయి. ఆ సంచికలో హెచ్చరించిన



విధంగానే బాబరీ మసీదు విధ్వంసం జరగడంతో పాఠకులు దాని రాజకీయ దూరదృష్టిని గుర్తించారు. విధ్వంసం తర్వాత మరో ప్రత్యేక సంచిక వచ్చింది. ఈ రీతిలో ఒక దినపత్రిక ఈ విధమైన ప్రత్యేక సంచికలు తీసుకురావడం అదే ప్రథమం కావచ్చు. ఆ తర్వాత ప్రజాశక్తి ప్రత్యేక సంచికల పట్ల ఒక విధమైన అకర్షణ పెరిగింది.

ప్రజాసంఘాల మహాసభలకు..

మరోవైపున ఏ ప్రజాసంఘం మహాసభలు జరుగుతున్నా అక్కడకు కంప్యూటర్లు తరలించి వాటి విశేషాలతో ప్రత్యేక సంచికలు అక్కడికక్కడే ప్రచురించి అందించడం మరో కొత్త ప్రయోగం. హైదరాబాద్‌లో జరిగిన ఆసియా సోషల్‌ఫోరం మహాసభల వరకూ కొనసాగిన ఈ పద్ధతి రాజకీయ చైతన్యంగల ఆయా వర్గాల పాఠకులకు చేరువ కావడానికి ఎంతో సహాయపడింది. ఇది ఇంకా కొనసాగుతున్నది. దాంతో పాటే ఆ సభలకు హాజరవుతున్న ప్రతినిధులు అక్కడికక్కడే అన్ని విశేషాలూ చూసుకోవడానికి వీలవుతున్నది.

విజయవాడతో 'మన' సిరీస్...

1995లో విజయవాడ నగరంపై సమగ్ర చిత్రణతో 'మన విజయవాడ' మరో ప్రయోగం. అదే కోవలో తర్వాత మన విశాఖ వచ్చింది. అప్పటినుంచి 'మన' అన్నది పత్రికల, పుస్తకాల ప్రచురణలో భాగమైపోయింది. ఇప్పుడు ఎవరు ఏ పని చేసినా

బాధ్యతాయుతమైన జర్నలిజం ప్రారంభమైన చోట నియంతలు మనజాలరు - టామ్ స్టాప్పర్డ్

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,

ప్రజాశక్తి సిబ్బందికి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

J. CHAKRADHAR

Class-1 Contractor, G.V.M.C. Visakhapatnam,

Ph : 9346471398

M/S FAST SEALING SERVICES

G.V.M.C. Registered Contractor,

Gajuwaka

M/S HEMA ENGINEERING WORKS

G.V.M.C. Registered Contractor, Sramika Nagar,

Old Gajuwaka, Visakhapatnam, Ph : 0891-2757985

CH.BULLI BABU

Registered Contractor,

G.V.M.C. Visakhapatnam

200కు పైగా పేజీలతో వచ్చాయి. ఈ సంచికలలో జాతీయ, రాష్ట్ర నాయకులు పత్రికా బాధ్యులు స్వాతంత్ర్యానంతర పరిణామాలపై సమీక్షాత్మక వ్యాసాలందించారు. విషయపుష్టిగలవని పేరు పొందాయి.

కొత్త మిలీనియంలో...

2000 కొత్త సహస్రాబ్దికి 300 పైగా పేజీలతో ప్రజాశక్తి మిలీనియం సంచిక సమగ్రంగా తీసుకొచ్చింది. ఈ సంచికలో ఒక భాగంలో జిల్లాల వారీగా సమాచారం, ఇంటర్వ్యూలు జతపరచి ప్రచురించడం మరో ప్రయోగం.

సాహిత్య దర్పణం

2000 ఏప్రిల్ ఉగాదికి ప్రజాశక్తి సాహిత్య ప్రత్యేక సంచిక దర్పణం ప్రచురించింది. ఇండియా టుడే తప్ప దినపత్రికలు ఆ విధమైన బృహత్ సాహిత్య సంచికలు ప్రచురించిన సందర్భం లేదు. ఆ నేపథ్యంలో దర్పణం వివిధ సాహిత్యప్రక్రియల పూర్వాపరాల విశ్లేషణ, అత్యధిక మంది ప్రముఖుల ఇంటర్వ్యూలతో తెలుగు సాహితీ సీమను సాక్షాత్కరింపజేసింది. తర్వాతి కాలంలో సాహిత్య రంగంలో విశాల వేదికలు పెరగడానికి, వామపక్ష ఉద్యమం పట్ల సాహిత్యకారులలో సద్భావన పెరగడానికి అది నాంది అని చెప్పొచ్చు. దీని కొనసాగింపుగా తర్వాత ప్రజాశక్తి బుక్‌హౌస్ పక్షాన గమనం, ప్రస్థానం సాహిత్య సంచికలు వెలువడ్డాయి. ఆ తర్వాత సాహితీ స్రవంతి ప్రస్థానం పేరుతోనే మన అనే అక్షరాలు తగిలిస్తున్నారు. ఏక కాలంలో అడ్వర్టయిజర్లను, సాధారణ పాఠకులను, జిజ్ఞాసులను కూడా సంతృప్తిపరచే కృషితో ఈ విధమైన సంచిక రావడం అందరికీ ఆనందాశ్చర్యాలు కలిగించింది. హైదరాబాదు నాలుగు వందల ఏళ్లపై మరో విశేష సంచిక వెలువడింది. అలాగే హైదరాబాద్ ఫిలిం ఫెస్టివల్ సందర్భంలో సినిమా రంగంపై సంచిక వచ్చింది. ప్రజాశక్తి అంటేనే రాజకీయాలు మాత్రమే వుంటాయనుకునేవారు వైవిధ్య భరితమైన ఈ ప్రత్యేక సంచికలు చూసి ఆశ్చర్య పోయారు.

స్థిరపడిన ప్రక్రియ

అప్పటికల్లా ప్రజాశక్తి ప్రత్యేక సంచికలనేవి స్థిరపడిపోయాయి. మరీ ముఖ్యంగా 1996-98 మధ్య విద్యా, వ్యవసాయ రంగాలపై వరుసగా జిల్లాల వారీగా అందాల ముఖచిత్రాలతో వచ్చిన ప్రత్యేక సంచికలు, యాడ్ ఫీచర్లు పెద్ద పత్రికలకు కూడా అనుసరణీయమైనాయి. రోజువారీ పత్రికను ప్రభావితం చేయకుండా మరో సమాంతర ప్రవాహంగా వీటిని తీసుకురావడంలోని సౌలభ్యాన్ని అందరూ అర్థంచేసుకోవడానికి ఆ అనుభవం ఉపకరించింది. ఆదాయ వనరుగానూ పెరిగింది. వాటిని జయప్రదం చేయడంలో అడ్వర్టయిజ్‌మెంట్ సెక్షన్ కృషి గణనీయమైంది. ఇప్పుడు సీజన్‌ను బట్టి ప్రత్యేక సంచిక రాకపోతే బయిట వారే అడుగుతున్న పరిస్థితి.

1996లోనే ప్రజాశక్తి పదిహేనవ వార్షికోత్సవ సంచిక మూడొందల పేజీలతో వెలువడింది. అలాగే 1997లో స్వాతంత్ర్య స్వర్ణోత్సవ సంచిక, 1998లో దాని ముగింపు సంచిక కూడా



ఎప్పుడైనా నేను నది నీళ్లపై నడిస్తే, అధ్యక్షుడికి ఈత కొట్టడం రాదు అని తెల్లారే పేపర్లో హెడింగ్ ఉంటుంది - లిండన్ బి. జాన్సన్

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అభివృద్ధి పథంలో

కుంచంగి గ్రామపంచాయితీ

అనకాపల్లి మండలం

కుందు సంజీవరావు సర్పంచ్

కోన గౌరినాయుడు ఉపసర్పంచ్

మామిడి సోమరాజు కార్యదర్శి

వార్డు సభ్యులు

ఎన్నంశెట్టి చిన్నమ్మలు, ఉగ్గిన కృష్ణవేణి, పల్లెల బాబూరావు, వంకర సత్యవతి, కర్రి గోవిందరావు, దేశెట్టి సన్యాశిరావు, సియాద్రి శ్రీను, గోరింతల అప్పారావు.

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సత్యవరం గ్రామపంచాయితీ





తమర్సి గంగారావు, సర్పంచ్

రమేష్‌బాబు, సెక్రటరీ

పిల్లా గంగారావు ఉపసర్పంచ్

వార్డు మెంబర్లు

కంట్రెడ్డి వెంకటసుబ్బరాజు 2వ వార్డుమెంబరు	తంపా రామసుందరం 3వ వార్డుమెంబరు	తలారిసత్యన్నారాయణ 4వ వార్డుమెంబరు
సఖిలేటి లక్ష్మి 5వ వార్డుమెంబరు	కూండ్రపు మరియమ్మ 6వ వార్డుమెంబరు	బోడపాటి సత్యవతి 7వ వార్డుమెంబరు
బి.వెంకటసత్యన్నారాయణ 8వ వార్డుమెంబరు	బొలిశెట్టి పాండురంగ 9వ వార్డుమెంబరు	షేక్ కన్నాసాహెబ్ 10వ వార్డుమెంబరు
మూలిశెట్టి కుమారి 11వ వార్డుమెంబరు	మొగసాల అప్పారావు 12వ వార్డుమెంబరు	గొల్లపల్లి ఆదిలక్ష్మి 13వ వార్డుమెంబరు
మొగసాల అప్పారావు 12వ వార్డుమెంబరు	కూలి సుబ్బయమ్మ ఎం.పి.టి.సి. సభ్యురాలు	

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

గ్రామ రెవెన్యూ అధికార్ల సంఘం

కశింకోట మండలం

బొడ్డేడ సోమినాయుడు, జిల్లా కార్యదర్శి

డి.ఎస్.ఎన్.మూర్తి, కశింకోటమండల అధ్యక్షులు

ఆర్.వెంకటఅప్పారావు, కశింకోటమండల కార్యదర్శి

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, నాతోటి సిబ్బందికి ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు

జి. శ్రీనివాసరావు

ఎ.ఇ.

ట్రైబల్ వెల్ఫేర్, అనంతగిరి

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

GEETHANJALI TOWERS 2

Contact
Ph : 08924 - 222020

K.R. CONSTRUCTIONS, RING ROAD ANAKAPALLY





పత్రిక నిర్వహిస్తున్నది.

ఈ కాలంలోనే ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం, అంబేద్కర్ జయంతి సామాజిక న్యాయం తదితర ప్రత్యేక సంచికలు వెలువడ్డాయి.

2001 స్థానికసంస్థల సంచిక

ఈ కోవలో చెప్పుకోదగిన మరో బృహత్ సంచిక 2001 స్థానిక సంస్థల ప్రత్యేక సంచికగా 'గ్రామ స్వరాజ్యం'. ఆ సంస్థలకు సంబంధించిన అనుభవాలు, చట్టాలు తదితర అనేక విశేషాలతో వందలాది పేజీలతో వెలువడి ఒక రిఫరెన్సుగా మిగిలిపోయింది.

మన నియోజకవర్గం పేరుతో విడివిడిగా సంచికలు వచ్చాయి. వీటిలో ఆయా నియోజకవర్గాల పరిస్థితులు, చరిత్ర రాజకీయాలు వగైరాలను తెలియజేశాయి.

2003- అవినీతి కుంభకోణాల సంచిక

ముందే పేర్కొన్నట్టు ప్రత్యేక సంచికలు రకరకాల రూపాలలో కొనసాగుతూ వచ్చాయి.. 2003లో వెలువడిన బాబు జమానా- అవినీతి ఖజానా వాటిలో విలక్షణమైంది. గత ప్రభుత్వం అవినీతి వూబిలో చిక్కినప్పుడు వెలువడిన ఆ సంచిక లక్ష కాపీలకు పైగా విక్రయించబడింది. అదొక రాజకీయ సంచలనమై అసెంబ్లీలో కూడా ప్రస్తావనకు వచ్చింది. కాంగ్రెస్ నాయకులు దాన్ని ప్రచారానికి వాడుకోవాలని చూస్తుంటారు. కావాలంటే ఇప్పటి పరిస్థితులపై అలాటిదే మరో సంచిక తీసుకొస్తామని చెప్పడం జరుగుతుంటుంది.



ఇవేగాక ఇంకా బ్యాంకు ఉద్యోగుల, ఆర్టీసీ ఉద్యోగుల పోరాటాలపైన, ఎల్ఐసి వంటి సంస్థలపైన, ఇతర విషయాలపైన కూడా ప్రత్యేక సంచికలను ప్రయోజనాత్మకంగా, సందర్భోచితంగా తీసుకొచ్చిన ప్రజాశక్తి ఆ విధంగా నిజంగానే ఒక ప్రత్యేకత పొందింది.

రజతోత్సవ సంచిక

ప్రజాశక్తి రజతోత్సవం సందర్భంగా భారీ ఎత్తున పత్రిక చరిత్ర, మీడియా సింహావలోకనం తదితర అంశాలతో ఒక ప్రత్యేక సంచిక వెలువడింది. అలాగే ఆ ఉత్సవాల ముగింపు సందర్భంలోనూ పుస్తక రూపంలో మరో సంచిక వచ్చింది.

ప్రత్యేక సంచికలు తీసుకురావడంలో సంపాదక వర్గం, అడ్వర్టయిజ్‌మెంట్ సిబ్బంది కృషి కూడా ప్రత్యేకంగా సాగుతోంది. అయితే వ్యాస కర్తల సహకారం, శ్రేయోభిలాషుల తోడ్పాటు లేకపోతే ఇన్ని వైవిధ్య భరితమైన సంచికలు రావడం సాధ్యమై వుండేది కావు. రాజకీయ, ఆర్థిక, సామాజిక, కళా, సాహిత్య విషయాలకు సంబంధించిన ఇన్ని సంచికలు వెలువరించడం ప్రజాశక్తి సమగ్ర భావనకు, సంపూర్ణత్వానికి సంకేతం అని చెప్పొచ్చు.

హితోక్తులు, ఉపన్యాసాలు, పుస్తకాలను మించిన శక్తి జర్నలిజంలో ఉంది.

- థియోడోర్ టిల్టన్


With Best Compliments from...
PRAJASAKTI
28
YEARS
Celebration
Sri D.Prabhakara Varma
M/S. ISWARYA CONSTRUCTIONS
VISAKHAPATNAM

ప్రజాశక్తి కెరటం కొరటాల

పార్టీలో ఎంత చిన్న కార్యకర్త అయినప్పటికీ తప్పయినా, ఒప్పయినా సంకోచించకుండా చెప్పగలిగేది కొరటాల దగ్గరే అని అనేకమంది అనుకునేవారు. ఓపికగా వినడం, ఓర్పుగా చెప్పడం ఆయనలో ప్రత్యేకతలు. 'ఏంట్రా బాబూ'! అనే పిలుపులో ఆప్యాయత ఉట్టిపడేది.

పి.ప్రభాకర్



- ఏరా బాబూ ఎలా ఉన్నావు?
- ఎమ్.హెచ్. భవన్ నిధి వసూళ్ళు ఎలా ఉంది?
- ప్రజావైద్యశాల పెట్టాలి. ఇద్దరు డాక్టర్లని చూడాలి బాబూ.
- మాదేముంది ఈ రోజో రేపో... పనంతా మీరే చేయాలి.

అన్నంత పనీ చేశారు. కర్తవ్యాన్ని కళ్ళ ముందుంచి కార్యభారాన్ని ఈ తరంపై మోపారు. చనిపోయే ముందురోజు సాయంత్రం కొరటాల అన్న ఈ మాటలు ఇప్పటికీ చెవుల్లో గింగురుమంటున్నాయి. మరణంతో పోరాడుతూ కూడా ప్రజాశక్తి సాహితీ సంస్థ ఛైర్మన్‌గా నిరంతరం ప్రజాశక్తి అభివృద్ధి గురించి ఆలోచించే ఆయన స్ఫూర్తి ఈ తరాన్ని నడిపిస్తోంది. అందుకే ఆయన చనిపోయి అప్పుడే రెండు సంవత్సరాలు అయ్యిందంటే నమ్మశక్యంగా లేదు.

ఆప్యాయతకు మారుపేరు : అందర్నీ పలుకరించడం, పిలవడంలో అది వ్యక్తమయ్యేది. పిల్లల నుండి పెద్దల వరకు భుజం మీద చెయ్యేసి మాట్లాడేవారు. పార్టీలో ఎంత చిన్న కార్యకర్త అయినప్పటికీ తప్పయినా, ఒప్పయినా సంకోచించకుండా చెప్పగలిగేది కొరటాల దగ్గరే అని అనేకమంది అనుకునేవారు. ఓపికగా వినడం, ఓర్పుగా చెప్పడం ఆయనలో ప్రత్యేకతలు. 'ఏంట్రా బాబూ'! అనే పిలుపులో ఆప్యాయత ఉట్టిపడేది. ఆయన వ్యవహారశైలి ఎలాంటి వారినైనా ఆత్మీయులుగా మార్చేస్తుంది. వామపక్ష పార్టీల నుంచే కాదు, ఇతర రాజకీయ పార్టీలకు చెందిన వారి నుండి కూడా ఎంతో గౌరవం, మర్యాదలు పొందేవారు. ప్రజలకు అంకితం కాదలుచుకున్న ప్రతి వ్యక్తీ ఈ లక్షణాన్ని ఎంతోకొంత అలవర్చుకోవాలి.

అధ్యయనం, అనుభవాల మేళవింపు : పత్రికలను, పార్టీ రిపోర్టులను నిరంతరం అధ్యయనం చేసేవారు. విద్యార్థి నుండి కార్మిక సమస్యల వరకు, స్థానికం నుండి అంతర్జాతీయ రాజకీయాల వరకు ఎల్లప్పుడూ తాజా సమాచారంతోనూ, నిర్ధారణలతోనూ ఉండేవారు. రాజకీయ, సైద్ధాంతిక, నిర్మాణ అంశాలను చాలా సునిశితంగా పరిశీలించేవారు. అందుకే ఆయనతో మాట్లాడితే సమస్యపై పూర్తి అవగాహనొచ్చేలా ఉండేది. ఆయా సంఘాలలో పనిచేసే నాయకుల కంటే ముందే సమస్య పూర్వాపరాలను అధ్యయనం



సామాజిక వివేచన లేని పత్రిక హృదయం లేని మనిషితో సమానం
- మన్మోహన్‌సింగ్

చేసేవారు. అధ్యయనంతో పాటు 68 ఏళ్ళ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఆయనలో నిక్షిప్తమై ఉంది. అదీ విద్యార్థి సంఘం నుండి పార్టీ పొలిట్‌బ్యూరో వరకు పని చేయడంతో కొరటాలతో మాట్లాడడమే ఒక ఎడ్యుకేషన్‌లా ఉండేది. ఆయన లేవనెత్తే ప్రశ్నలు ఈ అంశాలను తానెందుకు ఆలోచించలేకపోయానని అనుకునేలా చేసేవి.

ప్రజాశక్తి ప్రతి అడుగులోనూ కొరటాల ముద్ర : ప్రజాశక్తి అభివృద్ధికి ప్రతిక్షణమూ తపన పడేవారు. దీర్ఘకాలం ఆస్పత్రిలో ఉండి ఇంటికొచ్చిన తరువాత డాక్టర్లు ఆఫీసుకెళ్ళకుండా విశ్రాంతి తీసుకోమని గట్టిగా సలహా ఇచ్చారు. ఇలాంటి స్థితిలోనూ మేనేజర్ల సమావేశంలో ఒక రోజంతా పాల్గొన్నారు. ఆ సమావేశంలో చాలా ముఖ్యమైన, క్లిష్టమైన సమస్యకు తేలిగ్గా పరిష్కారం చూపారు. ఇతర పత్రికల్లో వస్తున్న వార్తలు, పరిశోధన అంశాలను మన పత్రికలో వచ్చే అంశాలతో నిరంతరం బేరీజు వేసేవారు. మనం వెనుకబడకుండా ఉండాలని తపన పడేవారు. వెంటనే ఫోన్ చేసి బాధ్యులను పిలిపించుకుని మాట్లాడేవారు. జిల్లా టాబ్లాయిడ్స్‌లో క్వాలిటీ పెరిగితే పాఠకులలో ఆసక్తి పెరుగుతుందనే అంశాన్ని పదేపదే ప్రస్తావించేవారు. ఒక పాత్రికేయుడు ఒక అంశాన్ని ఎలా పరిశోధిస్తాడో ఆయనలా శోధించేవారు. మన పత్రికలో వచ్చిన వార్తలు, శీర్షికలు, వ్యాసాలు, ఎడిటోరియల్ అన్నింటినీ చదివి తప్పొప్పులపై తక్షణమే స్పందించేవారు. ఎంతో విలువైన సూచనలు చేసేవారు. బహుశా అందుకేనేమో కొరటాల పేరుతో పరిశోధనా సంస్థ 'శోధన'ను ఏర్పాటు చేయాలని పార్టీ నిర్ణయించింది.

ప్రింటింగ్ ప్రెస్‌ను నూతన టెక్నాలజీతో, యంత్రాలతో ఆధునీకరించడంలోనూ, అభివృద్ధి చేయడంలోనూ, బుక్‌హౌస్‌ను నూతన ప్రచురణలు తెచ్చే సంస్థగా తీర్చిదిద్దడంలో ఆయన ఎంతో కృషి చేశారు. ప్రజాశక్తి సంస్థలు ఇలా అభివృద్ధి చెందడంలో ప్రజాశక్తి సాహితీసంస్థ ఛైర్మన్‌గా కొరటాల చేసిన కృషి అడుగడుగునా కనిపిస్తుంది.

ఎంతో క్లిష్టమైన సవాళ్ళను ఎదుర్కొంటున్న కీలకమైన ఈ దశలో ఆయనలేని లోటు స్పష్టంగా అగుపిస్తోంది. అయినా కాలం తనపని తాను చేయకుండా వదలదు. అందుకు మానసికంగా సిద్ధం కావాలి. ఆయన ఆలోచనలనూ, ఆచరణ స్ఫూర్తినీ నిరంతరం గుర్తుచేసుకోవాలి. ఆయన తీర్చిదిద్దిన నాయకులు, కార్యకర్తలు ప్రజాశక్తిలో ఎంతోమంది పనిచేస్తున్నారు. ఆయన ఆశించిన విధంగా, ఇచ్చిన



స్ఫూర్తితో సమిష్టిగా సంస్థను ముందుకు తీసుకెళ్ళడమే కొరటాలకు అర్పించే నిజమైన నివాళి.

ప్రజావైద్యశాల స్థాపన తీరని కోర్కె : ప్రజాశక్తి సిబ్బంది, పార్టీ, ప్రజాసంఘాల పూర్తి కాలం కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో వైద్య సౌకర్యం కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. తక్కువ వేతనాలతో పనిచేయడం, వైద్య ఖర్చులు పెరగడంతో దీనికి పరిష్కారం ప్రజావైద్యశాలను స్థాపించడం ఒక్కటే మార్గమని చెప్పేవారు. ఆయన బతికుండగానే ఎం.హెచ్ భవన్‌లో వైద్యశాల ఆచరణలోకి వస్తే ఎంతో సంతోషించేవారు. ఆయన కోర్కె త్వరలోనే తీరనుంది. వైద్యశాల ప్రారంభించేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. ఆ కల సాకారం చేసిన రోజు ఆయనెక్కడున్నా ఆ కర్తవ్యాల కోసం అంకితమైన మనందర్నీ 'బాగుందిరా బాబూ' అని ప్రశంసిస్తూ భుజంపై చెయ్యేసిన స్మృతుల్ని గుర్తుకు తెస్తారు.

నేటి తరాలకు ఆదర్శం : పార్టీలో పాత తరానికి చెందినప్పటికీ యువతరంలో ఒకడిగా ఉండడం అందరికీ సాధ్యంకాదు. కొరటాల అలా ఉండేవారు. అనేక సంఘాలు, రంగాలలో పని చేయడం, గైడ్ చేయడం, సహజసిద్ధ స్వభావం కలగలిపి తనను తాను ఉత్తమ కమ్యూనిస్టుగా తీర్చిదిద్దుకున్నారు. దీనిని అందరం ఆయన జీవితం నుండి నేర్చుకోవాలి. 1923 సెప్టెంబర్ 24న జన్మించిన కొరటాల జీవితాంతం ప్రజల కోసమే పని చేశారు. రెండుసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికయినప్పటికీ పార్టీ పద్ధతులను చివరివరకూ పాటించారు. నేటి ప్రజా ప్రతినిధులు ఆయన జీవితం నుండి ఎంతో నేర్చుకోవలసి ఉంది. సమస్యలను గుర్తిం చడం, దానిపై ఉద్యమాలు రూపొం దించడం, ప్రత్యక్షంగా పాల్గొనడం జీవితంలో ఒక భాగంగా ఉండేవి. సమస్యలపై నిరంతరం రాయబారాలు నడపడం, మెమోరాండాలివ్వడం, సమస్యపై అధికారులతో చర్చించడం ఆయన నుంచి గుర్తించదగిన లక్షణాలు. ఆయనకు ఒకసారి పరిచయమైన అధికారులు జీవితంలో మర్చిపోలేని విధంగా ప్రభావం చూపే వారు. అనేక మంది ఉన్నతాధికారులు ఎంతో గౌరవం ఇచ్చేవారు. ఆయన అనారోగ్యంతో ఉన్నప్పుడు పలుకరిం చేందుకు ఎవరు వెళ్ళినప్పటికీ ముందుగా వెళ్ళినవాళ్ళు, వారి కుటుంబ సభ్యుల బాగోగుల గురించి వాకబు చేసేవారు. జాగ్రత్తలు చెప్పేవారు. తన ఆరోగ్యం క్షీణిస్తున్నా, మరణం అంచున ఉన్నానని తెలిసినప్పటికీ ఎంతో ధైర్యంగా ఉండేవారు. బాగా పని చేయాలని ప్రోత్సహించే వారు. చివరిక్షణం వరకూ పార్టీ, ప్రజాసంఘాల అభివృద్ధి గురించే మాట్లాడేవారు. అందుకే ఆయన మనందరికీ ఆదర్శనీయుడు.

రాజకీయ వేత్త ఎప్పుడూ ప్రజల ముందూ, పాత్రికేయుల ముంధూ సహనాన్ని కోల్పోకూడదు

- క్రిస్ బెల్ సాంక్రస్ట్

చట్టసభలు రెస్టారెంట్లు కారాదు

చట్ట సభలు దేశంలో నెలకొని ఉన్న రాజకీయ సంస్కృతికి భిన్నంగా ఉండలేవు. ఈనాడు రాజకీయాలు ప్రజల కోసం కావు. తమ స్వార్థ ప్రయోజనాలను నెరవేర్చుకునే వేదికలుగా మారిపోయాయి. అందుకే చట్టసభలు "రేయింబవళ్ళు పైరవీకారుల రెస్టారెంట్‌లుగా మారిపోయాయని" విమర్శలు వస్తున్నాయి.

ప్రొ॥ కె.నాగేశ్వర్



ప్రజలకు ఉపయోగపడే చట్టాలు చేస్తూ దేశానికి దిశానిర్దేశం చేయాల్సిన చట్ట సభలు ఆ పని చేస్తున్నాయా? ఒక్కో ఎంపీ ధర మొన్నటి విశ్వాస తీర్మానం సమయంలో 35 కోట్లు దాటిందన్న విమర్శలు వినిపించాయి. అది నిజమేనని రుజువు చేస్తూ పార్లమెంటులో నోట్ల కట్టలు కనిపించి దేశాన్ని నిర్ఘాంతపరిచాయి. ఎందుకు ఈ పరిస్థితి తలెత్తింది? ప్రజా ప్రతినిధులు ఎవరి ప్రయోజనాల కోసం పని చేస్తున్నారు? పార్లమెంటులో ఒక్క క్షణానికి అయ్యే ఖర్చు 26వేల రూపాయలు. ఈ సొమ్మంతా ప్రజల ప్రయోజనాల కోసం ఖర్చవుతోందా? ఒక విశ్లేషణ!

చట్ట సభలు దేశంలో నెలకొని ఉన్న రాజకీయ సంస్కృతికి భిన్నంగా ఉండలేవు. ఈనాడు రాజకీయాలు ప్రజలకోసం కావు. తమ స్వార్థ ప్రయోజనాలను నెరవేర్చుకునేందుకు వేదికలుగా మారిపోయాయి. అందుకే చట్టసభలు "రేయింబవళ్ళు పైరవీకారుల రెస్టారెంట్‌లుగా మారిపోయాయని" విమర్శలు వస్తున్నాయి. ఎన్నికలనేవి మంచి చెడుల మధ్య జరిగే సంఘర్షణ ఎంతమాత్రం కావు. గెలుపు ఓటముల అంకగణితం. అందుకే వివిధ రంగాల నిష్ణాతులను, నిపుణులను కాకుండా ధనబలం, మదబలంతో ఎన్నికలలో గెలుచుకురాగలిగే వారిని రాజకీయ పార్టీలు అభ్యర్థులుగా పెడుతున్నాయి.

ఒక్క క్షణం పార్లమెంట్ సమావేశం అయితే అయ్యే ఖర్చు 26 వేలు. ఇక చెప్పండి పార్లమెంట్లోనో, అసెంబ్లీలోనో గొడవ జరిగి సభ వాయిదా పడినా, సభకు అంతరాయం కలిగినా అయ్యే నష్టం ఎంతో అర్థం చేసుకోవచ్చు. దేశ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన చట్టసభలు ఆ పని చేయకుండా పనికి రాని రాజకీయ వివాదాలతో సభా సమయం వృథా చేస్తుంటే ప్రజలకు అయ్యే నష్టం అంతా ఇంతా కాదు. దీనిని కేవలం డబ్బు రూపంలో మాత్రమే చూడలేం. అయినా పరిస్థితిని అర్థం చేసుకునేందుకు మాత్రమే ఈ ఉదాహరణను ఇచ్చాను.

భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం రోజురోజుకూ ఎంత దిగజారుతుందో తెలుసుకునేందుకు ఈ గణాంకాలను చూద్దాం. 1952-1961 మధ్య కాలంలో రాజ్యసభ

ప్రపంచంలో ఒక రోజు జరిగే ఘటనలన్నీ ఆ రోజు పత్రికలో ఇమిడిపోతాయి. ఇదే విచిత్రం
- జెర్రీ సెయిన్‌ఫీల్డ్

స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఉప్పిలి సత్యనారాయణ D. MET-E
సర్పంచ్

మండల ప్రజలకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

పి.శ్యామల B.COM
కార్యదర్శి

వార్డు మెంబర్స్

మెలుగు వెంకటలక్ష్మి

జోగా అప్పలరాజు | గనిరెడ్డి నాగరాజు | కుండల వెంకటరమణ

కోటిపల్లి సూరిబాబు | వెదురాడ సత్తిబాబు | లండా అప్పారావు

పల్లా ముత్యాలు | రెడ్డి వరలక్ష్మి | చెవ్వాకుల లక్ష్మి

సత్యానారాయణపురం గ్రామ పంచాయితీ
అనకాపల్లి మండలం

స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



మండల ప్రజలకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సందర్భముగా సొసైటీ సభ్యులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు

పి.వి.రవికుమార్
ముఖ్య నిర్వహణ అధికారి

ది పాయకరావుపేట ఉమెన్స్ మ్యాక్స్ లిమిటెడ్, పాయకరావుపేట, విశాఖపట్నం జిల్లా

హెడ్ ఆఫీసు:- పాయకరావు పేట, విశాఖపట్నం జిల్లా

రాబోవు మూడు సంవత్సరములలో లక్ష మంది మహిళలకు 100కోట్లు ఋణములను సమకూర్చట ద్వారా ఆర్థిక పరపుష్టిని చేకూర్చి సమాజంలో ప్రతి ఒక్క సభ్యురాలిని వారివారి కుటుంబ ముఖ్య వ్యక్తిగా తీర్చిదిద్దుతాం.

బ్రాంచీలు:- సామర్లకోట, ప్రత్తిపాడు, కాకినాడ, -తూర్పు గోదావరి జిల్లా
విశాఖపట్నం, గాజువాక - విశాఖపట్నం జిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

రొంగల సత్యవతి
సర్పంచ్

మండల ప్రజలకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

జె. పి అగ్రహారం
రోలుగుంట మండలం

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

పెంటకోట గ్రామపంచాయితీ

మాసా నర్సింహమూర్తి,
సర్పంచ్, పెంటకోట



చిక్కాల రామారావు
పి.ఎ.సి.ఎస్.అధ్యక్షులు, శ్రీరాంపురం

నల్లల వరహాలమ్మ
వైస్ ప్రెసిడెంట్

గొర్ల కొండబాబు
పంచాయితీ కార్యదర్శి

చెల్లపు వరలక్ష్మి 1వ వార్డుమెంబరు	కుండల అప్పలరాజు 2వ వార్డుమెంబరు	బోడపాటి చినతల్లి 3వ వార్డుమెంబరు
నేంపు కొండబాబు 4వ వార్డుమెంబరు	చిక్కాల శ్రీనివాసరావు 5వ వార్డుమెంబరు	గంగిరి అప్పలరాజు 6వ వార్డుమెంబరు
వుక్కళ్ళ దత్త 7వ వార్డుమెంబరు	గేదెల కామేశ్వరరావు 8వ వార్డుమెంబరు	మైలి నాగేశ్వరరావు 9వ వార్డుమెంబరు

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తడబారికి కళావతి
ఎ.ఎన్.ఎం.

కోనాపురం, బొర్రా పంచాయితీ గిరిజనులకు ప్రజాప్రతినిధులకు స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఆరోగ్య ఉపకేంద్రం, బొర్రా
అనంతగిరి మండలం

నగటున ఏటా 90.5 రోజులు సమావేశమయింది. 1992-2001 మధ్య కాలంలో ఇది కాస్తా 71.3 రోజులకు పడిపోయింది. అంటే సుమారు 20 శాతం తగ్గింది. ఇక లోక్‌సభ విషయానికి వస్తే పరిస్థితి మరీ దారుణం. 1952-1961 మధ్య కాలంలో లోక్‌సభ ఏటా సగటున 124 రోజులు సమావేశమైంది. ఇది కాస్తా 1992-2001 మధ్య కాలంలో 81 రోజులకు తగ్గింది. అంటే లోక్‌సభ సమావేశమయ్యే రోజుల సంఖ్య ఈ కాలంలో సుమారు 34 శాతం తగ్గినట్లే. ఫలితంగా చట్టసభలు ఆమోదించే బిల్లుల సంఖ్య కూడా తగ్గింది. ఇదే కాలంలో పార్లమెంట్ ఆమోదించిన బిల్లుల సంఖ్య 68 నుంచి 50కి తగ్గింది. ఇందుకు భిన్నంగా అమెరికన్ కాంగ్రెస్ సగటున ఏటా సుమారు 150 రోజులపాటు సమావేశమవుతుంది. అలాగే యూరోపియన్ దేశాలలో పార్లమెంట్‌లు ఏటా నగటున 140 రోజుల పాటు సమావేశమవుతున్నాయి. ఇక సమావేశమై ఏం చేస్తాయి? ఈ చట్టసభలు ఆమోదించే బిల్లుల స్వభావం ఎలాంటిది అన్న అంశాలను ఇక్కడ ప్రస్తావించడం లేదు. "కలికాలపు మయసభ ఏదిరా" అంటే "ఖర్మకాలి శాసనసభ కాదు కదా గురువరా" అంటూ చాలా రోజుల క్రితం ఒక కవి మనస్సు రోశి అన్న మాటలు గుర్తుకు వస్తున్నాయి.

ఈ పరిస్థితి ఎందుకు దాపురిస్తోంది?

1997లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చి యాభై ఏళ్ళు ముగిసిన శుభసందర్భం. అంతా శుభమే మాట్లాడాలని అనుకున్నారేమోకాని పార్లమెంట్ ఉభయ సభల సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. సభా సమయం కాపాడేందుకు, సభ హుందాతనాన్ని కాపాడేందుకు కొన్ని కనీస మర్యాదాలనైనా పాటిస్తామంటూ శపథం చేశారు. "సభలో నినాదాలివ్వం. రాష్ట్రపతి, గవర్నర్ ఉపన్యాసాలకు అడ్డుతగలం. ప్రశ్నోత్తరాల సమయాన్ని నష్టపరచం. సభలో వెల్‌లోకి దూసుకురాం". అంటూ పవిత్ర ప్రమాణం చేశారు. కాని, ఈ ప్రమాణంపై సిరా కూడా ఆరకముందే దాన్ని గంగలో కలిపారు. మళ్ళీ షరామామూలే.

చట్ట సభలు దేశంలో నెలకొని ఉన్న రాజకీయ సంస్కృతికి భిన్నంగా ఉండలేవు. ఈనాడు రాజకీయాలు ప్రజలకోసం కావు. తమ స్వార్థ ప్రయోజనాలను నెరవేర్చుకునేందుకు వేదికలుగా మారిపోయాయి. అందుకే చట్టసభలు "రేయింబవళ్ళు పైరవీకారుల రెస్టారెంట్‌లుగా మారిపోయాయని" విమర్శలు వస్తున్నాయి. ఎన్నికలనేవి మంచి చెడుల మధ్య జరిగే సంఘర్షణ ఎంతమాత్రం కావు. గెలుపు ఓటముల అంకగణితం. అందుకే వివిధ రంగాల నిష్ణాతులను, నిపుణులను కాకుండా ధనబలం, మదబలంతో ఎన్నికలలో గెలుచుకురాగలిగే వారిని రాజకీయ పార్టీలు అభ్యర్థులుగా పెడ్తున్నాయి. అలాంటప్పుడు ఈ రాజకీయ సంస్కృతికి భిన్నంగా చట్టసభలు ఉండాలనుకోవడం ఆశ తప్ప మరేమి అవుతుంది.

ప్రభుత్వం, ప్రతిపక్షాలు కలిసి బిజినెస్ అడ్వైజరీ కమిటీలో కూర్చుని నిర్ణయాలు తీసుకుంటాయి. సభలను ఇలా జరపాలని అంగీకరిస్తాయి. కానీ, సభలోకి వచ్చిన వెంటనే ఎవరి ఎజెండాలు వారివే. ప్రత్యర్థులను ఏ విధంగా భ్రష్టు పట్టించాలన్న ఆలోచనే తప్ప ప్రజా సమస్యలకు స్థానం లేకుండా పోతోంది. ఉదాహరణకు ప్రశ్నోత్తరాల సమయం ప్రతిపక్షానికి కూడా గొప్ప ఆయుధం. ఆ మాటకొస్తే అధికార పార్టీ కన్నా కూడా ప్రతిపక్షానికే ఎక్కువ అవసరం. కానీ, ఏదో ఒక్క అంశంతో దాదాపు రోజు వాయిదా తీర్మానాలతో ముందుకొచ్చి ప్రశ్నోత్తరాలను పక్కకు పెట్టమంటూ గొడవ. సభ వాయిదాల మీద వాయిదా. చివరకు మిగిలేది మీడియాలో పబ్లిసిటీ. అందుకే సభకు అంతరాయం కలిగించిన పార్టీకి అంతరాయం కలిగిన సమయం మేరకు కోత విధించాలి. ఆ రూపంలో వృథా వ్యయాన్ని రాబట్టాలి.

ఇక అధికార పార్టీ ఏమైనా తక్కువ తింటుందా. సభను నడిపించాల్సిన బాధ్యతగల ప్రభుత్వమే పలు సందర్భాలలో సభకు జవాబుదారీగా ఉండదు. మంత్రులు సూటిగా సమాధానం చెప్పరు. అసలు సమస్యను దాటవేసేందుకు సుదీర్ఘమైన ఊకదంపుడు ఉపన్యాసాలతో కాలక్షేపం చేస్తుంటారు. తమకు కేటాయించిన సబ్జెక్టు కూడా ప్రిపేర్ అయి రారు. ఏమన్నా అడిగినా 'పరిశీలిస్తాం' అంటూ దాటవేసే ధోరణికి దిగజారారు. ఇలాంటి పరిస్థితిలో ఇక ప్రతిపక్షాలకు దిక్కుతోచక నిరసనలు, నినాదాలకు పూనుకుంటాయి. దాడులు, ప్రతిదాడులతో సభ దద్దరిల్లుతుంది. కానీ, లోతైన చర్చలు, విలువైన సూచనలు, ఆలోచింపజేసే ఉపన్యాసాలు కనిపించవు. ఒకవేళ కనిపించినా బహు అరుదు. రాజకీయ వధ్యశాలలపై ప్రజాస్వామ్య స్ఫూర్తిని తెగనరుకుతుంటే నిజమైన ప్రజాప్రతినిధులకూ, ప్రజలకూ మౌనంగా రోదించడమే మిగులుతోంది.

ఇక ఈ విషయంలో మీడియా పాత్రను కూడా చెప్పకతప్పదు. ఏ సభ్యుడైనా విలువైన ఉపన్యాసం చేస్తే మీడియాలో కాగడా పట్టుకొని వెతికినా కూడా కనిపించదు. అల్లరిచేస్తే, సభలో గందరగోళం సృష్టిస్తే మీడియాలో పతాక శీర్షికలు. అంటే సభలో ఏ ప్రవర్తనకు మనం విలువిస్తున్నామో చూడండి. ఇక ఇది చూసి పబ్లిసిటీ కోసం పార్టీల, నేతల ఫీట్లు రకరకాలుగా మారుతున్నాయి. సభా సమయాన్ని వృథా చేస్తున్నాయి.

సభ్యులు చేసే సూచనలకు ప్రభుత్వాలు విలువ ఇవ్వకపోవడం కూడా సభా సంప్రదాయాలను నాశనం చేస్తున్నాయి. చట్టసభల సభ్యుల ప్రవర్తనను మీడియా నిశితంగా పరిశీలించదు. పార్టీలు పట్టించుకోవు. పౌర సమాజం ప్రశ్నించదు. ఇక మార్పు ఎలా సాధ్యం? తాము ఎన్నుకున్న సభ్యులు సభలో ఏంచేస్తున్నారని ప్రజలు అడిగిననాడే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

రచయిత : హైదరాబాద్,
రంగారెడ్డి, మహబూబ్‌నగర్
గ్రాడ్యుయేట్ నియోజకవర్గ
ఎంఎల్‌సి

రేడియో, టీవీ పోటీని తట్టుకోవడానికి ఉన్నదొక్కటే మార్గం -విలువైన పత్రికను తీసుకురావడం

- హెన్రీ లూయిస్ మెంకెన్

ఎం.హెచ్. భవన్ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు

అభివృద్ధి పథంలో

ఆనందపురం గ్రామ పంచాయతీ

శ్రీ కర్రి సీతారామ్

చందక సూరిబాబు, & లక్ష్మి
(గ్రామ పంచాయతీ)



కె. కరుణాకరరావు
పంచాయతీ సెక్రటరీ

ఆనందపురం బాకురుపాలెం రోడ్డు నుండి ఎస్.సి, బి.సి, కాలనీకి సి.సి రోడ్డు నిర్మాణం జరిగినది. 1,20,000

పాడుగుపాలెం గ్రామం భూలక్ష్మి గుడివద్ద స్లాబ్ కలవర్ట్ ది నిర్మాణం జరిగినది - 1,80,000

3వ వార్డులో కోపరేటివ్ బిల్డింగ్ నుండి సాలిపేట వరకు సిమ్మెంట్ రోడ్డు నిర్మాణం జరిగినది - 75,000

బోని తారు రోడ్డు నుండి నడుపూరి వారి కల్లాలకి గ్రావెల్ రోడ్డు వేయడం జరిగినది -78,000

పాడుగుపాలెం గ్రామం తారు రోడ్డు మరియు సిమ్మెంట్ రోడ్డు నిర్మాణం జరిగినది (ఎమ్మెల్యే గ్రాంట్స్ నుండి) - 9,00,000

ఆనందపురంలో ఇజ్జాడ అప్పలనాయుడు ఇంటి నుండి చందక బంగారు నాయుడు మిల్లు వరకు సిమ్మెంట్ రోడ్డు నిర్మాణం జరిగినది. - 1,12,000

గృహనిర్మాణం ఇందిరమ్మ పథకంలో మంజూరైన గృహాలు -455 ఇంకను మంజూరు కావలసిన గృహాలు -32 మొదలు పెట్టిన గృహాలు (నిర్మాణంలో గలవు) -222, నిర్మాణం పూర్తయిన గృహాలు -42 సంక్షేమ పథకం వృద్ధాప్య పింఛనులు - 176, వితంతు ఫించన్లు - 145, వికలాంగ ఫించన్లు - 43, మొత్తం - 364

With Best Compliments from...



Indus Hospitals

D.No. 18-1-6, KGH Road, Maharanipeta, Visakhapatnam - 530 002
(A Unit of Vasugan Medical Specialities Private Limited
Tel : 0891 - 2508881, 99487 24365, 98487 24365, Fax : 0891 - 2718881

వెలుగు చూడని గిరిజన బతుకులు

డాక్టర్. ఎం.బాబూరావు

గిరిజన తెగలకు రాజ్యాంగం, చట్టాలు అనేక హక్కులనిచ్చాయి. అయితే వాటిని అమలు చేయడంలో పాలక బూర్జువా పార్టీలు చిత్తశుద్ధితో వ్యవహరించడంలేదు. ఎన్.డి.ఏ అయినా, యు.పి.ఏ అయినా గిరిజనులు ఇతర బలహీనవర్గాలను తమ ఓటు బ్యాంకులుగా మాత్రమే భావిస్తున్నారు.

రంగులు, పూలతో అలంకరించిన గుడిసెలు, పంచరంగుల దుస్తులు ధరించిన గిరిజనులు... మెలితిరిగిన కండలు.. గిరిజన గూడెల గురించి సినిమాల్లో కన్పించేవి ఇవి. కాని వాస్తవం దీనికి భిన్నంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. గిరి పుత్రుల అభివృద్ధికి అనేక పథకాలు తెచ్చామని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో అవేవీ ఫలితాలనివ్వడం లేదు. గిరిజనుల బతుకులు మారుమూల అటవీ ప్రాంతాల్లోనే మగ్గిపోతున్నాయి. ఆధునిక ప్రపంచ వెలుగు రేఖలు వారిని కనీసంగానైనా సోకడం లేదు!

కేంద్రంలోని యు.పి.ఏ ప్రభుత్వం తన నాలుగేళ్ళ పాలనా కాలంలో తాను చేసిన వాగ్దానాలను అమలుపరచడంలో విఫలమైంది. ముఖ్యంగా జనాభాలో అట్టడుగున ఉన్న దళితుల, ఆదివాసీల విషయంలో మరింత నిర్లక్ష్యం కనిపిస్తోంది.

కనీస ఉమ్మడి కార్యక్రమంలో ఏం చెప్పారు?

వామపక్షాల మద్దతుతో ఏర్పడిన యు.పి.ఏ ప్రభుత్వం కనీస ఉమ్మడి కార్యక్రమంలో అనేక వాగ్దానాలు చేసింది. అందులో కొన్ని...

1. అడవులపై ఆధారపడి జీవిస్తున్న గిరిజన తెగలకు అటవీభూమిపై హక్కు కల్పిస్తూ ఒక కేంద్ర సమగ్ర శాసనం చేయటం.

2. నిర్ణీత కాలవ్యవధిలో అన్ని రిజర్వేషన్ కోటాలను పూరించడం, అన్ని రకాల రిజర్వేషన్లను క్రోడీకరిస్తూ ఒక సమగ్ర రిజర్వేషన్ శాసనాన్ని చేయడం.

3. దళితులు, ఆదివాసీల భూములన్నిటికీ చిన్నస్థాయి నీటి వనరులు అందజేసేవిధంగా ఒక సమగ్ర జాతీయ కార్యక్రమాన్ని రూపొదించడం.

4. భూ గరిష్ట పరిమితి చట్టాలను మార్చకుండా ఉండడం.

5. భూమిలేని పేదలందరికీ భూ వసతి కల్పించడం.

6. అభివృద్ధి పథకాలవల్ల నివాసాలు కోల్పోయిన గిరిజన, ఇతర వర్గాలకు పునరావాస సహాయ చర్యలను పకడ్బందీగా అమలు చేయడం.

7. గిరిజనులు, ఇతర అటవీనివాసులను అటవీ ప్రాంతాలనుండి తరలించడాన్ని ఆపివేయడం.

8. తమ భూములనుండి వెలివేయబడిన గిరిజనులకు పునరావాసం కల్పించడం.

9. చట్టంలో నిర్ధేశించిన ప్రకారం ఖనిజ

శ్రద్ధగా పత్రికలను చదివే కొద్ది మంది వ్యక్తులు ఒకే ఏడాదిలో గొప్ప గొప్ప పరిశోధకులు నేర్చుకున్న దానికన్నా ఎక్కువ తెలుసుకుంటారు.

- ఫ్రాంక్లింన్ బి.సన్‌బోర్న్

లవణాలు, జలవనరులు వంటి భూగర్భ సంపదలపై గిరిజన వర్గాల హక్కులను కాపాడటం.

10. ప్రైవేటు రంగంలో ఎస్.సి, ఎస్.టిలకు రిజర్వేషన్ల వంటి సున్నిత విషయాలపై జాతీయ స్థాయి చర్చను ప్రారంభించడం.

11. గ్రామీణ ఉపాధి హామీ చట్టం. పై వాగ్దానాలలో రెండు మినహా మిగతావాటి అమలుకు ఏ చర్యలూ తీసుకోలేదు. అటవీహక్కుల చట్టం, ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చి అమలు జరపడం కూడా లెఫ్ట్ ఒత్తిడి మేరకు జరిగింది.



ఆరు దశాబ్ధాల స్వాతంత్ర్యానంతరం మార్పులేని గిరిజనలు స్థితిగతులు

గిరిజన తెగలకు రాజ్యాంగం, చట్టాలు అనేక హక్కులనిచ్చాయి. అయితే వాటిని అమలు చేయడంలో పాలక బూర్జువా పార్టీలు చిత్తశుద్ధితో వ్యవహరించడంలేదు. ఎన్.డి.ఏ అయినా, యు.పి.ఏ అయినా గిరిజనులు ఇతర బలహీనవర్గాలను తమ ఓటు బ్యాంకులుగా మాత్రమే భావిస్తున్నారు. వారి వెనుకబాటుతనం, ఆర్ధిక దోపిడీ, సామాజిక అణచివేత నుండి విముక్తి కలిగే చర్యలు చేపట్టకపోగా వారిని నిరంతరం భ్రమలకు గురిచేస్తున్నారు. ఎండమావులవంటి సంక్షేమపథకాలను వారి ముందుంచి వాటిద్వారానే గిరిజనాభివృద్ధి సాధ్యమని నమ్మబలుకుతున్నారు. వారి అభివృద్ధికి అవసరమైన భూమి, ఉపాధి, సంక్షేమం పట్ల ప్రభుత్వాలకు శ్రద్ధ లేదు. పాలకవర్గాలు ప్రవేశపెట్టిన నూతన ఆర్ధిక పారిశ్రామిక విధానాలు గిరిజనులను మరింత తీవ్రమైన దోపిడీకి, అణచివేతకు గురిచేశాయి. వారిని తమ నివాస ప్రాంతాలనుండి నెట్టివేసి పెద్దఎత్తున నిర్వాసితులను చేస్తున్నాయి.

భూమి :

చిరకాలంగా గిరిజన తెగలు అటవీ భూమి, అటవీ ఫలసాయంపై ఆధారపడి జీవిస్తున్నాయి. వారి హక్కులను గుర్తించి అటవీ వనరులపై హక్కులు ఇవ్వమని చట్టం చేసినా దాని అమలులో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. గిరిజనుల భూములు గిరిజనేతర పెత్తందార్ల అనుభవంలో ఉన్నాయి. గిరిజనుల చేతిలో అరకొరగా ఉన్న భూములపై వారికి హక్కు పత్రాలు జారీ చేయలేదు. అనేక సందర్భాలలో వారి అనుభవంలో ఉన్న భూమి హక్కుపత్రాలలో ప్రతిబింబిం చడంలేదు. పోడు, కొండపోడు లాంటి అటవీ భూములకు సంబంధించి గిరిజన తెగలు వేల సంఖ్యలో కేసులు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులు ప్రధానంగా అటవీశాఖవారు బనాయించినవే. అనేకమంది గిరిజనులు జైళ్ళపాలయ్యారు, లాఠీ దెబ్బలు తిన్నారు. అయినా వారికి భూమిపై హక్కు కల్పించలేదు. కారణం వారు ఆ హక్కుపత్రాలకోసం అధికారులకు లంచాలు ఇచ్చుకోలేరు. గిరిజనుల భూమి సమస్య ఒక ఆర్ధిక సమస్యే కాక అనేక సామాజిక ఉద్యమాలకు ఉద్రిక్తతలకు దారితీస్తున్నది. విచ్ఛిన్నకర ఉద్యమాలు విజృంభిస్తున్నాయి. ఈ నేపధ్యంలో గిరిజనతెగల అటవీహక్కుల చట్టాన్ని సాధించడంలో వామపక్ష పార్టీల పాత్ర కీలకమైనదిగా ఉంది. దీని అమలులో పాలకపక్షాలు కొత్త భ్రమలు కొత్త మోసాలకు పాల్పడే అవకాశం ఉంది. బాధ్యతాయుత గిరిజనోద్యమమే చట్టాల అమలుకు తోడ్పడుతుంది.

ఉపాధి :

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వామపక్షాల చొరవతో చట్టంగా రూపొందినా దాని అమలు లోపభూయిష్టంగా ఉంది. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గిరిజనులు, హరిజనులు ఇతర వెనుకబడిన తరగతులే పనిచేస్తున్నారు. ఖాళీ రోజుల్లో పనిచేయుడానికి సిద్ధపడిన ప్రతి కుటుంబానికి "ఉపాధి హామీ కార్డు" ఇవ్వవలసి ఉండగా కొద్దిమందికి మాత్రమే జారీ చేశారు. వారిలో కూడా అతికొద్దిమందికి మాత్రమే పనులు చూపించారు. కనీసవేతనాన్ని తగ్గించి ఇస్తున్నారు. పని ప్రాంతంలో కల్పించవలసిన వసతులు లేవు. పని చూపించని సందర్భాలలో "నిరుద్యోగ భృతి" ఇవ్వడంలేదు. ఈ పథకం క్రింద ఎస్.సి, ఎస్.టి ల భూములను అభివృద్ధి చేయవలసి ఉండగా బినామీ పేర్లతో ఇతర భూస్వాముల భూముల్లో చేస్తున్నారు.

కేంద్ర నిబంధనల ప్రకారం ఈ పథకంలోనుంచి నిధులు వేరే ఏ పథకానికీ కేటాయించరాదని ఉన్నా మన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 500 కోట్ల రూపాయలు ఇందిరమ్మ గృహాలకు తరలించింది. ఇది నేరం. చెల్లింపులు వారం వారం చెక్కు రూపంలో పోస్టాఫీసులోగాని, బ్యాంకులోగాని మార్చుకునే నిబంధన ఉండగా ఈ రాష్ట్రప్రభుత్వం కొన్ని జిల్లాలలో గ్రామ కార్యదర్శులు, మహిళా గ్రూపుల

ఈ రోజుల్లో మనం ఆశయాలకోసం పోరాడేటప్పుడు
వార్తా పత్రికలే మనకు దుర్భేద్య కోటలు - హెనిరిచ్ హైనీ

ద్వారా ఇస్తోంది. దీనివల్ల లబ్ధిదారులకు పూర్తి వేతనం అందటంలేదు. కొన్ని నుట్టిపనులు తప్ప గిరిజనులకు ఉపాధి కల్పించే ఏ ఇతర పనులూ చేపట్టలేదు. జిల్లాకు 100 కోట్లు కేటాయించాల్సి ఉండగా ఇది అన్ని జిల్లాలకు అందలేదు. మన రాష్ట్రంలో సరాసరి ఉపాధి 38 రోజులకు మించి లేదు. దీని అమలులో అవినీతి, ఆశ్రిత పక్షపాతం ప్రవేశించింది. దీన్ని అరికట్టాలంటే చట్టంలో చెప్పినట్లు ప్రతి పనిలో సామాజిక తనిఖీ జరగాలి.

సంక్షేమం :

రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ అనే పథకాన్ని ప్రారంభించింది. ఇది బహిరంగంగా ప్రజాధనాన్ని ప్రైవేటు కార్పొరేటు ఆసుపత్రులకు, ప్రైవేటు ఇన్సూరెన్సు కంపెనీలకు కోటానుకోట్ల రూపాయలు కట్టబెట్టే పథకం. మొదట 6, 7 జబ్బులకు అన్నారు. ప్రస్తుతం 876 జబ్బులకు ఉచిత కార్పొరేటు వైద్యసేవలు అందిస్తామని ప్రభుత్వం కపటనాటకమాడుతోంది. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంలో తెల్లకార్డున్నవారందరికీ ఉచిత వైద్యం అంటూ గిరిజనులకు కూడా రంగురంగుల ఆరోగ్య కార్డులు జారీ చేస్తున్నారు. అయితే ఈ కార్డుకు ఏజన్సీ ప్రాంతంలోగల సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోను వైద్యం చేయరు. ఇవి కేవలం హైద్రాబాదు ఇతర మహా నగరాల్లోని కార్పొరేటు ఆసుపత్రులలో మాత్రమే చూస్తారు. కొన్ని పరీక్షలు, శస్త్రచికిత్సలు చేసి రోగిని బయటికి పంపిస్తారు. అవసరమైన కొనసాగింపు ఉండదు. రోగి తన స్వంతఖర్చులతో మిగతా వైద్యం చేయించుకోవాలి. ఒక్కొక్క కార్డుకు 2 లక్షల రూపాయల పైబడి వైద్యఖర్చులు భరిస్తామని ప్రభుత్వం నమ్మబలుకుతోంది. ఈ డబ్బుతో ఏజన్సీ ప్రాంతంలో వైద్యులను నియమించడం, మందులు కొనడం, రవాణా ఖర్చులు, అవసరమైన పోషకాహారాన్ని సమకూర్చడం ద్వారానే మనకు ఆరోగ్యం వస్తుంది కానీ, కార్పొరేటు ఆసుపత్రులకు కోట్ల రూపాయలు కట్టబెట్టడం వలన ఫలితం ఎవరికి ?

విద్య :

కేంద్ర ప్రభుత్వం గిరిజనుల, హరిజనుల ఉన్నతవిద్య కొరకు నిధులు కేటాయిస్తున్నది. ఇదికూడా పెరుగుతున్న విద్యావసరాలకు తగినట్టుగా లేదు. ఇటీవల రాష్ట్రప్రభుత్వం 10వ తరగతిలో 400 కు పైగా మార్కులు సాధించిన గిరిజన విద్యార్థులను ఐ.టి.డి.ఏ ద్వారా ఎంపిక చేసి గుంటూరు, విజయవాడలలోని నారాయణ, శ్రీ చైతన్య వంటి కార్పొరేటు కాలేజీలకు పంపిస్తోంది. ఒక్కొక్క విద్యార్థికి సంవత్సరానికి 50,000 రూపాయల చొప్పున కార్పొరేటు కళాశాలకు కడుతోంది. మరోవైపు గిరిజన ప్రాంతాలలో జూనియర్ కళాశాలలు తరగతి గదులు లేక, లెక్చరర్లు లేక, లేబరేటరీలు పుస్తకాలు లేని అథోగతిలో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేటు కళాశాలలకు కడుతున్న నిధులను ఏజన్సీలో కళాశాలల బాగుకోసం కేటాయిస్తే అంతో ఇంతో ఉన్నతవిద్య మనకు అందుతుంది.

మంచినీరు :

ఏజన్సీ ప్రాంతాలలో మద్యం దొరికినంత సులభంగా మంచినీళ్ళు దొరకవు. ఐ.టి.డి.ఏ, ఆర్.డబ్ల్యూ.ఎస్, పంచాయితీరాజ్ శాఖలు తమ శక్తిమేరకు వాగులు, బోర్లు ఏర్పాటుచేస్తున్నా నేటికీ అత్యధిక శాతం గిరిజన గూడేలలో మంచినీరు దొరకటం లేదు. ఆర్.డబ్ల్యూ.ఎస్ వారి నిబంధనల ప్రకారం ఒక బోరు వేయాలంటే 200 మంది ప్రజలు ఉండాలి. కానీ గిరిజన గూడేలలో 40, 50 మంది కూడా ఉండరు. ఫలితంగా గిరిజనులు చెరువులు, కొండకాలువల మీద ఆధారపడి తాగునీటి అవసరాలు తీర్చుకుంటున్నారు. కలుషితమైన నీరుత్రాగి తరచూ అనారోగ్యం బారినపడుతున్నారు.

గ్రామీణ రహదార్లు :

మన రాష్ట్రంలోని శ్రీకాకుళం నుండి ఆదిలాబాద్ వరకు గల 8 జిల్లాల్లోని ఏజన్సీ ప్రాంతాలలో రహదారి సౌకర్యం లేని గ్రామాలే అత్యధిక శాతం ఉన్నాయి. గిరిజన ప్రజలు వారం వారం సంతలకు కొండలు లోయలు దాటుకుంటూ 30 నుండి 40 కి.మీ కాలినడకన ప్రయాణిస్తూ ఉంటారు. కొండలు, లోయలతో ఉన్న ప్రాంతాలలో గ్రామానికి గ్రామానికి మధ్య లింకు రోడ్డు సౌకర్యం లేక అభివృద్ధి కుంటుపడుతోంది. ఇటీవల ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ళ కాలనీలు మంజూరయినా ఇసుక, సిమెంటు, ఇటుకలు, ఇనుము లాంటివి గిరిజన గ్రామాలకు రవాణా చేయడం కష్టంగా ఉంది. ఫలితంగా ఇండ్ల కాలనీలు ఆగిపోయాయి. అనారోగ్యం కలిగినప్పుడు, గర్భిణీ స్త్రీలను ఆసుపత్రికి తీసుకువెళ్ళేందుకు రోడ్లు లేకపోవడంవల్ల ఇంకా కావిడిలో మోసుకుని రోగులను తీసుకువెళ్ళవలసి వస్తోంది.

యు.పి.ఏ ప్రభుత్వం తన కనీస ఉమ్మడి కార్యక్రమంలో పేర్కొన్న వాగ్దానాలను అమలుచేయడంలో విఫలమైంది. ఒకవైపు భారత్ నిర్మాణ్ పేరుతో గ్రామీణ ప్రాంతాలలో మంచినీరు, రోడ్లు, విద్యుత్తువంటి మౌలిక సౌకర్యాలు కల్పిస్తానంటూ మరోవైపు గిరిజనులుండే ఏజన్సీ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పననే నిర్లక్ష్యం చేసింది. ఒకవైపు గిరిజన తెగలకు అటవీహక్కులను గుర్తిస్తూనే మరోవైపు అడవులలోనుంచి వారిని బయటికి నెట్టేసే చర్యలను తీవ్రతరం చేసింది. రాజీవ్‌గాంధీ టైగర్ రిజర్వు పేరుతో శ్రీశైలం, అమ్రాబాద్ ప్రాంతాలనుండి చెంచు గిరిజనులను అడవులనుండి పంపడం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఒరిస్సానుండి వచ్చిన ఏనుగుల గుంపు 50 గిరిజన గ్రామాలలో 12 మందిని తొక్కిచంపి భీతావహం సృష్టించిన సందర్భంలో ఖాళీ చేసి బయటకు పొమ్మనడం, బాక్సైటు తవ్వితీసేందుకు లక్షమందిని, పోలవరం కట్టి 2 లక్షల మంది గిరిజనులను తమ నివాస ప్రాంతాలనుండి బయటికి నెట్టేసే ప్రయత్నం చేయడం ఇందుకు ఉదాహరణలు. క్రమక్రమంగా పాలకవర్గాలు పన్నిన సంక్షేమ మాయాజాలం పటాపంచలవుతోంది. సంక్షేమపథకాలు స్థూలంగా కాంట్రాక్టర్లకు, కార్పొరేటు సంస్థలకు ఉపయోగపడుతుండగా అత్యధికమంది గిరిజనులు అనారోగ్యంతో, అవిద్యతో అలమటిస్తున్నారు. గిరిజనులను సంఘటితపరచగలిగిన సంఘటిత గిరిజనోద్యమం మాత్రమే పాలకవర్గాల పట్ల భ్రమలను పటాపంచలు చేయగలదు. అందుకు సిద్ధమవుదాం.

రచయిత : భద్రాచలం పార్లమెంటు సభ్యులు

విలేకరిగా ఉండటం అంటే ప్రపంచ పర్యటనకు టిక్కెట్ తీసుకోవడమే.

- జాక్విలైన్ కెన్నెడీ ఒనాసిస్

With Best Compliments From ...

B. Ramu
Secretary

Administrative Office, Guntapalli Colony,
Opp. Z.P. Guest House Road
Payakarao Peta-531126
Visakhapatnam District. A.P. India

GRAMA SWARAJYA SAMITHI

E-mail : gssamithi@yahoo.co.in
gssamithi@rediffmail.com

Off. (08854)251167
Mobile : 9989016699

Field Office
Kodavatipudi
Kotaurtla(Mandal)
Visakhapatnam District
A.P. India-531 085
Phone : 08932-231777

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కాశీపట్నం,జీనబాడు, పంచాయితీ ప్రజలకు
అలాగే అనంతగిరి మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,
అనధికారులకు, మిత్రులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...

ఎ. శివ
ఉప సర్పంచ్,
కాశీపట్నం -పంచాయితీ

ఆర్. రామన్నదొర్ర
సర్పంచ్,
జీనబాడు - పంచాయితీ

సిహెచ్. రామకృష్ణ
కాంట్రాక్టర్
శివలింగపురం

అనంతగిరి మండలం - విశాఖజిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు,
ప్రజాప్రతినిధులకు
కార్యాలయ సిబ్బందికి,
61వ స్వాతంత్ర్య దినోత్సవ
మరియు ప్రజాశక్తి
28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

లకే బొంజుబాబు, రత్నం దంపతులు
పద్మాపురం గార్డెన్ ఇన్ చార్జీ
అరకులోయ - విశాఖజిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

జి. భాస్కరరావు
వి.ఆర్.ఓ,

మండల ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు,శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ మరియు
28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

హెచ్.బి అప్పలరాజు
సర్పంచ్-కించుమండ

సాకేరి బొజ్జన్న
ఉపసర్పంచ్

మరియు 8 మంది పంచాయితీ వార్డు మెంబర్స్ సంయుక్తంగా
కించుమండ పంచాయితీ, డుంబ్రిగుడ మండలం

స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు
కార్యాలయ సిబ్బందికి,
61వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు
ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

సెల్ నెం. 9441196111,
9849721112, 9441193222
పద్మాపురం గార్డెన్స్ వద్ద
అరకు వేలీ, విశాఖ జిల్లా ఆం.ప్ర

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు,శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ మరియు
28వ వార్షికోత్సవ

సి.హెచ్ చినబాబు
ఇ.ఇ

రాం చంద్రరరావు
డి.ఇ.ఇ, చింతపల్లి

ఎస్. శ్రీనివాసరావు
డి.ఇ.ఇ, అరుకు

ట్రైబల్ వేల్ఫేర్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్



హైదరాబాద్‌లో మల్టీకలర్ మిషన్ ప్రారంభం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మోటూరు హనుమంతరావు





వార్షికోత్సవ ప్రత్యేక సంచికలు


SM
With Best Compliment from...
I. Sita Ram
Director Cell : 93467 17891
SM SKILL TRAINING CENTRE
3G, 4G, 6G, TIG WELDER,
PIPE FITTERS & STEEL FITTER
Plot No. 32 "B" Block, Near Canara Bank,
Autonagar, Visakhapatnam - 530 012
Off : 0891 - 2707269, 6456717
Cell : 9866291209 Fax : 0891 - 2515617
I.RAMESH
S.SRINIVAS
I.SURESH
I.RAJESH
G.MADHU
V.NAGA RAJU
L.NEELADHRI
O.D.RAJU
SUNIL KUMAR
MANMADHA RAO


PRAJASAKTI
28
YEARS
Celebration
ఓ... అభిమాని
సంతోషం

Discover a palace at Visakhapatnam
Royal Fort
HOTEL
Asilmetta Jn., Vizag. Ph: 6667575
E-mail: vizag@royalforthotel.com, Website: www.royalforthotel.com
• Coffee Shop-Buffet Lunch & Dinner
• Bar with Starry Cealing
• Multi Cuisine Restaurant
• Banquet Halls - 50 to 1000 pax
• Tastefully Decorated Rooms
Good Food. Great Ambience. Genuine Prices.


డబుల్ బోనస్ పథకం
ప్రతి సభ్యుడు నెలకు రూ. 100/- చొప్పున
12 నెలలు చెల్లించవలెను
ప్రతి సభ్యుడు రెండు నెలలు చెల్లించవలసిన
ఆకర్షణీయమైన గిఫ్ట్ లేదా రూ. 150/-
విలువ గల వస్త్రాలు పొందగలరు.
12 నెలలు పూర్తిగా రూ. 1,200/-
చెల్లించవలసిన రూ. 1,400/- విలువైన
వస్త్రాలు (12 నెలలకు రూ. 1,200/-
రూ. 200/- బోనస్) మీ సొంతం
జగదాంబ సెంటర్, విశాఖపట్నం
సంపన్నులకే కాదు సామాన్యులను కూడా అద్భుతమైన
వస్త్రాలు అతి తక్కువ ధరలకు అందించడమే మా ధ్యేయం

PRAJASAKTI
28
YEARS
Celebration
ప్రజాశక్తి
అభిమాని

PRAJASAKTI
28
YEARS
Celebration
With Best
Compliment
from...
G.V.M.C. ELECTRICAL
CONTRACTORS ASSOCIATION
VISAKHAPATNAM


With Best Compliments
From...
PRAJASAKTI
28
YEARS
Celebration
WESELY
CONSTRUCTIONS
Srinagar, Visakhpaatnam

With Best
Compliments
From...
VIZAG PROFILES GROUP
STEEL EXCHANGE
INDIA LIMITED
Regd Office : 303, My Home Laxminivas
Apartmentes, Greenlands, Ameerpet,
Hyderabad - 530 016. A.P.
Phone : +91-40-23403725, Fax : +91-40-23413267
Corp. Office : 103, Vizag Profile Towers,
Kurmannapalem, Visakhapatnam - 16. A.P
Phone: +91-891-2587175, 2587573
Fax : +91-891-2766892, 2749215
URL: www.seil.co.in E-Mail : info@seil.co.in

With Best Compliments...
The Name you can trust
for Perfect Housing Solutions
in and around Vizag...
DEAR PATRONS,
Completing a Project Every
3 Months is no Small
Achievement. Swathi is doing
it for the last 2 years. and
it will Continue the
Tradition. Keep Watching.
M.SURESH REDDY
Construction Wing.
LAKSHMI SWATHI RESIDENCY
MUDASARLOVA, VISAKHAPATNAM
2 BEDROOM 850 Sft. FLATS
M. KRISHNA REDDY
Chairman
SWATHI
PROMOTERS (P) LTD.
The Home Makers..
D.No 49-54-1/4/1, B.S. Layout, Visakhapatnam - 13. Ph : +91-891-2702666, Fax : +91-891-2723777
E-mail : contact@swathipromoters.com Website : www.swathipromoters.com

With Best Compliments from...

R.V.R.PROJECTS (P) Ltd.,

CBM Compound, Visakhapatnam

With Best Compliments from...

THE NAVAL ARMAMENT DEPOT CIVIL EMPLOYEES CO-OPERATIVE SOCIETY LTD.,

No.B1152,
Visakhapatnam - 530 009

MANAGING COMMITTEE

1. Shri G.Ramachandra Rao — President
2. Shri B. Lakshmana Rao — Vice-President
3. Shri CH. Sanyasi Rao — Secretary
4. Shri B. Narayanababu — Asst. Secretary
5. Shri K. Satyanarayana — Treasurer
6. Shri GD Naidu — Director
7. Shri V.Gopalakrishna — Director
8. Shri M.Srinivasa Rao — Director
9. Shri S.Eswara Rao — Director

FINANCE PARTICULARS	
Total Members	920
Share Capital	6595040
Thrift Deposit	10337823
Fixed Deposit	32411730
Reserve Fund	2999094
Shares at DCCB	2135000
DCCB Borrowing	--
Net - Profit	1519759.75

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ
మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ
28వ వసంతంలోకి అడుగిడిన
శుభసందర్భంగా ప్రజాశక్తికి
శుభాభినందనలతో...

2008-10

జాతీయ రక్షణ దళాలలో భాగస్వామి అవండి
సవాళ్ళని ఎదుర్కొనండి
దేశరక్షణకు పాటుపడండి

మీ మదిలో కలిగే ప్రశ్నలకు జవాబులు

Estd. 1994

వైజాగ్ డిఫెన్స్ అకాడమీ

104 ఏరియా బస్‌స్టాప్, మర్రిపాలెం, విశాఖపట్నం - 530 007. ఫోన్ : 0891-2507975, 2540294, 2736266, సెల్ : 98481 98413, 98494 00862
డైరెక్టర్ : ఫ్లైట్ లెఫ్టినెంట్ (ఆర్) వాసుపల్లి గణేష్ కుమార్, IAF, B.E.(E.C.E.), A.E. (L) I.I.F.T. (E.M.M.)

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులక
మిత్రులకు,శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ మరియు
ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

బోళెం రాజుబాబు
సర్పంచ్

కె.ఆర్.వి.ఎస్.నాయుడు
కార్యదర్శి

నీలంపేట గ్రామ, పంచాయితీ,
నర్సీపట్నం మండలం

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు,
అధికారులకు,
మిత్రులకు,శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ మరియు
ప్రజాశక్తి
28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

గెడ్డం పరదేశమ్మ
సర్పంచ్

కె.ఆర్.వి.ఎస్. నాయుడు
కార్యదర్శి

ఒ.ఎల్ పురం గ్రామపంచాయితీ,
నర్సీపట్నం మండలం

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు,
అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ మరియు
ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

డబ్ల్యు. రాంబాబు
మండల పశువైద్యాధికారి

జూనియర్ వెటర్నర్ ఆఫీసర్లు, సిబ్బంది,
కశిం కోట మండలం, విశాఖ జిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ మరియు
ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



మండల ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు,శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ
మరియు ప్రజాశక్తి 28వ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు

చిక్కాల రామారావు
పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు, శ్రీరాంపురం
ఇన్‌చార్జి వెస్ట్ గోదావరి యూత్ కాంగ్రెస్
పాయకరావుపేట బ్రాంచి ఏరియా సహకార (ఎ.పి.సి.ఎస్)

స్వాతంత్ర్య దినోత్సవ మరియు
ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ మరియు
ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

అగ్రహారపు రమణ
సర్పంచ్,

ఆర్.గోవింద్
కార్యదర్శి,

చెట్టుపల్లి గ్రామ పంచాయితీ
నర్సీపట్నం మండలం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

శ్రీ ఆర్.ఎస్.డి.పి. అప్పల నర్సింహరాజు
మాజీ ఎమ్మెల్యే,భీమిలి

భీమిలి మాజీ ఎమ్మెల్యే శ్రీ ఆర్.ఎస్.డి.పి. అప్పలనర్సింహరాజు
గారికి,రాజుల తాళ్ల వలస గ్రామ పంచాయితీ ప్రజలకు,
టి.డి.పి. కార్యకర్తలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు.....
నాయొక్క స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు....

దంతులూరి అప్పలనర్సింహ రాజు (బుజ్జి)
తెలుగుదేశం పార్టీ నాయకులు
ఆర్. తాళ్లవలస, భీమిలి మండలం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



మిత్రులకు, శ్రేయోభిలాషులకు, సహచర సిబ్బందికి...
నాయొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు....

పి.వి. సూర్యనారాయణ ఎ.ఇ
పంచాయితీ రాజ్ భీమునిపట్నం మండలం

భీమిలి మాజీ ఎమ్మెల్యే
శ్రీ ఆర్.ఎస్.డి.పి.
అప్పలనర్సింహరాజు గారికి,
భోగాపురం ఎమ్మెల్యే శ్రీ పతివాడ
నారాయణ స్వామి నాయుడు
గారికి,అమనాం గ్రామ
పంచాయితీ ప్రజలకు నాయొక్క
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు...

పూసపాటి సత్యనారాయణ రాజు
(రమేష్‌బాబు) ఉపసర్పంచ్
అమనాం గ్రామపంచాయితీ, భీమిలి మండలం

భీమిలి మాజీ ఎమ్మెల్యే
శ్రీ ఆర్.ఎస్.డి.పి.
అప్పలనర్సింహరాజు గారికి,
ఎం.పి.పి. శ్రీ గాడు వెంకటప్పడు
గారికి, జె.వి. అగ్రహారం గ్రామ
పంచాయితీ ప్రజలకు
అధికారులకు... నాయొక్క
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు...

పాసి నాగరత్నం సర్పంచ్,
జె.వి. అగ్రహారం గ్రామ పంచాయితీ
భీమిలి మండలం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి శ్రీమతి తనూజారాణి గారికి, సహాయ
బి.సి. సంక్షేమాధికారి, శ్రీ ఎం. చినబాబు గారికి, సహచర హెచ్.డబ్ల్యు.ఓలకు
మా యొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

కె.సుజాత (H.W.O)
బి.సి. గరల్స్ హాస్టల్ - I భీమిలి

ఎస్. నాగభూషణం (H.W.O)
బి.సి. బాలుర హాస్టల్, భీమిలి

అల్లు అప్పారావు (H.W.O)
బి.సి. గరల్స్ హాస్టల్ - II భీమిలి

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

భీమిలి ఎమ్మెల్యే శ్రీ కర్రి సీతారాం గారికి,
దాకమర్రి ప్రాదేశిక ప్రజలకు కాంగ్రెస్ పార్టీ
కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నాయొక్క స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు

చెల్లూరి పైడప్పడు
ఎం.పి.టి.సి. సభ్యులు, దాకమర్రి, భీమిలి మండలం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

విశాఖ ఎం.పి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి గారికి,
భీమిలి ఎమ్మెల్యే శ్రీ కర్రి సీతారాం గారికి,
చేపలుప్పాడ ప్రాదేశిక ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు నాయొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

దాలపల్లి ఏడుకొండలరావు (కొండబాబు)
ఎం.పి.టి.సి. సభ్యులు , చేపలుప్పాడ , భీమిలి మండలం.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

62వ భారత స్వాతంత్ర్య దినోత్సవం మరియు " ప్రజాశక్తి " దినపత్రిక
28వ వార్షికోత్సవం శుభ సందర్భంగా పుర ప్రజలకు,
" ప్రజాశక్తి "
పత్రికా భిమానులకు ...
నా యొక్క
హృదయ పూర్వక శుభాకాంక్షలు...

పి. పురుషోత్తం
కమీషనరు
పురపాలక సంఘం, భీమునిపట్నం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

భీమిలి ఎమ్మెల్యే శ్రీ కర్రి సీతారాం గారికి,
2వ వార్డు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు నాయొక్క
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ఉప్పాడ నాగేశ్వరరావు
2వ వార్డు కౌన్సిలర్, పురపాలక సంఘం, భీముని పట్నం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు, సహచర సిబ్బందికి....
నాయొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

కె. రామస్వామి
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్.డబ్ల్యు.ఎస్ & ఎస్
భీమిలి సబ్ డివిజన్

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

స్వర్గీయ శ్రీ ఎన్.టి. రామారావు
టిడిపి వ్యవస్థాపకులు



శ్రీ నారా చంద్రబాబునాయుడు
మాజీ ముఖ్యమంత్రి

తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, మాజీ
ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు
గారికి, టి.డి.పి రూరల్ జిల్లా అధ్యక్షులు
శ్రీ బండారు సత్యనారాయణమూర్తి గారికి,
జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.ఎస్.డి.పి.
అప్పల నర్సింహరాజు గారికి,
తెలుగు మహిళా కార్యకర్తలకు,
24వ వార్డు ప్రజలకు .... నా యొక్క
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

గాడు చిన్నికుమారి లక్ష్మి M.A., B.Ed.,
తెలుగు మహిళ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు,
మరియు 24వ వార్డు కౌన్సిలర్, పురపాలక సంఘం,భీమునిపట్నం.

స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

aii ea

INSURANCE CORPORATION EMPLOYEES' UNION

Regd No. D.256/75

VISAKHAPATNAM DIVISION

(Affiliated to All India Insurance Employees' Association Through S.C.Z.I.E.F)

స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి 28వ వసంతంలోకి అడుగిడిన

శుభసందర్భంగా ప్రజాశక్తికి శుభాభినందనలతో...

NATIONAL FEDERATION OF INSURANCE FIELD WORKERS OF INDIA

VISAKHAPATNAM DIVISION

స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి 28వ వసంతంలోకి అడుగిడిన

శుభసందర్భంగా ప్రజాశక్తికి శుభాభినందనలతో...

Life Insurance Agents' Federation of India

Regd No. 2924/2000

VISAKHAPATNAM DIVISIONAL COUNCIL OF LIC AGENTS' (VIDICLICA)

మంచమెక్కిన ఆరోగ్య వ్యవస్థ

ఆరోగ్యం అంటే రోగం లేకపోవడమే కాదు. అదొక సానుకూల (పాజిటివ్) భావన. శారీరక, మానసిక, సామాజిక స్వస్థత వుంటేనే అది సంపూర్ణ ఆరోగ్యానికి సూచిక అని 'ప్రపంచ ఆరోగ్య సంస్థ' నిర్వచనం. అలాంటి ఆరోగ్యం దేశ ప్రజలందరికీ అందుబాటులోకి రావాలి.

డాక్టర్ వై.రాధాకృష్ణమూర్తి



స్వాతంత్ర్యం సిద్ధించి అరవైఏళ్లు దాటిపోయినా ఇప్పటికీ కనీస మందులకు, వైద్య సహాయానికి దిక్కులేని గ్రామాలు దేశంలో ఎన్నో! ఎందుకీ పరిస్థితి? ప్రతి లక్షమంది తల్లుల్లో ప్రసవ సమయంలో చనిపోతున్నది భారతదేశంలో 301 మంది. ఇంతటి దారుణమైన పరిస్థితి ఎందుకు నెలకొంది? ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నామని ప్రకటిస్తున్నా, కమిటీలు వేసి వాటి నివేదికలు వంచుతున్నా ఫలితాలు నిరాశాజనకంగా ఎందుకుంటున్నాయి? రాజకీయ దృక్కోణం కలిగిన ప్రజా వైద్యుడి విశ్లేషణ ఇది!

దేశ ఆర్థికాభివృద్ధికి మానవాభివృద్ధి మూలం. మానవాభివృద్ధిలేని దేశాభివృద్ధి మిథ్య మానవాభివృద్ధికి విద్యా వైద్య రంగాలు కీలకమన్నది సామాజిక ఆర్థికవేత్తలందరి ఏకాభిప్రాయం.

వైద్య రంగం అంటే డాక్టర్లు, నర్సులు, ఆస్పత్రులు, రోగులు, జబ్బులు, మందులు మాత్రమే కాదు.

ఆరోగ్యం అంటే రోగం లేకపోవడమే కాదు. అదొక సానుకూల (పాజిటివ్) భావన. శారీరక, మానసిక, సామాజిక స్వస్థత వుంటేనే అది సంపూర్ణ ఆరోగ్యానికి సూచిక అని 'ప్రపంచ ఆరోగ్య సంస్థ' నిర్వచనం. అలాంటి ఆరోగ్యం దేశ ప్రజలందరికీ అందుబాటులోకి రావాలి. ఈ లక్ష్యం చేరుకునేందుకు అనేక ఆలోచనలు, చర్యలు, కమిటీలు, వాటి రిపోర్టులు, వాటి ఆధారంగా ప్రణాళికలు గత 60 సంవత్సరాలుగా సాగుతూనే వున్నాయి. కాని ఫలితాలు పరిమితంగానూ ఒకింత నిరాశాజనకంగానూ వుండటమే ఒక యథార్థ విషాదం. స్థూలంగా చెప్పుకోవాలంటే – 1946లోనే సర్ జోసెఫ్ భోర్ కమిటీ మన దేశానికి మొదటి దీపం వెలిగించింది. మనకున్న పరిస్థితుల్లో "ప్రాథమిక ఆరోగ్య సేవా వ్యవస్థ" దేశ ఆరోగ్య వైద్య రంగానికి వెన్నెముకగా వుండాలని సూచించింది. 1978లో ఆనాటి సోవియట్ యూనియన్‌లోని ఆల్మాఆటా నగరంలో జరిగిన ప్రపంచ ఆరోగ్య సదస్సు "2000 సంవత్సరం నాటికల్లా అందరికీ ఆరోగ్యం'' (హెచ్ఎఫ్ఎ 2000) అన్న నినాదంతోబాటు అనేక విధి విధానాలను, లక్ష్యాలను ప్రపంచ దేశాల ముందుంచింది. ఇదొక గొప్ప ముందడుగు. 1983లో భారత ప్రభుత్వం జాతీయ ఆరోగ్య ప్రణాళిక

ఓ మంచిపత్రికలో జాతి తనను తాను తరచి చూసుకుంటుంది.

అర్థర్ మిల్లర్

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

పంచాయితీ ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ
మరియు
28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మర్రి బాబూరావు సర్పంచ్
లోతుగెడ్డ పంచాయితీ, చింతపల్లి

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

పంచాయితీ ప్రజలకు, అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ
మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

రామచంద్రరావు, డి.ఇ. | **సత్యన్నారాయణ**, జె.ఇ.

మరియు సిబ్బంది

T.W.E-చింతపల్లి

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

పంచాయితీ ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ
మరియు
28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

గబులంగి అప్పారావు సర్పంచ్
బలపం పంచాయితీ, చింతపల్లి

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ
మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డి.ఎ. శరత్‌కుమార్, డి.ఇ., డుంబ్రిగుడ | **జి.సింహచలం**, సేల్స్‌మేన్, డుంబ్రిగుడ (డిపో) మండలం

డుంబ్రిగుడ మండలం-విశాఖజిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ
మరియు
28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కిరాసాని జగన్నాధరావు
గిరిజన సంక్షేమ బాలురు వసతి గృహం వార్డెన్
కించుకొండ, డుంబ్రిగుడ మండలం, విశాఖజిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ
మరియు 28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

కంటా శ్రీరామమూర్తి
డివిజన్ గ్రేట్‌వన్ వార్డెన్, సి.ఎ.హెచ్. (బి) పాఠశాల
తలారిసింగి, పాడేరు, - విశాఖజిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు,
ప్రజాప్రతినిధులకు
కార్యాలయ సిబ్బందికి,
61వ స్వాతంత్ర్య దినోత్సవ
మరియు
ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు



డి. గుణలక్ష్మి
మండల పరిషత్ అభివృద్ధి అధికారి
రావికమతం మండలం-విశాఖజిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజలకు, అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ
మరియు 28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

ఎం.పి.డి.ఓ.
మరియు కార్యాలయ సిబ్బంది
ఎం.పి.డి.ఓ. కార్యాలయం పాడేరు

రూపొందించింది. 2002లో ఎన్.డి.ఎ ప్రభుత్వం దీనిని సవరించి, మెరుగుపరిచి మరొక జాతీయ ప్రణాళికను తయారుచేసింది. కాని ఆచరణలో ఇవేవీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. కారణం మౌలికాంశాలమీద తగిన కేంద్రీకరణ లేకపోవడమే.

వ్యాధి లక్షణాలు : మన రాజ్యాంగంలో 'ప్రజారోగ్యం' అన్న అంశం రాష్ట్ర జాబితాలో వుంది. కనుక ప్రధాన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. కానీ, కేంద్ర ప్రభుత్వం కూడా కొంత సహాయ, సహకార, సమన్వయ బాధ్యతలు తీసుకుంది. అందుకే కేంద్ర ప్రభుత్వంలో ఒక పూర్తి బాధ్యత కలిగిన ఒక మంత్రిత్వ శాఖ, దానికి మంత్రి వగైరా యంత్రాంగమంతా వుంది. దీనికి కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులూ వుంటాయి. కేంద్రం అధీనంలో కొన్ని అత్యాధునిక (సూపర్ స్పెషాలిటీ) ఆస్పత్రులున్నాయి. వాటికి అనుబంధంగా మెడికల్ కాలేజీలు ఢిల్లీ, చండీఘర్, పాండిచ్చేరి, షిల్లాంగ్‌లలో వున్నాయి. జాతీయ ఆరోగ్య కార్యక్రమం పేరుతో కొన్ని వ్యాధులకు (టి.బి, మలేరియా, పోలియో, కుష్టు, అంధత్వం వగైరా) నివారణ ప్రణాళికలను రాష్ట్రాల సహకారంతో అమలు చేస్తుంది. కొన్ని వైద్య పరిశోధనా సంస్థలను నిర్వహిస్తున్నది. 'ఆయుష్' పేరుతో దేశీయ వైద్య విధానాలకూ తోడ్పాటునిస్తోంది.

పైకం లేకుండా ఏ ప్రణాళికా అమలు కాదు. కాని ఈ రంగానికి ఆర్థిక కేటాయింపులే అరకొరగా వుంటున్నాయి. ఇటీవలివరకూ కేంద్ర కేటాయింపులు ఆరోగ్య రంగానికి, స్థూల జాతీయోత్పత్తి (జి.డి.పి)లో 0.9శాతంగానే వుంది. అంటే ఒక శాతం కూడా లేదు. రాష్ట్ర ప్రభుత్వాల కేటాయింపులు 5 శాతానికి కాస్త అటూ ఇటూగానే వుంటున్నాయి. 2004లో యు.పి.ఎ ప్రభుత్వ ఏర్పాటు సందర్భంగా తయారుచేసుకున్న కనీస ఉమ్మడి కార్యక్రమంలో ఆరోగ్య రంగానికి కేంద్ర కేటాయింపులు కనీసం మూడు శాతానికి పెంచాలని రాసుకున్నారు. కాని ఆ లక్ష్యం ఇంకా చాలా దూరంలోనే వుంది. మొత్తంమీద ఆరోగ్య వైద్య రంగంమీద పెట్టే ఖర్చు జిడిపిలో అమెరికాలో 15శాతంపైన, ఇంగ్లాండ్‌లో 8 శాతంపైన వుంటే మనదేశంలో 5శాతంగానే వుంది.

ఇక, దేశ ప్రజల ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి "ఆరోగ్య సూచికల"ను ఆధారంగా చూపిస్తారు. అందులో మూడు ముఖ్యమైన వాటిని పరిశీలిద్దాం. 1. సగటు ఆయుః ప్రమాణం. అది అమెరికా, ఇంగ్లండ్‌లలో 75 సంవత్సరాల పైన వుండగా, చైనా, శ్రీలంకలో 74 సంవత్సరాలు, మనదేశంలో 64 సంవత్సరాలు. 2. పుట్టిన సంవత్సరంలోపు చనిపోయే బిడ్డల సంఖ్య ప్రతి వెయ్యి జననాలకూ చైనాలో 23, శ్రీలంకలో 19 కాగా, మనదేశంలో 66. 3. ప్రసవ సమయంలో చనిపోయే తల్లుల సంఖ్య ప్రతి లక్ష కాన్పులకు శ్రీలంకలో 19 కాగా, మన దేశంలో 301గా వుంది.

పౌష్టికాహార లోపం, బరువు తక్కువ (under nourished and under weight) గల పిల్లలు, పాక్‌లో 31శాతం, చైనాలో 6శాతం కాగా, మనదేశంలో ఇది 46 శాతం దాకా వుంది. ఇటీవలి "కుటుంబ ఆరోగ్య సర్వే-3" ప్రకారం భారత్‌లో మూడు సంవత్సరాలలోపు పిల్లలు 79.2శాతం, గర్భిణీ స్త్రీలలో 55శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. మూడు సంవత్సరాలలోపు పిల్లల్లో 38శాతం పెరుగుదల లోపం వుంది. మొత్తం కాన్పుల్లో శిక్షణ పొందిన నర్సుల సాయం అందేది 48శాతం మందికి మాత్రమే. మానవాభివృద్ధి సూచికల ప్రకారం ప్రపంచదేశాలలో మన దేశ స్థానం 126 !

పై అంకెలు పట్టణాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో మరీ అధ్వానంగా వుంటాయి. దేశంలో ఉన్న పేదరికం అన్నింటికీ మూలం. ఇప్పటికీ 83 కోట్ల మంది రోజుకు రూ. 22తోనే బతుకుతున్నట్టు ప్రభుత్వ కమిటీలే చెబుతున్నాయి. దీనిని మెరుగుపర్చడం తక్షణ ప్రాధాన్యతగా ఉండాలి. అలాగే భాగ్యవంతులకూ - పేదలకూ మధ్య తేడా కూడా.

వ్యాధులు : మన దేశంలో ప్రస్తుతం ఏడాదికి 3 కోట్ల77లక్షల మంది జలజనిత (కలుషిత నీటి ద్వారా వచ్చే) వ్యాధులకు గురవుతున్నారు. ఒక్క అతిసార వ్యాధితోనే 15లక్షల మంది ప్రతి ఏటా చనిపోతున్నారు. తాగేనీటిలో ఆర్సెనిక్ వుండడంవల్ల కోటి మందికి కేన్సర్ వచ్చే ప్రమాదముంది. నీటిలో ఫ్లోరిన్ ఎక్కువ వుండడంవల్ల 17 రాష్ట్రాలలో 66 మిలియన్లకు ఫ్లోరోసిస్ వచ్చే అవకాశం వుంది.

మన దేశంలో టి.బి వ్యాధిగ్రస్తులు కోటికి పైగానే వున్నారు. ప్రపంచం మొత్తంలో వున్న కేసుల్లో 20 శాతం మన ఖాతాలోనే! ప్రతిరోజూ 5వేల మందికి కొత్తగా వ్యాధి సోకుతున్నది. ప్రతి సంవత్సరమూ 4 లక్షలకు పైగా జనం ఈ వ్యాధితో చనిపోతున్నారు. మల్టీ డ్రగ్, థెరపీ, డాట్స్ లాంటి కొత్త వ్యూహాలు పన్నినా ఈ వ్యాధి మందులకు తట్టుకునే గుణాన్ని పెంచుకుంటోంది. అన్ని మందులకూ ఎదురుతిరిగే కేసుల సంఖ్య ఆందోళనకరంగా పెరుగుతున్నది.

అలాగే మలేరియా వ్యాధిని అదుపుచేయలేకపోతున్నాం. ఈ కేసులు ఏటా ఆరు కోట్ల దాకా వున్నట్లు అంచనా. వాటిలో ప్రాణాంతకమైన ఫాల్సిపారం (మొదడుకు మలేరియా) రకం కేసులు 70 నుండి 80 శాతం వరకూ వుంటున్నాయి. ఇప్పుడు మలేరియా క్రిమి, సంప్రదాయమందులకు అలవాటు పడిపోయింది. అత్యధిక కేసుల్లో క్లోరోక్విన్ అంతగా పనిచేయడం లేదు. కొత్త మందులు పెద్దగా మార్కెట్‌కు రావడం లేదు. దానికి కావలసిన పరిశోధనలూ జరగడం లేదు. ఈ వ్యాధిని వ్యాపింపజేసే దోమను నియంత్రించకుండా దీనిని అదుపు చేయడం అసాధ్యం. ప్రభుత్వాల ప్రధాన వైఫల్యం ఇక్కడే వుంది. క్షేత్ర స్థాయిలో పరిచయంలేని అంతర్జాతీయ సంస్థల సిఫార్సుల్నే అమలు చేస్తున్నారు. వాటికి వారు ధన సహాయం అందిస్తుంటారు. ఉదాహరణకు మందుపూత పూసిన దోమతెరలు లక్షల సంఖ్యలో సరఫరా చేస్తున్నారు. మన గిరిజన ప్రాంతాల్లో వాటిని ఉపయోగించడం సాధ్యమేనా? దోమలు విపరీతంగా సంచరించే సాయం సమయాల్లో తెరలు వేసుకుని వుండగలరా? అయినా, వాటి కోసమే మన సంఘాలు ఎగబడేట్టు ప్రచారం చేస్తున్నారు.

దోమలతో వ్యాపించే ఫైలేరియా, ఎన్‌కెఫలైటిస్, డెంగీ వ్యాధుల పరిస్థితీ అలాగే వుంది. దోమల నివారణకు ఇంకా డి.డి.టి.నే ఉపయోగిస్తున్నారు. మన దోమలు డి.డి.టి.ని పీల్చుకుని బలుస్తున్నాయే తప్ప చావడం లేదని(రెసిస్టెన్స్) చాలా నివేదికలు

ఆంక్షలు లేని జర్నలిజం స్వేచ్ఛకు తల్లివంటిది...అంతేకాదు స్వేచ్ఛలో నుంచి ఉట్టిపడే ప్రగతికి కేంద్ర బిందువు

-అడ్లాయ్ ఇ స్టీవెన్‌సన్

With Best Compliments from...



S.S.V. TRANSPORTS

HANDLING & TRANSPORT CONTRACTORS

D.No. 8-7-6/5, Neelkamal Back Side, Old Gajuwaka,
Visakhapatnam-26. Ph: 2514455

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

రైతుల ముంగిట్లో పశువులకు కృత్రిమ గర్భోత్పత్తి సేవలు

విశాఖ పశుగణాభివృద్ధి సంఘము

(ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి అనుబంధ సంస్థ) **విశాఖపట్నం**

- ఉత్తర కోస్తాలోని విశాఖ, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాలలో నాణ్యత గల ఇంద్రియాన్ని ద్రవనత్రజనితో పాటు కృత్రిమ గర్భధారణ సదుపాయాన్ని కలుగచేయుట.
- పశువైద్యశాలలు లేని గ్రామీణ ప్రాంతాలలో చదువుకున్న నిరుద్యోగ యువతను గుర్తించి గోపాలమిత్రలగా శిక్షణ ఇచ్చి పశువైద్య సేవలు విస్తరించుట.
- ఈ సంస్థలో శిక్షణ పొందిన (330) గోపాలమిత్రల ద్వారా పశుకామందుల పిలుపు మేరకు వారి ఇంటిముంగిట పశువులకు ఉత్తర కోస్తా జిల్లాలో కృత్రిమ గర్భధారణ సదుపాయాన్ని మరియు ప్రాథమిక వైద్యసేవలను కలుగచేయుట.
- సరఫరా చేయబడిన ఇంద్రియము మరియు ద్రవనత్రజనికి, రుసుమును పశుకామందుల నుండి వసూలు చేసి ఆర్థిక పరమైన స్వయం సమృద్ధి సాధించుట
- ఉత్తర కోస్తా జిల్లాలో సంతానికి పనికి వచ్చు ఆవులు, గేదెలకు నూటికి నూరుశాతం మేలు జాతికి ఇంద్రియము ఉపయోగించి కృత్రిమ గర్భధారణ జరుపుటకు గాను, తగిన చర్యలు చేపట్టుట.
- తలసరి పాడిపశువుల ఉత్పత్తి పెంచి, పాడి పశువుల పెంపకాన్ని లాభదాయకము చేసి, వాటిని జీవనాధారంగా చేసుకున్న గ్రామీణ పేదవర్గ ప్రజల ఆదాయమును పెంచుట.
- అందుకొరకు అవసరమైన పరిజ్ఞానాన్ని పెంపందించడానికి వారికి అవగాహనా సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు చేపట్టుట.
- ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ, హైదరాబాదు వారి ద్వారాసరఫరా చేయబడిన మందులతో గర్భకోశచ,చికిత్సాశిబిరాలు, లేగదూడలను నట్టల నివారణ చేయుట మరియు లేగదూడల ప్రదర్శన ఏర్పాటుచేసి ప్రోత్సాహక బహుమతులు ఇచ్చుట.

చెబుతున్నాయి. ఇది దోమల కంటే మనుషులకే ఎక్కువగా హానికరంగా వుంది గనుక దాని వాడకాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిరుత్సాహపర్చింది. చాలా దేశాలు ప్రత్యామ్నాయ మందుల వైపు మళ్ళాయి. చౌకగా వస్తుందని ఇంకా ఆ పనికిమాలిన డి.డి.టి.ని 'ఫోకల్ స్ప్రేయింగ్ పద్ధతినే మనం కొనసాగిస్తున్నాం. అందుకనే ఫలితాలు ఏ మాత్రమూ సంతృప్తి కరంగా లేవు.

మన రాష్ట్రంలో – ఏజెన్సీ ప్రాంతాన్ని ఆరోగ్య కోణం నుండి ప్రత్యేకంగా పరిశీలించాలి. అక్కడ దయనీయమైన దారిద్ర్యం, క్షమించరాని నిరక్షరాస్యత, మౌలిక సదుపాయాల లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. పౌష్టికాహార లోపం వల్ల అన్ని వయసుల వారిలోనూ అత్యధికంగా (ఎనీమియా) వుంటుంది. అంటిపెట్టుకుని మలేరియా ఉంటుంది. సీజనల్‌గా విషజ్వరాలు, అతిసార వ్యాధులు వస్తుంటాయి.

అందుకనే– ఆ ప్రాంతానికి ఆర్థిక కేటాయింపులతో కూడిన "ప్రత్యేక ఆరోగ్య పథకం(స్పెషల్ ట్రైబల్ హెల్త్ ప్రోగ్రాం) ఉండాలి. జవాబుదారీతనంలో ఒక దశవర్ష ప్రణాళిక అవసరం.

పోషకాహార లోపం వల్ల వచ్చే వ్యాధుల్లో ప్రొటీన్స్, విటమిన్స్, ఐరన్ లాంటి మినరల్స్ లోపాల వల్ల వచ్చే వ్యాధులే హెచ్చు.

ఈ వ్యాధులన్నిటినీ పక్కనపెట్టి ప్రపంచ ఆర్థిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ డిపార్ట్‌మెంట్లు హెచ్.ఐ.వి/ ఎయిడ్స్‌కు అమిత ప్రాధాన్యమిచ్చి ప్రచారం గావిస్తున్నాయి.

పొగాకు ఉత్పత్తులు, మద్యం, మాదక ద్రవ్యాలు వాడటం వల్ల వచ్చే వ్యాధుల గురించి ఆరోగ్యరంగ నిపుణులు ఆందోళన చెందుతున్నారు. కాని ప్రభుత్వాలు వాటిని రెవెన్యూ ఆదాయం తెచ్చిపెట్టే కామధేనువులుగానే పరిగణిస్తున్నాయి!

ఆస్పత్రులు – సిబ్బంది : నిపుణుల కమిటీల సూచన మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పి.హెచ్.సిలు) ఏర్పాటు చేశారు. మైదాన ప్రాంతాలలో యాభై వేల జనాభాకు ఒకటి, గిరిజన ప్రాంతాలలో ముప్పయివేలకు ఒకటి చొప్పున వున్నాయి. కమ్యూనిటీ సెంటర్లు, ఏరియా ఆస్పత్రులూ ఉన్నాయి. 250 పడకల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు జిల్లాకు ఒకటి చొప్పున వున్నాయి. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు చాలా పరిమితంగానే వున్నాయి. ఇదే పద్ధతిలో ఆంధ్ర ప్రదేశ్‌లోనూ వీటిని ఏర్పాటు చేశారు. కాని వాటి నిర్వహణలోనే మొత్తం వైఫల్యం వుంది. 1995–2005 మధ్య పది సంవత్సరాలు. "సంస్కరణ"ల రంధిలో పడి వాటిని పూర్తిగా భ్రష్టుపట్టించారు. సరైన బిల్డింగులు లేవు. తగినంత సిబ్బంది లేరు. మౌలిక సదుపాయాలు అసలే లేవు. పరికరాలు లేవు. మందులు లేవు. కమ్యూనికేషన్ సదుపాయాలు లేవు. వీటన్నింటి ఫలితంగా ప్రయివేటురంగం విస్తరించింది. (చారిత్రక కారణాలవల్ల ఆంధ్రప్రదేశ్‌లో మిగతా రాష్ట్రాలకు భిన్నంగా మొదటి నుండీ 75 శాతం ప్రయివేటు రంగమే రాజ్యమేలుతోంది. ఇప్పుడది వేగం పుంజుకుంది) దానితోపాటు కార్పొరేట్ ఆస్పత్రులు తామర తంపరగా పెరిగాయి. ఎ.పిలో సుమారు 6వేల ప్రయివేటు నర్సింగ్ హోమ్‌లు, 100 కార్పొరేట్ ఆస్పత్రులున్నాయి. వైద్యరంగంలో పూర్తి వ్యాపార ధోరణి ప్రబలింది. పేద, మధ్య తరగతి ప్రజానీకానికి వైద్యం అందకుండా పోయింది. పేద ప్రజలకు గ్రామీణ వైద్యులు, సంప్రదాయ వైద్యులు, భూత వైద్యులు, బాబాలు, అమ్మలు మాత్రమే శరణ్యమయ్యారు.

ఒక సర్వే ప్రకారం, దేశంలో 6.3 శాతం డాక్టర్ల పోస్టులు ఖాళీగా వుండగా, గ్రామీణ ప్రాంతాల్లో నియమించిన వైద్యుల్లో 67శాతం మంది అసలు డ్యూటీలో వుండటం లేదు! దేశంలో ఆరున్నర లక్షల మంది శిక్షణ పొందిన (అల్లోపతి) డాక్టర్లున్నారు. కాని మన జనాభాకు ఆ సంఖ్య సరిపోదు. మన దేశంలో లక్ష జనాభాకు 48 మంది డాక్టర్లుండగా, చైనాలో 162, ఇంగ్లాండులో 164 అమెరికాలో 279 మంది వుండటం గమనార్హం. అలాగే శిక్షణ పొందిన నర్సులు మన దేశంలో లక్ష జనాభాకు 45 మంది వుంటే చైనాలో 99 మంది, ఇంగ్లాండులో 497 మంది, అమెరికాలో 972 మంది! (డబ్ల్యూహెచ్ఓ2002 నివేదిక)

ఈ సందర్భంగా మన రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ జులై7న తిరుపతిలోని స్విమ్స్ స్నాతకోత్సవంలో చెప్పిన మాటలు గమనార్హం. "మన దేశంలో వున్న 271 వైద్య కళాశాలల నుండి ఏటా 31,000 మంది వైద్య పట్టభద్రులు బయటికి వస్తున్నారు. కాని ప్రతి వెయ్యి మంది మన జనాభాకూ కేవలం 'అర' డాక్టరే లభ్యమవుతున్నారు! ప్రతి వెయ్యి మందికీ అమెరికాలో ఇద్దరు లేక ముగ్గురు వైద్యులున్నారు. పటిష్టమైన మౌలిక సదుపాయాలు, అంకితభావంగల వైద్యులు, శిక్షణ పొందిన నర్సులు, సాంకేతిక నిపుణుల అవసరం చాలా వుంది. మన గ్రామసీమల్లో వున్న ప్రజలకు ముఖ్యంగా, స్త్రీలు, బిడ్డలు, వృద్ధులకు వారి సేవలు అందుబాటులోకి రావాలి".

"ప్రభుత్వ వృత్తి కళాశాలల్లో సీట్లు పరిమితంగా వుండటం వల్ల, ప్రయివేటు విద్యాలయాలు తామర తంపరగా వెలుస్తున్నాయి. ఫలితంగా ఉన్నత విద్య దేశంలో ఒక పరిశ్రమగా మారిపోయింది".

చిట్కా వైద్యాలు : అధ్వానంగా ఉన్న ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి కొన్ని చౌకబారు మార్గాలను ప్రభుత్వాలు ఎంచుకుంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల "జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్" పేరుతో ఒక బృహత్ పథకం ప్రకటించి, ముందు కొన్ని జిల్లాలకు, క్రమేపీ దేశంలోని 18 రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకూ విస్తరింపజేస్తామని చెప్పింది. అందులోని కీలకమైన అంశం ప్రతి గ్రామంలోనూ ప్రతి వెయ్యి మంది జనాభాకూ ఒక "గుర్తింపు పొందిన మహిళా ఆరోగ్య కార్యకర్త"ను నియమిస్తారు. ఆమెను ముద్దుగా, ఆశావహంగా "ఆషా" అని పిలుస్తారు. 10వ తరగతి చదువు. స్వచ్ఛంద సేవా గుణం, గ్రామ ప్రజల సమ్మతి, ఆమెకుండే అర్హతలు. ఆమెకు సంవత్సరానికి 23 రోజుల శిక్షణ (!) కొన్ని సాధారణ మందులతో ఒక "కిట్", నామకః కొంత అలవెన్స్ ఇస్తారు. ఆమె గ్రామంలోని ఎ.ఎన్.యం, విలేజ్ హెల్త్ వర్కర్ సహకారంతో పనిచేస్తుంది. చిన్నచిన్న సాధారణ కంప్లెయింట్స్‌కు, దెబ్బలకు వైద్యం చేస్తూ పెద్ద వాటిని దగ్గరలో వున్న ఆస్పత్రికి పంపిస్తుంది. ఖర్చు తక్కువనే దృష్టితో వేసుకున్న పథకమిది. దీని వల్ల ప్రచారానికి తగిన ఫలితాలు ఆశించలేం. 2004 నుండి మన రాష్ట్ర ప్రభుత్వం కొన్ని పథకాలు ప్రవేశపెడుతున్నది. ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేసే కార్యక్రమం ముందుకు సాగడం లేదు. కారణం ప్రభుత్వం ఇచ్చే వేతనాలకు డాక్టర్లు గాని, నర్సులుగాని, పారామెడికల్ సిబ్బందిగాని ఆకర్షితులు కావడం లేదు. ప్రయివేటు రంగంవైపు వలసపోతున్నారు.

ఏ అంశంపై అయినా పెద్దగా సమాచారం లేకపోయినా ఎంత అయినా రాయవచ్చు ఇదే జర్నలిజంలో నాకు తెలిసిన సూత్రం

– అమెరికాకు చెందిన వ్యంగ్యరచయిత డేవె బర్రీ

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు,
అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ
మరియు
28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు



విమల కుమారి (మేట్రిన్)

గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం,
డుంబ్రిగుడ మండలం - విశాఖజిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు,శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ మరియు
28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల
మరియు గురుకుల పాఠశాల
జి. మాడుగులు - విశాఖజిల్లా

ఓ.ఎస్.డి. ప్రిన్సిపాల్
మరియు సిబ్బంది విద్యార్థులు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు,శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ మరియు
28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

ఎం. వెంకటేశ్వరరావు డి.ఎం.

మేనేజర్స్ & స్టాఫ్
జి.సి.సి. లిమిటెడ్ -పాడేరు
విశాఖజిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ మరియు
ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఎస్. బాస్కర్ రెడ్డి తహశీల్దార్ పాడేరు	నేమాని కృష్ణమూర్తి డిప్యూటీ తహశీల్దార్
జి. ఈశ్వరరావు డిప్యూటీ తహశీల్దార్	బి.శివరామకృష్ణ ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్
టి.సిహెచ్. చిరంజీవి పడాల్ సివిల్ సప్లయి డిప్యూటీ తహశీల్దార్	ఎ. సూరిబాబు సీనియర్ అసిస్టెంట్
పి.బి.ఎస్.రజనీకుమార్ సీనియర్ అసిస్టెంట్	జి. శ్రీహరిరావు మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్
ఎస్. సిబో అదనపు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్	సిహెచ్. నాగమ్మ టైపిస్ట్
పి. రామన్నదొర మండల సర్వేయర్	సి.ఎల్.నారాయణ డ్రైవర్
బి. సుబ్బరావు అటెండర్	ఎం.డి. హుసేన్ అటెండర్
బి. భాగ్యరావు అటెండర్	వి. జోగిరాజు చైన్‌మెన్

మండల తహశీల్దార్ కార్యాలయం-పాడేరు



స్వాతంత్ర్య దినోత్సవ
మరియు ప్రజాశక్తి
28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు
కార్యాలయ సిబ్బందికి,
61వ స్వాతంత్ర్య దినోత్సవ
మరియు
ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

ముక్కా మహాలక్ష్మినాయుడు
మార్కెట్ కమిటీ ఛైర్మన్, చోడవరం

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో వున్న డాక్టర్ల పోస్టులు:- ఆరోగ్య సర్వీసెస్ డైరెక్టరేట్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు 3,608, డిప్యూటీ సి.యస్‌లు 455, సియస్‌లు 53. మొత్తం 4116. వైద్య కమిషనరేట్‌లో : సివిల్ అసిస్టెంట్ సర్జన్లు 1738, డిప్యూటీ సియస్‌లు 317, సివిల్ సర్జన్లు 455. మొత్తం 2,540. ఇవి ఆమోదించిన (శాంక్షన్డ్) పోస్టులు. పెరుగుతున్న అవసరాలు, సాంకేతికత దృష్ట్యా ఈ సంఖ్యను గణనీయంగా పెంచాలి. కాని అసలు వీటిలో ఎన్ని ఖాళీగా ఉన్నాయో ప్రభుత్వం కచ్చితంగా తేల్చదు. ఖాళీలు నింపుతున్నాం అని ప్రకటనలు చేస్తూ ఉంటుంది. వీరందరూ తమ వేతనాలు, ఇతర సదుపాయాలు పెంచాలనీ వాటిని కేంద్ర ప్రభుత్వ సర్వీసులో వున్న(సిజిహెచ్‌ఎస్) డాక్టర్లతో సమానంగా వుంచాలనీ పెద్ద ఎత్తున సమ్మె చేస్తే తప్ప ప్రభుత్వం దిగి రాలేదు. అలాగే బోధనా ఆస్పత్రులలో పనిచేసే డాక్టర్లు, తమకు యుజిసి స్కేల్స్ కావాలని ఆందోళన చేసి సాధించుకోవలసి వచ్చింది. ప్రయివేట్ రంగాలతో పోలిస్తే ఈ వేతనాలు కూడా చాలా తక్కువ.

ప్రభుత్వాలు చెప్పే మార్కెట్ శక్తుల సూత్రం ఇక్కడా వర్తిస్తుంది గదా! మరి పోటీపడి గెలవాలి! ఇప్పుడు అశక్తత ప్రదర్శిస్తే ఏం ప్రయోజనం? క్రమేపీ ప్రభుత్వ వైద్యరంగం నిర్వీర్యమై మొత్తంగా ప్రయివేట్ శక్తుల చేతుల్లోకి పోతుంది. అందువల్ల నష్టపోయేది పేద, మధ్యతరగతి ప్రజలు. ప్రభుత్వ రంగంలో వైద్య కళాశాలల సంఖ్య పెంచే ప్రయత్నం హర్షించదగినదే. నిజంగానే జిల్లాకొక మెడికల్ కళాశాల, ఒక డెంటల్ కళాశాల, ఒక నర్సింగ్ కళాశాల ప్రభుత్వ రంగంలో రావాలి. ఇప్పుడున్న జిల్లా ఆస్పత్రులను క్రమంగా మెరుగు పరుచుకోవచ్చు. అలాగే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులనూ రెండు మూడు జిల్లాల కొకటి ఏర్పాటు చెయ్యాలి. ఆ విధంగా అనతి కాలంలోనే సిబ్బంది కొరతను అధిగమించవచ్చు. ప్రయివేట్ కాలేజీలను అదుపు చేయవచ్చు. కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీకి ముకుతాడు వేయవచ్చు. మన పేద, మధ్య తరగతి ప్రజలకు మరింత చౌకగా మెరుగైన వైద్య సేవలందించవచ్చు.

రాష్ట్ర ప్రభుత్వం గత 2-3 సంవత్సరాలుగా ఆరోగ్య శ్రీ పేరుతో ఒక పథకాన్ని పెద్ద ప్రచారంతో ప్రారంభించింది. దాని మార్క్-2 వెర్షన్‌ను ఈ అక్టోబరుకు అన్ని జిల్లాలకు విస్తరిస్తామని చెబుతోంది. దీనిపై విమర్శలు, సూచనలు కూడా ఇప్పటికే వచ్చివున్నాయి. ఇక్కడ ఆ అవకాశం లేదు.

ఆరోగ్య బీమాను అసంఘటిత రంగ పేదలకు ప్రవేశపెడుతున్నది. ఫలితాలు ఆచరణలో చూడాలి. ఇన్సూరెన్స్ పథకాలు-ప్రభుత్వ ప్రీమియం బాధ్యతతో ఎక్కువ కాలం నడపలేవు. క్రమేపీ ఆ భారం యజమానులకు, తరువాత వ్యక్తులకూ బదిలీ అవుతుంది. అమెరికా అనుభవమూ అదే. అక్కడ 200 సంవత్సరాల తరువాత కూడా ఇప్పటికీ 4-5 కోట్ల మంది అమెరికన్లు (వారి జనాభా 30 కోట్లే) ఇన్సూరెన్స్ లేకుండానే గడుపుతున్నారు. అది ఉన్న వారు కంపెనీల దోపిడీకి తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నట్లు సమాచారం.

ఎమర్జన్సీలో పేషెంట్లను ఆసుపత్రులకు వెంటనే తరలించడానికి 108 సర్వీస్-ప్రయివేట్ భాగస్వామ్యంతో ప్రవేశపెడుతున్నారు. ఇది హర్షించ తగినదే. 104 నెం.తో టెలీ మెడికల్ సర్వీస్ గొప్పగా చెప్పు కోవడానికే పనికి వస్తుంది. సంచార వైద్యశాలలు, మెడికల్ కాంప్‌లు-అత్యవసర పరిస్థితుల్లో అవసరం. కాని సాధారణ పరిస్థితుల్లో వాటి వలన ప్రయోజనం నామమాత్రమే. కంటి తుడుపే.

మనదేశ పరిస్థితులకు అనువైన మార్గాన్ని మనం ఎంచుకోవాలి. అది ముందుగా మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వ్యవస్థను సమూలంగా మెరుగుపర్చుకోవడం. వాటి సంఖ్యను ఇంకా పెంచాల్సి వుంది. వైద్యులకు యితర సిబ్బందినీ పెంచాలి. 24 గంటలు పనిచేసేట్లు చూడాలి. వారికి వేతనాలే కాక, వసతి, ఇతర సౌకర్యాలు కల్పించాలి. వారి బిడ్డలకు విద్యా సదుపాయాలపై దృష్టి పెట్టాలి. తగిన మౌలిక సదుపాయాలు, రవాణా సౌకర్యం, సప్లై, ఆర్థిక కేటాయింపులు, తగినంతగా పెంచాలి. ప్రతి సాధారణ పౌరుడికి మెరుగైన వైద్య సదుపాయం తక్షణమే అందుబాటులోకి వచ్చేట్లు ప్రణాళికలు వేసుకోవాలి.

అప్తవచనం :

ప్రభుత్వ ఆసుపత్రులలో వున్న దయనీయ పరిస్థితులు, ముఖ్యంగా పేద ప్రజానీకం ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సుప్రీంకోర్టు ధర్మాసనం (జస్టిస్ బి.యన్.అగర్వాల్, నవలేకర్, ఆర్.వి.రవీంద్రన్‌లలో కూడిన బెంచ్) ఈ సంవత్సరం జనవరిలో చేసిన వ్యాఖ్య ప్రభుత్వాలూ, ప్రజలూ, పార్టీలు పరిగణనలోకి తీసుకోవాలి.

సాధారణంగా పేదలు బారులు తీరే ప్రభుత్వ ధర్మాసుపత్రుల పరిస్థితి మరీ దయనీయంగా వుంది. డాక్టర్లకు పనిభారం ఎక్కువ. వ్యాధి నిర్ధారణకు, సర్జరీలకు, కావలసిన పరికరాలు వుండవు. మందులూ పరిమితంగానే వుంటాయి. ఈ డాక్టర్లు వ్యాపార దృష్టి లేకుండా పూర్తిగా అంకిత భావంతో, సేవా దృష్టితో పని చేయాల్సి వుంటుంది. కాని, వున్న పరిస్థితుల్లో వారేం చేయగలరు? రోగుల ఎడ దయతో, ప్రేమతో, తక్కువ ఖర్చుతో సేవలందించే వెనకటి కుటుంబ వైద్యుల వ్యవస్థ అంతరించిపోతున్నది.

పరీక్ష చేయించు కోవడానికో, ఆస్పత్రిలో చేరడానికో గంటలు, రోజుల తరబడి, వరండాల్లో, రోడ్డు పక్కన వేచి వుండే దృశ్యం అత్యంత సాధారణం. వైద్య సదుపాయం, చౌకగా వేగంగా లభ్యమయ్యేట్టు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మునుపు సమర్థుడైన ఒక జనరల్ ప్రాక్టీసనర్ చేసే పని, ఇప్పుడు పలువురు స్పెషలిస్టులు చేస్తున్నారు. ఇంతకుముందు కొద్ది పైకంతో, ఒక డాక్టరు చేసే వైద్యం ఇప్పుడు కొన్ని వేల రూపాయలు ఖర్చు చేస్తే గాని దొరకడం లేదు. అనవసర పరీక్షలూ, మందులూ వెరసి వైద్యం భరించలేని ఖరీదైన సరుకుగా మారిపోయింది. వీటికి సమాధానం ఒక్కటే. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలూ వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి తేవడమే. ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులొచ్చాయి. కాని అవి సాధారణ పౌరుడికి అందుబాటులో లేవు. ఈ పరిస్థితి మారాలి. మన సర్వోన్నత న్యాయస్థానం వేసిన అక్షింతలు, ఇచ్చిన సూచనలు దీర్ఘనిద్రలో వున్న ప్రభుత్వాలకు మేలుకొలుపు కావాలి.

(రచయిత సిపిఎం నాయకులు,
రాజ్యసభ మాజీ సభ్యులు)

వార్త రాసేటప్పుడు నీ జీవితం దానిపైఆధారపడి ఉందన్న భావనతో రాయి.
అలారాయాలి కూడా - హేవుడ్ బ్రౌన్

PRAJASAKTI 28 YEARS Celebration

జియ్యాన్ శ్రీధర్

42వ వార్డు కార్పొరేటర్, గ్రేటర్ విశాఖ

BORA RAMAPPA SONS

Karasa, Visakhapatnam.

PRAJASAKTI 28 YEARS Celebration

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ

మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ

28వ వసంతంలోకి అడుగిడుతూ

శుభసందర్భంగా

ప్రజాశక్తికి శుభాభినందనలతో...

మీ...

శ్రేయోభిలాషి

గాజువాక

ఏకధృవం నుండి బహుళ ధృవం దిశగా

మారుతున్న ప్రపంచం

వి.శ్రీనివాసరావు

భూమి గుండ్రంగా ఉందన్నది ఎంత నిజమో కమ్యూనిజం కూడా అంతే నిజమని ఒప్పుకోవాల్సిన రోజులు ఎంతో దూరంలో లేవు. అది ఒక శాస్త్రం. సామాజిక శాస్త్రం. ప్రకృతిశాస్త్రాల్లాగా ల్యాబ్‌ల పరీక్షల్లో అది నిగ్గుతేలదు. సమాజమే దానికి ప్రయోగశాల. మార్పు అర్థం కావడానికి చాలా రోజులు పట్టొచ్చు.

మారుతున్న పరిస్థితుల కనుగుణంగా మారకపోతే ఏం గతి పడుతుందో ఇప్పటికీ పాలకులకు అవగతం కావడం లేదు. కమ్యూనిజం చచ్చిందంటూ చావు కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తున్న పెట్టుబడిదారీ ఆర్థిక, రాజకీయవేత్తలకు, మేధావులకు దెబ్బల మీద దెబ్బలు... ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అయినా కూనిరాగాలు ఆపడం లేదు. సోవియట్ పతనమైందన్న సంబరం ముగియకముందే చైనా తమను దాటి అగ్రస్థానానికి చేరడం వారు జీర్ణించుకోలేకపోతున్నారు. నిన్నటిదాకా తమ కాళ్ల కింద చెప్పుల్లా పడి ఉన్న లాటిన్ అమెరికా దేశాలు నేడు జూలు విదిల్చి తిరుగుబాటు చేస్తుంటే కక్కలేక మింగలేక సతమతమవుతున్నారు. ఇదీ నేడు సామ్రాజ్యవాదులు ప్రత్యేకించి ఈ క్యాంపుకు నాయకత్వం వహిస్తున్న అమెరికన్ పాలకుల దుస్థితి.



మార్పు ఒక నిరంతర ప్రక్రియ. అది ఒక ప్రవాహంలా సాగుతూనే ఉంటుంది. దానికి అడ్డుకట్టవేసి తమ వైపుకి మళ్లించుకోవాలనుకునేవారు అందులోనే కొట్టుకొని పోతున్నారు. కమ్యూనిస్టులు బూజు పట్టిన సిద్ధాంతాలను పట్టుకొని వేళ్ళాడుతున్నారని, లోకమంతా మారినా వారు మాత్రం చాదస్తుల్లా వ్యవహరిస్తున్నారని పెట్టుబడిదారుల ఆరోపణ. కమ్యూనిజం పతనం కాలేదు, కాదు అన్నందుకే ఈ తిట్లన్నీ. వారి దృష్టిలో తెల్లజెండా ఎత్తేసిన కమ్యూనిస్టులు అత్యంత అభ్యుదయ కాముకులు. వాస్తవిక వాదుల(ప్రాగ్మటిస్టులు) కింద లెక్క. భూమి గుండ్రంగా ఉందన్నందుకు కోపర్నికస్ తన జీవితాన్నే కోల్పోయాడు: కమ్యూనిజం నిజం అన్నందుకు ఇప్పుడు కమ్యూనిస్టులు నిందలు భరిస్తున్నారు. నిర్బంధాన్ని అనుభవిస్తున్నారు. భూమి గుండ్రంగా ఉందన్నది ఎంత నిజమో కమ్యూనిజం కూడా అంతే నిజమని ఒప్పుకోవాల్సిన రోజులు ఎంతో దూరంలో లేవు. అది ఒక శాస్త్రం. సామాజిక శాస్త్రం. ప్రకృతిశాస్త్రాల్లాగా ల్యాబ్‌ల పరీక్షల్లో అది నిగ్గుతేలదు. సమాజమే దానికి ప్రయోగశాల. మార్పు అర్థం కావడానికి చాలా రోజులు పట్టొచ్చు. కాని మార్పును ఆపడం ఎవరి తరమూ కాదన్నది సత్యం. నేడు ప్రపంచంలో జరుగుతున్న అనేక పరిణామాలు దీన్నే రుజువు చేస్తున్నాయి.

ఒకప్పుడు అమెరికాకు ఎదురులేదని అందరూ నమ్మారు. నమ్మడమే కాదు మోకరిల్లారు కూడా. సోషలిజానికి ఆశాజ్యోతిగా ఉన్న సోవియట్ యూనియన్ పతనమయ్యాక అమెరికా ఆధిపత్యానికి హద్దులే లేకుండా పోయాయన్నది వాస్తవమే. దాని చుట్టూనే ప్రపంచమంతా పరిభ్రమిస్తున్నట్లు చాలామంది భ్రమపడ్డారు. అలాంటి వారిలో మన పాలకులు అగ్రభాగాన ఉంటారు. అనేకమంది వామపక్ష

దేశాన్ని నిజంగా పరిపాలించేది వార్తా పత్రికలే

- హెన్రీ డేవిడ్ థోరియో

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నా యొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

ప్రజాశక్తి అభిమాని
అనకాపల్లి, విశాఖజిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజలకు, మిత్రులకు, అధికారులకు
మా యొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

G. SARATKUMAR B.Tech
Divisional Engineer Operation. Anakapalli

P. SRINIVASARAO
Asst. Divisional Engineer, Anakapalli

A.P. CHANDRA SEKHARA RAO
Asst. Engineer /0/ D-1, Section. Anakapalli

Y. VARADA RAJU
Asst.Engineer/0/ D-2, Section, Anakapalli

K.SUNNY RAMBABU
Asst. Engineer /0/ ATPM Anakapalli

A.P.E.P.D.C.L.,
Anakapalli

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ
మరియు
28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది
సబ్బవరం మండలం-విశాఖజిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

BVSR

B.V.S.R. CONSTRUCTIONS
PVT. LTD., & HYD

మేధావులనుకునే వారు సైతం ఇలాంటి భ్రమలకు లోనయ్యారు. దానికి విరుద్ధంగా మాట్లాడిన వారిని మార్క్సిస్టు ఛాందసుల కింద లెక్కేశారు. కాలం(బలాబలాలు) కలిసిరానప్పుడు ఒక అడుగు వెనక్కు వేయడం రాజనీతి. మార్క్సిస్టులూ అదే పనిచేశారు. ప్రతికూల పరిస్థితులు ఆధిపత్యంలో ఉన్నప్పుడు అంతా తమదే అన్న ధోరణితో కాకుండా ప్రజలతో సంబంధాలు చెదిరిపోకుండా కాపాడుకోడానికి పరిమితమయ్యారు. కాని 21వ శతాబ్దం ప్రారంభం నుండి అనుకూల పరిస్థితులు తోడవుతున్నాయి. ప్రజల ఆలోచనల్లోనూ మార్పు కనిపిస్తోంది. పాలకుల శక్తికీ పరిమితులేర్పడ్డాయి. అమెరికన్ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో పడింది. ప్రపంచీకరణ, యుద్ధవ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. వామపక్ష శక్తులు పట్టుబిగిస్తున్నాయి. వామపక్ష సిద్ధాంతానికి కొత్తగా ఆకర్షితులయ్యే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. చేగువేరా లాంటి యోధులకు పాపులారిటీ పెరిగింది. ప్రపంచ ప్రఖ్యాత బిజినెస్ స్కూలు హార్వర్డ్ యూనివర్శిటీలో చేగువేరా గెరిల్లా వ్యాసాలను పాఠాలుగా బోధిస్తున్నారు. మావో సూక్తులను మార్కెట్ ఎకానమీకి వర్తింపజేసి మాట్లాడుతున్నారు. ప్రపంచబ్యాంకు సంస్కరణలకు ఆద్యుడుగా భావిస్తున్న డాక్టర్ మన్మోహన్‌సింగ్ నోమ్‌ఛోమ్‌స్కీతో కొత్తగా పాఠాలు మొదలెట్టారు. మారుతున్న పరిస్థితులకు ఇంతకన్నా నిదర్శనం కావాలా? మార్క్సిస్టు సిద్ధాంతాలకు కాలం చెల్లలేదని చెప్పడానికి సాక్ష్యాలు కావాలా?

పెట్టుబడిదారీ వ్యవస్థలోనే అంతర్లీనంగా సంక్షోభ లక్షణాలున్నాయని, వాటివల్లే అది పతనమవుతుందని మార్క్స్ చెప్పారు. దానిలోని అసమానాభివృద్ధి వల్లే సంక్షోభం ఏర్పడుతుంది. అది సమాజ పురోగమనానికి ఆటంకంగా నిలుస్తుంది. ఇది అంతర్గత ఘర్షణకు దారితీస్తుంది. దాన్నే వర్గపోరాటం అంటున్నాం. ఇదీ మార్క్స్ వాదన. తాజాగా అమెరికాతో సహా ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ ఎదుర్కొంటున్న సంక్షోభం దాన్ని ధ్రువపరుస్తోంది.

అమెరికా సంక్షోభ లక్షణాలు

1. అభివృద్ధి రేటు మందగతి నుండి మాంద్యం దిశగా ప్రయాణిస్తోంది. ఈ శతాబ్ది ఆరంభంలో (టూ కే)ఐటీ రంగం దెబ్బతినడం వల్ల వచ్చిన సంక్షోభం రెండు, మూడేళ్ళలో సమసిపోయింది. కాని 2007–08లో వచ్చిన సంక్షోభం దాని కన్నా తీవ్రమైంది. సబ్‌ప్రైమ్ సంక్షోభం దాన్ని అతలాకుతలం చేస్తోంది. బ్యాంకులు దివాళా తీస్తున్నాయి. దాన్ని ఎదుర్కోడానికి వడ్డీరేట్లు పెంచారు. దాంతో విదేశాల్లో పెట్టిన పెట్టుబడుల్ని అమెరికా కంపెనీలు వెనక్కి తీసుకున్నాయి. ఫలితంగా మనలాంటి దేశాల్లో స్టాక్‌మార్కెట్లు కుప్పకూలిపోతున్నాయి. ఈ మాంద్యం నుండి బయటపడటానికి బుష్ యంత్రాంగం మిలటరీ ఉత్పత్తులను వేగం చేసింది. తద్వారా మాంద్యాన్ని అధిగమించే ప్రయత్నం చేస్తున్నది. ఆ మిలటరీ ఉత్పత్తులను (ఆయుధాలు) మనలాంటి దేశాలకు అంటగడుతోంది. ఉదాహరణకు పాకిస్తాన్‌కు ఎఫ్–16 విమానాలు అమ్మింది. దానికి మనం నిరసన తెలపడంతో మీకు ఎఫ్–18 విమానాలిస్తానంటోంది. అంటే ఇద్దరికీ ఆయుధాలు అమ్ముకొని అమెరికా బాగుపడుతుంది. ఆ ఆయుధాలతో బారత్, పాకిస్తాన్‌లు తన్నుకొని చావాలి. ఇరాక్‌పై దాడి కోసం గత నాలుగేళ్ళలో అమెరికా మూడు ట్రిలియన్ డాలర్లు (అంటే కోటీ ఇరవై లక్షల కోట్ల రూపాయలు) ఖర్చు చేసింది. ఇలా సంపదను పరోక్షంగా నాశనం చేయడం ద్వారా సంక్షోభాలను ఎదుర్కోవడం పెట్టుబడిదారీ పద్ధతి. మరోపక్క ఈ సంపదను సృష్టిస్తున్న శ్రామికులు అధోగతి పాలవుతున్నారు. ఇదే ఈ సమాజంలోని వైరుధ్యం. ఈ అసమానతల్లోంచే అంతర్గత ఘర్షణ పుట్టుకొస్తుంది.

2. నిరుద్యోగం పెరుగుతోంది. గతంలో నాలుగు శాతంగా ఉన్న నిరుద్యోగం రేటు మార్చి 2008 నాటికి 5.1శాతానికి పెరిగింది. జులైకి అది 5.4శాతానికి చేరింది. ఒక్కశాతం నిరుద్యోగం పెరిగితే అమెరికా ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం చాల తీవ్రంగా ఉంటుంది. ఉత్పత్తి పడిపోతుంది. అరాచకం పెరుగుతుంది.

3. డాలర్ పతనదిశగా సాగుతోంది. గతంలో డాలర్ అంటే మార్కెట్‌లో రారాజు. అన్ని దేశాల కరెన్సీలూ దానికింద దిగదుడుపే. కాని ఇప్పుడో. దాన్ని వదిలించుకొని యూరోకో, యెన్‌కో మారడానికి మార్కెట్ శక్తులు ఉవ్విళ్ళూరుతున్నాయి. గతంలో డాలర్‌కి రు.50 వరకు పోయిన రూపాయి ఇప్పుడు 36వరకు దిగి మళ్ళీ 43కి పుంజుకుంది. ఈ మాత్రమైనా పుంజుకోడానికి కారణం మనపై అమెరికా ఒత్తిడే. అమెరికా కంపెనీల్లో ఎక్కువ భాగం ఎగుమతులపై ఆధారపడి బతికేవే. మనదేశానికి వారు చేసే ఎగుమతుల వల్ల మనకు భారీగా లోటు ఏర్పడుతుంది. దాన్ని భర్తీ చేసుకోడానికే గతంలో ఐఎంఎఫ్ వద్దకు రుణానికి పోయి వారు పెట్టిన షరతులు ఒప్పుకొని ఆర్థిక సంస్కరణలు ఆరంభించాం. అవే ఇప్పుడు సామాన్యుడి పాలిట యమగండాలుగా మారాయి. డాలర్ విలువ తగ్గడంతో మనకు లోటూ తగ్గుతుంది. దాన్ని గ్రహించిన అమెరికా పాలకులు మనపై ఒత్తిడి తెచ్చి రూపాయి విలువ తగ్గించే విధంగా చూశారు. దాంతో మళ్ళీ డాలర్ పుంజుకుంది. దీనివల్ల అమెరికాలో ఉంటున్న భారతీయులకు కొంతమేరకు మేలు జరిగినా దేశంలో

అమెరికా కంపెనీల్లో ఎక్కువ భాగం ఎగుమతులపై ఆధారపడి బతికేవే. మనదేశానికి వారు చేసే ఎగుమతుల వల్ల మనకు భారీగా లోటు ఏర్పడుతుంది. దాన్ని భర్తీ చేసుకోడానికే గతంలో ఐఎంఎఫ్ వద్దకు రుణానికి పోయి వారు పెట్టిన షరతులు ఒప్పుకొని ఆర్థిక సంస్కరణలు ఆరంభించాం. అవే ఇప్పుడు సామాన్యుడి పాలిట యమగండాలుగా మారాయి.

నిజమైన వార్త విషాదభరితమే - మార్షల్ మెక్లూహాన్

అధికారులకు,
శ్రేయోభిలాషులకు
ఎం.హెచ్. భవన్
ప్రారంభోత్సవ
శుభాకాంక్షలు



ఎం.పైడితల్లి
25వార్డు కార్పొరేటర్

కె.వెంకటరావు
23వార్డు కార్పొరేటర్

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఎం.హెచ్.భవన్ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, శ్రేయోభిలాషులకు ఎం.హెచ్. భవన్ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు

రెవెన్యూ ఆఫీసర్స్ & స్టాఫ్
జోన్ -3, జివిఎంసి, జగదాంబ ,విశాఖపట్నం

ఎం.హెచ్. భవన్ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు

అభివృద్ధి పథంలో వేములవలస గ్రామ పంచాయతీ

కె. అప్పల స్వామినాయుడు
వేములవలస (సర్పంచ్)

1. బి సి కాలనీ మరియు గ్రామంలో మంచినీటి సదుపాయార్థం - 1.10.000, 2.12 ఫైనాన్స్ మరియు జనరల్ ఫండ్స్ నుంచి 3. విద్యుత్ దీపాలు, స్తంబాలు కొత్తవి - 2,50,000 4. సి.సి రోడ్లు, డ్రైన్స్ పంచాయతీ పరిధిలో 11,00,000(ఎస్‌జెఆర్‌వై మరియు జనరల్ ఫండ్స్), 5.జూలై నెలలో మున్సిపల్ పరిధిలో లాగే శానిటేషన్‌కి ఇంటికి రెండు నెంబర్స్ చొప్పన డస్ట్‌బిన్స్‌మరియు ట్రిప్పరు లిఫ్ట్ ఆటోపంచాయతీ జనరల్ నిధుల నుంచి ప్రతిపాదనలో ఉన్నవి

1 జంక్షన్ నుంచి సర్వీస్ రోడ్డు మీదుగా బస్సులు వెళ్లటానికి గ్రావెల్ రోడ్డు మరియు సి సి డ్రైయిన్‌కి పంచాయతీ జనరల్ ఫండ్స్ నుంచి - 2,50,000

2. మహిళలకు సులభ్ కాంప్లెక్స్‌లు - 2,50,000 (పంచాయతీ జనరల్ ఫండ్స్)
3. స్మశానవాటికలో హెడ్‌లు నిర్మాణం - 3,00,000
4. పక్కా పంచాయతీ భవనం - 5,00,000
5. మార్కెట్ యార్డు పక్కా షెడ్స్ నిర్మాణం - 5,00,000

ప్రజలకి ఏ విధమైన అసౌకర్యాలు లేకుండా మీ అందరి సహకారంతో అన్ని పనులు పూర్తి చేస్తానని హామినిస్తున్నాను.



ఉంటున్న అత్యధికులకు నష్టం చేస్తుంది. అమెరికా సంక్షోభ భారాన్ని ప్రవాసభారతీయులు కూడా మోస్తున్నారు, ధరలు పెరిగి, ఉపాధి కోల్పోయి ఇంటికి డబ్బులు పంపలేక, బ్యాంకు రుణాలు చెల్లించలేక సతమతమవుతున్నారు.

4. అసమానతలు పెరుగుతున్నాయి. వివిధ దేశాలు ముఖ్యంగా పేద-ధనిక దేశాల మధ్య అంతరాలు పెరుగుతున్నాయి. దేశాల్లోపల పేద, ధనిక తారతమ్యాలు పెరుగుతున్నాయి. ప్రపంచ జనాభాలో ఒక శాతం ధనికుల వద్ద 40శాతం ఆస్తులున్నాయి. దిగువనున్న 40శాతం జనాభా కేవలం 5శాతం లోపే ఆదాయం కలిగి ఉంది. వీరికి రోజుకి రెండు డాలర్ల లోపు ఆదాయమొస్తోంది. జాతి, లింగ, కుల వివక్షతలూ పెరుగుతున్నాయి. ఈ అసమానతల మూలంగా అశాంతి ప్రబలుతోంది. వామపక్ష ఉద్యమాలు లేనిచోట, ఉన్నా బలహీనంగా ఉన్నచోట ఇది అరాచకాలకు దారితీస్తోంది. నిరాశా, నిస్పృహలతో ఉన్న యువత ఉగ్రవాదం వైపు మళ్ళుతోంది. ఉద్యమాలు లేకుంటే ఉగ్రవాదం పెరుగుతుందని ఇటీవల పరిణామాలు రుజువు చేస్తున్నాయి. ఈ ఉగ్రవాద బూచిని చూపెట్టి పాలకులు న్యాయమైన ప్రజాతంత్ర ఉద్యమాలను అణచివేస్తున్నారు. ఇలా పరోక్షంగా ఉగ్రవాదం ప్రజా ఉద్యమాల విచ్ఛిత్తికి పాలకులకు సాధనంగా మారుతోంది.

పై లక్షణాలన్నీ సంక్షోభ చిహ్నాలే. దాన్నుండి బయటపడటానికి అమెరికా మన లాంటి దేశాలపై ఒత్తిడి తెచ్చి లాభపడుతోంది. సమాజ పురోగమనానికి ఆటంకంగా ఉన్న సంక్షోభాన్ని ఎదుర్కోడానికి కార్మికవర్గం పోరాటాలకు సిద్ధపడుతోంది. వీటినే వర్గపోరాటాలంటున్నాం. మార్క్సిస్టు సిద్ధాంతానికి ఇదే జీవం. వీటికీ కాలం చెల్లిందని పెట్టుబడిదారులు వాదిస్తూ వచ్చారు. రావడమే కాదు అన్ని మార్గాల ద్వారా ఆందోళనలను అడ్డుకుంటూ వస్తున్నారు. దానికి న్యాయవ్యవస్థను, మీడియాను సాధనాలుగా వాడుకుంటున్నారు. కాని పోరాటాలను వాయిదా వేయగలరే కాని అడ్డుకోవడం వారి వల్ల కాదని మరోసారి రుజువయింది. లాటిన్ అమెరికాలో సాగుతున్న పరిణామాలే ఇందుకు నిదర్శనం.

1. ఇరాక్‌పై నాలుగేళ్ళయినా యుద్ధం తగ్గుముఖం పట్టలేదు. దానికి వ్యతిరేకంగా అమెరికాలోనూ, ప్రపంచమంతా నిరసన సెగలు వీస్తున్నాయి. న్యూయార్క్ పట్టణంలోనే దాదాపు పదిలక్షల మంది ఊరేగింపు జరిపారు. బుష్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయ సేకరణలో 70శాతం ఓటేశారు. పాలస్తీనాలో ఇజ్రాయిల్ ఘాతుకాలకు ప్రతిఘటన పెరుగుతోంది. లెబనాన్‌లో హిజ్‌బుల్లాలు విజయం సాధించారు.

2. లాటిన్ అమెరికాలో సోవియట్ పతనం తర్వాత క్యూబా ఒంటరిపాటైంది. కాని ఈ శతాబ్దం తొలి నుండీ దానికి అనేక మంది మిత్రులు దొరికారు. వెనిజులా, బ్రెజిల్‌లతో పాటు కొత్తగా బొలీవియా, నికరాగువా, ఈక్వెడార్‌లలో వామపక్ష శక్తులు విజయం సాధించాయి. మెక్సికోలో వామపక్ష విజయాన్ని అడ్డుకోడానికి అక్కడ పాలకులు అమెరికా అండతో అడ్డగోలు పద్ధతులనుసరించి తిమ్మినిబమ్మిని చేసి గెలిచినట్లు ప్రకటించుకున్నారు. అమెరికా ఆధిపత్యాన్ని ఎదుర్కోడానికి వెనిజులా ఆధ్వర్యంలో ఏడుదేశాలు అర్జెంటైనా, ఈక్వెడార్, బొలీవియా, ఉరుగ్వే, పరాగ్వే, బ్రెజిల్ కలిసి బ్యాంక్ ఆఫ్ సౌత్‌ను ఏర్పాటు చేసుకున్నాయి. వెనిజులాలో ప్రయివేటురంగంలో ఉన్న ఆయిల్‌ఫీల్డ్సపై ప్రభుత్వం పట్టుపెంచుకుంది. బొలీవియాలో భూ సంస్కరణల అమలుద్వారా లక్షలాది ఎకరాలు పేదల ఆధీనంలోకొచ్చాయి. ప్రపంచీకరణకు ఎదురవుతున్న ప్రతిఘటనలో ఇదంతా భాగమే.

3. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల్లో కార్మికవర్గ పోరాటాలు విజృంభిస్తున్నాయి. ఫ్రాన్సు, నెదర్లాండ్స్‌లలో బడా కార్పొరేట్ రంగానికి అనుకూలంగా చేయాలనుకున్న యూరోపియన్ యూనియన్ రాజ్యాంగ సంస్కరణలకు చుక్కెదురైంది. ఉద్యోగాల్లో హైర్ అండ్ ఫైర్ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో కలసి కార్మికులు భుజం భుజం కలిపి పోరాడిన ఫలితంగా పాలకులు వాటిని వెనక్కి తీసుకోక తప్పలేదు. ఇటలీ, ఫ్రాన్సు, జర్మనీ, పోర్చుగల్, గ్రీసు వంటి దేశాల్లో ప్రయివేటైజేషన్‌కు వ్యతిరేకంగా పెన్షన్ ఫండును కాపాడుకోడానికి, సంక్షేమ చర్యల ఉపసంహరణకు వ్యతిరేకంగా, కనీస వేతనాల కోసం పెద్ద ఎత్తున సమ్మెలు జరిగాయి. చిలీలో విద్య ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించారు. సైప్రస్‌లో 2008 ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికల్లో ఒక కమ్యూనిస్టు మొదటిసారిగా దేశాధ్యక్షునిగా విజయం సాధించారు. ఇది యూరప్‌ను మలుపు తిప్పే పరిణామం. మన పక్కనే ఉన్న నేపాల్‌లో రాజరికాన్ని కూల్చి రిపబ్లిక్‌ను స్థాపించుకున్నారు. అంతేకాదు, అంతకన్నా ముఖ్యమైన పరిణామం మావోయిస్టులు, కమ్యూనిస్టులు కలసి ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు సాధించడం. ఇంకా పూర్తిస్థాయి ప్రభుత్వం ఏర్పడకున్నా దాని విజయం చారిత్రాత్మకమైందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. ఇది పక్కనే ఉన్న భారతీయులకు తప్పకుండా స్ఫూర్తిదాయకమవుతుంది.

వర్గపోరాటాల ద్వారా విజయం సాధించిన కార్మికవర్గం సోషలిజాన్ని నిర్మిస్తుంది. అదే మానవాళి విముక్తికి మార్గమని మార్క్స్ భవిష్యత్‌ను ఆవిష్కరించారు. సోవియట్ పతనం తర్వాత ఈ సిద్ధాంతాన్ని పెట్టుబడిదారులు ఎగతాళి చేస్తూ వచ్చారు. ఇంకెక్కడి

వార్తా పత్రికలు సీరియళ్ల వంటివి. నీకు పత్రిక అర్థం కావాలంటే జ్ఞానం ఉండాలి. ఆ జ్ఞానాన్ని అందించేవి కూడా పత్రికలే - వి.ఎస్.నైపాల్

స్వాతంత్ర్య దినోత్సవ
మరియు
ప్రజాశక్తి 28 వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు,శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ మరియు
ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

రమణ (డి.ఇ.ఇ)
మరియు సిబ్బంది

ఆర్.డబ్ల్యుఎస్. సబ్ డివిజన్
నర్సీపట్నం

స్వాతంత్ర్య దినోత్సవ మరియు
28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

బలిమెల ఘటనలో ప్రాణాలు
వదిలిన పోలీస్ అమర
వీరులుకు జోహార్....

విశాఖ జిల్లా పోలీస్



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులకు, మిత్రులకు,శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

పి. శ్యామలారాణి
ఎ.ఎస్.డబ్ల్యు.ఓ., నర్సీపట్నం

తాజుద్దీన్‌బాబా- నెంబర్-2
హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, నర్సీపట్నం

జె. రమణ
హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్,వేములపూడి

తెరుపల్లి సత్యన్నారాయణ
హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్,ఆనందనిలయం, పెదబొడ్డేపల్లి

ఎస్.జయప్రద
హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్,బాలికల హాస్టల్, నర్సీపట్నం

విశ్వేశ్వరరావు
హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్,నర్సీపట్నం నెం.1, హాస్టల్

హాస్టళ్ళ వెల్ఫేర్ ఆఫీసర్లు,
నర్సీపట్నంమండలం

సోషలిజమంటూ ఎద్దేవా చేశారు. కాని నేడు చైనా, వియత్నాం, క్యూబా సాధిస్తున్న అబివృద్ధి అందరినీ అశ్చర్యంలో ముంచెత్తుతోంది. చైనాలో పెట్టుబడిదారీ సంస్కరణలకు భిన్నంగా సోషలిస్టు మార్కెట్ ఎకానమీ సాగుతోంది. అది త్వరలోనే సూపర్ పవర్‌గా మారనుందని రాజకీయ పండితులు జోస్యం చెప్తున్నారు. దాన్ని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి సాధించాలని భారతీయ ఆర్థిక పండితులు సైతం ఒప్పుకుంటున్నారు. ఒకప్పుడు చైనా అంటేనే మండిపడేవాళ్ళు ఇప్పుడు చైనాతో స్నేహం చేయడానికి తహతహలాడిపోతున్నారు. ఇప్పుడు జరుగుతున్న ఒలింపిక్స్ క్రీడలు దాన్ని ఆదిపత్యాన్ని తలపింపచేస్తున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో వాటిని నిర్వహిస్తున్నారు. నిర్వహించడమే కాదు క్రీడల్లోనూ వారు అగ్ర భాగాన రాణిస్తున్నారు. మరో సోషలిస్టు దేశం క్యూబా ఈ ఒలంపిక్స్‌లో మన కన్నా ముందుంది. సోషలిజం విశిష్టతకు ఇంతకన్నా నిదర్శనం కావాలా? వియత్నాంలో పేదరికాన్ని గణనీయంగా తగ్గించారు. వరిధాన్యం ఉత్పత్తిలో రికార్డు సృష్టిస్తున్నారు. వైద్యరంగంలో క్యూబా సాధిస్తున్న విజయాలు అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతున్నాయి. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దేన్ క్యూర్ అన్న నానుడి ననుసరించి జబ్బు రాకముందే నివారణ చర్యలు చేపట్టడంలో క్యూబా ముందుభాగాన ఉంది. అనేక రకాల వ్యాక్సిన్లను వారు వాడకంలో పెట్టారు. అమెరికాలో కన్నా క్యూబాలో వైద్యం ఎంత చౌకో తెలుపుతూ అమెరికన్ రచయిత (9/11ఫారన్‌హీట్ తీసిన మైఖేల్ మూర్) ఏకంగా ఒక సినిమానే (సీకో) తీశారు.

పై అంశాలను పరిశీలించినప్పుడు కొన్ని విషయాలు మనకు స్పష్టమవుతాయి. 1. అనేక మంది అనుకున్నట్లుగా పెట్టుబడిదారీ విధానం శాశ్వతం కాదు. పైగా దాని అభివృద్ధి తాత్కాలికమని నేటి సంక్షోభం రుజువు చేస్తోంది. 1970-80లలో వచ్చిన సంక్షోభాన్ని ఎదుర్కోడానికి వారు శాస్త్ర, సాంకేతిక రంగాన్ని సాధనంగా చేసుకున్నారు. అది ప్రపంచీకరణకు దారితీసింది. తాత్కాలికంగా సోషలిజంపై పైచేయి సాధించారు. కాని దశాబ్దం కూడా నిండకముందే వారి నావ మునిగిపోవడం ఆరంభించింది. క్రమంగా అమెరికా ఆధిపత్యం దెబ్బతింటోంది. ప్రతిఘటన పెరుగుతోంది. ఈ పరిణామం ఏకధ్రువ ప్రపంచం నుండి బహుళధ్రువ ప్రపంచం దిశగా ప్రయాణిస్తున్నది. అమెరికా ఆధిపత్యాన్ని డబ్ల్యూటీవోలో ఇండియా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా వంటి దేశాలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాయి. ఈ దేశాలు చైనా, రష్యాతో కూడా కలసి 'బ్రిక్స్'గా ఏర్పడ్డాయి. మరోవైపు నాటోకి ప్రతిగా షాంఘై సహకార కూటమి రూపుదాల్చింది. ఇందులో రష్యా, చైనా ప్రధానపాత్ర పోషిస్తున్నాయి. ఇండియా ఈ రెండు కూటములతోనూ కలిసి వ్యవహరిస్తోంది. రెండు చోట్లా పరిశీలకుల హోదాతో పాల్గొంటున్నది. ఇండియా, రష్యా, చైనా చేయి కలిపితే ప్రపంచంలో బలాబలాలు గణనీయంగా మారుతాయి. అమెరికా అడ్డగోలు ఆధిపత్యానికి అడ్డుకట్ట పడుతుంది.

అయితే మన పాలకులు ఇందుకు సిద్ధపడతారా అన్నది ప్రశ్న. ఒకవేళ అందుకు పాలకులు సిద్ధపడకపోతే మన భవిష్యత్తు దృష్ట్యా అవసరమైతే పాలకుల్నే మార్చేసుకోవాలి. మన పాలకులకు వారి వారి ప్రయోజనాల రీత్యా అమెరికాతో అంటకాగటం అవసరం కావచ్చు. కాని ఆ అవసరం ప్రజలకు లేదు. ప్రజలకు ఏది మంచో అదే దేశానికి కూడా మంచిది. కాని పెట్టుబడిదారులకు ఏది మంచో అదే దేశానికి కూడా మంచిదని పాలకులంటున్నారు. ప్రజలకు, పాలకులకు మధ్య వైరుధ్యం ఇక్కడే ఉంది. వామపక్ష ఉద్యమాన్ని బలోపేతం చేయడం ద్వారానే ఈ వైరుధ్యాన్ని అధిగమించగలం. గతంలో ప్రపంచబ్యాంకు సంస్కరణలే రాష్ట్రానికి మేలు చేస్తాయని చంద్రబాబునాయుడుగారు రోజూ అదే పనిగా డబ్బా వాయించారు. చివరికి ఆ సంస్కరణలే ఆయన కొంప ముంచాయి. అధికారం నుండి దించేశాయి. అప్పటికిగానీ ఎక్కిన కిక్కు దిగలేదు. కమ్యూనిజానికి కాలం చెల్లిందని అదేపనిగా బాణీలూదిన ఆయన చివరకు ఆ కమ్యూనిస్టులతోనే చెలిమికి ఉవ్విళ్లూరుతున్నారు. మార్క్సిస్టులను బంగాళాఖాతంలో కలుపుతానని ప్రగల్భాలు పలికిన బెంగాల్ కాంగ్రెసు నేతలు ఆఖరికి అదే మార్క్సిస్టుల మద్దతుతో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పరచాల్సొచ్చింది. కమ్యూనిజానికి కాలం చెల్లిందని వాదించిన వారంతా ఇప్పుడు సంస్కరణలకు మానవత్వాన్ని జోడించడానికి నానా తంటాలు పడుతున్నారు. ప్రజల నుండి దూరం కాకుండా తమను తాము ఎలా కాపాడుకోవాలో ఆలోచిస్తున్నారు. దానికి ఎన్ని వేశాలు వేయాలో అన్నీ వేస్తున్నారు. అయినా సంస్కరణల పేరుతో ప్రజల ఊపిరి తీస్తున్న ఏపార్టీనీ ప్రజలు సహించడం లేదు. విద్యుత్ పోరాటం నుండి భూపోరాటం దాకా ప్రతిఘటన సాగిస్తూనే ఉన్నారు. ఎన్నికలు జరిగిన ప్రతిసారీ ప్రజలు మార్పును కోరుకుంటూ తీర్పునిస్తున్నారు. కొత్త గాలులు భారత తీరాన్నీ తాకుతున్నాయనడానికి ఇలాంటి నిదర్శనాలనేకం ఉన్నాయి.

చారిత్రక పరిణామ క్రమంలో వర్గపోరాటాలే అంతిమ విజయం సాధిస్తాయి. ఇది జోస్యం కాదు. శాస్త్రం. సోవియట్ యూనియన్ పడిపోయినంత మాత్రాన మార్క్సిస్టు సిద్ధాంతం తప్పుకాదు. 'సత్యమే శివం' సినిమాలో హీరో కమల్‌హాసన్ అన్నట్లుగా "తాజ్ మహల్ కూలిపోతే ప్రేమ నశించదు". పొయ్యి మీద సెగ ఎక్కువై అన్నం మాడిపోతే వంటశాస్త్రం తప్పని అనలేం. అలాగే ఒకదేశంలో అంతర్గత తప్పుల వల్ల సోషలిజం దెబ్బతిన్నంత మాత్రాన సోషలిజమే తప్పనడం చాల తప్పు. దీనికి ఎలాంటి శాస్త్రీయ ప్రాతిపదికా లేదు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు సోషలిజం అనివార్యతనే చాటిచెప్తున్నాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ తనను తాను కాపాడుకోడానికి ప్రపంచీకరణను ప్రపంచంపై రుద్దింది. తాత్కాలికంగా సంక్షోభ భారం నుండి ఒడ్డునపడ్డా రానున్న కాలంలో ఇదే ప్రపంచీకరణ మరో పెద్ద సంక్షోభానికి తెరలేపుతుంది. దానికి వ్యతిరేకంగా ఇప్పటి నుండే పోరాటాలూ ప్రపంచీకరణ చెందుతున్నాయి. వాటి ధాటికి ఈ వ్యవస్థ కుప్పకూలక తప్పదు. దాన్ని నివారించడం పెట్టుబడిదారీ వర్గం వల్ల కాదు.

రచయిత : సిపిఎం కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు

సాహిత్యం రెండు సార్లు చదివితే అర్థం కావచ్చు... కానీ వార్తా రచన ఒక్కసారికే అర్థం కావాలి. ఇదో కళ - క్రిల్ కొన్నోలీ

ప్రజాశక్తికి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఆశయాల కోసం జీవితాలనే త్యాగాలు
చేసిన ఎందరో మహానుభావులు
స్థాపించిన దిన పత్రిక "ప్రజాశక్తి"
అక్షర సత్యం కార్మిక, కర్షక, ఉద్యోగ,
ఉపాధ్యాయ సమస్యలను పత్రికల్లో
ప్రతిబింబించి బడుగు, బలహీన
వర్గాల పక్షాన నిలిచి 28 వసంతాలు
జరుపుకుంటున్న సందర్భముగా
ఇవియే మా శుభాకాంక్షలు



తెలియజేస్తూ...

మీ...

శ్రేయోభిలాషి, గాజువాక

ఉద్యమ పత్రికలతో సుందరయ్య అనుబంధం

"పత్రిక అంటే కేవలం ప్రచార సాధనమే కాదు- ఉద్యమ సంధాన కర్త కూడా"నన్న లెనిన్ సూక్తిని అక్షరాలా ఆచరించిన సుందరయ్య ఉమ్మడి పార్టీ రోజుల్లో కూడా కేంద్రంలో పీపుల్స్ పబ్లిషింగ్ హౌస్ నిర్వహణ, వనరుల సమీకరణ బాధ్యతలు చూసుకునేవారు.

తె.ర

దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్యకు తెలుగులో వెలువడిన కమ్యూనిస్టు పత్రికలన్నిటితోనూ అవినాభావ సంబంధముంది. తెలుగులో తొలి సోషలిస్టు పత్రికగా అధికారికంగా వెలువడిన 'నవశక్తి' స్థాపనలోనూ నిర్వహణలోనూ ఆయన పాత్ర వహించారు. వ్యాసాలు కూడా రాసేవారు. నవశక్తిని తీసుకురావడానికి అప్పటి నాయకత్వం మొత్తం ఎంతగానో శ్రమిస్తుండేది. అప్పట్లో చేత్తో తిప్పే అచ్చుయంత్రాన్ని అందరూ తిప్పుతుండేవారు. ఆఖరుకు చందాలు వంపించేందుకు కూడా నాయకులే స్టాంపులంటించేవారు. దీనిపై చలోక్తులు కూడా విసురుకునేవారట. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో పరిస్థితులు ప్రతికూలంగా మారడంతో నవశక్తిని మూసివేయాలని నిర్ణయించారు. ఒక క్రమపద్ధతిలో అప్పటి రాజాజీ ప్రభుత్వానికి ఏ మాత్రమూ అంతు పట్టకుండా దాన్ని మూసివేసి కంగు తినిపించారు.

తర్వాత బ్రిటిష్ వారి హయాంలో 'స్వతంత్ర భారత్' పత్రికను రహస్యంగా నిర్వహించి నడిపేవారు. మొదట విజయవాడకు సమీపంలోని కేసరిపల్లిలో ఒక తోటనుంచి తర్వాత పశ్చిమగోదావరి జిల్లాలో కాంగ్రెస్‌కు గట్టి సానుభూతిపరుడైన ఒక భూస్వామి ఇంటి నుంచి ఆ పత్రిక వెలువడింది. దాన్ని పట్టుకోవాలని బ్రిటిష్ పోలీసులు నానాతంటాలు పడినా సఫలం కాలేకపోయారు. నిర్వహణలో ముఖ్యపాత్రధారులైన కొండేపూడి లక్ష్మీనారాయణ, ఎల్.జోగారావులను ఒకసారి పోలీసులు పట్టుకుని చిత్రహింసలు పెట్టారు గాని పత్రిక ఆచూకీ తెలుసుకోలేక పోయారు.

తర్వాత ప్రజాశక్తి వారపత్రిక, దినపత్రిక మళ్లీ వారపత్రిక ఇలా నడిచాయి. ప్రభుత్వ దాడులు అనేక సార్లు విధ్వంసానికి దారితీశాయి. అయినా పత్రికను మళ్లీ కూడదీసుకోవడానికి, ఆర్థిక వనరులు సమకూర్చుకోవడానికి సుందరయ్య, మాకినేని బసవ పున్నయ్య, చండ్ర రాజేశ్వరరావు వంటివారు ఎంతగానో తోడ్పడ్డారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు హోరాహోరీగా తలపడిన

1952లో కమ్యూనిస్టు పార్టీ పక్షాల 'విశాలాంధ్ర' పత్రిక తీసుకురావడం గొప్ప రాజకీయ కర్తవ్యమైంది. తర్వాతి కాలంలో సిద్ధాంత విభేదాల కారణంగా 'జనశక్తి'ని ఏర్పాటు చేసుకున్నప్పుడు మరోసారి అదే కృషి జరిగింది.

జనశక్తి నగ్జలైట్ల వశమైనపుడు ప్రజాశక్తి వారపత్రికగా పున:ప్రారంభించారు. సుందరయ్య గారు రాష్ట్రానికి పూర్తిగా తిరిగివచ్చేశాక ప్రజాశక్తిలో అంతర్జాతీయ పరిణామాలను వారంవారం రాసేవారు. ఆయన కాలమ్ చాలా

లెక్కలోకి రాని బంగారు గనుల కన్నా ఓ వార్తాపత్రికే ఘనమైన బంగారు గని

-హెన్రీ వార్డ్ బీచెర్

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

27 వసంతాలు పూర్తి చేసుకుని 28వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలతో...

కొత్తపల్లి పద్మావతి సర్పంచ్
మరియు వార్డు మెంబర్లు
సీతానగరం పంచాయతీ అనకాపల్లి మండలం

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

27 వసంతాలు పూర్తి చేసుకుని 28వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలతో...

ఒనూరు కర్రన్న కార్యదర్శి

శిరగాం పంచాయతీ, అరకులోయ మండలం

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, అనధికారులకు, శ్రేయోభిలాషులకు ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి ప్రజాశక్తి వార్షికోత్సవ శుభాకాంక్షలు

కొర్రా నీలమ్మ
సర్పంచ్ - మాదల
అరకులోయ -మండలం

కొర్రా సన్యాసి
కాంగ్రెస్ నాయకుడు
మాదల పంచాయతీ

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, అనధికారులకు, శ్రేయోభిలాషులకు ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి ప్రజాశక్తి వార్షికోత్సవ శుభాకాంక్షలు



పలాసి సత్యారావు
వి. ఆర్. ఓ. రూడకోట

పలాసి కాంతమ్మ

పెదబయలు గ్రామం పెదబయలు మండలం

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ 28వ వసంతంలోకి అడుగిడిన శుభసందర్భంగా ప్రజాశక్తికి శుభాభినందనలతో...

ఎస్ లక్ష్మీ ప్రమీల
సర్పంచ్



ఎస్. కొండలరావు
సిపిఎం గనేరుపుట్ పంచాయతీ

బి. శాంతమ్మ
వి. ఆర్. ఓ.

బి. రాజారావు
ఉప సర్పంచ్

వార్డు మెంబర్స్

పి. బి. రజిని
ఎం. చిట్టిబాబు
కె. సత్తిబాబు
ఎం. లచ్చమ్మ
కె. అప్పలమ్మ
టి. మచ్చెకొండమ్మ
జె.విజయ్‌కుమార్

గనేరుపుట్ గ్రామపంచాయతీ హుకుంపేట మండలం

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, అనధికారులకు, శ్రేయోభిలాషులకు ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి ప్రజాశక్తి వార్షికోత్సవ శుభాకాంక్షలు



పూజారి అర్జున్ సర్పంచ్

మాడగడ పంచాయతీ అరకులోయ మండలం

క్రమబద్ధంగా వస్తుండేది. అప్పట్లో ప్రెస్‌క్లబ్‌లో ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన సిపిఐ నాయకుడు నీలం రాజశేఖరరెడ్డి కూడా సుందరయ్యలా ఏదైనా క్రమబద్ధంగా రాస్తే బావుంటుందనుకుంటున్నానని చెప్పారు! లీలగారు కూడా బెంగాలీ, మరాఠీ, హిందీ భాషలతో పరిచయమున్న కారణంగా ఆ పత్రికల నుంచి ఏవైనా వార్తలు అనువదించి ఇస్తుండేవారు.

జనశక్తి యాజమాన్యం పోయినప్పటికీ అచ్చు యంత్రం మాత్రం లీలా సుందరయ్య గారి పేరున వుండటంతో దాన్ని పశ్చిమ బెంగాల్ కమిటీకి విక్రయించారు. 1981లో బెంగాల్ కమిటీ పత్రిక గణశక్తి కోసం కొత్త యంత్రం కొంటూ ఈ పాత యంత్రాన్ని తీసుకుంటారా అని అడగడంతో మళ్లీ ప్రజాశక్తి దినపత్రిక పునరుద్ధరణ ఆలోచన వచ్చింది. అప్పుడు కూడా సుందరయ్య గారు పత్రిక స్థాపనకు చొరవ తీసుకున్నారు. వివిధ రకాల వనరులు సమకూర్చడంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. పత్రిక ప్రారంభ సభలోనూ పాల్గొన్నారు. 'మేము గతంలో ఏర్పాటుచేసుకున్న పత్రికలను ప్రభుత్వం ధ్వంసం చేసింది. అయినా మళ్లీ సమకూర్చుకోగలుగుతున్నాము. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం పొట్టనపెట్టుకున్న కార్యకర్తల ప్రాణాలు తిరిగిరావన్నదే మా బాధ' అని ఆయన 1981, ఆగష్టు 1వ తేదీన దినపత్రిక ప్రారంభసభలో ఆవేదనగా అన్నారు. ప్రజాశక్తి పత్రికను అందరికీ సంబంధించిన దినపత్రికగా నడపాలనే విషయంలో ఆయనకు చాలా పట్టుదల వుండేది. అందుకే పత్రికలో ఏయే అంశాలు ఎలా వుండాలనే దానిపై ఒక నోట్ కూడా సమర్పించారు. మోటూరు హనుమంతరావుగారు సంపాదక బాధ్యతలు చూస్తే మొదటిదశలో మేనేజిమెంటు అంశాలు సుందరయ్య చూసుకునేవారు.

పత్రిక అవసరాలకు పాత భవనం సరిపోవడం లేదని గుర్తించిన సుందరయ్య గారు నూతన సదుపాయాల కోసం అన్వేషణ మొదలెట్టారు. పార్టీతో సుదీర్ఘ అనుబంధమే గాక అయన పట్ల అపారమైన గౌరవం గల కాట్రగడ్డ శ్రీనివాసరావుగారి స్థలం అందుకు సరిపోతుందనే ఉద్దేశంతో ఆయనను అడిగి ఒప్పించారు. ఆ స్థలంలో భవన నిర్మాణానికి సంబంధించి బాధ్యులను ఎంపిక చేసి వారి పనిని నిరంతరం పర్యవేక్షిస్తూ వచ్చారు. రాజకీయ నిర్మాణ దక్షతలేగాక ఆయనలో సాంకేతికాంశాలను అర్థం చేసుకునే శక్తి, పట్టుదల కూడా మెండు. భవనంతో పాటే ఆఫ్‌సెట్ యంత్రాన్ని కూడా తెప్పించేందుకు కృషి చేశారు. ఆ యంత్రం విశేషాలను తెలుసుకోవడానికి వెళితే చక్కగా వివరించారు. అప్పటికి తెలుగులో ఏ దినపత్రిక ఆఫ్‌సెట్‌లో వచ్చేది కాదు. ఆ విషయమే రాస్తామంటే సుందరయ్యగారు వద్దని వారించారు. అతిశయోక్తులు అనవసరమన్నారు. కొత్త భవనంలో మూడంతస్తులుంటే పైకి, కిందికి కాగితాలు పంపుకోవడానికి తిరగనవసరం లేకుండా మధ్యలో రంధ్రం కొట్టించారు. అలాగే ఒకరోజు ఆయన వస్తూ వుంటే కిటికీల తలుపులు కొట్టుకునే అవకాశముందని గమనించారు. అంతే. ఆ మరురోజునే వాటిని మధ్యలో కోయించి మడిచే ఏర్పాటుచేశారు. పత్రికా నిర్వహణలో కార్మికులకు వీలైనంత సదుపాయం కలిగించే విధంగా ఆయన ఆలోచించేవారు. అదే సమయంలో బాధ్యతల నిర్వహణలోనూ ఫలితాల సాధనలోనూ రాజీ పడేవారు కాదు. ముద్రణా రంగంలో వచ్చే సాంకేతిక మార్పులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేసేవారు.

ప్రజాశక్తి మాత్రమే కాక సుందరయ్య గారికి తెలుగు పత్రికల వికాసం పట్ల ప్రత్యేకాసక్తి వుండేది. ఆంధ్రప్రభ ప్రారంభ సంచికలో అభినందనలు తెల్పినవారిలో ఆయనొకరు. విజయవాడ ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు విరాళాలు సేకరిస్తూ పాత్రికేయులు సంకోచంగా వెళ్లి అడిగితే వెంటనే స్పందించి అందరికన్నా ఎక్కువగా సహాయం చేశారు. అన్ని పత్రికలనూ క్షుణ్ణంగా చదువుతూ అవసరమైనవి వెంటనే రాసి పెట్టుకునేవారు. అలాగే కొత్త పత్రికల ఏర్పాటుకు సంబంధించిన వనరులు, సాంకేతిక ఏర్పాట్లను ఎప్పటికప్పుడు తెలుసుకుంటుండేవారు. పత్రికలలో వుపయోగించే పదాలు, శైలి, అనువాదం వంటివాటిని శ్రద్ధగా పరిశీలిస్తూ కొన్నిసార్లు విమర్శలు చేసేవారు. చైనా పర్యటన సందర్భంలో అక్కడి మార్పులను స్వయంగా పరిశీలించి వచ్చిన సుందరయ్య 1984, అక్టోబర్ 1వ తేదీన చైనా విప్లవ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక తీసుకురావడానికి ప్రత్యేకంగా సూచనలు చేశారు. ఆ సందర్భంలో డెంగ్ సియావో పింగ్ స్పిరిచ్యువల్ డెవలప్‌మెంట్' అని వాడిన పదానికి తెలుగులో ఏమి వాడాలనే దానిపై చర్చ చేసి చివరకు బౌద్ధికాభివృద్ధి అన్న మాటను ఖాయం చేశాం. ఒక సందర్భంలో విజయవాడలో విపరీతంగా కామెర్లు వ్యాపించి ప్రజాశక్తి సిబ్బందిలో అత్యధికులు రాలేని స్థితి ఏర్పడింది. ఆ విషయం తెలిసిన సుందరయ్య సంపాదక వర్గం అడగక పోయినా తనే చొరవ తీసుకుని పార్టీ బాధ్యులైన పాటూరి రామయ్య, వి.శ్రీహరి వంటి వారిని సహాయంగా పంపించారు. ఇలా ఆయన పత్రిక పట్ల చూపించిన శ్రద్ధాసక్తులకు ఎన్ని ఉదాహరణలైనా ఇవ్వొచ్చు. అదే సమయంలో పత్రిక సంపాదక వ్యవహారాలకు సంపాదించి ఎప్పుడూ లేనిపోని జోక్యం చేసుకునే వారు కాదు. పత్రిక మేనేజిమెంటు బలహీనంగా వుండటం గమనించిన సుందరయ్య ఎప్పుడో విశాలాంధ్రలో ముఖ్యపాత్ర వహించి తర్వాత సినిమా రంగంవైపు వెళ్లిన సీనియర్ నాయకుడు గొల్ల రాధాకృష్ణమూర్తిని ఒప్పించి తీసుకొచ్చి మళ్లీ బాధ్యతలు అప్పగించారు. అనారోగ్యంతో మద్రాసులో వున్న రోజుల్లో కూడా క్రమం తప్పకుండా ప్రజాశక్తి చదువుతూ స్పందిస్తూ వుండేవారు. "పత్రిక అంటే కేవలం ప్రచార సాధనమే కాదు- ఉద్యమ సంధాన కర్త కూడా"నన్న లెనిన్ సూక్తిని అక్షరాలా ఆచరించిన సుందరయ్య ఉమ్మడి పార్టీ రోజుల్లో కూడా కేంద్రంలో పీపుల్స్ పబ్లిషింగ్ హౌస్ నిర్వహణ, వనరుల సమీకరణ బాధ్యతలు చూసుకునేవారు. ప్రజాశక్తి పత్రిక నిలదొక్కుకున్న తర్వాత ఆయన రాజకీయ పుస్తకాల ముద్రణపై దృష్టి పెట్టారు. వంద అంశాలను గుర్తించి వాటిపై పుస్తకాల ప్రచురణకు పథకం సిద్ధం చేశారు. కొన్ని తీసుకొచ్చారు కూడా. ప్రజాశక్తితో పాటు విశాలాంధ్ర బుక్‌హౌస్‌ను కూడా తప్పక సందర్శిస్తుండేవారు.

'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' పిలుపునిచ్చిన సుందరయ్య తెలుగుభాషా సాంస్కృతిక పునర్వికాసంలోనూ ముందు నిలిచారు. ఆ విధంగా సామ్యవాద సిద్ధాంత వరంగానే గాక సాంస్కృతికంగానూ ఆయనకు పత్రికాభివృద్ధి పట్ల, ప్రచురణ పట్ల గొప్ప ఆసక్తి వుండేది. అది ఆఖరి వరకూ కొనసాగడం అసాధారణమైన విషయం.

ఏదైనా తెలుసుకుంటే వెంటనే ఒక చోట రాసుకో - చార్లెస్ డికెన్స్

Prajasakti 28th Years Celebration Greetings...



Hon President	: K.V.J.MURTHY	H.O.	:	5576727
President	: PEELA APPALARAJU	Stand	:	2559199
Secretary	: PEDIRED APPALARAJU			2565672
Treasurer	: K.NAGESWARA RAO	B.O.	:	2521364

VISAKHAPATNAM LORRY OPERATORS WELFARE ASSOCIATION

(Regd. No. 968/90)

HEAD OFFICE : Shop No. A-13, Janatha Complex, Opp. Municipal Stadium, Visakhapatnam - 530 001
LORRY STAND : Gnanapuram, Visakhapatnam - 530 004

28 Years Celebration Greetings...

Phones : 0891-2563653 (O)
0891-2755360 (R)
Fax : 0891-2567903
Cell : 98481 94702
E-mail : dvsubbarao123@rediff.mail.com

Off : "ASHRAM",
D.No. 14-37-16/1
Gokhale Road,
Visakhapatnam - 530 002

D.V.SUBBA RAO
Advocate

Res : "SOMAYAJI"
D.No. 7-22-3,
Sanjeevayyanagar,
Visakhapatnam - 530 023

Prajasakti 28th Years Celebration Greetings...



K.ANANTHA RAO

Special Class Contractor, Amadalavalasa, Srikakulam.

జెఎన్ఎన్‌యుఆర్ఎంలో అగ్రగామి విశాఖి

జెఎన్ఎన్‌యుఆర్ఎంలో విశాఖపట్నం దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా ఉంది. ఈ పథకం ప్రారంభమై నేటికి మూడున్నరేళ్లు. ఇప్పటివరకు *17* ప్రాజెక్టులు మంజూరయ్యాయి. మరిన్ని ప్రాజెక్టులు మంజూరుకావల్సివుంది.

జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మిషన్ (జెఎన్ఎన్‌యుఆర్ఎం)లో విశాఖ దక్షిణ భారతదేశంలోనే అగ్రగామిగా ఉంది. 2005 డిసెంబరు 3న ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఈ పథకాన్ని ప్రారంభించారు. నగరాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు భారీగా నిధులు అవసరం. పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చుకోవడం ఒక్క స్థానిక సంస్థల వల్ల సాధ్యంకాదు. దీన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం జెఎన్ఎన్‌యుఆర్ఎం పథకానికి రూపకల్పన చేసింది. ఈ పథకం కింద ఏడేళ్లలో లక్ష కోట్ల రూపాయలతో నగరాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నది లక్ష్యం. ఇందులో రూ.50వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు రూ.25వేల కోట్లు, స్థానిక సంస్థలు రూ.25వేల కోట్లు సమకూర్చుకోవాలి.

జెఎన్ఎన్‌యుఆర్ఎం పథకాన్ని ప్రారంభించి ఇప్పటికి మూడున్నరేళ్లు. ఈ పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచీ జివిఎంసి దీనిపై దృష్టి పెట్టి, ఫలితాన్ని రాబట్టింది. జూన్ నెలాఖరునాటికి జెఎన్ఎన్‌యుఆర్ఎం కింద జివిఎంసికి 17 ప్రాజెక్టులు మంజూరయ్యాయి. ఈ ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.1575.76కోట్లు. ఇందులో అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ గవర్నెన్స్(యుఐజి) కింద పది ప్రాజెక్టులు(అంచనా వ్యయం రూ.1159.20కోట్లు), బేసిక్ సర్వీసెస్ ఫర్ అర్బన్ పూర్ (బిఎస్‌యుపి) కింద ఏడు ప్రాజెక్టులు(రూ.416.56కోట్లు) ఉన్నాయి.

జివిఎంసి సిద్ధం చేసిన మరో 11 ప్రాజెక్టులు వివిధ దశల్లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వద్ద పరిశీలనలో ఉన్నాయి. వీటి అంచనా మొత్తం రూ.2,044.97కోట్లు. ఇందులో యుఐజి ప్రాజెక్టులు ఎనిమిది కాగా వీటి అంచనా మొత్తం రూ.1422.74కోట్లు. బిఎస్‌యుపి ప్రాజెక్టులు మూడు కాగా, వీటి అంచనా మొత్తం రూ.622.23కోట్లు. ఇవి కాకుండా రూ.2,207.24కోట్లతో మరో 14 ప్రాజెక్టుల్ని (యుఐజి కింద రూ.1290కోట్లతో పది ప్రాజెక్టులు, బిఎస్‌యుపి కింద రూ.917.24కోట్లతో నాలుగు ప్రాజెక్టులు) జివిఎంసి రూపొందిస్తోంది.

జెఎన్ఎన్‌యుఆర్ఎం కింద జివిఎంసికి 15,320 ఇళ్లు మంజూరయ్యాయి.

షరతులు...

1. తెల్లరేషన్ కార్డు ఉండాలి.
2. గతంలో ఏ పథకం కిందా ఇల్లు పొంది ఉండకూడదు.
3. పూరిపాకల్లో నివాసముంటున్న వారికి మొదటి ప్రాధాన్యత.
4. స్థానికులై ఉండాలి.

రాజకీయవేత్త ఎప్పుడూ ప్రజలముందూ, పాత్రికేయుల ముందూ సహనాన్ని కోల్పోకూడదు.
-క్రిస్‌బెల్ సాంక్రస్ట్.

పియుఎస్ భాస్కరరావు

28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అభివృద్ధి పథంలో

పెదతీనార్ల గ్రామపంచాయతీ



చెంగల వెంకట్రావు

గోసల తాతారావు
మండల టి.డి.పి. ప్రధాన కార్యదర్శి

గోసల అప్పలనర్సి
సర్పంచ్

వార్డుమెంబరు

అర్జిల్లి పూసపాటి	కోడ శ్రీను
కొవిరి మాధవ	మైలపల్లి రాజులమ్మ
మైలపల్లి నూకాలమ్మ	మైలపల్లి శ్రీనివాస్
కారే కొండలరావు	చెల్లూరి రమణమ్మ
మేరిగి గంగరాజు	మైలపల్లి నూకరాజు (వైస్ ప్రెసిడెంట్)

జి.కృష్ణ గ్రామపంచాయతీ కార్యదర్శి

28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అభివృద్ధి పథంలో

చినతీనార్ల గ్రామపంచాయతీ

నక్కపల్లి మండలం, విశాఖ జిల్లా

శ్రీ కొణతాల రామకృష్ణ

కంబాల అమ్మోరియ్య
జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి

కంబాల రాజారావు
సర్పంచ్

కోశెట్టి రమణమ్మ ఉపసర్పంచ్

జి.కృష్ణ గ్రామపంచాయితీ కార్యదర్శి

మరియు సభ్యులు

అభివృద్ధి కార్యక్రమాలు : (1) అర్హత గల పేదలందరికి ఇందిరమ్మ ఆదర్శ గ్రామంలో పక్కా ఇళ్ళు మంజూరు (2) విద్యుత్ లేని ఇండ్లకు విద్యుత్ మీటర్లు (3) 150 మందికి సుమారుగా పింఛన్లు మంజూరు. (4) ఎగుదలపేట గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించుట. (5) రెండు లక్షల రూపాయలతో మంచినీరు బోర్లు వేయించుట. (6) 2.80 వేల రూపాయలతో పాఠశాల భవనం నిర్మించుట (7) 75 వేలతో పాఠశాల వద్ద వంట షెడ్డు నిర్మించుట

28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సిహెచ్.బి.అగ్రహారం గ్రామపంచాయతీ



ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ
మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ
28వ వసంతంలోకి అడుగిడిన
శుభసందర్భంగా
ప్రజాశక్తికి శుభాభినందనలతో...

వెదుళ్ళ పాపారావు
సర్పంచ్

మానివెల్తి మంగ ఉపసర్పంచ్	డి.సత్యనారాయణ గ్రామ పంచాయితీ కార్యదర్శి
సియింబారపు అప్పారావు	వెదుళ్ళ వరహాలమ్మ
వెదుళ్ళ అప్పారావు	దేశెట్టి సత్తిబాబు
ఉప్పలపు పెదమ్ములు	మాదాబత్తుల బాబురావు

షేక్ నాగుర్

28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అభివృద్ధి పథంలో

ఎన్.నర్సాపురం గ్రామపంచాయతీ

శ్రీ కొణతా రామకృష్ణ

చొప్పా అప్పారావు
కాంగ్రెస్ పార్టీ నాయకులు

వియ్యపు సత్యవేణి
సర్పంచ్

వార్డుమెంబర్లు

కండిపల్లి నూకాలమ్మ (వైస్ ప్రెసిడెంట్)

త్రిపురాల సూరిబాబు	మనబాల అప్పయమ్మ
చొప్పా లోవరాజు	చొప్పా గంగమ్మ
తోట నర్సింగరావు	పల్లా లక్ష్మి
వియ్యపు తాతారావు	

సిహెచ్.కొండలరావు గ్రామపంచాయతీ కార్యదర్శి

హౌసింగ్ రంగంలో మరో సంచలనం

ఎస్‌విఆర్ విల్లాస్

ఎంతటి మహా కట్టడానికైనా ప్రారంభం సామాన్యంగానే ఉంటుంది. అల్లంతదూరంలో పరవళ్లు తొక్కే సెలయేరు.. గర్జించే సముద్రంగా రూపుదాలుస్తుంది. నిన్న నాటబడిన ఒక చిన్న మొక్క కాలక్రమంలో మహావృక్షంగా ఎదుగుతుంది. చరిత్రలో ఏ మహా ప్రస్థానాన్ని గమనించినా, ఏ విజేతల పేజీలు తిరగేసినా మనకి అర్థమయ్యే విషయం ఇదే.. అద్భుతమైన, అనితర సాధ్యమైన ఫలితాలను అందుకున్న ఏ వ్యాపార ప్రస్థానమైనా పయనించేది ఆ దారిలోనే...

ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ యవనికపై తనదైన ముద్రతో విజయపథంలో దూసుకుపోయిన ఒక అసామాన్య ప్రతిభాశాలి నిలబెట్టిన అద్భుతం పేరే ఎస్‌విఆర్ గ్రూప్. తన దూరదృష్టితో భావి వ్యాపారవేత్తలకు పాఠ్యాంశం అనదగ్గ విజయాన్ని సొంతం చేసుకున్న ఎస్‌వి రమణ (ఎస్‌విఆర్), అంచెలంచెలుగా ఎదిగిన వ్యక్తి. 1999 నుంచి నేటి వరకూ ఎన్నో ముఖ్యమైన మజిలీల్లో విజయకేతనం ఎగరవేస్తూ పయనమైన.. ఎస్‌విఆర్ ప్రగతి పథం ప్రయాణంలో అత్యంత కీలకమైన సంవత్సరంగా 2008ని పేర్కొనవచ్చు. ఇన్నాళ్లు చేపట్టిన ప్రాజెక్టులు, కార్యక్రమాలు ఒక ఎత్తైతే, ఈ సంవత్సరం చోటు చేసుకోనున్న సరికొత్త వెంచర్లు నభూతో అన్న రీతిలో హౌసింగ్ రంగంలో మకుటాయమానంగా నిలుస్తుందనడంలో ఎటువంటి సంకోచమూ లేదు.

నానాటికి తరిగిపోతున్న భూమి, అనునిత్యం పైపైకి ఎగబాకుతున్న ధరలు.. సామాన్యునికి సొంత ఇంటి కల కలగానే మిగిలిపోయే సంక్లిష్ట స్థితి ప్రస్తుతం నెలకొంది. అనూహ్యంగా పెరిగిపోతున్న ముడి సరుకుల ధరలతో సామాన్యుడు విలవిల్లాడిపోతున్నాడు. దీంతో ఎటుచూసినా అనిశ్చితి, అసంతృప్తి. ఈ తరుణంలో నిద్రావస్థలోని కలల సౌధాన్ని సొంతం చేసుకునే దిశలో సామాన్యుల పక్షాన నిలబడుతూ చక్కని ప్లానింగ్‌తో పటిష్టమైన అడుగులు వేస్తూ.. అద్భుతమైన పరిసరాల్లో ఎస్‌విఆర్ గ్రూపు అందిస్తున్న అరుదైన అద్భుతం పేరే ఎస్‌విఆర్ విల్లాస్. విలాసవంతమైన ఆవాసం ఎలా ఉండాలని ఆశిస్తామో దానికి ప్రతిరూపంలా నిలిచే నిలువెత్తు వాస్తవమే ఎస్‌విఆర్ విల్లాస్. సువిశాలమైన స్థలంలో సొంత ప్రహరీ గోడతో రెండంతస్తుల్లో ఠీవిగా నిలబడే గృహాలు విల్లాస్‌లో దర్శమివ్వనున్నాయి. అత్యున్నత స్థాయి సాంకేతిక ప్రమాణాలతో అందంగా, హుందాగా, సకల సౌకర్యాలతో రూపుదిద్దుకుంటుంది ఎస్‌విఆర్ విల్లాస్. విలాసవంతమైన గృహాన్ని కోరుకునేవారికి సరైన ఎంపిక అని చెప్పొచ్చు. పేరెన్నికగల ఆర్కిటెక్టుచే డిజైన్ చేయించి, అపార అనుభవంగల ఇంజనీర్ల పర్యవేక్షణలో తయారు కానున్న విల్లాస్ విశాఖ నగరానికే తలమానికం కానుంది. ఎంపిక చేసిన అద్భుత లోకేషన్లలో సుమారు 100 విల్లాస్‌లు ఏర్పాటు కానున్నాయి. భూతల స్వర్గం అనదగ్గ విశాఖ-భీమిలి బీచ్‌రోడ్డుకి చేరువలో ఉప్పాడ గ్రామ పరిధిలో 100 యూనిట్లు ప్రణాళికాబద్ధమైన డెవలప్‌మెంట్స్‌కి కేంద్ర బిందువునదగ్గ ఈ ప్రాంతం ఎంపికలోనే తన దూరదృష్టిని చాటుకున్న ఎస్‌విఆర్ విశాఖలో హౌసింగ్ రంగ ముఖ చిత్రాన్ని మార్చనున్నదనడంలో ఎటువంటి అతిశయోక్తీలేదు. కమిట్‌మెంట్ ఆయుధంగా, దైవభక్తి ఆలంబనగా, సేవా భావమే తన అంతరంగంగా ప్రగతి ప్రయాణం సాగిస్తున్న ఎస్‌విఆర్ విజయాల బాటలో సరికొత్త అధ్యాయాలు, మరిన్ని సంచనాలు నమోదుకానున్నాయి. మరెన్నో మంచి ప్రాజెక్టులకు, భావి ప్రణాళికలకు బెంచ్‌మార్క్ ఇయర్‌గా 2008 నిలుస్తుందనడంలో అతిశయోక్తిలేదేమో.

ప్రసాద్
వేపగుంట విలేకరి

విజయానికి చాలా దగ్గర్లో ఉన్నప్పుడే చాలామంది వెనుకంజవేస్తారు. ఆఖరిక్షణాల్లో చేతులెత్తేసారు. గెలుపు ఇంకా ఒక్క అడుగుదూరంలో ఉందనగా వెనుదిరుగుతారు. -హెచ్ఎస్ పెరాట్

Prajasakti
28th Years
Celebration Greetings...

THE INDIAN NAVY CIVIL EMPLOYEES' CO-OPERATIVE SOCIETY LTD., NO.B.1107

Naval Base, Visakhapatnam-14. Ph: 2592661, 2578000 Ex. 2661

SOCIETY STATUS AS ON 31-03-2008

Members	:		10131
Members Share Capital	:	Rs.	8,65,02,877
Thrift Deposit	:	Rs.	12,92,10,996
Reserve Fund	:	Rs.	2,53,04,518
Fixed Deposits	:	Rs.	32,53,59,185
Recurring Deposits	:	Rs.	1,14,20,763
Loans to Members	:	Rs.	58,26,72,333
Profit (2007-2008)	:	Rs.	7,19,725
Interest of Deposits	:		10%
Interest on Loans	:		11.5%

Society Schemes :

1. Rs. 65,000/- assistance to the families of the deceased member under DCRB Scheme
2. Rs. 3 Lakhs Accidential Risk Coverage to members under personell Accident Policy
3. Mediclaim Policy for Rs. 15,000/- to members and their families
4. Scholarships to Meritorious Childrens
5. Rs. 30,000/- Special Scholarship to State Rankers

BOARD OF MANAGEMENT

Sri G.MOHANA RAO President

Sri P.Jagga Rao	Vice President	Sri K.Phani Babu	Secretary
Sri R.Venkata Rao	Directror	Sri G.Naidu Babu	Asst. Secretary
Sri V.Venkata Rao	Directror	Sri D.V.S.K.Sharma	Treasurer
Sri L.Gregory	Directror	Sri T.Surinarasimhulu	Directror
Sri Y.Sivaji	Directror	Sri A.Suri Babu	Directror
Sri V.Suresh Kumar	Directror	Sri P.Pavan	Directror
Sri A.Naveen Kumar	Directror	Sri Ansarvali	Directror

ప్రజాశక్తిమంతుడు బొమ్మారెడ్డి

సంస్కరణల వివాహాలు చేయడంలో కూడా బొమ్మారెడ్డికి ప్రత్యేకత ఉంది. ఆయన చేతులమీదుగా దండల పెళ్లిళ్లు చేసుకున్న జంటలు వందల్లో ఉన్నారు. తన పిల్లలకూ సంస్కరణ వివాహాలు చేశారాయన. నిర్మలమైన చిరునవ్వుతో ప్రతి ఒక్కరినీ పలుకరించే మానవీయుడు.

'ప్రజాశక్తి'కి ఆయనో శక్తి! అందుకేనేమో ప్రజా'శక్తిమంతుడు' అని పాత్రికేయులు ఆయనను పిలిచారు. ప్రజాశక్తితో జీవితం చరమాంకం వరకూ అనుబంధం పెంచుకున్న వ్యక్తి బొమ్మారెడ్డి. అసలు పేరు వెంకటేశ్వరరావు అయినా... అందరికీ ఆయన బొమ్మారెడ్డిగానే తెలుసు. అనేక అమూల్యమైన గ్రంథాలను అనువదించి తెలుగు పాఠకలోకానికి అందించారు. జర్నలిస్టుల్లో నార్ల వెంకటేశ్వరరావుకు ప్రత్యేక స్థానం ఉంది. ఆయన మరణానంతరం నెలకొల్పిన 'నార్ల విశిష్ట జర్నలిస్టు అవార్డు' తొలి సంవత్సరమే బొమ్మారెడ్డికి లభించిందంటే పత్రికా రంగంలో ఆయన కృషి ఏ స్థాయిదో అర్థమవుతోంది.

రాజకుమారి

తొలితరం పాత్రికేయునిగా, విరామం ఎరుగని విలక్షణ సంపాదకులుగా 52 ఏళ్లు పనిచేసిన ప్రజాశక్తిమంతుడు బొమ్మారెడ్డి. అందరికీ బొమ్మారెడ్డిగానే సుపరిచితులైన ఆయన పూర్తి పేరు బొమ్మారెడ్డి వెంకటేశ్వరరావు. కమ్యూనిస్టు ఉద్యమ పత్రికలతో ఆయనకు విడదీయరాని అనుబంధం ఉంది. తెలుగు జర్నలిజానికి కొత్త ఒరవడి దిద్దిన తాపీ ధర్మారావు గారి సహచర్యంలో జర్నలిస్టుగా రూపుదిద్దుకోవడం బొమ్మారెడ్డికి కలిసొచ్చిన గొప్ప అవకాశం. 1945లో ప్రజాశక్తి దినపత్రికగా మొదలైనప్పుడు ఆయన సబెడిటర్‌గా చేరారు. అప్పటి నుండి 1997 వరకు ఒకే పత్రికలో కొనసాగడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. మద్దుకూరి చంద్రశేఖరరావు, ఆ తర్వాత మోటూరు హనుమంతరావు సంపాదకత్వం లేదా సారథ్యంలో అనేక బాధ్యతలు నిర్వర్తించారు.

బొమ్మారెడ్డి స్వగ్రామం కృష్ణాజిల్లా తేలప్రోలు. ప్రాథమిక విద్య అక్కడే చదివారు. చెన్నయ్‌లో బి.ఎ పట్టా పొందారు. 1942లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం ఎత్తివేయడంతో తొలిసారి పార్టీ పెద్దఎత్తున ప్రచారం చేపట్టడానికి, ఉద్యమాలు నిర్వహించడానికి ఆస్కారం కలిగింది. అందులో భాగమే ప్రజాశక్తి ఆవిర్భావం. బొమ్మారెడ్డి వార్తలు పంపుతూనే ఆ క్రమంలో ముందుకొచ్చి ప్రజాశక్తిలో చేరారు. 1946లో తెలంగాణా పోరాటం ప్రారంభం కావడంతో పరిస్థితి మారిపోయింది. ఆ తర్వాత ప్రకాశం ఆర్డినెన్స్ వచ్చి భయంకర నిర్బంధం తాండవించింది.

వార్త ఆకర్షణీయం, వైవిధ్యభరిత చరిత్రగా ఉంటుంది. చరిత్ర వార్త ముందు వెలవెలబోయే ప్రతిబింబమే.

-మార్క్ ట్వైన్

28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అభివృద్ధి పథంలో

బుచ్చిరాజుపేట గ్రామపంచాయతీ

శ్రీ కొణతాల రామకృష్ణ



కొల్లి బంగారి
సర్పంచ్,

వీసం రామకృష్ణ
డి.సి.సి.బి. డైరెక్టర్

గొర్ల అప్పారావు ఉపసర్పంచ్

వార్డు సభ్యులు

కొల్లి శ్రీను	మాసా చంటమ్మ
గొర్ల నాగేష్	నల్లమంటి నాగేష్
కొల్లి రమణ	మానివెల్లి సాయిలక్ష్మి
యలమంచిలి లక్ష్మి	

సిహెచ్. కొండలరావు గ్రామపంచాయతీ కార్యదర్శి

28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

పెనుగొల్లు గ్రామపంచాయతీ



ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ
మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ
28వ వసంతంలోకి అడుగిడిన
శుభసందర్భంగా
ప్రజాశక్తికి శుభాభినందనలతో...

గోరింట్ల సత్తిబాబు
(ఆషా) సర్పంచ్

భీమరాజు వరహాలమ్మ ఉపసర్పంచ్

వార్డుమెంబర్లు

సారిపిల్లి కాసులమ్మ	ఉద్దండం గోపాలకృష్ణ
మొల్లి అప్పల సత్యనారాయణ	ఉప్పలూరి నాగేశ్వరరావు
విసరపు నూకాలమ్మ	వెదుళ్ళ నాయుడు
కొవ్వూరు పెద సత్యనారాయణరాజు	అన్నం అప్పలనాయుడు
	బంగారి రాజు
	మందా అన్సారీ (సెక్రటరీ)

అభివృద్ధి కార్యక్రమాలు: (1) ఎస్.జి.ఆర్.వై. 70లక్షలతో సి.సి.రోడ్డు (2) 12వ ఫైనాన్స్ నిధులతో పైపులైను 1.60 లక్షలతో 500 కోలనీ. పింఛన్లు 194కు (3) ఎస్.సి.కోలనీ మైనర్ రిపేర్స్ 50 వేలు 10 ఇళ్ళు నిర్మాణం

28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అభివృద్ధి పథంలో

పెదబోదిగల్లం గ్రామపంచాయతీ

శ్రీ కొణతాల రామకృష్ణ

వీసం రామకృష్ణ
డి.సి.సి.బి. డైరెక్టర్
నక్కపల్లి

ఆశాబీబీ
సర్పంచ్
సెల్: 9290550286

వార్డు సభ్యులు

ఎస్.కె.బాబ్జి ఉపసర్పంచ్		ఎస్.వరహాలు గ్రామ పంచాయితీ కార్యదర్శి
యలమంచిలి రమణ ఎం.డి. హాజమ్ గపూర్ బీబీ	ఖాదర్ వల్లీ కాలీషా బేగం	కుందూరు సింహాచలం సున్నీ మదినా

అభివృద్ధి కార్యక్రమాలు : (1) ఎస్.సి.కాలనీ మందు 60 వేల రూపాయలతో సి.సి.రోడ్డు నిర్మాణం (2) రామకృష్ణాపురం నందు మంచినీరు కొళాయిలు ఏర్పాటు (3) చినబోదిగల్లం గ్రామంలో 2 లక్షల రూపాయలతో సి.సి.రోడ్లు నిర్మాణం

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ 28వ వసంతంలోకి అడుగిడుతూ శుభసందర్భంగా ప్రజాశక్తికి శుభాభినందనలతో...

రామయ్యపట్నం గ్రామపంచాయతీ



పోలిశెట్టి వీరన్ననాయుడు
(మిలటరీ నాయుడు)
సర్పంచ్

దూది వరలక్ష్మి ఉపసర్పంచ్

వార్డుమెంబర్లు

పోలిశెట్టి గోవిందరావు	మేడిబోయిన నాగియ్యమ్మ
శెలంశెట్టి వెంకటరత్నం	ఈసరపు అప్పియ్యమ్మ
పోలిశెట్టి సత్యనారాయణ	నేదూరి అర్జున
మామిడి మహలచ్చాలు	మేరీజోన్స్ కార్యదర్శి

అభివృద్ధి కార్యక్రమాలు: (1) 80 వేలుతో 2 సి.సి.రోడ్లు (2) 25 వేలతో 1 మెటల్ రోడ్డు (3) 5 లక్షలుతో 1 గ్రావెల్ రోడ్డు (4) పింఛన్లు-170 (5) కోలనీ-226) (6) అండర్ గ్రౌండు డ్రైనేజ 5 లక్షలతో నిర్మాణం. (7) దోబిగా వెల్ 1.5 లక్షలుతో నిర్మాణం

ప్రజాశక్తిని కూడా ఆ దమనకాండ విధ్వంసం చేసింది. ఎందరో బలైనారు. చెక్కుచెదరకుండా నిలబడినవారిలో బొమ్మారెడ్డి ఒకరు. ఇలాంటి నిర్బంధాల మధ్యనే 'జనత పక్ష పత్రిక'లోనూ 'జనవాణి' వారపత్రికలోనూ చైనా-భారత్ సరిహద్దు వివాదం సందర్భంగా కొనసాగిన నిర్బంధ కాలంలో 'జనశక్తి' ద్వైవార పత్రికలోనూ, ఎమర్జన్సీ నిర్బంధ కాలంలో 'ప్రజాశక్తి' వారపత్రికల్లోనూ ఉపసంపాదక బాధ్యతల మొదలు సంపాదకత్వ బాధ్యతల వరకు నిర్వహించారు. అదే స్ఫూర్తిని తుదిశ్వాస వరకూ కొనసాగించారు.

ఆయన సాహిత్యాభిలాషి. వారపత్రికలో పనిచూస్తూనే వీర తెలంగాణా-విప్లవపోరాటం పుస్తకాన్ని కొంత అనువదించారు. మిగిలింది సరిచూసి ప్రచురించడంలో ప్రధానపాత్ర పోషించారు. ఆరుద్ర సమగ్ర ఆంధ్ర సాహిత్యం ప్రచురణలోనూ అలాగే చొరవ తీసుకున్నారు. యాభైకి పైగా పుస్తకాలను రచించారు, అనువదించారు. జ్యోతిబసు, హరికిషన్‌సింగ్ సూర్జిత్ రాసిన భారత కమ్యూనిస్టు ఉద్యమ గ్రంథాలను, బి.టి రణదివే రచనలను కూడా ఆయన అనువదించారు.

సంస్కరణల వివాహాలు చేయడంలో కూడా బొమ్మారెడ్డికి ప్రత్యేకత ఉంది. ఆయన చేతులమీదుగా దండల పెళ్లిళ్లు చేసుకున్న జంటలు వందల్లో ఉన్నారు. తన పిల్లలకు కూడా సంస్కరణ వివాహాలు చేశారాయన. నిర్మలమైన చిరునవ్వుతో చిన్నా పెద్దా భేదభావమనేది లేకుండా ప్రతి ఒక్కరినీ పలుకరించే మానవీయుడు.

ఆంధ్రప్రదేశ్ పాత్రికేయ సంఘ స్థాపకుల్లో బొమ్మారెడ్డి ఒకరు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్‌కు రెండుసార్లు ఉపాధ్యక్షులుగా పనిచేశారు. విజయవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. నార్లవారి పేరిట నెలకొల్పిన 'నార్ల విశిష్ట జర్నలిస్టు అవార్డు'కు ఆయనే ప్రథమ గ్రహీతగా ఎంపికయ్యారు. పుచ్చలపల్లి సుందరయ్య అంటే బొమ్మారెడ్డికి ఎనలేని గౌరవాభిమానాలున్నాయి. సుందరయ్య మరణానంతరం లక్షన్నరతో నిధిని ఏర్పర్చి, దానిపై వచ్చే వడ్డీ మొత్తంతో ఏటా ఆయన పేరిట స్మారకోపన్యాసం కొనసాగేలా శాశ్వత ఏర్పాటు చేశారు. ఆయన కుమారులిచ్చిన విరాళంతో ఇలాగే 'ప్రజాశక్తి'లో ఉత్తమ జర్నలిస్టులకు ఏటా 'బొమ్మారెడ్డి అవార్డు' ప్రదానం జరుగుతోంది.

కర్నూలు ఎడిషన్ ప్రారంభోత్సవం సందర్భంగా తొలిప్రతులను పరిశీలిస్తున్న ఏచూరి, కె.ఇ.కృష్ణమూర్తి, వైఎస్సార్ తదితరులు

ఖమ్మం ఎడిషన్‌ను ప్రారంభిస్తున్న కొరటాల సత్యనారాయణ, శ్రీమతి రేణుకాచౌదరి

రాజమండ్రి ఎడిషన్ ప్రారంభోత్సవం సందర్భంగా తొలి ప్రతులను ఆవిష్కరించిన దాసరి, ఉండవల్లి తదితరులు

విజయవాడలో ప్రజాశక్తి నూతన భవనం, ఆఫ్‌సెట్ ప్రింటింగ్ ప్రెస్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న బిటి రణదివే

28వ వసంతంలోకి
అడుగిడుతూ
శుభసందర్భంగా
ప్రజాశక్తికి
శుభాభినందనలతో...

జె.ఎల్.నరసింహం

సీనియర్ మేనేజర్, జి.పి.సి.ఎం. సొసైటీ పాడేరు,
పాడేరు బ్రాంచి, విశాఖ జిల్లా

28వ వసంతంలోకి
అడుగిడుతూ
శుభసందర్భంగా ప్రజాశక్తికి
శుభాభినందనలతో...

సిహెచ్.గంగాభవాని

టీచర్, టి.డబ్ల్యు.ఎ.జి.హెచ్. స్కూల్
పెదబయలు, విశాఖ జిల్లా

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఎం.పి.హెచ్.డబ్ల్యు (ఎఫ్) ట్రైనింగ్ స్కూల్

పాడేరు, విశాఖ జిల్లా



బి.రాజేశ్వరి
ప్రిన్సిపాల్

ఐ.మనోరమ
పి.హెచ్.ఎన్(టి)

జి.భూలోకమ్మ
పి.హెచ్.ఎన్(టి)

స్కూల్ విద్యార్థులకు,
ప్రజాప్రతినిధులకు,
అధికారులకు,
శ్రేయోభిలాషులకు
శుభాకాంక్షలతో...

డి.జయమాధురి
ఎల్.ఐ.సి.

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తాళ్లపాలెం గ్రామపంచాయతీ

కశింకోట మండలం

చిన్ని
సన్యాసినాయుడు
గ్రామ రెవెన్యూ అధికారి

చిన్ని వల్లభ
నారాయణరావు
గ్రామ సర్పంచ్

ఒమ్మి అప్పారావు ఉపసర్పంచ్

వార్డు మెంబరు

శీరందాసు పరశురాములు	కర్రి అప్పారావు
విరోదులు శ్రీనుబాబు	యలంశెట్టి రవికుమార్
పట్నాల సన్యాసిరావు	ఇల్లపు సూకరాజు
శ్రీమతి కర్రి వరలక్ష్మి	శ్రీమతి ఆండ్ర సూకరత్నం
గుమ్మిడి నారాయణరావు	శ్రీమతి బూడిద సత్యశ్రీ
శ్రీమతి నాగుబిల్లి నాగమణి	



వి.అప్పారావు
గ్రామ కార్యదర్శి

ఎ.టి.రాజు
జూనియర్
అసిస్టెంట్

వైవిధ్యం, విస్తరణ

ప్రగతి పథంలో ప్రజాశక్తి బుక్ హౌస్

రాజకీయ ఉద్యమాలకు అవసరమైన చిన్న పుస్తకాలను ప్రచురించి ఒక్కోటి కొన్ని లక్షల కాపీలను జనం దగ్గరకు తీసుకెళ్ళగలిగిన సామర్థ్యాన్ని ప్రజాశక్తి సంపాదించింది. ఉదాహరణకు తాజాగా 'అణు ఒప్పందం, అధిక ధరలు' అనే 32 పేజీల పుస్తకాన్ని 2 లక్షలు ముద్రించి ప్రజలకు అందించింది.



గుడిపూడి విజయరావు

మూడు దశాబ్దాల క్రితం అప్పటి రాజకీయ అవసరాల కోసం మార్క్సిస్టు ప్రచురణలుగా పరిమిత స్థాయిలో ప్రారంభమయిన ప్రజాశక్తి బుక్ హౌస్ నేడు పుస్తక ప్రచురణ లోను, విక్రయంలోను రాష్ట్రంలోనే ఒక ప్రముఖ సంస్థగా అభివృద్ధి చెందింది. సామాజిక శాస్త్రాలకు సంబంధించి ఆంగ్లంలో గాని, తెలుగులో గాని ఏ ప్రగతి శీల ప్రచురణ అయినా దొరికే చోటు ప్రజాశక్తి అన్న పేరుగాంచింది. హైదరాబాదులో ప్రధాన కార్యాలయం, వివిధ జిల్లాలలో ఎనిమిది బ్రాంచీలతో రాష్ట్రవ్యాపిత స్వరూపాన్ని సంతరించుకుంది. ఏ రాజకీయ లక్ష్యం కోసమయితే స్థాపించబడిందో ఆ లక్ష్యానికి సంపూర్ణంగా దోహదపడుతూనే ఇతర రంగాలలోకి విస్తరిస్తూ ఒక ప్రముఖ ప్రచురణ సంస్థగాను, పుస్తక విక్రేతగాను పరిణితి చెందడం ప్రజాశక్తి బుక్ హౌస్ విశిష్టత. ప్రతి వారం ఏదో ఒక ప్రముఖ దినపత్రికలో ప్రజాశక్తి బుక్‌హౌస్ ప్రచురణల రివ్యూలు లేదా స్వీకారాలు కనిపించడం ప్రజాశక్తి ఉనికిని స్పష్టంగా చాటుతోంది. హిందూ లాంటి ఆంగ్ల దినపత్రికలో సైతం ప్రజాశక్తి ప్రచురణలు క్రమం తప్పకుండా స్వీకారంలో కనిపిస్తాయి. 'భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర', 'ప్రపంచ ప్రజల చరిత్ర' లాంటి అనేక ప్రముఖ ప్రచురణలకు రివ్యూలు కూడా ఆ పత్రికలో ప్రచురితమయ్యాయి.

ఇటీవల కాలంలో బాలసాహిత్య ప్రచురణలో ప్రజాశక్తి బుక్ హౌస్ విశేషంగా కృషి చేసింది. వందకు పైగా టైటిల్స్ తీసుకు వచ్చింది. ప్రస్తుతం విరివిగా వస్తున్న రామాయణం, భారతం, మహాభాగవతం, ఇతర పురాణాలు లాంటి బాల సాహిత్యం జోలికి పోకుండా సమకాలీన, సామాజిక ఇతివృత్తాలతో కూడిన సాహిత్యాన్ని ప్రజాశక్తి ప్రధానంగా



సకల సాహిత్య సారం పత్రిక
- అల్ఫాన్సె డి లామార్టైన్

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవం మరియు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...

అభివృద్ధి పథంలో

పాయకరావుపేట గ్రామపంచాయతీ

పెదిరెడ్డి వెంకట సత్యన్నారాయణ

సర్పంచ్,

వార్డు మెంబర్లు

శ్రీ ఏనుగుపల్లి సూర్యనారాయణ
శ్రీ షేక్ జానీ
శ్రీ యర్రా శ్యాంబాబు
శ్రీ కరణం శ్రీనివాసరావు
శ్రీ యాళ్ళ వరహాలబాబు
శ్రీ వేములపూడి అప్పారావు
శ్రీ కొశిరెడ్డి నాగేశ్వరరావు
శ్రీమతి పెంకే రామలక్ష్మి
శ్రీ అల్లు అప్పారావు
శ్రీమతి సత్యవతి షబనమ్
శ్రీమతి చిక్కాల కనకమహాలక్ష్మి
శ్రీ చిట్టూరి గోపిమరల్
శ్రీమతి మల్లవరపు సత్యవతి
శ్రీ నెలపర్తి అర్జునరావు
శ్రీ కోన నూకరాజు
శ్రీ దంతులూరి నాగవరప్రసాద్
శ్రీమతి మారుతి వెంకటలక్ష్మి
శ్రీమతి మల్లవరపు రామకుమారి
శ్రీమతి లెక్కల రామాదేవి

దేవు దుర్గాప్రసాద్

ఉపసర్పంచ్

బి.వి.సత్యన్నారాయణ B.A. గ్రేడ్- 1.E.O., కార్యదర్శి

అభివృద్ధి పనులు : (1) పార్కు అభివృద్ధిపరుస్తూ, దశల వారీగా పంచాయితీలో పార్కులు అభివృద్ధి (2) బృందావనం గారాగార్డెన్స్, పండరీపురం, మొదలైప ప్రాంతాలలో మంచినీటిలైన్లు అభివృద్ధిపరుచుట. (3) సులాబ్ కాంప్లెక్స్‌లు నిర్మాణాలు ఎస్.సి., బి.సి. ఏరియాలలో రోగాలు ప్రభలకుండా "బహిరంగ మరుగుదొడ్డి" తొలగించి వాటి స్థానంలోసులాబ్ కాంప్లెక్స్‌ల నిర్మించుట (4) వాటర్ ట్యాంకులకు నీటి సమస్యలేకుండా అదనపు బోర్ల్ మరియు లైన్లు ద్వారా అభివృద్ధి పరుచుట (5) ఎప్పటికప్పుడు ప్రతివార్డులో పర్యటించి, లైటింగ్, శానిడేషన్ నీటి సమస్యలు మరియు ఏవిధమైన సమస్యలు తలెత్తిన సత్వరమే పరిష్కారము చేయుట (6) దోమలు నివారణకు నిత్యం మలాథిన్, ఫినాయిల్, స్ప్రేయింగ్ చేయుట (7) నెలకు ఒకసారి పాగింగ్ మిషన్ ద్వారా స్ప్రేచేయుట (8) 2007-2008 సంవత్సరమునకు గాను 11 లక్షలతో ఎస్.జి.ఆర్.వై. గ్రాంటు ద్వారా సి.సి.రోడ్లు మరియు డ్రైనేజీలు మెరుగుపర్చుట (9) 12వ ఆర్థిక సంఘం నిధులు నుండి 13 లక్షలుతో కుళాయిలు, వాటి ప్లాట్‌ఫారాలు, కొత్త పైపులైన్లు, విస్తరణ డ్రైన్లు, సి.సి.డ్రైన్లు, కొత్త వాటర్ ట్యాంకుకు మెఆటారు ఏర్పాటుచేయుట అవసరమైన చోట్ల డ్రైన్లు నిర్మాణాలు (10) సిబ్బందిని పెంచి వారికి ఉపాధి కల్పించి, ఫించన్లు పెంపు, క్రొత్త పింఛన్లు ఇప్పించుటకు కృషి చేయుట

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అభివృద్ధి పథంలో

దార్లపూడి గ్రామపంచాయితీ

కోనా రామారావు

సర్పంచ్

పోలిశెట్టి సత్యనారాయణ

ఉపసర్పంచ్

వార్డు మెంబర్లు

భజంత్రీల సిలుకు
పిన్నమినేని కృష్ణరాజు
లంకా కాంతము
అంగజాల శ్రీనువాసు
బేరా వెంకటకుమారి
పోలిశెట్టి వెంకట నరసింహమూర్తి
బంగారి చినమాకరాజు
బండి అప్పారావు
భీముని బాబూరావు
భీముని మల్లేశ్వరరావు
పినపోలు శేషమ్మ
బొల్లి ఆదిరాజు
శ్రీమతి సపోరా

పి.రామానందం (సెక్రటరీ)

AVANTHI
GROUP OF COLLEGES

Our Hyderabad College is adjudged as Top in Twin cities by India Today

CITY OFFICE : Opp. VJF Press Club, Dabagardesn, Visakhapatnam - 530 020
Ph: 0891-2748291, 6667320 Mobile : 98494 28827, 98495 61696

B.Tech
ECE, CSE, IT, EEE, MECH, MCA, MBA, PGDBM

Grooming Mindsets for Blooming Career

M.Tech : (Soft Ware Engg.)
M.Tech : (Comp. Scl. Engg.)
M.Tech : (VLSI)

Our Institutions

AVANTHI INSTITUTE OF ENGG. & TECH
Makavarapalem, Visakhapatnam

AVANTHI DEGREE COLLEGE
Dabagardens, Visakhapatnam

St. THERESSA INSTITUTE OF ENGG. & TECH
Garividi, Cherukupally, Vizianagaram.

AVANTHI INSTITUTE OF ENGG. & TECH
Cherukupally, Bhogapuram, Vizianagaram

AVANTHI INSTITUTE OF PHARMACUETICAL SCIENCES
Cheepurupally, Bhogapuram, Vizianagaram

AVANTHI RESEARCH & TECH. ACADEMY
Basavapalem, Bhogapuram, Vizianagaram

SRI GNANESWARI Reserch & Technological Academy for women
Kavulavada, Bhogapuram, Vizianagaram

AVANTHI BUSINESS, SCHOOL
Cheepurupally, Bhogapuram, Vizianagaram.

HIGHLIGHTS : ❖ Well experienced faculty Well stocked Libraries ❖ Infrastructral Facillties of Global Standards ❖ State-of-the are Laboratories ❖ Regular practice of Organising National level technical meets viz.. Info Reaim, Tech-Twirl, Infor-Spur by inviting top-notch professionals

332 Students are placed for the year 2007-08 in MNGs, vtz, Wipro Technologies, Synet Inc., Satyam Computer Services, Honeywell Infosys, I & T Infotech, HCL info Systems Assurgent Technology Solutions Cosmc Circults, Habbits Technologies Infotech, Wipro infrastrucutre, simplex infrastructure, Automotive manufactures etc.

Independence Day Greetings...

Govt. of Andhra Pradesh
Under Public Private Partnership

ANAGHA EDUCATIONAL SOCIETY
(Regd. 134/05)

CAREWOOD Concept School
(Rural Residential Public School with C.B.S.E. Syllabus)
@ Narsipatnam, Vizag Dt (Large 50 Acre Campus)

ANAGHA FOUNDATION
(Regd. 230/07)

Director : V.N. SUBHASH CHANDRA BOSE   CEO : V.H.T. RAMA RAO

98494 13798, 98494 31401, 9440730998

EMail : vnanagha@gmail.com

స్వాతంత్ర్య దినోత్సవ
మరియు 28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

కె.పోలేశ్వరరావు
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
ఇరిగేషన్ సబ్ డివిజన్,
మహారాణిపేట, విశాఖపట్నం

AMH

With 24 Hours
Emergency Trauma &
Intensive Care Unit

August 15
స్వాతంత్ర్య దినోత్సవ మరియు
28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

RAJIV AROGYASRI
SCHEME FACILITIES

24 HOURS
- Anaesthesologists
- Cardiologist
- Nuerosurgeon
- Orthopaedic Surgeon
- Urologist
- Nephrologist

ADITYA MULTI CARE HOSPITAL

Opp. KGH O.P. Gate, Vizag - 2
Ph: 2566664,Cell : 99498 77717

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నీటి పారుదలశాఖ, విశాఖపట్నం విభాగము

విశాఖపట్నం పరిధిలో జరుగుచున్న అభివృద్ధి పనులు

విశాఖపట్నం జిల్లా కార్యనిర్వాహక ఇంజనీరు, నీటి పారుదలశాఖ ఆధీనములో 593 చిన్న నీటి వనరులు 6 మధ్యతరహా జలాశయములు 3111 పంచాయతీ రాజ్ చెరువులు కలవు, మొత్తం 246569 ఎకరముల ఆకట్టు కలిగియున్నది. మున్సిపల్ కార్పొరేషను విశాఖపట్నం త్రాగునీటి కొరకు వివిధ జలాశయముల నుండి 37 యం.జి.డి.ల నీరు సరఫరా చేయుట జరుగుచున్నది. ప్రస్తుతము తాండవ నది వరహానది మరియు శారదానదుల మీద 6 ఆనకట్టుల నిర్మాణమునకు 4985.00 లక్షల రూపాయలు మంజూరు అయినవి. సదరు ఆనకట్టుల నిర్మాణము వివిధ దశలలో ఉన్నది. ఈ ఆనకట్టు క్రింద 43000 ఎకరములు ఆయకట్టు స్థిరీకరించుటకు ఉద్దేశించడమైనది. తాండవ, రైవాడ, కోనాం జలాశయముల యొక్క కాలువల ఆధునీకరణ పనులకు గాను 5531.5 లక్షల రూపాయలు మంజూరు అయినవి. సదరు పనులు పురోగతిలోనున్నవి. విశాఖపట్నం విమానాశ్రమం ముంపు నివారణ పనులకు గాను 7600.00 లక్షల రూపాయల మంజూరై పనులు పురోగతిలోనున్నవి. అనకాపల్లి పట్టణ పరిధిలో ప్రవహించుచున్న యల్లయ్య, చెర్లోపల మరియు నాగులపల్లి సాగునీటి కాలువల అభివృద్ధి మరియు ఆధునీకరణ పనులకు గాను 789.72 లక్షలు రూపాయలు మంజూరై పనులు పురోగతిలోనున్నవి. ఈ పనులు చేపట్టుట వలన 3842 ఎకరముల ఆయకట్టుకు నీటివసతి చేకూరును.

కె.బి.ఆర్.ప్రసాదరెడ్డి
కార్యనిర్వహక ఇంజనీర్
నీటి పారుదలశాఖ విశాఖపట్నం

Independence Day & Prajasakti
28th Years Celebration Greetings...

M.VENKATA RAO INFRA PROJECT Pvt. Ltd.

నేతృత్వంలో రూపుదిద్దుకున్న విశిష్ట నిర్మాణాలు

ప్రాజెక్టు వివరాలు:

◆ 94.94 కోట్లతో నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం ◆ బిల్డింగ్ ఏరియా 20,210 చ॥మీ॥

టెర్మినల్ బిల్డింగ్ ప్రత్యేకతలు : ◆ దేశీయ మరియు విదేశీయ ప్రయాణీకులకు సరిపడే పిబిబి, 3 ఎయిరోబ్రిడ్జి బోర్డింగ్ కౌండార్ ◆ ఈ భవనం మొత్తం ఎయిర్ కండిషన్ చేయబడింది. ◆ బ్యాగేజీ వ్యవస్థ, ఎస్కలేటర్, ఎలివేటర్, పి.ఏ. వ్యవస్థ, కార్ హెయిలింగ్ వ్యవస్థ, ఆటోమెటిక్ ఇంటెలిజెంట్ ఫైర్ అలారం. మరియు డిటెక్టింగ్ వ్యవస్థల ఏర్పాటు

నూతన రన్‌వే నిర్మాణం : ◆ బి.777 లేదా తత్సమానమైన, విశాలమైన బాడీగల విమానాల రాకపోకలకు అనువుగా రన్-వే-ను అభివృద్ధి చేయుట ◆ ప్రస్తుత రన్‌వేతో పాటు మరో కొత్త 10-28 రన్‌వే నిర్మాణం చేపట్టుట. ◆ 158.21 కోట్లతో నూతన రన్‌వే నిర్మాణం (ఈ మొత్తాన్ని ఏ.ఏ.ఇ.రక్షణ మంత్రిత్వ శాఖ, మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భరిస్తాయి)

ఎలక్ట్రికల్ వర్క్స్ : ◆ గ్రౌండ్ లైటింగ్ సౌకర్యాలు ◆ హై మాస్ట్ ◆ పవర్ సప్లై

ముంబాయిలో పూర్తి చేసుకున్న నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారి ఫ్లైఓవర్ బ్రిడ్జెస్

J.V.L.T. Plyover, Mumbai

AGLR Plyover, Mumbai

Vikrol at 574/430 on Eastren Expreessway Mumabi

350 Beds, Rajeev Gandhi Memorial Hospital Raichur

M.VENKATA RAO INFRA PROJECT Pvt. Ltd.

D.No.10-1-39/B & C M.V.R. Plaza, Opp. Muncipal Builiding Upstairs,
CBM Compound Visakhapatnam - 3 Ph: 0891-6662519

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - అటవీశాఖ

సామాజిక వన విభాగము - విశాఖపట్నం జిల్లా

1. SGRY Scheme :

Targets achieved during 2007-08 :

Revenue realized by sale of seedlings during 2007-08

Sl. No.	Name of the Range	No.of Seedlings distributed on cost basis
1.	Narsipatnam	500000
2.	Visakhapatnam-II	631500
3.	Elamanchili	800000
4.	Chodavaram	592500
5.	Visakhapatnam-I	600000
	Total :	3124000

Targets Achieved during 2007-08 :

- Block Plantation : 2.5 Ha. (SGRY Scheme)
- Shelter Belt Plantation : 90.50 Ha. (APCFM Scheme)
- Avenue Plantation : 2.00 Kms. (APCFM Scheme)
- Home stead seedlings : 20,000 Nos. (Coconut seedlings) 5000 Nos. misc. fruit bearing

Planting programme during 2008-09

Besides the above, the following planting programme is being taken up during 2008-09 through the Social Forestry Division Visakhapatnam.

	Raising Plantations		
a	Gap planting in 2007 S.B. Plantation at Gudlavanipalem	Ha.	5.00
b	Gap planting in 2007 S.B. Plantations of S.F. Range, Elamanchili	Ha.	2.50
c	Raising S.B. Plantation in S.F. Range Elamanchili	Ha.	7.50
d	Raising of TFS plantation in 3 Ranges	Ha.	15.00
e	Raising of Avenue Plantation in 3 Ranges	Kms	15.00
	Sub Total :		

శ్రీ ఐ.కె.వి. రాజు

జిల్లా అటవీశాఖాధికారి,
సామాజిక వన విభాగము, విశాఖపట్నం.

With Best Compliment from..

ANITS stood No.1 out of 230 colleges established in 2001 & after with 5th position in entire Coastal District of Andhra Pradesh

PLACEMENT RECORD

Placements for 2008 pass out batch : **92** %

out of which : INFOSYS - 99, CARITOR : 29, SYNTEL-29, ACCENTURE-26, OTHERS -29

- Computer Science Engineering (CSE)
- Electrical & Electronics Engineering (EEE)
- Electronics and Communication Engineering (ECE)
- Information Technology (IT)
- Bio-Technology (BT)
- Mechanical Engineering (ME)
- PG Courses Offered (MCA)

OUR FACULTY : (1) Eminent senior professors, many of tham having more than 30 years of teaching experience in reputed institutions like IITs, NITs an AU. (2) A number of incentives like deputation under QIP, Best Teacher Awards, Staff Development Schemes etc.,

LIBRARY : (1) Spacious central library with repro-graphic facilities. (2) Has a good collection of texh book and useful reference books (3) Libray is maintained on the libsys software.

INFRASTRUCTURE FACILITIES : (1) Total built-up area of about 2.17 Lc Sq.ft. (2) Separate spacious and will-ventila buildings for all the departments. (3) A well furnished air-conditioned seminar hall with excellent audio' projection facilities and a seating capacity of 350.

TRANSPORT : (1) Anits is running a fleet of buses for providing safe & comfortable transport of students & staff (2) College Bus routes originate at different points in the city like M.V.P. Colony, Old Town, Seethammad Dhara, NAD Junction, Gajuwaka and terminate in the Campus (3) A large number of city buses and route buses touch Sangivalasa bus stop on NH-5 just 300 meters away from the institue.

PRAGNANAM BRAHMA

ANITS

Superior and Competent Ability

Sangivalasa, Bheemunipatnam, Visakhaptnam. (A.P)
Ph: 958933 - 225083, 84 Fax : 958933 - 226395

తీసుకు రావడం విశిష్టత. బాల సాహిత్యం ప్రచురణ ఎంతగా పెరిగినప్పటికీ ప్రజాశక్తి బాల సాహిత్యానికి ఆదరణ ఎంత మాత్రం తరగడం లేదు. పదే పదే పునర్ముద్రణలు పొందుతూ బాలలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇలాంటి బాలసాహిత్యాన్నే వివిధ వయోగ్రూపుల అవసరాలకు అనుగుణంగా మరిన్ని టైటిల్స్ తీసుకురావడానికి బుక్ హౌస్ ప్రయత్నిస్తోంది.

ఈ సమయంలోనే ప్రజాశక్తి బుక్ హౌస్ విద్యారంగ ప్రచురణల్లో కూడా స్థానం సంపాదించింది. విద్యారంగ ప్రచురణలు అంటే పాఠ్యపుస్తకాలు కాదు. ఉత్తమ ఉపాధ్యాయులను, విద్యార్థులను తీర్చిదిద్దడానికి దోహదపడే ప్రతిష్టాత్మకమైన పలు గ్రంథాలను ప్రజాశక్తి తీసుకువచ్చింది. పాలో ఫ్రెయిరీ 'విముక్తి విద్య', జాన్ హోల్ట్ 'విద్యార్థులు ఎలా నేర్చుకుంటారు', 'విద్యార్థులు ఎలా వెనకబడతారు' లాంటి గ్రంథాలను తొలిసారిగా తెలుగులోకి తెచ్చింది. ప్రజాశక్తి విద్యారంగ ప్రచురణల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది గిజుభాయి సమగ్ర సాహిత్యం. శాస్త్రీయంగా విద్యను బోధించడంలో గిజుభాయి కృషి అందరికీ తెలుసు. కాని ఆయన రచనలు ఒకటి రెండు ప్రధానమైనవి తప్ప ఎక్కువ తెలుగులో రాలేదు. గిజుభాయి సాహిత్యం మొత్తాన్ని ఏడు సంపుటాలుగా మొట్టమొదటి సారి ప్రజాశక్తి తెలుగులోకి తెచ్చి విద్యారంగ అభివృద్ధిని కాంక్షించే ఎందరో ప్రముఖుల ప్రశంసలందుకుంది. అదే విధంగా ఆ సంపుటాలకు ఆదరణ కూడా విశేషంగా లభిస్తున్నది. 'మన ప్రపంచం' లాంటి రిఫరెన్స్ గ్రంథాన్ని కూడా ప్రజాశక్తి ప్రచురించింది.

ప్రజాశక్తి ఇటీవల పేరుసంపాదించుకున్న మరో రంగం చరిత్ర ప్రచురణలు. డిఎన్ ఝా 'ప్రాచీన భారత దేశం', సతీష్ చంద్ర 'మధ్య యుగాల భారత దేశం', బిపన్ చంద్ర 'స్వాతంత్ర్యోద్యమ చరిత్ర' లాంటి ప్రామాణిక గ్రంథాలను తెలుగులోకి తెచ్చింది. క్రిస్ హార్మన్ 'ప్రపంచ ప్రజల చరిత్ర', ఎరిక్ హాబ్స్‌బాం 'సంచలన శతాబ్దం' లాంటి అంతర్జాతీయ అంశాలను వివరించే గ్రంథాలనూ ప్రచురించింది. ఇలాంటివే మరిన్ని గ్రంథాలు రూపుదాలుస్తున్నాయి. ఆర్థిక విషయాలపై కూడా జోసఫ్ స్టిగ్లిజ్ 'శృతి తప్పిన ప్రపంచీకరణ' లాంటి కొన్ని ప్రముఖ గ్రంథాలను ప్రజాశక్తి తెలుగులోకి తెచ్చింది. ఇటీవల కాలంలో సెంటర్ ఫర్ ఎకనామిక్ సోషల్ సైన్సెస్ (సెస్) వారి ప్రచురణ 'ఆంధ్ర ప్రదేశ్ ఆర్థికాభివృద్ధి'కి అత్యధిక ఆదరణ లభించింది. కన్‌ఫెషన్స్ ఆఫ్ ఏన్ ఎకనామిక్ హిట్‌మన్ రచయిత జాన్ పెర్కిన్స్ ముందుమాటతో అలాంటి అనేక మంది ఎకనామిక్ హిట్‌మన్ల అనుభవాలతో కూడిన ప్రచురణ త్వరలో రాబోతున్నది. ప్రపంచీకరణ, మతోన్మాదం లాంటి అంశాలపై ప్రచురణలకు ప్రజాశక్తి పేరుగాంచింది.

ముందుగానే చెప్పుకున్నట్లు ప్రజాశక్తి బుక్‌హౌస్ రాజకీయ ప్రచురణల్లో తన స్థానాన్ని పదిల పరుచుకోవడమే కాకుండా మరింత పెంచుకుంటూ ఈ వైవిధ్యాన్ని సంతరించుకుంది. రాజకీయ ఉద్యమాలకు అవసరమైన చిన్న పుస్తకాలను ప్రచురించి ఒక్కోటి కొన్ని లక్షల కాపీలను జనం దగ్గరకు తీసుకెళ్ళగలిగిన సామర్థ్యాన్ని ప్రజాశక్తి సంపాదించింది. ఉదాహరణకు తాజాగా 'అణు ఒప్పందం, అధిక ధరలు' అనే 32 పేజీల పుస్తకాన్ని 2 లక్షలు ముద్రించి ప్రజలకు అందించింది. అలాగే కులసమస్య, రిజర్వేషన్లు, భాషా ప్రయుక్త రాష్ట్రాలు లాంటి సమస్యలపైన, అంబేద్కర్ జీవిత చరిత్ర, చేగువేరా, కాస్ట్రో తదితర విప్లవ నేతల అనుభవాలపైన అనేక ప్రచురణలను ప్రజాశక్తి తెచ్చింది. మహిళా ఉద్యమ నేతల జీవితాలలో పాటు, బృందాకరత్ లాంటి మహిళా నేతల వ్యాససంకలనాన్ని, మహిళలపై ప్రచంచీకరణ ప్రభావాన్ని వివరించే 'ప్రపంచీకరణ-మహిళలు' లాంటి గ్రంథాలను తీసుకు వచ్చింది. అడపా దడపా కొన్ని ఆంగ్ల పుస్తకాలనూ ప్రజాశక్తి ప్రచురిస్తూ వస్తున్నది.

చివరిగానే అయినప్పటికీ ప్రజాశక్తి బుక్ హౌస్‌కి సంబంధించిన కీలకమైన ఒక అంశం గురించి చెప్పుకోవాలి. అదే మార్కెటింగ్. ఇన్ని రకాలయిన ప్రచురణలు తెస్తున్న ప్రజాశక్తి వాటిని జనంలోకి తీసుకువెళ్లే సామర్థ్యాన్ని కూడా ఈ కాలంలో విశేషంగా పెంచుకున్నది. వేలు, లక్షల సంఖ్యలో కాపీలు ముద్రిస్తున్నామంటే మార్కెటింగ్ విభాగం అంతగా పెరగడం వల్లనే అది సాధ్యమవుతున్నదని అర్థం చేసుకోవాలి. ప్రజాశక్తి ప్రచురించే విశిష్టమైన, ప్రగతిశీల సాహిత్యం రాష్ట్ర వ్యాపితంగా అన్ని గ్రంథాలయాల్లోను, విద్యాసంస్థలల్లోను అందుబాటులో ఉండే పరిస్థితి నెలకొందంటే దానికి ఈ విభాగం చేసిన ప్రశంసనీయమైన కృషే కారణం. హైదరాబాదు, విజయవాడ, తిరుపతిలలో ప్రజాశక్తి బ్రాంచీలు ప్రధాన పుస్తక విక్రయ కేంద్రాలుగా ఉన్నాయి. కేవలం బ్రాంచీల ద్వారానే కాకుండా స్వంతంగా అనేక చోట్ల ఎగ్జిబిషన్లను నిర్వహించే సంప్రదాయాన్ని కూడా ప్రజాశక్తి ముందుకు తీసుకుపోతున్నది. ఈ ఎగ్జిబిషన్లు రాష్ట్రంలోనే కాకుండా మహాసభలు, పెద్ద జనసమీకరణలు జరిగిన సమయాల్లో దేశంలోని వివిధ ప్రాంతాలలో సైతం నిర్వహించి ప్రగతి శీల సాహిత్యాన్ని సరఫరా చేయడంలో అగ్రగామి అన్న పేరు నిలబెట్టుకుంటోంది.

ఇప్పటికే ప్రవేశించి స్థానం సంపాదించుకున్న రంగాలలో మరింత ముందుకు పోతూ, సైన్స్, భాషా సంబంధ గ్రంథాల ప్రచురణనూ ఆరంభించాలని ప్రజాశక్తి బుక్ హౌస్ యోచిస్తోంది. డిక్షనరీలు, గ్రామరు, స్పోకెన్ ఇంగ్లీషు లాంటి వాటితో పాటు కాంపిటిటివ్ పరీక్షలకు, ఉద్యోగార్థులకు ఉపయోగపడే గ్రంథాల ప్రచురణను పెంచడానికి కృషి చేస్తోంది. దానికనుగుణంగా విక్రయం, పంపిణీ విభాగాలకు కూడ మరింత పదును పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. తన విలక్షణతను, విశిష్టతను నిలుపుకుంటూనే ప్రజాశక్తి బుక్ హౌస్ రాష్ట్రంలోనే అతి పెద్ద సంస్థగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

దూసుకువెళ్లే రెక్కలకు తగిలే గాయపు చరితే వార్త
- జెనీ ఫ్లవర్, స్లైలెన్

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ మంచి భవిత గల
పత్రికగా వెలుగొందుతూ 28వ వసంతంలోకి అడుగిడిన
శుభసందర్భంగా
ప్రజాశక్తికి శుభాభినందనలతో...

ఎస్.శ్రీదేవి ప్రిన్సిపాల్

ఎ.పి.ఎస్.డబ్ల్యు.ఆర్.గర్ల్స్ స్కూల్ సిబ్బంది
మరియు విద్యార్థులు

కోనాం, చీడికాడ మండలం, విశాఖ జిల్లా

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ మంచి భవిత గల
పత్రికగా వెలుగొందుతూ 28వ వసంతంలోకి అడుగిడిన
శుభసందర్భంగా ప్రజాశక్తికి శుభాభినందనలతో...



పడాల చిట్టిబాబు

సర్పంచ్
ఎం.కోడూరు పంచాయితీ
వి.మాడుగుల మండలం

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ మంచి భవిత గల
పత్రికగా వెలుగొందుతూ 28వ వసంతంలోకి అడుగిడిన
శుభసందర్భంగా
ప్రజాశక్తికి శుభాభినందనలతో...

శ్రీమతి జి.వి.విజయలక్ష్మి

హెచ్.డబ్ల్యు.ఓ.
బి.సి.బాలికల వసతి గృహం
అన్నవరం, చోడవరం మండలం

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ మంచి భవిత గల పత్రికగా
వెలుగొందుతూ 28వ వసంతంలోకి అడుగిడుతూ శుభసందర్భంగా
ప్రజాశక్తికి శుభాభినందనలతో...

ఎన్.వరహాల

మండల తహశీల్దార్ మరియు
మండల రెవెన్యూ సిబ్బంది

నక్కపల్లి మండలం, విశాఖ జిల్లా

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ మంచి
భవిత గల పత్రికగా వెలుగొందుతూ
28వ వసంతంలోకి అడుగిడిన శుభసందర్భంగా
ప్రజాశక్తికి శుభాభినందనలతో...



బి.వి.సత్యనారాయణ

ఎం.పి.డి.ఒ., చీడికాడ మండలం

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ మంచి భవిత గల
పత్రికగా వెలుగొందుతూ 28వ వసంతంలోకి అడుగిడిన
శుభసందర్భంగా ప్రజాశక్తికి శుభాభినందనలతో...

మళ్ల బ్రదర్స్
జ్యుయలర్స్ & టెక్స్‌టైల్స్
అనకాపల్లి

KDM 916 హాల్‌మార్క్ GOLD & SILVER
పెళ్ళిపెట్టుచీరలు & రడీమేడ్

గాజువాక	అనకాపల్లి
0891-2759699	08924-223209

హోటల్ శ్రీఆనంద్ రెసిడెన్సీ

Ph: 08924 - 225226

MALLA BROTHERS PLAZA-ANAKAPALLY

సాంస్కృతిక రంగంపై ప్రపంచీకరణ విషం

ప్రపంచీకరణలో మానవ సంబంధాలన్నీ వస్తు సంబంధాలుగా మారాయి. స్త్రీ, పురుష సంబంధాలు, భార్యా భర్తల సంబంధాలు, తల్లీ బిడ్డల సంబంధాలు అన్నీ వస్తు సంబంధాలుగా మారాయి. అందుకనే ఈ సంస్కృతిని వినిమయ సంస్కృతి (కన్స్యూమర్ కల్చర్) అంటున్నారు.

ఎస్.వెంకట్రావు

సామ్రాజ్యవాదం, మతోన్మాదం రెండూ శత్రువుల్లా కనిపిస్తాయి కానీ వాస్తవానికి అవి ఒకదానికొకటి సహకరించుకునే మిత్రులు. ఆర్థిక రంగంలోనూ అదే జరుగుతుంది. సాంస్కృతిక రంగంలోనూ అదే జరుగుతుంది.

ఒక మానవ సమూహం యొక్క సంప్రదాయాలు, నమ్మకాలు, కళలు, భాష, సాంఘిక సంస్థలు వగైరాలన్నిటినీ కలిపి ఆ సమూహం యొక్క సంస్కృతి అంటాం. మానవుని భౌతికావసరాలు తీర్చుకునే ఉత్పత్తి క్రమం మీద (ఆర్థిక పునాది మీద) ఏర్పడిన ఉపరితలమే సంస్కృతి. ప్రపంచ మానవులందరి సాంస్కృతిక మూలాలు ఒకే చోట ఉండొచ్చు. కాని వేల సంవత్సరాలుగా మానవ సమూహాలు విడివిడిగా బతకడం వల్ల ప్రపంచంలో వేనవేల సంస్కృతులు ఏర్పడ్డాయి. ఒకే ప్రాంతంలో ఒకే భాష మాట్లాడే ప్రజలు చాలా కాలం నివసించడం వల్ల వారికంటూ ఒక సంస్కృతి ఏర్పడుతుంది.

ప్రపంచంలో అనేక రకరకాల సంస్కృతులున్నాయి. అమెరికా, ఐరోపా సంస్కృతి, ఆఫ్రికన్ సంస్కృతి, భారతీయ సంస్కృతి.

భారతీయ సంస్కృతిలో మళ్లీ అనేక రకాల సంస్కృతులు మిళితమై ఉన్నాయి. ఆర్య, ద్రావిడ, గిరిజన, వివిధ మతాలు, కులాలు, కుల ఆచారాలు, మత ఆచారాలు...వగైరాలన్నీ కలిపి భారతీయ సంస్కృతి అయింది. అంటే మనది మిశ్రమ సంస్కృతి. భిన్నత్వంలో ఏకత్వం మన సంస్కృతి ప్రత్యేకత. సంస్కృతిలోని ఏ విషయాన్నయినా తీసుకోండి. గృహనిర్మాణం, శిల్పం, చిత్రం, గాత్రం, కట్టుబొట్టు, ఆహారం, నాట్యం, నమ్మకాలు వేనినైనా తీసుకోండి మన దేశంలో అనేక వైవిధ్యాలు కనిపిస్తాయి. వీటన్నిటిలోనూ ఆర్య, ద్రావిడ, వివిధ మతాల, కులాల సంప్రదాయాలన్నీ కలగలిసి ఉంటాయి.

భారతీయ సంస్కృతి భారత్‌లోనే పుట్టలేదు, మార్పులకు లోనుకాకుండానూ లేదు. ఇతర దేశాలు, ఇతర సంస్కృతులలో భారతీయ సంస్కృతి నిత్యం ఆదానప్రదానం చెందుతూ వచ్చింది. యూరప్ నుండి క్రిస్టియానిటీ, ఆరేబియా నుండి ఇస్లాం దేశంలోకి వచ్చింది. ప్రాచీన కాలంలోనే భారతీయ సంస్కృతి, బౌద్ధమతం తూర్పు ఆసియాలో వ్యాపించింది. ఆధునిక కాలంలో బ్రిటిష్ వారి ద్వారా పెట్టుబడిదారీ సంస్కృతి మన దేశంలోకి ప్రవేశించింది. కొత్త భాషలు వచ్చాయి, నవలలు, పుస్తకాలు, సినిమా,

ముందు తెలుసుకోవాలి, సరిగ్గా కనుక్కోవాలి ఇదే జర్నలిజంలోని పోటీతత్వం
-ఎల్లెన్‌గుడ్‌మెన్

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజలకు, అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ మరియు
28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

వెంగమాంబ స్టోన్ క్రసర్,
పద్మనాభం

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అధికార అనధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, తోటి విద్యార్థులకి
మా హార్థిక శుభాకాంక్షలు

BHARATI VIDYA NIKETAN
KNOWLEDGE IS POWER

భారతి విద్యానికేతన్
(ఎ.పి. గవర్నమెంటు చే గుర్తించబడిన విద్యాసంస్థ)
అరిలోవ, 14-7, విశాఖపట్నం-530040, ఫోన్: 2532411, 2536535
నర్సరీ నుండి 10వ తరగతి వరకు (ఇంగ్లీషు మీడియం)

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు,శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ మరియు
28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

గెద్ద ఎర్రినాయుడు
మాజీ ఎం.పి.టి.సి, పద్మనాభం మండలం

స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

పాడి రైతులకు, మండల ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ
మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

బి.వి. రమణ, మండల పశు వైద్యఅధికారి, పద్మనాభం

స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నాయకులకు, గ్రామ ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ
మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కె.సన్యాసప్పడు బి. తాళ్ళవలస సర్పంచ్,
పద్మనాభం మండలం

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
సందర్భంగా మండల గ్రామ ప్రజలకు,
వార్డు మెంబర్లుకు శుభాకాంక్షలు



ఈగల సూరమ్మ
చిన్నపురం సర్పంచ్,
పద్మనాభం మండల

ఆధునిక వేషధారణ, శిల్పకళలు, వైద్యం మొదలైన వన్నీ దేశంలోకి వచ్చాయి.

పైన చెప్పిందంతా మన దేశ సంస్కృతికీ, ఇతర దేశాల సంస్కృతులకూ మధ్య ఆదాన ప్రదానాల ద్వారా జరిగిన మార్పు. అటువంటి ఆదానప్రదానాల (ఇంటరాక్షన్స్)నూ, అటువంటి మార్పులనూ మనం ఎల్లప్పుడూ ఆహ్వానించాలి. మన భారతీయ భాషలు, ముఖ్యంగా మన తెలుగు భాష అనేక ఇతర భాషలు, విదేశీ భాషల పదాలు వచ్చి చేరడం ద్వారా పరిపుష్టమైంది. ఇదంతా ఆరోగ్యకరమైన, ఆహ్వానించదగ్గ పరిణామం.

కాని ప్రపంచీకరణ యుగంలో మన సాంస్కృతిక రంగంలో జరుగుతున్న మార్పులు పైన చెప్పినటువంటివి కావు. ఇప్పుడు జరుగుతున్నది వరస్పరం ఇచ్చిపుచ్చుకోవడం కాదు. దాడి జరుగుతోంది. మన భాష, సంప్రదాయాలు, భావజాలం, అలవాట్లు, ఆలోచనల మీద కుళ్ళి కంపుకొడుతున్న సామ్రాజ్యవాద సంస్కృతి దాడి చేస్తోంది. గతంలోని క్రమానికీ, ఇప్పటి ప్రపంచీకరణలో మన సాంస్కృతిక రంగంలో వస్తున్న మార్పులకూ ప్రధాన తేడా అది.

ఇంతకీ ప్రపంచీకరణ అంటే ఏమిటి? ప్రపంచీకరణ సారాంశం...ప్రయివేటు పెట్టుబడికి ద్వారాలు తెరవడం, అన్ని రకాల ఆంక్షలు తొలగించడం, ప్రభుత్వాలు లేకుండాపోవడం, చట్టసభల అధికారాలు మృగ్యం కావడం, సార్వభౌమాధికారం నాశనం కావడం. ప్రయివేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ ఈ మూడింటి సారాంశం ఒక్కటే... వస్తువులు అమ్ముకొని లాభాలు గడించడం, పెట్టుబడి పెట్టి లాభాలు గడించడం. లాభం ప్రధానం. డబ్బు ఎలాగైనా గడించడం ప్రధాన లక్ష్యం.

అందువల్ల ప్రపంచీకరణలో మానవ సంబంధాలన్నీ వస్తు సంబంధాలుగా మారాయి. స్త్రీ, పురుష సంబంధాలు, భార్యాభర్తల సంబంధాలు, తల్లీ బిడ్డల సంబంధాలు అన్నీ వస్తు సంబంధాలుగా మారాయి. అందుకనే ఈ సంస్కృతిని వినిమయ సంస్కృతి (కన్స్యూమర్ కల్చర్ లేక కన్స్యూమరిజం) అంటున్నారు. సామ్రాజ్యవాదులు తమ వస్తువులు ఇబ్బడిముబ్బడిగా అమ్ముకోవడానికి వస్తు వ్యామోహం పెంచారు. వస్తువులతో మనుషుల స్థాయిని కొలిచే కొత్త ధోరణి ప్రబలింది. అదే వినియమ సంస్కృతి అంటే.

సాంస్కృతిక ప్రపంచీకరణ, ఆర్థిక ప్రపంచీకరణ ఒకదానితో ఒకటి విడిగా చూడలేం. ఒకటి లేకుండా మరొకటి ఉండదు. ఒకదానికొకటి సహకరించుకుంటాయి. ఆర్థిక ప్రపంచీకరణ అంటే వస్తువులు అమ్ముకోవడం. సామ్రాజ్యవాదులు తమ వస్తువులు అమ్ముకోవడానికీ, తమ పెట్టుబడులు పెట్టడానికీ వర్ధమాన దేశాల ఆర్థికవ్యవస్థలను నయానో భయానో తెరిపించారు. కానీ స్థానిక ప్రజల సంస్కృతి మార్చకుండా వారు వస్తువులను యథేచ్ఛగా ఆయా దేశాల్లో అమ్మలేరు.

– ఆహారపు అలవాట్లు మారకుండా మజ్జిగ స్థానంలో కోక్, పెప్సీ, పిజ్జా, బర్గర్ తినలేరు.

– అందచందానికి సంబంధించిన అలవాట్లు మారకుండా మహిళలు పసుపు స్థానంలో కాస్మొటిక్స్ వాడలేరు.

– భాషలో మార్పు రాకుండా (ఇంగ్లీషు) మన జానపద గీతాలు, ఇతర పాటల స్థానంలో పశ్చిమ దేశాల పాటలు, సంగీతం ఆదరించలేరు.

– సంప్రదాయాలు మారకుండా మన పండుగల స్థానంలో దినాలు... ప్రేమికుల దినం, తల్లి దినం, తండ్రిదినం వంటివాటిని ప్రవేశ పెట్టి వస్తువులు అమ్ముకోలేరు.

అలవాట్లు మారాలి, వేషం, భాషలు, సంప్రదాయాలు, ఇతర అనుకరణలూ మారినప్పుడే వారు మన దేశంలో వారి వస్తువులను అమ్ముకోగలరు.

వీటన్నిటితోబాటు దోపిడీ భావజాలం కూడా ప్రజల్లోకి వెళ్లకపోతే తమ దోపిడీని యథేచ్ఛగా సాగించడం సాధ్యం కాదు. కనుక దోపిడీ భావజాలాన్ని ప్రవేశపెట్టారు. మానవ సంబంధాలను డబ్బు సంబంధాలుగా మార్చారు. సరస్పర సహకారం, సమిష్టిస్థానంలో వ్యష్టితత్వం, పోటీతత్వం పెరిగాయి. మానవునిస్థాయిని వినియోగ వస్తు సముదాయంతో పోల్చడం, మానవుడు సమిష్టిగా ఏమైనా సాధించగలడు అన్నది పోయి ముక్కలు ముక్కలుగా విడగొట్టే క్రమం (కులాలు-ఉవకులాలు. మతాలు-సెక్ట్‌లు, ప్రాంతాలు-ఉపప్రాంతాలు) ప్రబలింది.

సాంస్కృతిక ప్రపంచీకరణ పర్యవసానాలను మనం ఇప్పటికే అనుభవిస్తున్నాం. ఇంగ్లీషు బోధనా భాషగా, ప్రబల భాషగా మారుతోంది. తెలుగు భాష దాంతోబాటు తెలుగు సంప్రదాయాలూ ప్రమాదంలో పడ్డాయి. అందానికి అర్థం మారిపోయింది. బలిష్టం పోయి సన్నగా బలహీనంగా ఉండడం ఫ్యాషన్ అయింది. దాంతో ఆరోగ్యాన్ని దెబ్బతీసే కాస్మొటిక్స్ వ్యాపారం పెరిగింది.

పెళ్లికి ముందు ప్రేమికుడు నీ కోసం జీవితమే అర్పించవచ్చు
అయితే పెళ్లి తరువాత ఆయన కనీసం తన చేతిలోని పత్రికను కూడా వదులుకోడు - హెలెన్ రోవ్లాండ్

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ
మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ
28వ వసంతంలోకి అడుగిడిన
శుభసందర్భంగా ప్రజాశక్తికి
శుభాభినందనలతో...



డాక్టర్ గంపరాయి జనార్ధనం
(ఎ.ఎస్.వి.సర్జన్)
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
ముంచంగిపుట్ట మండలం, విశాఖ జిల్లా

28వ వసంతంలోకి
అడుగిడుతున్న శుభసందర్భంగా
ప్రజాశక్తికి శుభాభినందనలతో...



లకే జగన్నాధపాత్రుడు
(Rtd. Teacher)
లకే సుభద్రమ్మ దంపతులు
లగిశపల్లి మండలం, పాడేరు
మండలం, విశాఖ జిల్లా

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సలుగు గ్రామపంచాయతీ
పాడేరు మండలం, విశాఖ జిల్లా

జుంబు గన్నికమ్మ
సర్పంచ్

వంతాల పరశురాముడు
B.Tech M.B.A. (H.R)
కార్యదర్శి

దూసూరు ఈశ్వరమ్మ
ఎం.పి.టి.సి.

గెమ్మెలి చిన్నయ్య
ఉపసర్పంచ్

వార్డు మెంబర్స్

బి.దేవుడమ్మ	వి.కాసులమ్మ
వి.భీమేశ్వరరావు	పి.మత్స్యరాజు
ఎస్.రాజరావు	వి.ఈశ్వరమ్మ
వి.పొట్టమ్మ	డి.నాగేశ్వరరావు
పి.పోతురాజు	కె.సుబ్బారావు

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రభుత్వ జూనియర్ కళాశాల
ముంచంగిపుట్టు మండలంవిశాఖ జిల్లా



ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ
మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ
28వ వసంతంలోకి అడుగిడుడిన
శుభసందర్భంగా ప్రజాశక్తికి
శుభాభినందనలతో...

శ్రీ బి.రాంజీ ఎం.కాం.
ప్రిన్సిపాల్

సిబ్బంది

ఎం. శ్రీనివాసపాత్రుడు ఎం.ఎ.బి.ఇడి. (ఎక్నామిక్స్
జి.నారాయణమూర్తి ఎం.ఎస్.సి (బోటనీ)
కె.కొండలరావు ఎం.ఎస్.సి. (మేథ్స్)

బోధనేతర సిబ్బంది

కె.శ్రీనివాసరావు (ఎం.కాం) సీనియర్ అసిస్టెంట్
ఎల్.శివసత్యనారాయణ (బి.ఏ) జూనియర్ అసిస్టెంట్
డి.రాజేంద్రప్రసాద్ (ఎస్.ఎస్.సి) రికార్డు అసిస్టెంట్

కెరియరిజం ప్రబలింది. సంప్రదాయ ఆరోగ్యకరమైన ఆహారం స్థానంలో ఫాస్ట్‌ఫుడ్స్ ప్రవేశించాయి. ఊబకాయం, గుండెజబ్బులు, మధుమేహ వ్యాధులు ప్రబలుతున్నాయి. సినిమాలు, టీవీ ఛానెళ్ల ప్రభావం హింసాకాండనూ, స్వలింగ సంపర్కం, వ్యభిచారం, పోర్నోగ్రఫీ వంటి వాటిని పెంచి పోషిస్తోంది. సంప్రదాయ కళలు అంతరించిపోతూ వాటి స్థానాన్ని పశ్చిమ దేశాల సంగీతం, నృత్యాలు, కళలు ఆక్రమిస్తున్నాయి. సంప్రదాయ కళలను అపభ్రంశం చేయడం, వ్యాపారీకరించడం, పశ్చిమీకరించడం జరుగుతోంది. మీడియా ద్వారా, టీవీ సినిమాల ద్వారా వస్తు

వ్యామోహ సంస్కృతిని పెంచడం, పోషించడం జరుగుతోంది.

దేశంలో సాంస్కృతిక ప్రపంచీకరణకు ప్రతి క్రియగా మతోన్మాదం పెరగడం ప్రపంచీకరణ వల్ల వచ్చిన మరో అనర్థం. 1980 తరువాత ఇది ప్రపంచ వ్యాపితంగా జరుగుతున్న పరిణామం. మన దేశంలో 1990వ దశకం ఆరంభంలో ప్రపంచీకరణ విధానాలు ప్రవేశించడంతోనే మతోన్మాదం కూడా పెరుగుతూ వచ్చింది. విదేశీ సాంస్కృతిక దాడి నుండి దేశ ప్రజలను రక్షించే పేరుతో ఈ మతోన్మాద సంస్కృతి ప్రజలను మధ్య యుగాల మూఢ భావాల్లోకి తీసుకుపోతుంది. మన దేశంలోని సాంస్కృతిక వైవిధ్యాన్ని నాశనం చేయడంలో మతోన్మాదం కూడా సామ్రాజ్యవాదులు చేసే పనినే చేస్తుంది. సామ్రాజ్యవాదులు భారతీయ సంస్కృతిలోని వైవిధ్యాన్ని నాశనం చేసి దాన్ని పూర్తిగా వినియోగ సంస్కృతిగా మార్చబూనుకుంటే, మతోన్మాదులు మరోవైపునుండి భారతీయ సంస్కృతిలోని వైవిధ్యాన్ని నాశనం చేసి దాన్ని హిందూ అగ్రవర్ణ సంస్కృతిగా మార్చ బూనుకుంటున్నారు. ఆ విధంగా వారు విభిన్న సంస్కృతులకు చెందిన దేశ ప్రజలు ఏకమై సామ్రాజ్యవాద దాడులను ఎదుర్కొనకుండా దారి మళ్ళిస్తున్నారు. అంటే సామ్రాజ్యవాద సంస్కృతి - మతోన్మాద సంస్కృతి ఒకదానికొకటి పరస్పరం సహకరించుకుంటున్నాయన్న మాట. సామ్రాజ్యవాదం, మతోన్మాదం రెండూ శత్రువుల్లా కనిపిస్తాయి కానీ వాస్తవానికి అవి ఒకదానికొకటి సహకరించుకునే మిత్రులు. ఆర్థిక రంగంలోనూ అదే జరుగుతుంది. సాంస్కృతిక రంగంలోనూ అదే జరుగుతుంది.

మరి సాంస్కృతిక రంగంలో ఇప్పుడు మనముందున్న సరైన ప్రత్యామ్నాయం ఏమిటి? 1. ప్రజా కళలను ప్రోత్సహించాలి 2. కళారంగాన్ని ప్రజా సమస్యలవైపు తిప్పాలి. 3. కళారంగంలో ప్రజలు భాగస్వాములయ్యేట్లు, వారంతా ప్రత్యక్షంగా పాల్గొనేట్లు చూడాలి. అంటే ఔత్సాహిక కళారంగాన్నీ, కళాకారులనూ ప్రోత్సహించాలి. 4. ప్రపంచీకరణను ఎదిరించే ఉద్యమాలతో ప్రజా కళలను అనుసంధానం చేయాలి.

ఒక్క మాటలో చెప్పాలంటే విశాల స్థాయిలో సామ్రాజ్యవాద వ్యతిరేక, మతోన్మాద వ్యతిరేక ప్రజాసాంస్కృతికోద్యమాన్ని నిర్మించాలి.

వివాదం చేయడం కంటే, ముందు దాన్ని ధృవీకరించుకో. ఇదే జర్నలిజంలో మొదటి సూత్రం
- అలెగ్జాండర్ కుక్‌బర్న్

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలతో ...



J.D.CONSTRUCTIONS
ENGINEERS & CONSTRUCTORS

D.No. 50-37-13, T.P.T. Colony, Seethammadhara,
Visakhapatnam - 530 013.
Phones : 0891 - 3291500. Cell : 98491 12545
e-mail : jdc009@yahoo.com

ప్రజాశక్తి
28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డి.ఎస్.ఎన్.మూర్తిరాజు
సబ్ ట్రెజరీ ఆఫీసర్
సీతమ్మధార, విశాఖపట్నం

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ మరియు
ఎం.హెచ్.భవనం ప్రారంభోత్సవ శుభాకాంక్షలు

కల్పన వైన్స్
ఎక్సైజ్ పోలీస్ స్టేషన్, గాజువాక

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ మరియు
ఎం.హెచ్.భవనం ప్రారంభోత్సవ
శుభాకాంక్షలతో ...

ఐ.వి.ఆర్.సి.ఎల్.
ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ & ప్రాజెక్టు లిమిటెడ్
హైదరాబాద్

With Best Compliments from...

REGIONAL JOINT DIRECTOR

Municipal Administration
Visakhapatnam.

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రజాశక్తి సిబ్బందికి
28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



B.V. Ramanjaneya Rao
Advocate M.A., B.L.,
President, AILU
Sri Sai Raghavendra Nilayam
D.No. 49-28-9, Madhura Nagar,
Visakhapatnam-530 016
Cell : 9848483399, Off : 2790098 Res. : 2790788

We are everywhere Rorukela, Burnpur, Bhiai, Bokaro, Vizag, Durgapur, Dolvi, Duburi and Raigarh

We are everywhere Rorukela, Burnpur, Bhiai, Bokaro, Vizag, Durgapur, Dolvi, Duburi and Raigarh

Prajasakti 28th years Celebrations Greetings...

FERRO SCRAP NIGAM LIMITED

(A Govt. of India Undertaking)

CONVERTING WEALTH FROM WASTES

'USE WASTE' IS OUR THEORY
RECYCLING IS OUR MOTTO
TECHNOLOGY IS OUR TOOL

BSNL Dhawan,
Equipment Chowk,
Central Avenue,
Post Box No. 37
BHILA - 490 001
CHHATISGRAH

Tel No.	:	2222474/2222475 (P & T)
	:	4036/4037 (BSP)
Fax No.	:	0788 - 2220423
		0788 - 2220864
GRAM	:	SCRAPCO
E-Mail	:	fsnl@sancharnet.in

We are everywhere Rorukela, Burnpur, Bhiai, Bokaro, Vizag, Durgapur, Dolvi, Duburi and Raigarh

We are everywhere Rorukela, Burnpur, Bhiai, Bokaro, Vizag, Durgapur, Dolvi, Duburi and Raigarh

28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సమరెడ్డి లక్ష్మణరావు

డిప్యూటీ వార్డెన్

గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల

అరడకోట, పెదబయలు మండలం

28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మర్రిచెట్టు అప్పారావు

టీచర్

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల

పెదబయలు మండలం, విశాఖ జిల్లా

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ
మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ 28వ వసంతంలోకి
అడుగిడుతూ శుభసందర్భంగా ప్రజాశక్తికి శుభాభినందనలతో...



గడుతూరి రామన్నపడాల్

సర్పంచ్, గిన్నెలకోట

పెదబయలు మండలం

జి.బంగారమ్మ

భర్త రామన్నపడాల్

గిన్నెలకోట

పెదబయలు మండలం

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ
మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ 28వ వసంతంలోకి
అడుగిడుతూ శుభసందర్భంగా ప్రజాశక్తికి శుభాభినందనలతో...

సిరివరపు లక్ష్మీనారాయణ

క్లాస్ వన్ కాంట్రాక్ట్

పెదబయలు, విశాఖ జిల్లా



కె.ప్రభాకరరావు

క్లాస్-1 కాంట్రాక్టర్

పెదబయలు

విశాఖ జిల్లా

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ
మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ
28వ వసంతంలోకి అడుగిడుతూ శుభసందర్భంగా
ప్రజాశక్తికి శుభాభినందనలతో...





ఎం.రాంనాయుడు

వి.ఆర్.ఓ., పెదకోడాపల్లి,

పెదబయలు మండలం, విశాఖ జిల్లా

28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



కె.వి.ఎస్.సీతారామరాజు

హెచ్.ఎం.

కుమిడి సింహాద్రి

డిప్యూటీ వార్డెన్

పి.సోంబ్రు టీచర్

ఆర్.హర్షబల్లి తెలుగు పండిట్

జి.పండునాయుడు సీనియర్ అసిస్టెంట్

ఆశ్రమోన్నత బాలుర పాఠశాల

శివలింగపురం, అనంతగిరి మండలం

ఉద్యోగులే యజమానులై, సిబ్బందే రక్షకులై...

- వి.వి

"ఇక్కడి ఉద్యోగులే యజమానుల్లా తెగించి నిలబడ్డారు. సిబ్బందే రక్షకులై సంస్థ ఆస్తులను కాపాడుతున్నారు. మేనేజర్లూ, వాచ్‌మెన్లూ, సంపాదకులూ, ఉప సంపాదకులూ, ఉద్యమ నాయకులూ, కార్యకర్తలూ..... తేడా లేకుండా అందరూ ఒక్కటై నిలిచారు. అందరి లక్ష్యమూ ఒక్కటే. ఎగిసి పడుతున్న మంటలపైకి దూసుకెళ్ళి అదుపు చేయడం. తగుల బడుతున్న ఆస్తులను వీలైన మేరకు రక్షించుకోవడం... బూడిదలో కలిసున్న రేకులు కాళ్ళను కోసేస్తున్నాయి. చేతులు బొబ్బలెక్కుతున్నాయి. అయినా ఇవేవీ ప్రజల ఆస్తిని కాపాడి తీరాలన్న వారి లక్ష్యం నుంచి వారిని వెనక్కు మళ్ళించలేకపోయాయి. వారి దీక్ష ముందు భారీగా ఎగిసిన మంటలే ఓటమిని అంగీకరించి తలొంచాయి. ఇలాంటి వాతావరణం ఇన్నేళ్ళ రిపోర్టింగ్‌లో నేనెన్నడూ చూడలేదు. ఒక్క 'ప్రజాశక్తి'లోనే చూస్తున్నాను". ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన ఒక రిపోర్టర్ ఫోన్ ద్వారా తమ స్టూడియోకు అందిస్తున్న సమాచారమిది.

జూన్ 22న 8:30కి అగ్ని ప్రమాదం జరిగింది. ప్రారంభంలోనే దీన్ని గుర్తించిన వాళ్ళు వీలైనంత మందికి సమాచారం అందించారు. వారు ఇంకొందరికి... ఆ కొందరు మరికొందరికి... ఇలా అందరికీ సమాచారం అందింది. అరగంట కూడా గడవక ముందే... వంద... రెండొందలు... మూడొందలు... ఇలా సంఖ్య పెరిగిపోతూనే ఉంది. కదిలొచ్చిన జనప్రవాహానికి నింగికెగిసిన అగ్ని కీలలు తలొంచాయి. నిజంగానే ఉద్యోగులే యజమానులై.... సిబ్బందే రక్షకులై.... అతిపెద్ద ప్రమాదాన్నీ.... భారీ నష్టాన్నీ నివారించారు. అయినా ఆ లోపే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అంత పెద్ద అగ్ని ప్రమాదంలో కోటి రూపాయల నష్టం... ఎక్కువ కాకపోవచ్చుగానీ, ప్రజాభిమానమే ఆస్తులుగా మార్చుకుని ముందడుగు వేస్తున్న 'ప్రజాశక్తి'కి లెక్కించ దగిన నష్టమే.

ఉద్యమ పత్రికలకు నష్టం వాటిల్లినప్పుడు వాటి రక్షణకు ప్రజలిలా నిలవడం ఈ తరానికిది కొత్త కావచ్చు. ప్రతి తరంలోనూ ఇలా రక్షకులుగా నిలవడం... ఆస్తులను రక్షించుకోవడం... గతం నుంచీ కొనసాగుతూనే ఉంది. ఇప్పటి ముంబయిగా



పిలుస్తున్న గత బొంబాయిలో రెండో ప్రపంచ యుద్ధకాలంలో ఆంగ్ల పాలకులు చేసిన దాడి నుంచీ ప్రెస్ రక్షణకు అప్పటి కార్మికులిలాగే నిలిచారు. అప్పటివరకు వెలువడుతున్న 'నేషనల్ ఫ్రంట్' పత్రికను నిషేధించగానే 'కమ్యూనిస్టు' పేరిట రహస్యంగా ఒక మాసపత్రిక వెలువడింది. దీన్ని ప్రచురించే ప్రెస్ చిన్నదే అయినా పోలీసుల దృష్టిలో 'భూ గర్భంలో ఏర్పాటు చేసిన భారీ ప్రెస్'గా గుర్తింపు పొందింది. దీన్ని ధ్వంసం చేయడం కోసం పోలీసులు నగరమంతా గాలించారు. అడుగడుగునా ఆపదల్ని ఎదుర్కొంటూ కార్యకర్తలు ప్రెస్‌ను పోలీసుల కంట పడనీయలేదు. చివరి వరకు ప్రెస్‌ను కాపాడారు. పత్రికను వెలువరించారు. ఇందులో బెంగాల్, పంజాబ్, ఆంధ్ర ప్రాంతాల నుంచి వెళ్ళిన వాళ్ళు పనిచేసేవారు. ఈ ప్రెస్‌ను కాపాడే కృషిలో మన రాష్ట్రానికి చెందిన వెంకటేశ్వర్రావు అనే కంపోజిటర్ మృతిచెందారు.

1945లో ఒకసారి బొంబాయిలో కాంగ్రెస్ వాళ్ళు కొందరిని రెచ్చగొట్టి ప్రెస్‌పై దాడికి పురమాయించారు. ఈ దాడిని ప్రతిఘటించేందుకు నాయకుల మొదలు కార్మికుల వరకు ఒక్కటై నిలిచారు. దాడికొచ్చిన వారు వందల్లో ఉన్నా ఉన్న కొద్దిమందే ప్రతిఘటించి నిలిచారు. ప్రత్యర్థుల దాడికి గాయాలవుతున్నా రక్తం కారుతున్నా ఏ మాత్రమూ వెరపు లేకుండా దాడిచేసిన కిరాయి మూకల్ని తరిమి... తరిమి కొట్టారు. ప్రతిఘటించిన వారందరూ తరతమ స్థాయిల్లో గాయపడ్డారు. అచ్చుయంత్రం దెబ్బతిన్నా, న్యూస్‌ప్రింటును కాల్చేసినా మరో ప్రెస్‌లో రాత్రింబవళ్ళూ పనిచేసి పత్రికను వెలువరించేవారు. ఆ తరువాత కూడా కాంగ్రెస్ వాళ్ళు ఇలాంటి దాడులు చేసినా, ఒకసారి ఏకంగా బాంబులేసినా పత్రిక ఆస్తులను కంటికి రెప్పలా కాపాడుతూ పత్రికను వెలువరించారు. అదే ఉద్యమ పత్రికలకు అంకితమై పనిచేసే కార్యకర్తల విశిష్టత.

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి దినపత్రిక 28వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా వారికి ఇవియే మా
హృదయపూర్వక శుభాభినందనలు

RAVI IRON & STEEL TRADERS

Iron Scrap and General Merchants

Gajuwaka

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సరికొత్త స్ఫూర్తితో సరికొత్త లక్ష్యంతో నడుపబడుతున్న

విద్యా సంస్థలు

కర్మ యోగ - కర్మ యోగేన యోగేనమ్

ఎవికె

విద్యాసంస్థలు

అర్జున్ ఆర్కేడ్, పాతగాజువాక, విశాఖపట్నం - 530 026. ఆం.ప్ర.
ఫోన్లు : 0891 - 2517798, 2767798
అనంత్ ఆర్కేడ్, శ్రీహరిపురం, విశాఖపట్నం - 530 011. ఆం.ప్ర.
ఫోన్లు : 0891 - 2744556, 2744557

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవం మరియు
ఎం.హెచ్. భవనం ప్రారంభం
సందర్భంగా ఇవియే నా యొక్క
హృదయపూర్వక శుభాభినందనలు



టి. గోపాలరావు

జి.వి.ఎం.సి. కాంట్రాక్టర్, గాజువాక జోన్

MURTHY H.V.R. ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

SPEED & SAFE IS OUR MOTTO

Cell 98480 34771
92466 22692
☎ 0891-2541451
www.nvrlvizag.com
E-mail : info@nvrlvizag.com

NEW VISAKHA ROAD LINES

(Govt. of A.P. Regd. No. 436/96)

TRANSPORT CONTRACTORS & COMMISSION AGENTS

D.No. 26-5-3, Natayyapalem, B.H.P.V. (Post),
N.H.-5 Road, Visakhapatnam - 530 012.

Best Compliments from

Srinivasa Kumar Katikireddy

Managing Partner :

V.V. Krishna Metro Constructions
(Quality Builders)

Partner :

V.V. Krishna Steels
(Sales Corporation of Iron & Cement)

Vice Chairman,
President & Treasurer

Daffodils International School
Cell : 9885788898

Off : D.No. 39-27-1/1, NH-5, Appayyanagar,
Near R & B Office, Visakhapatnam - 18.
Ph : 6559755, 5527170, 5512366, Cell : 98852 12666

www.daffodilsinternationalschool.ac.in

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

28 ఏళ్ల సుదీర్ఘ కాలంలో ప్రతి అక్షరం
ప్రజల పక్షానే నినదిస్తూ దినదిన అభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తి మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ...

K. RAGHAVA RAO

Secretary,
BHART I.T.C. & K.R.I.T.C.,
Kurmannapalem, Visakhapatnam - 46

అక్షర సమరానికి శిక్షణా కేంద్రం

అక్షరం రాయడం సులభమే! వార్త రాయడమూ కాస్త పరిశ్రమ చేస్తే సులువే! కానీ ఆ వార్త ప్రజల పక్షాన రాయడం... అంత సులువు కాదు. ప్రతి అక్షరం ప్రజల పక్షం అన్న నినాదంతో నడుస్తున్న ప్రజాశక్తిలో అక్షర సమరానికి పాత్రికేయ సైనికులకు శిక్షణనిచ్చే కేంద్రం... ప్రజాశక్తి స్కూల్ ఆఫ్ జర్నలిజం. ఏడేళ్ల క్రితం ప్రయోగాత్మకంగా ప్రారంభమై పరిధిని పెంచుకుంటూ ఆచరణలో శిక్షణను మిళితం చేసుకుంటూ విజయవంతంగా నడుస్తోంది. నడిపిస్తోంది.

వ్యాపార విజయం కోసం పత్రికా యాజమాన్యాలు రాజకీయ సంబంధాలనూ ఏర్పరచుకుంటున్నాయి. పై మార్పులతో పాటు ఈ లక్ష్య సాధనకు అనువైన సిబ్బందినీ తయారు చేసుకోవల్సిన ఆవశ్యకత పెరిగింది. అందుకే ప్రజాశక్తి ప్రత్యేకంగా జర్నలిజం స్కూలునేర్పాటు చేసుకోవల్సి వచ్చింది.

వి.వెంకటేశ్వర్లు

2001లో ప్రయోగాత్మకంగా ప్రారంభమై, 2002 నుంచీ ప్రజాశక్తి జర్నలిజం శిక్షణా కేంద్రం నిరంతరాయంగా కొనసాగుతోంది. పత్రికా రంగంలో వచ్చిన మార్పులను సంస్థ నాయకత్వం గుర్తించింది. ఆ మార్పులను ప్రజాశక్తిలో ప్రవేశపెట్టింది. ఆ క్రమంలో శిక్షణావశ్యతకను గుర్తించింది. ఆ కర్తవ్యాన్ని నిర్వర్తించేందుకు ప్రజాశక్తి జర్నలిజం స్కూలునేర్పాటు చేసింది. ప్రత్యేకంగా శిక్షణ పొందిన వారే ఇప్పుడు జర్నలిస్టు వృత్తికి అర్హత సాధిస్తున్నారు. గతంలో ఎడిటర్ పర్యవేక్షణలో విధాన, విషయ నిర్ధారణ జరిగేది. ఉప సంపాదకులు భాషావేత్తలు, సామాజిక పరిజ్ఞానం ఉన్నవారైతే సరిపోయేది. వారు రాతలో ప్రతిభ చూపేవారు. ఆ అక్షరాలను కూర్చే వారు వేరు. దాని తప్పులను దిద్దేవారు వేరు. ఆ విషయాన్ని పేజీలో అమర్చే వారు వేరు. ఇప్పుడీ పనులన్నీ ఒకరే చేయాలి. సాంకేతికంగా వచ్చిన మార్పులు ఇలాంటి విభిన్న సామర్థ్యాలను ఒకే వ్యక్తి సంతరించుకుని తీరాలని నిర్దేశిస్తున్నాయి. ప్రింటింగ్ ప్రాంతీయానికి వెళ్ళాక సంపాదకుని తరపున ఉప సంపాదకులే విషయానికి బాధ్యత వహించాల్సి వస్తోంది. గతంలో ఒక కేంద్రంలో జరిగిన పని ఇప్పుడు వేర్వేరు కేంద్రాల నుంచి జరుగుతోంది. నైపుణ్యం కేంద్రీకృతమైంది. అదే సమయంలో పనివిభజన విస్తృతమైంది. అయినా పైనుంచి కింద వరకూ ఒకే భావసారూప్యత, శైలి, నడక తప్పనిసరైంది. అందుకే ఈ వృత్తిలోకి ప్రవేశించే వారు ఇందుకనుగుణమైన సామర్థ్యం సంపాదించుకోవాలి. ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియాల పనుల్లో, వృత్తి నైపుణ్యంలో తేడాలున్నా పై మౌలిక లక్షణం అన్నింటా కనిపిస్తుంది.

పై అంశాలు ఒక పార్శ్వమైతే, జర్నలిజంలో వచ్చిన మార్పులను రెండో కోణంలో గుర్తించాల్సి ఉంది. ఒకప్పుడు జర్నలిజం ఆశయాలకూ, లక్ష్యాలకూ, అంకితమైంది. భాషా వికాసమో, వాడుక భాషోద్యమమో, స్వాతంత్రేచ్ఛ రగిలించడమో, ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలవడమో వంటి మహత్తర కర్తవ్యాలకు అంకితమైంది. ఇందుకు భిన్నంగా నేడీ రంగం మార్కెట్టులో సరుకయ్యింది. అమ్మకంలో పోటీ కోసం తనదైన బ్రాండుతో గుర్తింపు పొందాల్సి వస్తోంది. ఈ వ్యాపార విజయం కోసం పత్రికా యాజమాన్యాలు రాజకీయ సంబంధాలనూ

పత్రిక కేవలం ప్రచారకర్త, ఉద్యమకర్త మాత్రమే కాదు. ఓ సంఘటిత సామూహిక సమీకరణ శక్తి.

వి.ఐ.లెనిన్

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ
మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ
28వ వసంతంలోకి అడుగిడుతూ
శుభసందర్భంగా
ప్రజాశక్తికి శుభాభినందనలతో...

సెగ్గె వెంకటరమణ
మండల కాంగ్రెస్ కార్యదర్శి
పెదబయలు మండలం

సెగ్గె చినతల్లి
ఎం.పి.టి.సి., మరియు
మండల మహిళ కాంగ్రెస్
ప్రెసిడెంట్, పెదబయలు

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ
మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ
28వ వసంతంలోకి అడుగిడుతూ శుభసందర్భంగా
ప్రజాశక్తికి శుభాభినందనలతో...

రాజుపాలెం గ్రామపంచాయతీ

అనకాపల్లి మండలం, విశాఖ జిల్లా

కసిరెడ్డి సత్యనారాయణ సర్పంచ్
అరిగా అప్పారావు ఉపసర్పంచ్

వి.షణ్ముఖరావు కార్యదర్శి

గొల్లవిల్లి నర్సింగరావు	కసిరెడ్డి సూరి
గొల్లవిల్లి నర్సింగరావు	అప్పారావు
గుడివాడ రాజేశ్వరి	గొడ్డు వీర్రాజు
ఎస్.కె.ఫరీద్	సిహెచ్. సంధ్యారాణి
గొల్లవిల్లి రమణ	మాడిశ శివాలక్ష్మి
దంట్ల లక్ష్మణరావు	మేడిశెట్టి రమణమ్మ

ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలుపుతూ
మంచి భవిత గల పత్రికగా వెలుగొందుతూ
28వ వసంతంలోకి అడుగిడిన
శుభసందర్భంగా ప్రజాశక్తికి శుభాభినందనలతో...

D.M.K.

RC No. 221668/E4-4/2005-06
Dt. 23-8-2005

జూనియర్ కాలేజి

ఆర్.ఆర్.కాంప్లెక్స్, సబ్బవరం
ఫోన్ : 9959434904, 9866331400

రాష్ట్ర ప్రభుత్వం వారిచే గుర్తింపు పొందిన సంస్థ

GROUP :
M.P.C., Bi.P.C., C.EC., HE.C., M.E.C

వృత్తి విద్యా కోర్సులు : M.L.T, M.P.H.W.

తెలుగు మరియు ఇంగ్లీషు మీడియం

కె.వి.ఎస్.నాగేశ్వరరావు
DEE (PR)
RWS (FAC) పాడేరు

28వ వసంతంలోకి
అడుగిడుతూ
శుభసందర్భంగా ప్రజాశక్తికి
శుభాభినందనలతో...

ఎ.బి.మురళీమోహన్‌రావు
ఎ.ఇ.ఇ. (ఆర్.డబ్ల్యు.ఎస్) జి.మాడుగుల

వి.వెంకటేశ్వరరావు ఎ.ఇ. (ఆర్.డబ్ల్యు.ఎస్) పాడేరు

జి.ఉమమహేశ్వరరావు ఎ.ఇ. (ఆర్.డబ్ల్యు.ఎస్) హుకుంపేట

డి.ప్రసాద్‌రావు ఎ.ఇ. (పి.ఆర్) జి.మాడుగుల

ఎన్.మునిశేఖర్ ఎ.ఇ.ఇ. (పి.ఆర్) పాడేరు

కె.వి.సత్యనారాయణ ఎం.ఇ.ఒ.,
మండల ఇంజనీరింగ్ అధికారి, పాడేరు

వై.హరి ఎ.ఇ.ఇ. (పి.ఆర్) హుకుంపేట

ఏర్పరచుకుంటున్నాయి. పై మార్పులతో పాటు ఈ లక్ష్యం సాధించడానికి అనువైన సిబ్బందినీ తయారు చేసుకోవల్సిన ఆవశ్యకత పెరిగింది. ఈ ధోరణులన్నిటితో ప్రజాశక్తి పోటీపడాలి. అదే సమయంలో మేధావి, ఉద్యోగ, కార్మిక, వృత్తి, రైతు సామాజికంగా అణచివేతకు గురయ్యే వర్గాల పక్షపాతిగా నిలవాలి. పాలనా విధానాల పొట్ట చీల్చి ప్రజా ప్రయోజనాలపై జరిగే దాడినీ, అందువల్ల వారికి ఎదురుకానున్న ముప్పునూ ఇందులో పనిచేసే సిబ్బంది విశదీకరించి చూపాలి. తమ కలాన్ని ప్రజల పక్షంగా కదం తొక్కించాలి. అందుకని వ్యాపారంగా మారిన మీడియాతో పోటీపడుతూనే ప్రజల పక్షంగా ఈ కర్తవ్యాన్ని నిర్వర్తించగల అక్షరాయుధుల్ని సన్నద్ధం చేసుకోవాలి. విషయపరంగానూ, భాషాపరంగానూ వార్తాంశాన్నీ చూపే పద్ధతిలోనూ ప్రజా జర్నలిస్టు భిన్నంగా స్పందించాలి. నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వీటిని పాఠకునికి అందించాల్సి ఉంది. అందుకే ప్రజాశక్తి ప్రత్యేకంగా జర్నలిజం స్కూలునేర్పాటు చేసుకోవల్సి వచ్చింది.

ఈ స్కూలు 2001లో 15 రోజుల శిక్షణగా మొదలైంది. తరువాత నెలకూ, రెండు నెలలకూ, మూడు నెలలకూ పెరుగుతూ ఇప్పుడు ఆరు నెలలకు తన శిక్షణా కాలాన్ని పెంచుకుంది. ప్రధానంగా ఐదు అంశాల్లో శిక్షణ ఉంది. వాడుక భాషను రచనలో చూపడం మొదటి అంశం. ఇది పాఠ్యాంశాల బోధన, వాక్య నిర్మాణాల సాధనతో మొదలౌతుంది. విన్న లేదా చదివిన విషయాన్ని రాతలో ప్రదర్శించడం రెండో దశగా ఉంటుంది. పత్రికలో తప్పులను గుర్తించడం, దిద్దడం భాష సాధనలో తరువాత దశగా ఉంటుంది. కథలో, సినిమాలో దృశ్య, సన్నివేశ వర్ణనలోని భావావేశాన్ని చూపడం పతాక దశగా ఉంటుంది. రెండోదిగా విషయ పరిజ్ఞానంపై బోధన, పుస్తకాల అధ్యయనం, వివిధ అంశాలపై డిబేట్లు జరుగుతాయి. రంగాలవారీ పద పరిచయం ఈ దశలోనే పూర్తవుతుంది. రెగ్యులర్‌గా పత్రికా పఠనానికి కొంత సమయం కేటాయింపు ఉంది. ప్రభుత్వ యంత్రాంగం పైనా ప్రజా జీవనం పైనా అవగాహన కల్పించడం దీని ప్రధానోద్దేశం. మూడో అంశంగా ఎడిటింగ్‌పై శిక్షణ ఉంటుంది. పాఠకాసక్తి కేంద్రంగా శీర్షిక, లీడ్ రచన మొదలు వార్త ప్రారంభ, ముగింపు పద్ధతులపై బోధనతో పాటు ఎక్సర్‌సైజుల సాధన చేస్తారు. ఇందులో ఇప్పుడొస్తున్న ఆధునిక ధోరణులు – ఆ పరిస్థితుల్లో వార్తల ప్లానింగ్, ఎడిటింగ్ పద్ధతులపై సాధన ఉంటుంది. వివిధ పత్రికల్లో వచ్చిన వార్తల ఎడిటింగ్‌లో పోలికల ద్వారా సమీక్షించడంతో దీని బోధన, సాధన పూర్తవుతుంది. నాలుగో అంశమైన సాంకేతిక శిక్షణ డిటిపి (కంప్యూటర్ టైపు) చేయడంతో మొదలౌతుంది. ఆ తరువాత కంప్యూటర్‌నుపయోగించి పేజీలు పెట్టడం, అందులో ఫొటోషాప్ నుంచి వార్తలనలంకరించే (లే అవుట్, డిస్‌ప్లే చేయడం) పద్ధతులు నేర్పడంతో పూర్తవుతుంది. కంప్యూటర్‌పై (మోడెం, ఆపరేషన్, ఎఫ్‌టిపి ఉపయోగించడం) పేజీలు పంపడం, ఫొటోలను స్కాన్ (కంప్యూటర్‌లోకి తీసుకోవడం) చేయడం, కంప్యూటర్‌లోనే ఎడిట్ చేయడం వగైరా శిక్షణ కూడా ఇందులో భాగంగానే జరుగుతుంది. కేంద్రంలోని జనరల్ డెస్కుకు అవసరమైన అభ్యర్థులకు అనువాదంలో కూడా ప్రత్యేక శిక్షణ ఉంటుంది. ఈ అంశాల్లో వారం, వారం పరీక్షలు జరుగుతాయి. వస్తున్న మార్పులకనుగుణంగా వాళ్ళలో రావాల్సిన మార్పులను గుర్తింపచేయడమే దీని ఉద్దేశం. డెస్కు ఇన్‌ఛార్జీలకు డెస్కు నిర్వహణా పద్ధతుల గురించీ, లే అవుట్, డిస్‌ప్లే చేసే వారికి పేజీమేకర్, ఫొటోషాప్ గురించీ శిక్షణ ఇస్తున్నాం. ఈ శిక్షణ కోసం నలుగురు పూర్తికాలపు సిబ్బంది ఉన్నారు. ఒకరు పాక్షికంగా పనిచేస్తున్నారు. వీరితోపాటు వివిధ రంగాల్లో పనిచేసే అనుభవజ్ఞులైన సీనియర్ల ప్రత్యేకోపన్యాసాలు ఉంటాయి. కొన్ని విషయాలను వారు కూడా బోధిస్తారు. ప్రజాశక్తి సంపాదక వర్గం నుంచి కూడా కొందరు బోధిస్తారు. విషయపరిజ్ఞానానికి సంబంధించిన అంశాలపై ఆయా అంశాలలో నిష్ణాతులైన వారి ప్రసంగాలుంటాయి. ఈ శిక్షణ మొత్తాన్ని మూడున్నర మాసాల్లో పూర్తిచేసి మిగిలిన నెలన్నర కాలంలో నేరుగా పనిలోకిదించే ఆచరణాత్మక శిక్షణనిస్తాం. ఇందులో మొదటి మూడు వారాలు ఫీల్డుకు పంపి వార్తలు సేకరించే పద్ధతులపై సాధన చేయిస్తాం. చివరి మూడు వారాలూ జిల్లా డెస్కుల్లో చేసే పనికి సంబంధించిన శిక్షణలో ఉంచుతాం. ఈ శిక్షణలో ఉత్తీర్ణులైన వారిని శక్త్యానుసారం నియమిస్తాం. శిక్షణ కార్యక్రమం చేపట్టాక నాణ్యతరీత్యా పత్రిక మరో అడుగు ముందుకేసింది.

వేల బయొనెట్ల కంటే నాలుగు పత్రికలంటేనే నేను ఎక్కువ భయపడతాను.

నేపోలియన్‌బోనాపార్టీ (నెపోలియన్)

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవం మరియు
ఎం.హెచ్. భవనం ప్రారంభం
సందర్భంగా ఇవియే నా యొక్క
హృదయపూర్వక శుభాభినందనలు



జి. మహేశ్వరరెడ్డి
పెదగంట్యాడ, గాజువాక

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవం శుభాకాంక్షలు

మిత్రులకు, శ్రేయోభిలాషులకు, సిబ్బంది
ప్రజాశక్తి 28వ వార్షికోత్సవం మరియు ఎం.హెచ్. భవనం
ప్రారంభం సందర్భంగా ఇవియే మా హార్దిక శుభాకాంక్షలు



జి. మురళీ కృష్ణంరాజు
శ్రీకన్య థియేటర్ దగ్గర, పాతగాజువాక

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి 28వ
వార్షికోత్సవం మరియు
ఎం. హెచ్. భవనం
ప్రారంభం సందర్భంగా
శుభాభినందనలు

పులి రమణారెడ్డి
టిడిపి ప్రధాన కార్యదర్శి

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



పత్రికా రంగంలో మహాశక్తిగా దూసుకుపోతున్న
ప్రజాశక్తి 28వ వార్షికోత్సవం, ఎం.హెచ్. భవనం ప్రారంభం
సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు



రావాడ గోవిందరెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్

శ్రీ వెంకట విజయ స్టీల్ ట్రేడర్స్
గాజువాక

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవం మరియు
ఎం.హెచ్. భవనం ప్రారంభం
సందర్భంగా ఇవియే నా యొక్క
హృదయపూర్వక శుభాభినందనలు

V.N.MURTHY

Specialists in : All types of - Civil - Structural - Fabrication & Erection - Painting works - Mechanical Equipments - Sheet fixing works

D.No. 17-4, Vempalla Nagar, R.H. Colony,
Pedagantyada (PO), Visakhapatnam - 530 044. (A.P.)
Cell : 9247563125. Ph : 0891 - 6452118.

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఉప సంచాలకులు ఎం. రామకృష్ణ గార్కి
మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు

ఎ.ఎస్. సోమయాజులు
హెచ్.డబ్ల్యు.ఒ, ఎస్.సి. బాలుర హాస్టల్, పెదగంట్యాడ

క్రిష్ణ, సూపరింటెండెంట్
బాలుర హాస్టల్, పెదగంట్యాడ

డి.వి. సత్యన్నారాయణ
హెచ్.డబ్ల్యు.ఒ., ఎస్.సి. బాలుర హాస్టల్, గాజువాక.

ముంచుకొస్తున్న ముప్పు ఆహారభద్రత

1990 దశక ప్రారంభంలోనే పిడిఎస్ ద్వారా పంపిణీ చేసే ఆహార ధాన్యాలపై ఇచ్చే సబ్సిడీపై కోత పెట్టే యత్నాలు ప్రారంభమయ్యాయి. దీని వల్ల చౌక డిపోల ద్వారా ఇచ్చే ఆహార ధాన్యాల ధరలు రెట్టింపయ్యాయి. కానీ, రైతులకు చెల్లించే ధరలో ఆ పెరుగుదలేమీ కానరావడంలేదు.

ఉత్సా పట్నాయక్

ఆకలి... ఆకలి... ఆకలి.. ప్రపంచవ్యాప్తంగా ఆకలి కేకలు! వర్ధమాన దేశాల్లో ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎందుకు తగ్గుతోంది? పేద దేశాల్లో సబ్సిడీలపై కోతలు పెట్టమని సూచించే ధనికదేశాలు తమ రైతులకు మాత్రం ఇబ్బడిముబ్బడిగా సబ్సిడీలు ఎందుకిస్తున్నారు? ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రత ఎందుకు ప్రమాదంలో పడింది? ఇందులో ధనిక దేశాల పాత్ర ఎంత? ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్, డబ్ల్యుటివో పాత్ర ఎంత? ఆహార సమస్యపై దేశ దేశాలను వేధిస్తున్న ప్రశ్నలపై విశ్లేషణాత్మక కథనం....

ఇటీవలి కాలంలో నిత్యావసర సరకుల ధరలు ఆకాశాన్నంటాయి. ఆందోళన కలిగించే ఈ విషయం అందరి దృష్టినీ ఆకర్షించింది. కేవలం కొన్ని మాసాల కాలంలోనే ధరలు రెట్టింపు కావడంతో 37కు పైగా దేశాలలోని పట్టణ పేదలు ఆహారం కోసం ఘర్షణలకు దిగారు. ద్రవ్యోల్బణం పెరుగుదల ఇటీవల హఠాత్తుగా సంభవించినది కాదు. చాలా కాలంగా మెల్లమెల్లగా పెరుగుతూ వస్తున్నది. దీనిని అదుపు చేయటానికి ఎన్నడో చర్యలు చేపట్టాల్సి ఉంది. భారత్ సహా పలు వర్ధమాన దేశాలలో గత రెండు దశాబ్దాలుగా వ్యవసాయోత్పత్తులు ప్రత్యేకించి ఆహార ధాన్యాల దిగుబడులు తగ్గుముఖం పట్టాయి. వర్ధమాన దేశాలలో వ్యవసాయోత్పత్తులు ప్రత్యేకించి ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గటానికి నయా ఉదారవాద సంస్కరణలు ఏ విధంగా కారణమయ్యాయి? మొట్టమొదటి విషయమేమిటంటే, పెరుగుదల తగ్గుముఖం పట్టింది. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకుల మార్గదర్శక సూత్రాలతోపాటే ద్రవ్యక్షయం కూడా అనుసరించి వస్తుంది. పెట్టుబడులలోనూ, అభివృద్ధి వ్యయంలోనూ కోత ఉంటుంది. లాటిన్ అమెరికా, సబ్ సహరాన్ ఆఫ్రికన్ దేశాలలో 1970ల నుంచే ఈ సంస్కరణలు ప్రారంభం కాగా, భారతదేశంలో 1991 నుంచి ప్రారంభమయ్యాయి. అనేక దేశాలలో పెట్టుబడులు తగ్గి పురోగతి మందగించింది. ఎనిమిదవ దశకం ప్రారంభం నుంచే దాదాపు 30కి పైగా దేశాలలో తలసరి సగటు ఉత్పత్తి తగ్గింది. తృతీయ రంగంలో కనిపించిన పురోగతిని చూసిన నేత్రాలు వ్యవసాయోత్పత్తుల దిగుబడులలోని తగ్గుదలను చూడలేక పోయాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఆర్థికవ్యవస్థ పాదార్థిక పునాదిని, ప్రత్యేకించి సమస్త రంగాలకు

వార్తా పత్రిక యుద్ధభూమి లాంటిది... ప్రతి పాత్రికేయుడూ ఓ విప్లవ సైనికుడు

జార్జ్ డిమిత్రోవ్

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

వెంకటాపురం గ్రామపంచాయితీ

మునగపాక మండలం

కార్యదర్శి

కె. అమ్మోజి

(ఉపసర్పంచ్)

ముమ్మిన సత్యారావు

పిల్లి సరస్వతి

సర్పంచ్

సిరువూరి వరహాలరాజు, ఏదూరు రమణ
గనిశెట్టి సత్యనారాయణ, రేబాక బాబూరావు
సుందరపు సునీత చిన్ని వరలక్ష్మి

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

పరవాడపాలెం గ్రామపంచాయితీ

కశింకోట మండలం

గొంతెన పైడిబాబు,
సర్పంచ్,పరవాడపాలెం

ఎస్.కృష్ణమోహన్
గ్రామకార్యదర్శి,పరవాడపాలెం

ఉపసర్పంచ్ : **గొంతిన శ్రీరాములు**

కార్యదర్శి : **ఎస్. కృష్ణమోహన్**

వార్డు సభ్యులు : **గొంతిన దేవి, మడక నాగేశ్వరరావు, సేనాపతి కృష్ణ, వెదురు చిలుకమ్మ, మడక కాంతం, పల్లా తాతబ్బాయ్, చందవాడ ఏసమ్మ**

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

గ్రామపంచాయితీ జె.వి.పాలెం

ఎస్.రాయవరం మండలం



అభివృద్ధి కార్యక్రమాలు

- ★ 2లక్షలతో వాటర్‌పైపులు, బోర్లపైపులు
- ★ లక్షరూపాయల ఎం.పి. గ్రాంట్స్‌తో రోడ్లు
- ★ 1.50 లక్షలతో రెల్లి, ఎస్.సి.కోలనీలో సైడుకాలువలు,రోడ్లు,
- ★ 1.50 లక్షలతో గ్రావెల్ రోడ్డు.

వజ్రపు శంకరరావు
సర్పంచ్,జె.వి.పాలెం

అనంతనాగు
కార్యదర్శి

కట్టుమూరి రాము (ఉపసర్పంచ్) , వంశీనాయుడు, గొపిల్లి నాగేశ్వరరావు, సిగిరెడ్డి శ్రీను, బొర్ర శ్రీనువాసరావు, కర్రి పెద్దబ్బాయి, కక్కులూరి వెంకటలక్ష్మి, పక్కుర్తి పైడితల్లి, రౌతుప్రసాద్, లోకోజురాము

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సర్పంచల సంఘం

మళ్లరవి
(వాడ్రాపల్లి)
విశాఖజిల్లా,అధ్యక్షులు

అట్టా సన్యాశి అప్పారావు
(ఇ.బోనంగి)జిల్లాకోశాధికారి

బొర్రా నాగరాజు
పాడేరు, రాష్ట్ర ఉపాధ్యక్షులు

చింతకాయల ముత్యాలు
(ముత్యాలమ్మపాలెం),
రాష్ట్ర కార్యదర్శి

వానపల్లి ముత్యాలరావు
(గంభీరం)
రాష్ట్రకార్యనిర్వాహకసభ్యులు

ఎస్. నారాయణరావు
రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు,
(వీరవల్లి అగ్రహంరం)

ఆధారమైన వ్యవసాయాన్ని నయా ఉదారవాద సంస్కరణలు ధ్వంసం చేశాయి. భారతదేశపు స్థూల పెరుగుదల వ్యవసాయ పెరుగుదలతో సంబంధం లేదన్న వాదనలు కొందరు చేస్తున్నారు. ఆదాయం పెరిగిన ప్రతివ్యక్తి మరింత ఎక్కువగా ఆహార పానీయాలను స్వీకరిస్తాడని, మంచిమంచి దుస్తులు ధరిస్తాడని, సౌకర్యమైన నివాసాన్ని కోరుకుంటాడని, ఉపాధి కోసం ఎక్కువ దూరాలు ప్రయాణిస్తుంటాడని వీరు మరచిపోతున్నారు. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడమంటే కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే అవుతుంది.

రెండవదేమిటంటే, ఆహార ధాన్యాల ఉత్పత్తి నుంచి ఎగుమతి పంటలకు మారటం. స్వేచ్ఛా వాణిజ్యాన్ని చేపట్టి, వ్యవసాయోత్పత్తులను ఎగుమతి చేయాలని వర్ధమాన దేశాలను ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు, డబ్ల్యుటిఓలు కోరాయి. వివిధ దేశాల మధ్య పోటీ కారణంగా ధరలు తగ్గినప్పుడు సైతం ఈ ఎగుమతులు సాగాయి. ఆ రకంగా సంపన్న దేశాలలోని సూపర్ మార్కెట్లకు చౌకగా వ్యవసాయోత్పత్తులు సరఫరా అయ్యాయి. చలి దేశాలలో అన్ని రకాల వ్యవసాయోత్పత్తులు దొరకవు. కనుకనే అవి ఎక్కువగా వర్ధమాన దేశాలపై ఆధారపడుతుంటాయి. మొత్తంమీద అన్ని దేశాలు ఒకటొకటిగా ఆహార ధాన్యాల సాగును విడచిపెట్టి ఎగుమతి పంటల వైపుకు మారాయి. దీనితో ధాన్యోత్పత్తి తగ్గిపోయింది. మన దేశం విషయానికి వస్తే 1991 నుంచి 80 లక్షల హెక్టార్లలో ధాన్యోత్పత్తిని వీడి ఎగుమతి పంటలను సాగు చేస్తున్నారు. ఆహార ధాన్యాల పరిశోధనకు పెట్టుబడులు గణనీయంగా తగ్గాయి. సంపన్న దేశాలలోని పశువులకు, ధనికులకు కావలసిన ఉత్పత్తులను వర్ధమాన దేశాలు చేపట్టేలా ప్రపంచ బ్యాంకు తదితరాలు ప్రోత్సహించాయి. సోయా కేక్ (పశువులకు), గులాబీలు తదితరాలు ఇందుకోసమే ఉత్పత్తి చేయటం ప్రారంభించారు. సంస్కరణలకు ముందు దశాబ్దంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో వార్షిక పెరుగుదల రేటు 2.8 శాతంగా ఉండేది. కాగా జనాభా పెరుగుదల రేటు 2 శాతంగా ఉండేది. తొమ్మిదవ దశకంలో ధాన్యం పెరుగుదల 1.7% పడిపోయింది. తొమ్మిదవ దశకంలోనే తలసరి ధాన్యోత్పత్తి తగ్గిపోయింది. ఇలా తగ్గిపోవటం స్వాతంత్ర్యానంతరం ఇదే మొదటిసారి.

దీనికి తోడు గత పదిహేనేళ్ళుగా ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రధాన విధానం ఆహార భద్రతను పట్టించుకోవడం మానేసింది. గత కొద్ది మాసాల నుంచి ఈ విధానంలో స్వల్ప మార్పు కానవస్తోంది. మన ఆహార భద్రత చెక్కుచెదరనిదని భావించడానికి వీల్లేదు. ప్రభుత్వ విధానాల దిశ ముఖ్యంగా ఆహార సబ్సిడీని కుదించి వేసి, ప్రజా పంపిణీ వ్యవస్థను నీరుగార్చేదిగా వుంది. ప్రస్తుత ద్రవ్యోల్బణానికి మూలాలు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చెప్పినట్లుగా ప్రపంచ ద్రవ్యోల్బణంలో లేవు. అదీగాక దీనిని స్వల్పకాలిక పరిణామంగా మాత్రమే చూడాలని కొందరు వాదిస్తున్నారు. వారితో ఏకీభవించలేం. ఆహార ధాన్యాల పంపిణీ విషయానికొస్తే 1965 – 1990 మధ్య ప్రజా పంపిణీ వ్యవస్థ బాగానే పనిచేసింది. దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి



బాగా పెరిగింది. ఎప్పుడైతే మన ఆర్థిక వ్యూహం నయా ఉదారవాద విధానాలబాట పట్టిందో ఇక అప్పటి నుండి సబ్సిడీలపై భారీగా కోతపడింది.

1990 దశక ప్రారంభంలోనే ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా పంపిణీ చేసే ఆహార ధాన్యాలపై ఇచ్చే సబ్సిడీపై కోత పెట్టే యత్నాలు ప్రారంభమయ్యాయి. దీని వల్ల చౌక డిపోల ద్వారా ఇచ్చే ఆహార ధాన్యాల ధరలు రెట్టింపయ్యాయి. కానీ, రైతులకు చెల్లించే ధరలో ఆ పెరుగుదలేమీ కానరావడంలేదు. ఈ విషయంలో స్థూల అర్థ శాస్త్రంలోని సాధారణ సూత్రాన్ని కూడా ప్రభుత్వం విస్మరించింది. అలా జరగడం వల్లే ధరలు విపరీతంగా పెరిగిపోయి పేదలు ఆహార ధాన్యాలు కొనలేని పరిస్థితి ఏర్పడింది. మనం ఆహారధాన్య నిల్వలను భద్రంగానే పెట్టుకుంటున్నాము. ఆ నిల్వల నిర్వహణకయ్యే వ్యయం కూడా ఆహార సబ్సిడీని పెంచాల్సిన ఆవశ్యకతను కల్పిస్తోంది.

1977లో ప్రవేశపెట్టిన లక్షిత ప్రజాపంపిణీ వ్యవస్థ పేదలకు సబ్సిడీపై కేంద్రీకరించినట్లు పెద్దయెత్తున ఊదరగొట్టారు. ఈ లక్షిత పంపిణీ వ్యవస్థ ఎంత వినాశకరమైనదో పరిశీలించే ముందు దారిద్ర్య రేఖ దిగువన వున్న వారికి, దారిద్ర్య రేఖ ఎగువన ఉన్నవారికి మధ్య వున్న తేడా, సంబంధిత అంశాలను గమనించాలి. ఇతర దేశాల్లో లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ చరిత్రను ఒక్కసారి చూసినట్లైతే ప్రజాపంపిణీ వ్యవస్థ నుంచి ప్రభుత్వ జోక్యం పూర్తిగా ఉపసంహరించుకోవడమే. ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్, డబ్ల్యుటిఓల అంతిమ లక్ష్యం కూడా ఇదే. నిత్యావసర సరుకుల ధరలు ప్రపంచ ధరలను మించనంతవరకు ప్రభుత్వం వీటి కొనుగోళ్లు, అమ్మకాలలో ఏ విధమైన జోక్యమూ చేసుకోరాదని అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు చాలా స్పష్టంగా చెప్పాయి. వ్యవసాయంపై డబ్ల్యుటిఓ ఒప్పందం ఏం చెబుతోందంటే ఆహార భద్రత కోసం ప్రభుత్వం ఆహార నిల్వలను పెట్టుకోవచ్చు, కానీ వాటిని రైతులకు చెల్లించిన ధరలను బట్టి కాకుండా, గ్లోబల్ మార్కెట్ ధరలకు మాత్రమే అమ్మాలి. గ్లోబల్ ధరలు ఎప్పుడూ నిలకడగా వుండవు. కాబట్టి ఇటు రైతాంగం, అటు వినియోగదారుల ఇద్దరి ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. ప్రజాపంపిణీ వ్యవస్థ

GCC also collects forest produce like Myrobalans, Nuxvomica, Maredugaddalu, Dry Amla, Naramamidi Bark, Gums and Medicinal Herbs etc,. and disposes in bulk.
For trade enquiries please contact

Girijan Co-op. Corporation Ltd.,

(A.P.Government Undertaking)

Visakhapatnam - 530 017. E-mail : apgirijan@yahoo.co.in website : www.apgirijan.com
Ph : 0891- 2516300, 2796461, 463, 862. Fax : 0891-2516300, 2548733 & 2796345
Vijayawada : 0866-2575313. Rajahmundry : 0833-2476765. Hyderabad : 040-23393779

NATURE BOUNTIES ARE PASSED ON TO YOU BY GIRIJAN CORPORATION

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

10వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రజాశక్తి సిబ్బందికి
28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీమతి మొల్లి లక్ష్మి
10వ వార్డు కార్పొరేటర్
జి.వి.ఎం.సి., విశాఖపట్నం

శ్రీ మొల్లి అప్పారావు
10వ వార్డు ప్రెసిడెంట్., టి.డి.పి
జి.వి.ఎం.సి., విశాఖపట్నం

స్వాతంత్ర్య దినోత్సవ
ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

ప్రజలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
ప్రజాశక్తి సిబ్బందికి
28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డా॥ కె. కమల, M.B.B.S.

KRISHNA MATERNITY & NURSING HOME
VISAKHAPATNAM

కృష్ణ మెటర్నిటి అండ్ నర్సింగ్ హోమ్

LAPAROSCOPIC CENTER

రామ్‌చందర్, డోర్‌నెం. 43-5-53,
రైల్వే న్యూకాలనీ, విశాఖపట్నం-16.
ఫోన్ : 2720769, 2735571

ఎల్లలు లేని ప్రాంతంలో జనం ఒకరి అనుభవాన్ని మరొకరు, ఒకరి నైపుణ్యాన్ని మరొకరు సులభంగా నేర్చుకొని తమ జీవన ప్రమాణాలను పెంపొందించుకోగలరన్నది సారాంశం. అందుకే ఏ దేశంలో సరుకులు తయారైనా వాటిని ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని దేశాల్లో అమ్ముకోనివ్వాలి. డబ్బున్నవారు పెట్టుబడులు పెట్టేందుకు ఎలాంటి పరిమితులు, ఆంక్షలు విధించకూడదు. అన్ని రకాల సేవల్లోకి అందరినీ అనుమతించాలి. ఎక్కడ చౌకగా కార్మికులు దొరికితే అక్కడికి పెట్టుబడులను అనుమతించాలి. కార్మికులు, సంఘాలంటూ, హక్కులంటూ ఆందోళనలు చేసే అవకాశాలను నిరోధించాలి. ప్రభుత్వం అంటే కేవలం పాలనకే పరిమితం కావాలి తప్ప. పరిశ్రమలు పెట్టటం, విద్య, వైద్యం అందించటం వంటి పనులు పెట్టుకోకూడదు. ఇలా సాగుతోంది ప్రపంచీకరణ ఆలోచన, అమలు. ప్రపంచీకరణలో ప్రభుత్వ పాత్ర పరిమితంగా ఉండాలని చెబుతారు. అది జన సంక్షేమ విషయంలోనే. పెట్టుబడిదారుల ప్రయోజనాలను రక్షించే విషయంలో ప్రతి క్షణం, ప్రతి చోటా ప్రభుత్వ పాత్ర నానాటికీ పెరుగుతోంది. అంబానీ సోదరుల వివాదంలో సాక్షాత్తూ ప్రధాని, ఆయన కార్యాలయమే పంచాయితీ కేంద్రంగా మారిన విషయం తెలిసిందే.

బ్రిటన్ మనదేశాన్ని ఎందుకు తన వలసగా చేసుకుంది అన్న ప్రశ్నకు మనకు చెప్పిన పాఠాలేమిటి? తన పరిశ్రమలకు అవసరమైన ముడిసరుకులను దిగుమతి చేసుకొనేందుకు అన్నది ఒక పాయింటు. మాంచెస్టర్‌లోని బట్టల మిల్లులకు అవసరమైన ముడిపత్తిని మనదేశం నుంచి తీసుకుపోయి అక్కడ తయారైన వస్త్రాలను ఎక్కువ ధరలకు మనదేశం విక్రయించి లాభాలు పొందింది. మరి ఇప్పుడు ప్రపంచీకరణ పేరుతో జరుగుతున్నదేమిటి? ప్రపంచంలో ఎక్కడ కారుచౌకగా వస్తువులు తయారౌతాయో అక్కడ ఏకంగా పరిశ్రమలే పెట్టి తమకు అవసరమైన గుండుసూదుల మొదలు రైలింజన్ల వరకు అవసరమైన వస్తువులను, సరకులను దిగుమతి చేసుకోవటం, తమ దగ్గర చౌకగా ఉన్న వస్తువులను ఎగుమతి చేయటం నేడు అమెరికా మొదలు అన్ని ధనిక దేశాలూ చేస్తున్నదే. నాడు రైతులు దోపిడీకి గురైతే నేడు రైతులతో పాటు శ్రామికులూ దోపిడీకి బలౌతున్నారు. వృత్తిదార్లు బికార్లుగా మారారు. హైతీలో అమెరికాకు చెందిన డిస్నీ

కంపెనీ ఒక రెడీమేడ్ వస్త్రానికి ఆరు సెంట్లు చెల్లించి అమెరికాలో దాన్ని 19.99 డాలర్లకు అమ్ముతోంది. (డాలరుకు వందసెంట్లు). బంగ్లాదేశ్‌లోని రెడీమేడ్ దుస్తుల పరిశ్రమలో బ్రిటన్‌లోని మూడు కంపెనీలు ప్రధాన కొనుగోలుదార్లుగా ఉన్నాయి. అక్కడి ఒక కార్మికుడి నెలజీతం బ్రిటన్‌లో ఒక చొక్కా లేదా పాంటు వెల ఉంటుంది. ప్రపంచీకరణ ముసుగులో పెట్టుబడిదారీ విధానం చేస్తున్న దోపిడీ ఇదే.

ఈ దోపిడీ గతంలో జరిగిన దానికంటే మరింత తీవ్రమైనది. కుడిఎడమల దోపిడీ. అందువల్లనే ధనికులు మరింత ధనికులౌతుండగా పేదలు మరింతగా దిగజారుతున్నారు. అందరి జీవన ప్రమాణాలను పెంచుతుందనే ప్రపంచీకరణ(పెట్టుబడిదారీ విధానం) వైఫల్యంగా తప్ప దీన్ని మరేమనాలి. అటువంటి సంపదల కేంద్రీకరణ సోషలిస్టు విధానంతో పురోగమిస్తున్న చైనాలో లేదు. తనఖా సంక్షోభాల వంటివి సోషలిస్టుదేశాలను తాకలేదు. చమురు కోసం ఏ సోషలిస్టు దేశమూ మరోదేశాన్ని ఆక్రమించుకోలేదు. రాచపీనుగ వంటరిగా పోదన్నట్లుగా దోపిడీదార్లు తమ వైఫల్యాల నుంచి బయట పడేందుకు, దోపిడీకి మార్కెట్లను పంచుకొనేందుకు కూటములుగా ఏర్పడతారని రెండు ప్రపంచ యుద్ధాలు నిరూపించాయి. నేడు అమెరికా తన సంక్షోభాన్ని ఇతరులకు కూడా రుద్ది తాను బయట పడేందుకు, తన బహుళజాతి గుత్త కంపెనీల దోపిడీని నిరాటంకంగా కొనసాగించుకొనేందుకు మన దేశం వంటి వాటిని తన జూనియర్ భాగస్వామిగా చేసుకొనేందుకు చేస్తున్న ప్రయత్నాలూ తెలిసిందే.

చివరిగా పెట్టుబడిదారీ విధాన ఘోరవైఫల్యం గురించి చెప్పుకొని ముగిద్దాం. సోవియట్ యూనియన్, తూర్పుఐరోపాలోని సోషలిస్టు దేశాల్లో ఉన్న జీవన ప్రమాణాలు, పౌరహక్కుల కంటే ఉన్నతస్థాయిలో పెట్టుబడిదారీ సమాజం కల్పిస్తుందని అక్కడి విద్రోహశక్తులు, ప్రపంచ పెట్టుబడిదారులు జనాన్ని తప్పుదారి పట్టించగలిగారు. సోషలిస్టు వ్యవస్థలను కూల్చివేశారు. నేడు అక్కడ ఉన్న పరిస్థితేమిటి? జన జీవితం కుక్కలు చింపిన విస్తరి. జన సంపద ఈనగాచి నక్కల పాలైంది. ప్రజాస్వామ్యం ఒక ఎండమావి. అయితే చరిత్ర పునరావృతం కాక తప్పదు. అది సరికొత్త రూపంలో ఉంటుంది. ప్రతి దోపిడీ వ్యవస్థను అది ఎన్ని రూపాలు మార్చినా సమాజం కూల్చివేసింది. పెట్టుబడిదారీ విధాన వైఫల్యం దాని నిర్మాణంలోనే ఉంది. అది కూలిపోక తప్పదు.

ధర్మం విలసిల్లాలంటె పత్రికలు విశ్వసనీయతను, నిజాలను, ఆదరణను సొంతం చేసుకోవాలి

- విలియం కొపర్

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ముట్టా వెంకటరమణ
సర్పంచ్,
ఖండేపల్లి

కే. నాగేశ్వరరావు
గ్రామ కార్యదర్శి,
ఖండేపల్లి

చోడవరం మండలం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ
మరియు
28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బంది

సబ్బవరం మండలం, విశాఖపట్నం

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ
మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కర్రి సూర్యనారాయణమూర్తి
హెచ్.డబ్ల్యు.ఒ
కోనాం

గండి నరసింహమూర్తి
ఎం.ఎ.ఎం.ఈ.డి
ప్రధానోపాధ్యాయులు టీ.డబ్ల్యు ప్రైమరీస్కూల్ కోనాం

చీడికాడ మండలం

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతిభ ఇంగ్లీషు & తెలుగు మీడియం హైస్కూల్

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే గుర్తించబడినది)

శారదానగర్ బలిఘట్టం, నర్సీపట్నం ఫోన్ : 08932.224790, సెల్ : 9490835567

నర్సీపట్నం చరిత్రను దేశవ్యాప్తంగా చాటుతున్న ప్రతిభ హైస్కూల్

- ప్రతిభ విద్యాసంస్థలో 10వ తరగతి చదివి ఆల్ ఇండియా ఐఐటి లో 139వ ర్యాంకు సాధించిన మా విద్యార్థి కె. నరేష్ చంద్రకు,
- ఎం.సెట్ ఎంట్రన్స్‌లో మెడికల్ ర్యాంకులు సాధించిన బి.సత్యన్నారాయణమూర్తి, బి.ఆర్.ఎన్.ఎస్.జి.ఎం. కృష్ణ, ఆర్.వి.వి. త్రినాధ్‌లకు

మా ప్రతిభ సంస్థ తరపున శుభాకాంక్షలతో...

పి.బాబురావు హెచ్.ఎం.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ
మరియు
28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ మండల సముద్రం, సర్పంచ్

సబ్బవరం, సబ్బవరం మండలం, విశాఖపట్నం జిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

Ph : Hos: 222806, 223112

శ్రీ వివేకానంద హాస్పటల్

మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ
మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



డా॥ కె. విష్ణుమూర్తి
M.B.B.S; M.S; (E.N.T.)
Regd.No. 19495 (APMC)
Ear, Nose, Throat, Head & Neck Surgeon
జనరల్ మరియు చెవి, ముక్కు గొంతు వ్యాధుల నిపుణులు

డా॥ శ్రీమతి కె.వి. సత్యవతి
M.B.B.S; D.G.O.
Regd.No. 19530(APMC)
Obstetrician & Gynaecologist
ప్రసూతి మరియు స్త్రీ వ్యాధుల నిపుణులు

ఆర్.టీ.సి. కాంప్లెక్స్ ఇన్‌గేట్ ఎదురుగా, శ్రీ వివేకానందనగర్, అనకాపల్లి

ఉద్యోగుల తొలి శత్రువు ప్రపంచీకరణ

ప్రొ. జోసెఫ్ స్టిగ్లిట్జ్ చెప్పినట్లు తప్పుడు ప్రపంచీకరణకు చిహ్నాలుగా నిలిచిన ఈ బహుళజాతి కంపెనీలే అనేక సమస్యలకు ప్రధాన కారణం. వీటికి రాజకీయ బలం కూడా ఎక్కువే. ప్రభుత్వం తమ లాభాలపై పన్ను వేయాలని తలచినా, నియంత్రించేందుకు ప్రయత్నించినా, ఈ సంస్థలకు అసలు ఇష్టం వుండదు.

ఎం.కె.పాంధే

ప్రపంచీకరణ వికృతరూపం ఎన్నడూ లేనంత స్పష్టంగా కన్పిస్తోందిప్పుడు. ప్రపంచమంతా అసమానతలు గరిష్ట స్థాయికి పెరిగిపోయాయి. సంపద కొద్దిమంది చేతుల్లో గుట్టలు పడటంతో మెజార్టీ ప్రజల జీవనం దుర్భరంగా మారుతోంది. ప్రపంచ జనాభాలో ఒక వంతు మంది చేతుల్లో 40% సంపద వుంటే 50% జనాభా ఒక శాతం సంపదకు కూడా నోచుకోక పేదరికంలో మగ్గిపోతున్నారు. మనదేశంలోనూ ఇదే స్థితి. కేవలం 48 మంది కోటీశ్వరులు జాతీయాదాయంలో 30 శాతం సంపదను నియంత్రిస్తున్నారు. దేశంలోని బాలల్లో 40 శాతం మంది పోషకాహారం లభించక మృత్యుకోరల్లో విలవిలలాడుతున్నారు.

మన దేశ ప్రజలపై ప్రపంచీకరణ దుష్ప్రభావాన్ని విశ్లేషించేందుకు ఈ అంశాలు సరిపోతాయేమో. ఫార్చ్యూన్ మేగజైన్ అంచనా ప్రకారం ప్రపంచంలోని 10 మంది ధనికుల్లో నలుగురు భారతీయులే. మరో ఇద్దరు జపాన్‌కు చెందిన వారు. పెట్టుబడిదారీ దేశాల్లో నివశిస్తున్న దాదాపు 20 శాతం మంది ప్రపంచ జనాభా ప్రపంచం మొత్తం ఆదాయంలో 85 శాతాన్ని గుప్పిట పట్టుకుంటున్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన 20 శాతం మంది 1.3 శాతం ఆదాయంతో సరిపెట్టుకుంటున్నారు. ప్రపంచం ఒక కుగ్రామంగా మారిందన్న ప్రపంచీకరణ సమర్థకుల వాదనలో డొల్లతనాన్ని ఈ వాస్తవాలు విస్పష్టంగా ఎండగడుతున్నాయి. దీనిపై ఇటీవలి అక్కాండ్ సమావేశాల్లో ఆఫ్రికాదేశాల ప్రతినిధి ఒకరు 'సాధారణంగా రక్తమార్పిడి అనేది రక్తం లేని వానికి ఉన్న వాని నుండి తీసుకుంటారు. అయితే ప్రపంచీకరణలో పరిస్థితి తలకిందులైంది. పేద దేశాల రక్తాన్ని తీసుకుని పెట్టుబడిదారీ దేశాలకు ధారపోస్తున్నారు' అంటూ చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యాలు.

పత్రిక నిప్పులా అద్భుతమైన సేవకురాలు. కఠినమైన యజమాని కూడా
- జేమ్స్ ఫెనిమోర్ కూపర్

ప్రపంచీకరణ తిరుగులేనిదా?

ప్రపంచీకరణ తిరుగులేనిదన్న వాదన అర్థరహితం. ప్రస్తుతం ఉద్యోగ, కార్మిక వర్గంపై విపరీతమైన భారాలను మోపుతున్న ప్రపంచీకరణ ప్రక్రియ అనుచితమైనది, ఆమోదయోగ్యం కానిది. ఈ విధానాల వల్ల దుర్భరమవుతున్న జీవన పరిస్థితులు భరించలేని ఉద్యోగ, కార్మికవర్గాలు ప్రపంచీకరణ, నయా సరళీకరణ విధానాలపై గళమెత్తుతున్నారు. రెగ్యులర్ ఉద్యోగాలను కుదించటం,

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ

శుభాకాంక్షలు



పి.కృష్ణారావు

స్టాటిస్టికల్ ఆఫీసర్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం,

విశాఖపట్నం

With Best Compliments from...



MARUTHI

ENGINEERING COMPANY

CLASS-I CONTRACTORS

(CIVIL)

Visakhapatnam.

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షంగా నిలిచి అనుక్షణం

ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం

పాటుపడుచున్న ప్రజాశక్తి దినపత్రిక వారికోత్సవం

సందర్భంగా మా శుభాకాంక్షలతో..

శ్రీమతి వై.హేమలత

33వ వార్డు కార్పొరేటర్,

గ్రేటర్ విశాఖనగరపాలక సంస్థ, విశాఖపట్నం



అభినందనలతో...

అప్పన్న సివిల్ కాంట్రాక్టర్, విశాఖపట్నం



ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతుల పేరిట మానవ వనరులకు కోత పెట్టటం ద్వారా ఉద్యోగ, కార్మిక వర్గానికి సామాజిక భద్రతను దూరం చేస్తున్నారు. అంతేకాక ఉద్యోగులు, కార్మికుల ఆరోగ్య పరిరక్షణపై నిర్లక్ష్యం, వేతనాల పెరుగుదల నిరోధం, సంఘటిత హక్కు వంటివాటిపై పెరుగుతున్న దాడులు ప్రధాన సమస్యగా మారుతున్నాయి. ప్రభుత్వరంగ సంస్థలను విచ్ఛిన్నం చేయటం, ప్రైవేటీకరణ, వాటాల ఉపసంహరణ వంటి ప్రభుత్వ చర్యలు ప్రజల ఆస్తులను లూటీ చేయటం ద్వారా ప్రైవేటు రంగ సంస్థల లాభార్జనకు దోహదపడ్డాయి. ఇక దేశీయరంగంలో విదేశీ బహుళజాతి కంపెనీల ప్రవేశం పరిశ్రమల రంగంపైన, ఆర్థిక వ్యవస్థపైన విదేశీ పెట్టుబడుల పట్టును మరింత పెంచింది. ప్రస్తుతం మనం సాధిస్తున్న ఆర్థికాభివృద్ధి 'భవిత లేని అభివృద్ధి'అని ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి) ఇచ్చిన నిర్వచనం అక్షరసత్యం. గృహ నిర్మాణం, ఫర్నిచర్, పేపర్ తయారీ రంగాలకు ఏటా వేలాది ఎకరాల అడవులను ధ్వంసం చేస్తున్నారు. కొత్తగా మొక్కలు నాటకుండా ఉన్న అడవులను ధ్వంసం చేస్తుండటం పర్యావరణ సమతుల్యతపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఏటా కొత్తగా వస్తున్న పరిశ్రమలు, రోడ్లపైకి ప్రవేశిస్తున్న కార్లు వదిలే కాలుష్య వాయువులు పర్యావరణాన్ని ఛిద్రం చేస్తున్నాయి. పెరిగిపోతున్న ఈ కాలుష్య వాయువుల కారణంగానే ఉష్ణోగ్రతలు పెరిగి అంటార్కిక్, ఆర్కిటిక్ సముద్రాలలో మంచు కరిగి వివిధ సముద్రాల నీటి మట్టాలు పెరుగుతున్నాయి. ఇది ఆయా తీరాల్లో వుండే నగరాలను ప్రమాదపుటంచుల్లో పడేస్తోంది. అంతేకాదు పెరుగుతున్న కాలుష్యం ఉద్యోగ, కార్మిక వర్గ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. పెరుగుతున్న నదుల కాలుష్యం కారణంగా జలసంబంధమైన వ్యాధులు పెరిగిపోతున్నాయి. ప్రపంచీకరణ బహుళజాతి కంపెనీల అస్థిత్వాన్ని పెంచి పోషించింది. ప్రొ. జోసెఫ్ స్టిగ్లిట్జ్ చెప్పినట్లు తప్పుడు ప్రపంచీకరణకు చిహ్నాలుగా నిలిచిన ఈ బహుళజాతి కంపెనీలే అనేక సమస్యలకు ప్రధాన కారణం. వీటికి కేవలం ధనబలమే కాదు రాజకీయ బలం కూడా ఎక్కువే. ప్రభుత్వం తమ లాభాలపై పన్ను వేయాలని తలచినా, నియంత్రించేందుకు ప్రయత్నించినా, ఈ సంస్థలకు అసలు ఇష్టం వుండదు. వేరే చోటికి వెళ్లిపోతామని బెదిరిస్తాయి. తమ యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్న ఆశతో..! ఇటువంటి సంస్థలను స్వాగతించేందుకు అనేక దేశాలు సిద్ధంగా వుంటున్నాయి.



క్యోటో ప్రోటోకాల్

ప్రపంచాన్ని కలుషితం చేస్తున్న దేశాల్లో అమెరికాదే అగ్రస్థానం. పర్యావరణాన్ని ఛిద్రం చేస్తున్న హరితగృహ వాయువుల్లో 25 శాతం ఈ దేశాన్నుండే వెలువడుతున్నాయి. ఈ వాయువులను తగ్గించకపోతే ప్రపంచ భవిష్యత్తు అంధకార బంధురమే. దీనిని దృష్టిలో వుంచుకుని 2012 నాటికి ఈ కాలుష్య వాయువుల విడుదలను 1990 నాటి స్థాయికి తగ్గించాలని దాదాపు 150 దేశాలు జపాన్‌లోని క్యోటో నగరంలో అంగీకారానికి వచ్చాయి. దీనినే మనం క్యోటో ప్రోటోకాల్‌గా పిలుస్తున్నాం. అయితే ఇది కార్యాచరణకు నోచుకోలేదు. ఈ ఒప్పందంపై అమెరికా సంతకాలు చేసినప్పటికీ దీనిని ఆమోదించేందుకు తరువాత నిరాకరించింది. తద్వారా ప్రపంచ ప్రజల ఆరోగ్యాన్ని, భవిష్యత్తును పరిరక్షించేందుకు ఈ దేశం నిరాకరించింది.

సహస్రాబ్ది లక్ష్యాలు ఎక్కడ?

ప్రపంచంలోని వర్ధమాన దేశాలు ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్), అంతర్జాతీయ బ్యాంకులకు దాదాపు 150 కోట్ల డాలర్ల మేర రుణపడి వున్నాయి. ఈ రుణబకాయిలే ఆయా దేశాల ఆర్థికాభివృద్ధికి అవసరమైన నిధులను మింగేస్తున్నాయి. 2000 సంవత్సరం సెప్టెంబర్ నెలలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరిగిన దాదాపు 150 దేశాల సదస్సు సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాల పేరిట ఒక ప్రకటన చేసింది. పేదరికం, ఆకలి నిర్మూలన, అందరికీ ప్రాథమిక విద్య, లింగసమానత్వాన్ని సాధించటం, మహిళా సాధికారికత, శిశుమరణాలను తగ్గించటం, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపర్చటం, హెచ్ఐవి/ఎయిడ్స్, మలేరియా తదితర వ్యాధులపై ఉధృత పోరు, పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి సాధన కోసం ప్రపంచ భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేయటం అన్న ఎనిమిది లక్ష్యాలను సహస్రాబ్ది లక్ష్యాలుగా 2015 నాటికి సాధించాలని నిర్ణయించారు. ఇందులో సగం కాలం ఇప్పటికే గడిచిపోయింది. అయినా ఈ లక్ష్యసాధనలో అంగుళం కూడా పురోగతి సాధించలేదు. ఈ లక్ష్యాలను సాధించలేమంటూ ఇప్పుడు బాహాటంగానే చేతులెత్తేస్తున్నారు. ప్రపంచీకరణ విధానాలతో అనేక దేశాల ఆర్థిక పరిస్థితి నానాటికి తీసికట్టుగా మారుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రపంచీకరణ విధానాలకు స్వస్తి చెప్పనిదే పేదరిక నిర్మూలనకు జరిగే ఏ పోరాటంలోనూ ప్రగతి సాధించలేం. ప్రపంచవ్యాప్తంగా కార్మికోద్యమం ఇప్పుడు పెను సవాలును ఎదుర్కొంటోంది. కార్మిక, ఉద్యోగ వర్గాల ప్రయోజనాల పరిరక్షణకు ఈ సవాళ్లను ఎదుర్కొని ప్రపంచీకరణ విధానాలను ఓడించాల్సిన అవసరం వుంది.

రచయిత : సిఐటియు అధ్యక్షులు,
సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు

జర్నలిజంతో మనిషిని ఏ విధంగానైనా మలచవచ్చు
-విలియం రాండోల్ఫ్

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజలకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ
మరియు
28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

భీమిరెడ్డి సత్యవమ్మ
సర్పంచ్,

ఆర్. గోవింద
కార్యదర్శి,

గ్రామ పంచాయితీ
యరకన్నపాలెం, నర్సీపట్నం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

టోకురు పంచాయితీ పరిధిలో అర్హులైన వారందరికి పక్కా గృహాలు, పాక్షిక గృహాలు, వృద్ధాప్య ఫించన్లు, తెల్లరేషన్ కార్డులు, మంచినీటి సౌకర్యం, వీధి దీపాలు మరికొన్ని అభివృద్ధి పనులు చెప్పాట్టాము.

కిల్లో స్వామి
వార్డు మెంబర్

ఎస్. సోమ
వైస్ సర్పంచ్

నరజీ రత్నం
సర్పంచ్,

టోకురు పంచాయితీ అనంతగిరి మండలం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ మరియు
28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఉగ్రంగి సోమలింగం
జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్, చౌడుపల్లి (మం)
చింతపల్లి మండలం -విశాఖజిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పక్కా గృహాలు, రేషన్ కార్డులు , 2కిలో బియ్యం, వృద్ధాప్య పించన్లు, అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని తెలుపుతూ **శోభ, వీరభద్రరాజు** ఎం.పి.పి గార్కి మండల ప్రజలకు ఇవియే శుభాకాంక్షలు

పాగి. అప్పారావు
కాంగ్రెస్ మండల ప్రదాన కార్యదర్శి

అనంతగిరి -మండలం

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజలకు, అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ మరియు
28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

లలిత శ్రీ డ్రైవింగ్ స్కూల్
అనకాపల్లి

స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



మండల ప్రజలకు,
అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ
మరియు
28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

టి. వెంకట్రావు (ఎ.ఇ)
ఏపి ట్రాన్స్‌కో, నర్సీపట్నం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ మరియు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

గెమ్మెల బొజ్జన్న
పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు-జి.కె. వీది

ముట్టడం బాలరాజు
పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు-చింతపల్లి

కోడి శ్రీనివాసరావు & సిబ్బంది

మహిళ స్థానాన్ని దిగజార్చిన ప్రపంచీకరణ

ప్రపంచవ్యాప్తంగా మానవుల కనీస అవసరాలను తీర్చటంలో పెట్టుబడిదారీ వ్యవస్థ ఘోరవైఫల్యం మన కళ్లముందు నిలుస్తుంది. సాంకేతిక, కమ్యూనికేషన్ల వంటి రంగాల్లో భారీ అభివృద్ధి సాధించినప్పటికీ అది కేవలం పెట్టుబడిదారుల లాభార్జనకు మాత్రమే అవకాశం కల్పిస్తుంది.

బృందా కరత్

*గత దశాబ్ద కాలంలో ప్రపంచవ్యాప్తంగా మహిళల ఉపాధి అవకాశాలు **40** శాతం వద్ద స్థిరంగా వున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా **180** కోట్ల మంది పురుషులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తుండగా వాటిని అందుకుంటున్న మహిళల సంఖ్య **120** కోట్లకు మించటం లేదు. అయితే ఉద్యోగావకాశాల్లో వున్న స్త్రీ, పురుష నిష్పత్తి క్రమంగా తగ్గుతుండటం గమనార్హం. ఇక నిరుద్యోగిత విషయంలో సైతం మహిళలే అగ్రస్థానంలో వుండటం విశేషం. పురుషుల్లో నిరుద్యోగపర్వం **5.7** శాతం వుండగా, మహిళల్లో ఇది **6.4** శాతం మేర వుంది.*

ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ వ్యాపిస్తున్న సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ప్రక్రియకు సమిధలుగా మారుతున్నవారిలో అధికశాతం మహిళలే. మహిళలను ఫణంగా పెట్టి పురుషులే ఎక్కువ ప్రయోజనాన్ని పొందుతున్నారనటం కన్నా పేదరికాన్ని స్త్రీ, పురుష వర్గీకరణకు విశ్లేషించి చూసినప్పుడు ఎక్కువ మంది బాధితులు మహిళలేననటంలో ఎటువంటి సందేహమూ అక్కర్లేదు. ధనికుల, పేదలమధ్య సామాజిక అసమానతలను పెంచి పోషిస్తున్న ప్రపంచీకరణ ప్రక్రియ ముఖ్య లక్షణమే ఇది. పేదల జీవనాధారం, జీవన ప్రమాణాల రీత్యానూ మహిళలే ఎక్కువ ప్రభావితమవుతున్నారు. మహిళల స్వేచ్ఛకు ముందుగా కావల్సింది ఆర్థిక స్వాతంత్ర్యం అనుకున్నా అసమానతలను పెంచి పోషిస్తున్న సరళీకరణ, ప్రయివేటీకరణ విధానాలు మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని దెబ్బతీసి వారి స్థాయిని దిగజారుస్తున్నాయి. క్యాజువలైజేషన్, కాంట్రాక్టైజేషన్ వంటి ప్రక్రియల ద్వారా శ్రమశక్తి దోపిడీకి గురవుతున్న వారిలో ఎక్కువ మంది మహిళలే. ప్రపంచంలోని అనేక దేశాల్లో సంఘటిత రంగంలో శాశ్వత ఉద్యోగాలు క్రమంగా తగ్గిపోతున్నాయి. పరిశ్రమలపై నియంత్రణను రద్దు చేయటమో, సరళీకరించటమో జరుగుతున్న నేపథ్యంలో మహిళలపై జరుగుతున్న శ్రమశక్తి దోపిడీ కార్పొరేట్ సంస్థలకు విపరీతమైన లాభాలను చేకూరుస్తోంది. సంఘటిత రంగంలో శాశ్వత ఉద్యోగాలు కరువవుతుండటంతో అనేక మంది మహిళలు ఎటువంటి చట్టపరమైన భద్రతా లేని అసంఘటిత రంగానికి వస్తున్నారు. క్షీణిస్తున్న ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాలు, ఉపాధి కోసం వలస వెళ్తున్న మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. అంతర్జాతీయంగా ఉపాధికోసం వలసవెళ్తున్న వారిలో 50 శాతం మంది మహిళలేనన్న విషయం పరిస్థితి తీవ్రతకు

జర్నలిజం అంటే హడావిడిగా రూపొందిన సాహిత్యం

- మథ్యూ ఆర్నాల్డ్

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అన్న నినాదంతో ప్రజల
అభిమానాన్ని చూరగొంటూ, దినదినాభివృద్ధి
సాధిస్తున్న ప్రజాశక్తి 28వ వార్షికోత్సవం సందర్భంగా
ఇవియే మా శుభాకాంక్షలు

సరస్వతీ విద్యావిహార్

మల్కాపురం

28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

Mr. SRINIVAS

Sri Sai Krishna Enterprises

B.NEELAM NAIDU

Arun Sai Engineering Company, VSP

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవం
శుభాకాంక్షలతో ...



కోన తాతారావు

కార్పొరేటర్, 51వ వార్డు

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఆశయం కోసం జీవితాలనే త్యాగాలు చేసిన
ఎందరో మహానుభావులు స్థాపించిన ప్రజాశక్తి దినపత్రిక
దినదిన అభివృద్ధి చెందాలని కోరుతూ ...



వీరాంజనేయ
బార్ & రెస్టారెంట్

గాజువాక

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

ప్రజాశక్తి దినపత్రిక 28వ వార్షికోత్సవం మరియు
ఎం.హెచ్. భవనం ప్రారంభం సందర్భంగా ఇవియే మా శుభాకాంక్షలు

VISHNU BUILDERS

KURMANNAPALEM

దర్పణం పడుతోంది. వ్యవసాయ రంగంలో సైతం ప్రపంచ వాణిజ్య సంస్థ అమలు చేస్తున్న నయా సరళీకరణ విధానాల కారణంగా ఏర్పడిన దుర్భర పరిస్థితులతో చిన్న, సన్నకారు రైతుల జీవితాలు ఛిద్రమయ్యాయి. తక్కువ వేతనాలకు పనిచేసేందుకు ముందుకొచ్చే మహిళల సంఖ్య పెరుగుతుండటంతో వ్యవసాయ కార్మికుల పరిస్థితి మరింత క్షీణిస్తోంది. విద్య, ఆరోగ్య పరిరక్షణ, శిశుసంరక్షణ వంటి సామాజిక బాధ్యతలనుండి క్రమంగా తప్పుకునే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వాలు ఆయా రంగాలకు కేటాయించే నిధుల్లో కోత పెడుతూ మహిళలకుండే కనీస హక్కులను కూడా కాలరాస్తున్నాయి. ముఖ్యంగా గృహనిర్మాణం, ఇతర కనీస సౌకర్యాల కల్పన వంటి అంశాలను ప్రయివేటీకరించటం ద్వారా ప్రజలపై ఆర్థిక భారం పెంచే ప్రపంచీకరణ విధానాలు మహిళల, పిల్లల జీవితాలను మరింత దుర్భరం చేస్తున్నాయి. ఆహార అభద్రత, పెరుగుతున్న ద్రవ్యోల్బణం వంటి అంశాలు కూడా మహిళలు, ముఖ్యంగా ఆడపిల్లలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న మార్కెట్ ఆధారిత సంస్కృతిలో మహిళలు కూడా అంగడి వస్తువులుగామారుతున్నారు. సామాజిక జీవనంలో మహిళలపై హింస రోజురోజుకూ పెరిగిపోతోంది. ముఖ్యంగా శ్రమ, లైంగిక దోపిడీ కోసం మహిళల అక్రమ రవాణా రోజురోజుకూ పెరిగిపోతుండటం దిగ్భ్రాంతి కలిగిస్తోంది.

పెరుగుతున్న అసమానతలు

ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో పనిచేస్తున్న వర్కింగ్ ఉమెన్, మెన్‌కు సంబంధించి ఇటీవలి అధ్యయనాల్లో వెల్లడయిన సమాచారాన్ని పరిశీలిస్తే.... సామ్రాజ్యవాద అనుకూల ప్రపంచీకరణ ప్రారంభమైన ఈ రెండు దశాబ్దాలలో దేశాల మధ్య, వర్గాల మధ్య, పేద-ధనికుల మధ్య, స్త్రీ-పురుషుల మధ్య అసమానతలు పెరిగిపోయాయి. ప్రపంచంలో నాలుగో వంతున్న దాదాపు 48 పేద దేశాల జాతీయ స్థూల ఉత్పాదకత (జిడిపి) ప్రపంచంలోని అత్యంత ధనికులైన ముగ్గురు వ్యక్తుల వద్ద ఉన్న సంపదకన్నా తక్కువే. ధనిక దేశాల్లో ఒక శాతం ప్రజలు తీసుకునే ఆహారం పేద దేశాల్లోని 57 శాతం మంది వినియోగానికి సమానంగా వుంటోంది. అభివృద్ధి చెందిన దేశాల్లోని 20 శాతం మంది ప్రజలు ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అయిన 86 శాతం వస్తువులను ఉపయోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల ఉపాధి తీరు తెన్నులపై 2008లో ప్రపంచ కార్మిక వ్యవస్థ వెల్లడించిన నివేదికలోని అంశాలు క్లుప్తంగా... గత దశాబ్ద కాలంలో ప్రపంచవ్యాప్తంగా మహిళల ఉపాధి అవకాశాలు 40 శాతం వద్ద స్థిరంగా వున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 180 కోట్ల మంది పురుషులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తుండగా వాటిని అందుకుంటున్న మహిళల సంఖ్య 120 కోట్లకు మించటం లేదు. అయితే ఉద్యోగావకాశాల్లో వున్న స్త్రీ, పురుష నిష్పత్తి క్రమంగా తగ్గుతుండటం గమనార్హం. ఇక నిరుద్యోగిత విషయంలో సైతం మహిళలే అగ్రస్థానంలో వుండటం విశేషం. పురుషుల్లో నిరుద్యోగపర్వం 5.7 శాతం వుండగా, మహిళల్లో ఇది 6.4 శాతం మేర వుంది. పదేళ్ల నుండి వ్యవసాయ రంగం మహిళలకు ప్రధాన ఉపాధి కల్పనా రంగంగా వుంది. దీంతో పాటు సేవల రంగం(ఇంటి పనిమనుషులతో సహా) కూడా మహిళలకు అనేక అవకాశాలను కల్పిస్తోంది. గత ఏడాది వ్యవసాయ రంగంలో ఉపాధి అవకాశాలను అందుకున్న మహిళల సంఖ్య 36.1 శాతం కాగా, సేవలరంగంలో 46.3 శాతం మంది ఉపాధి పొందుతున్నారు. ఈ రంగాల్లో పురుషుల నిష్పత్తి వరుసగా 34, 40.4 శాతం వుండటం విశేషం. ప్రపంచవ్యాప్తంగా స్త్రీ-పురుష వేతనాల్లో అసమానతలు ఇంకా కొనసాగుతూనే వున్నాయి. ఒకే పనికి స్త్రీలకు తక్కువ వేతనం లభిస్తుండగా పురుషులకు అధిక వేతనం లభిస్తోంది. సామాజికంగా కూడా మహిళలపై హింసాత్మక ధోరణి క్రమంగా పెరుగుతోంది. ఇందులో గృహహింస, బాలికలపై లైంగిక వేధింపులు అగ్రస్థానంలో వున్నాయి. ఐక్యరాజ్య సమితి 2006లో నిర్వహించిన అధ్యయన వివరాల ప్రకారం ప్రపంచంలో ప్రతి ముగ్గురు మహిళల్లోనూ ఒకరు గృహ, లైంగిక హింసకు బలవుతున్నారు. ఏటా 40 లక్షల మంది మహిళలు అక్రమ రవాణాకు గురవుతున్నారు.

భారత్‌లో కూడా....

భారత్‌లో కూడా ఇదే తరహా ధోరణులు కొనసాగుతుండటం విశేషం. ప్రధాన రంగాల కార్మికులతో పోల్చుకున్నప్పుడు మహిళలు సంవత్సరంలో ఆర్నెల్ల కన్నా తక్కువ కాలమే ఉపాధి పొందుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో సైతం మహిళల్లో దాదాపు 48 శాతానికి పైగా

కుక్క మనిషిని కరవడం కాదు మనిషి కుక్కను కరవడమే వార్త

\- చార్లెస్ అండర్సన్‌డానా

ఎంహెచ్ భవన్ మరియు ప్రజాశక్తి
28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



ఎల్. వరలక్ష్మి
ఎ.టి.డబ్ల్యు.ఒ. అరకులోయ

సి.హెచ్. రోజ్‌మేరి
హెచ్.ఎం. అరకులోయ

వి. పద్మావతి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్
మరియు పాఠశాల సిబ్బంది
టిడబ్ల్యుపజి హెచ్‌స్కూల్, అరకులోయ

DIET DADI INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY

(Approved by AICTE & Affiliated to JNTU)
National Highway-5, **ANAKAPALLE** - 531 002, Visakhapatnam Dist.
Phone : (08924) 329966, 221111 Fax; 232344 e-mail : dietinfo@dietakp.com



B.Tech. Courses :

E.C.E. : Electronics&Communication Engineering
C.S.E. : Computer Science Engineering
I.T. : Information Technology
E.E.E. : Electrical and Electronics Engineering

P.G. Courses :

M.C.A. : Master of Computer Applications
M.B.A. : Master of Business Administration

Visit us at www.dietakp.com

Institutional Member of IEEE, ISTE, IETE & CSI

- Qualified & Qualitative Faculty
- Discipline
- WI-FI Enabled Campus
- Hispeed GIGABIT LAN
- Digital Library
- IEEE, ISTE & IETE Student Branches

Dadi Veerabhadra Rao, Hon. Chairman
Dr. B. Jagan Mohan Rao, Principal
Dadi Ratnakar, Correspondent

College Bus Facility is Available from Vizag City, NAD Jn., Gajuwaka & Steel Plant

స్వయం ఉపాధి పొందుతున్నారని నేషనల్ శాంపుల్ సర్వే సంస్థ గణాంకాలు వెల్లడి స్తున్నాయి. 42 శాతం మంది రెగ్యులర్ ఉద్యోగులుగా వుంటున్నారు. 1999-2000 మధ్యకాలంలో 35 శాతం మేర ఉన్న రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య 2004-05 నాటికి 42.2 శాతానికి చేరింది. క్యాజువల్, కాంట్రాక్ట్ ఉద్యోగ వ్యవస్థకు దూరంగా ఈ సంఖ్య పెరిగితే దీనిని తప్పక ఆహ్వానించొచ్చు. అయితే అలా జరగటం లేదు. వాస్తవానికి మహిళా ఉద్యోగుల సంఖ్య ఉత్పాదక రంగంలో కేవలం రెండు శాతం మాత్రమే పెరిగింది. దుస్తుల తయారీ, చర్మపరిశ్రమ, టెక్స్‌టైల్స్ వంటి ఎగుమతి కారక పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు గణనీయంగా పెరిగాయి. అయితే వీటిలో కాంట్రాక్ట్ పద్ధతిలో నియమితులైన పేద, ముఖ్యంగా మహిళల పని పరిస్థితులు దుర్భరంగా వుంటున్న విషయం తెలిసిందే. ఉత్పాదక రంగంలో ఔట్ సోర్సింగ్ పేరిట అనేక మంది మహిళలు 'అనుబంధ పనులు' చేస్తున్నారు. వీరి సంఖ్య దాదాపు 11 శాతం మేర వుంది. అయితే మరింత నిర్దిష్టత కోసం ఈ గణాంకాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరంవుంది.

భారత్‌తో సహా అనేక వర్ధమాన దేశాల్లో మహిళల ఉపాధి అవకాశాలకు సంబంధించి సేవల రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. పట్టణ ప్రాంతాల్లో ఇంటి పనిమనుషులుగా నియమితులయ్యే మహిళల సంఖ్య దాదాపు 12 శాతానికి పైగా వుంది. అనేక మంది మహిళలు ఎటువంటి చట్టపరమైన రక్షణకూ నోచుకోని అసంఘటిత రంగంలో వున్న గృహ ఆధారిత పనుల్లో ఉపాధి పొందుతున్నారు.ప్రభుత్వ సంస్థల్లో నియమితులవుతున్న మహిళా ఉద్యోగుల సంఖ్య ఎక్కువగానే వున్నప్పటికీ వారు ప్రభుత్వోద్యోగులుగా గుర్తింపునకు నోచుకోవటం లేదు. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, రూరల్ హెల్త్ మిషన్‌లో కొత్తగా నియమితులవుతున్న వర్కర్లు ఈ కోవకు చెందుతారు. ప్రపంచవ్యాప్తంగా మానవుల కనీస అవసరాలను తీర్చటంలో పెట్టుబడిదారీ వ్యవస్థ ఘోరవైఫల్యం మన కళ్లముందు నిలుస్తుంది. సాంకేతిక, కమ్యూనికేషన్ల వంటి రంగాల్లో భారీ అభివృద్ధి సాధించినప్పటికీ అది కేవలం పెట్టుబడి దారుల లాభార్జనకు మాత్రమే అవకాశం కల్పిస్తుంది.వీరి పనిపరిస్థితులు మరింత దారుణంగా వుంటున్నాయి. ఐటి, ఆర్థిక రంగాలలో కేవలం 0.3 శాతం మంది మహిళలకు మాత్రమే ఉద్యోగావకాశాలు లభిస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ఓ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

భారత్‌లో అనుసరిస్తున్న సరళీకరణ విధానాలు మహిళలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇవి వారికి ఆహారభద్రతను దూరం చేస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంత మురికివాడల్లోని మహిళలు ఈ విధానాల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పౌష్టికాహారలోపం, అనారోగ్యం వంటివి వారి జీవితాలపై నేరుగా ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇక కేవలం నిత్యజీవనం కోసం పెరుగుతున్న అప్పులు ఇక్కడి మహిళల పరిస్థితిని మరింత దిగజారుస్తూ వారిని లైంగిక దోపిడీకి సమిధలుగా మారుస్తున్నాయి. ప్రభుత్వం సబ్సిడీపై చౌకగా అందించే ఆహారం అందుకోవటానికి అవసరమైన రేషన్ కార్డు వంటివి సైతం అందుబాటులో లేకపోవటం వీరి నిర్ణయాలను ప్రభావితం చేస్తోంది. ఆహార అభద్రత అనేక మంది మహిళలను వ్యభిచారపు ఊబిలోకి నెడుతోంది. అంతేకాదు వీరిపై పెరుగుతున్న హింసకు కూడా ఇదే కారణంగా మారుతోంది. ఆహార అభద్రత అనేక మంది మహిళలను, కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెడుతోంది. ప్రజల కనీస హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వ విధానాలతో ఈ ప్రతికూల ప్రభావం నేరుగా ముడిపడి వుండటం గమనార్హం. పేదరికాన్ని అంచనా వేసేందుకు ప్రభుత్వాలు అనుసరిస్తున్న బూటకపు విధానాల కారణంగా పేదలు జాతీయ వనరుల్లో వారి భాగాన్ని పొందలేకపోతున్నారు. ఉదాహరణకు అసంఘటిత రంగంలో రోజుకు రు.20 కన్నా తక్కువ సంపాదిస్తున్న వారి సంఖ్య 77 శాతానికిపైగా వుందని అర్జున్‌సేన్ కమిటీ నివేదిక వెల్లడించింది. అయితే ఇప్పటి వరకూ కేవలం ఆరుకోట్ల కుటుంబాలు మాత్రమే ప్రభుత్వం అందిస్తున్న రేషన్‌కార్డుల ద్వారా సబ్సిడీ ఆహారధాన్యాలను అందుకోగ లుగుతున్నాయి. అందుకే ఇప్పుడు ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటంలో కనీస హక్కుల పరిరక్షణాపోరాటం అత్యంత ప్రధానంగా మారింది.

పోరాటాన్ని విస్తరించాలి

ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా గత దశాబ్దకాలంగా దేశంలోని అన్ని వర్గాల ప్రజలు పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. అయితే ప్రపంచీకరణ ప్రభావాన్ని తక్కువ చేసి చూపేందుకే ఈ పోరాటాలు పరిమితమవుతున్నాయి. ఇప్పటి వరకూ ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటంలో మనం గడించిన అనుభవాల ద్వారా మహిళలను సమీకరించేందుకు ఎటువంటి వ్యూహాలు అవసరమో, పోరాటాన్ని విస్తరించేందుకు ఎంతమేరకు అవకాశాలు ఉన్నాయో పరిశీలించాల్సిన అవసరముంది. ఇది కేవలం మహిళా సంఘాలకు, ఉద్యమాలకు సంబంధించిన అంశం మాత్రమే కాదు సామాజిక మార్పును కోరుకుంటున్న అన్ని రాజకీయపార్టీలూ, అభ్యుదయ శక్తులన్నీ దీనిపై దృష్టి పెట్టాల్సిన అవసరముంది. ఇందులో ప్రధానంగా దృష్టి సారించాల్సిన అంశాలలో కొన్ని...

ప్రపంచకీరణ విధానాల ఫలితంగా స్త్రీలలో పెరుగుతున్న అసమానతలను గుర్తించాలి. భారత్‌లో సామాజిక వర్గాల మధ్య, ఈ వర్గాల మహిళల మధ్య పెరుగుతున్న అసమానతలను అర్థం చేసుకోవటానికి ఇది కీలక మార్గం. ఇంతకు ముందు అసమానతలు ఉన్నప్పటికీ ఇప్పుడు కొత్తగా ధనిక, పేద మహిళల మధ్య అంతరాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి యువతలో ఒక వర్గం సేవలు, ఆర్థిక రంగాల్లో అందుబాటులోకొస్తున్న అవకాశాలతో లబ్ధిపొందుతున్నారు. మహిళల జనాభాతో పోల్చుకుంటే వీరి సంఖ్య స్వల్పమే అయినప్పటికీ మధ్యతరగతి కుటుంబాల్లో వీరు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ వర్గాలలో అనేక మంది మహిళలు ఇంటి వెలుపల ఉద్యోగావకాశాల కోసం అన్వేషిస్తున్నారు. మహిళలు తమ సంప్రదాయక పాత్ర నుండి బయటపడేందుకు దోహదపడే సానుకూల పరిణామమిది. అయితే ఇది అనేక మంది మధ్యతరగతి యువతుల్లో ప్రపంచీకరణ విధానాల ద్వారా తాము ఎక్కువ

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

శ్రీమతి జగన్నాధ లక్ష్మి
సర్పంచ్,
నిడిగట్టు గ్రామ పంచాయితీ
భీమిలి మండలం

భీమిలి ఎమ్మెల్యే
శ్రీ కర్రి సీతారాం గారికి,
నిడిగట్టు గ్రామ పంచాయితీ
ప్రజలకు మా యొక్క స్వాతంత్ర్య
దినోత్సవ శుభాకాంక్షలు...

శ్రీ జగన్నాధ అప్పారావు
కాంగ్రెస్ పార్టీ నాయకులు
నిడిగట్టు గ్రామ పంచాయితీ
భీమిలి మండలం

భీమిలి ఎమ్మెల్యే శ్రీ కర్రి సీతారాం గారికి, ఎం.పి.పి. శ్రీ గాడు వెంకటప్పడు గారికి, మజ్జివలస గ్రామ పంచాయితీ ప్రజలకు..... నా యొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

అంపా వెంకటేశ్వరరావు, సర్పంచ్
మజ్జివలస గ్రామ పంచాయితీ, భీమిలి మండలం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

భీమిలి ఎమ్మెల్యే శ్రీ కర్రి సీతారాం గారికి, దాకమర్రి గ్రామ పంచాయితీ ప్రజలకు,మిత్రులకు, శ్రేయోభిలాషులకు .... నా యొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

చెల్లూరి సదానందరావు, సర్పంచ్,
దాకమర్రి గ్రామ పంచాయితీ, భీమిలి మండలం

భీమిలి ఎమ్మెల్యే శ్రీ కర్రి సీతారాం గారికి, పంచాయితీ వార్డు సభ్యులకు మరియు చిప్పాడ గ్రామ పంచాయితీ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు.... నా యొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

సరగడ రఘునాధరెడ్డి, సర్పంచ్,
చిప్పాడ, గ్రామ పంచాయితీ, భీమిలి మండలం

భీమిలి మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీ ఆర్.ఎస్.డి.పి.అప్పలనర్సింహరాజు గారికి, భీమిలి ఎం.పి.పి. శ్రీ గాడు వెంకటప్పడు గారికి, చిప్పాడ ప్రాదేశిక ప్రజలకు, టి.డి.పి. కార్యకర్తలకు.....
నా యొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

సరగడ అప్పారావు, ఎం.పి.టి.సి. సభ్యులు
చిప్పాడ, భీమిలి మండలం మరియు మండల పరిషత్ ఉపాధ్యక్షులు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

భీమునిపట్నం నియోజక వర్గంలోని ప్రజలకు,
ప్రజాప్రతినిధులకు, సహచర సిబ్బందికి....
మా యొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

జె.బి. ప్రసాద్

డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పంచాయితీ రాజ్,
భీముని పట్నం

పి. సూర్యనారాయణ జె.ఇ., పంచాయితీరాజ్, భీమిలి	**జి. ధర్మారావు** మండల ఇంజనీరింగ్ అధికారి, భీమిలి
కె. సుధాకర్ ఎ.ఇ.ఇ., పంచాయితీరాజ్, పద్మనాభం	**ఆర్.కృష్ణకుమార్** ఎ.ఇ., పంచాయితీరాజ్, పద్మనాభం
కె.ఎస్.ఎస్. ఉమామహేశ్వరరావు మండల ఇంజనీరింగ్ అధికారి, ఆనందపురం	**జి. ధర్మరాజు** ఎ.ఇ.ఇ., పంచాయితీరాజ్, ఆనందపురం

భీమిలి మాజీ ఎమ్మెల్యే శ్రీ ఆర్.ఎస్.డి.పి. అప్పలనర్సింహరాజు గారికి,
భీమిలి ఎం.పి.పి. శ్రీ గాడు వెంకటప్పడు గారికి,మరియుమూలకుద్దు,
రేఖవానిపాలెం గ్రామ పంచాయితీల ప్రజలకు...
నాయొక్కస్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

యరబాల కృష్ణవేణి
ఎం.పి.టి.సి. మూలకుద్దు, భీమిలి మండలం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

రాముడు యేలిన రాజ్యం, గాంధీ పుట్టిన దేశం
సస్యశ్యామల భారతం... ఈ విశాల భారత దేశం

"విశ్వంలోనే విశిష్టం .... మా భారత దేశం
అన్ని రంగాలలో మహోత్కృష్టం ... మన భారత దేశం ...
నేడు మన భారత దేశం స్వేచ్ఛగా గళమెత్తిన రోజు...
వందేమాతరాన్ని దిగంతాలకు
వినిపించేలా ఆలపించిన రోజు....
మహాత్ముని ఆశయ దీప్తి
మువ్వన్నెలై వెలిగిన రోజు ...
బానిస బంధాలు తొలగి జాతి మొత్తం
ఏక తాటిపై నిల్చి గెల్చిన రోజు...
నేటి పవిత్ర దినాన అమరులకు, త్యాగధనులకు,
అసంఖ్యాక దేశ భక్తులకు శిరసు వంచి
పాదాభివందనం అర్పిద్దాం"....



పి. ధర్మచంద్రారెడ్డి

తహశీల్దారు
భీమునిపట్నం మండలం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

August 15

మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
సహచర సిబ్బందికి
నా యొక్క స్వాతంత్ర్య
దినోత్సవ శుభాకాంక్షలు

డా॥ కె. రామారావు, MBBS,
వైద్యాధికారి, పట్టణ ఆరోగ్య కేంద్రం, తగరపువలస

భీమిలి ఎమ్మెల్యే శ్రీ కర్రి సీతారాం గారికి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదబాబు గారికి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, రైతు సోదరులకు...
నాయొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు....

కరుభుక్త వెంకటరమణ
పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు, మజ్జివలస, భీమిలి మండలం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

August 15

భీమిలి ఎమ్మెల్యే శ్రీ కర్రి సీతారాం
గారికి, చేపలుప్పాడ గ్రామ
పంచాయితీ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ
కార్యకర్తలకు... నాయొక్క
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...

కారి అప్పారావు
యువజన కాంగ్రెస్ నాయకులు, చేపలుప్పాడ, భీమిలి మండలం

భీమిలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ గారికి, వైస్ ఛైర్ పర్సన్ గారికి, కమీషనరు గారికి, కౌన్సిలర్లకు,
సహచర సిబ్బందికి ...
నాయొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు....

బి.వి. రామారావు
శానిటరీ ఇన్‌స్పెక్టర్, పురపాలక సంఘం, భీమునిపట్నం

ప్రయోజనాలు పొందుతున్నామన్న కొత్త దృక్పథాన్ని సృష్టిస్తోంది. గతంలో మహిళా ఉద్యమాల్లో క్రియాశీలకంగా ఉన్న ఈ వర్గాల్లో కొత్తగా చోటు చేసుకుంటున్న మార్పు ఇది. ఇక మూడో దురదృష్టకర పరిణామం ప్రపంచీకరణ ప్రయోక్తలు వర్గరాజకీయాలను ప్రోత్సహించేందుకు కూడా వెనుకాడక పోవటం. ఈ రాజకీయాల కారణంగా ప్రపంచీకరణ వ్యతిరేక ఉద్యమాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం కన్పిస్తోంది. ముఖ్యంగా ఇటువంటి సమీకరణాల్లో మహిళలు కూడా భాగస్తులవుతుండటంతో చివరికి వారు తమ సొంత సమానత్వ హక్కునే కోల్పోతున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద మహిళల హక్కులను పరిశీలించేటప్పుడు ఈ పరిణా మాలన్నింటినీ దృష్టిలో వుంచుకోవాల్సిన అవసరముంది. అదే సమయంలో మధ్య తరగతి యువతులు తమ దృక్పథానికి, వాస్తవానికి మధ్య వ్యత్యాసాలను గుర్తించటంలో వారెదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేస్తే ఈ రంగంలోకి కొత్తగా ప్రవేశించే వారికి సాయపడేందుకు అవకాశమేర్పడుతుంది. పని ప్రదేశాల్లో మహిళలపై పెరుగుతున్న లైంగిక వేధింపులు కూడా ఇందులో ఒక భాగమే. గత దశాబ్ద కాలంలో మహిళలపై హింస దాదాపు 10 నుండి 15 శాతంమేర పెరిగింది. పెరుగు తున్న మార్కెట్ సంస్కృతి మహిళలను అంగట్లో సరుకులా మార్చేస్తోంది. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో వుంచుకుని ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాన్ని విస్తరించాలి.

'కుల'కలం

బడుగు, బలహీన వర్గాలు దోపిడీకి గురికావటానికి ప్రధాన కారణంగా దేశంలో వేళ్లూనుకున్న కుల వ్యవస్థ. ఈ కుల వ్యవస్థలో మహిళల స్థాయి మరింత దిగజారటమే కాక కుల, వర్గ ఆధారిత వివక్షకు ఈ వర్గాలకు చెందిన మహిళలు సమిధలుగా మారుతున్నారు. ఇటువంటి వివక్షలను నిర్మూలించటానికి బదులుగా ప్రపంచీకరణ ప్రక్రియ వాటిని మరింత ప్రోత్సహిస్తోంది. భారత్‌లో మహిళల ప్రతిపత్తి సవర్ణ జాతి పాత్రతో ముడిపడి వుంది. పెట్టుబడిదారీ భారత దేశంలో ఆధునీకరణ పేరుతో పిల్చుకుంటున్న ఈ ప్రక్రియలో వర్గదోపిడీకి కులాన్ని ఒక ఆయుధంగా ఉపయోగిస్తున్నారు. కార్మికుల్లో దాదాపు 70 శాతం మంది దళిత, ఆదివాసీ కుటుంబాలకు చెందిన మహిళలేనన్న విషయం మనందరికీ తెలిసిందే. ఒక అంచనా ప్రకారం ఒకే పనిచేసే దళితేతర మహిళల కన్నా దళిత మహిళలకు తక్కువ వేతనం లభిస్తోంది. దళిత మహిళలకు సంబంధించినంత వరకూ కులం, వర్గం, లింగవివక్ష వారిని సమాజంలో అట్టడుగు స్థానానికి నెట్టేస్తున్నాయి. ఎస్సీలకు వ్యతిరేకంగా జరిగిన హింసకు సంబంధించి ఒక ఏడాదిలో దాదాపు 28 వేల కేసులు నమోదయితే అందులో కేవలం 1 శాతం మాత్రమే శిక్షలకు నోచుకున్నాయి. దురదృష్టవశాత్తూ అటు సుప్రీంకోర్టు స్థాయి నుండి దిగువకోర్టు స్థాయి వరకూ వున్న న్యాయమూర్తులు రిజర్వేషన్ల విషయంలో తిరోగమన దృక్పథాన్ని అనుసరిస్తున్నారు. దళితుల్లో క్రీమీలేయర్‌ను (సంపన్న వర్గాన్ని) రిజర్వేషన్లకు దూరంగా వుంచాలన్నది వీరి వాదన. ఇది సరికాదు. అస్పృశ్యత కొనసాగినంత కాలం వారికి రిజర్వేషన్లు కొనసాగాల్సిందే. ప్రభుత్వ రంగంలో ఉపాధి అవకాశాలకు గండిపడుతున్న తరుణంలో ప్రయివేటు, కార్పొరేట్ రంగాల్లో సైతం దళితులకు రిజర్వేషన్లు కల్పించాలని మేం డిమాండ్ చేస్తున్నాం. కుల వ్యవస్థలో అణచివేతకు గురవుతున్న దళిత మహిళల హక్కుల రక్షణకు ఉద్యమించాలి. ప్రపంచీకరణ వ్యతిరేక పోరులో మహిళా హక్కుల పరిరక్షణ ఉద్యమం మన దేశంలోని కుల నిర్మూలన ఉద్యమంతో మమేకం కావాలి.

ఇంకా 'మైనార్టీలే'

ముస్లిములు, ముఖ్యంగా సంప్రదాయక చేతివృత్తుల్లో పనిచేస్తున్న ముస్లిం మహిళలు ప్రపంచీకరణ దుష్ప్రభావానికి తీవ్రంగా లోనయ్యారని సచార్ కమిటీ తేల్చి చెప్పింది. ఇతరవర్గాలతో పోల్చుకుంటే మైనార్టీ వర్గాల్లో స్వయం ఉపాధితో జీవనాన్ని సాగిస్తున్న స్త్రీ-పురుషుల సంఖ్య ఎక్కువే. వీరి వ్యాపారాలను పరిరక్షించటంతో పాటు ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించటం, పరపతి సౌకర్యం పెంచటం వంటివి ఈ వర్గాల పురోగతికి కీలకమైనవి. ఈ అవసరాలన్నీ సరళీకరణ ప్రక్రియల ప్రతికూల విధానాలకు తీవ్రంగా లోనయ్యాయి. కార్మిక హక్కుల పోరాటంలో భాగంగా ముస్లిం చేతివృత్తి పనివారు, సంప్రదాయక పరిశ్రమల్లోని కార్మికుల సమస్యలు, అవసరాలపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం వుంది. దీనిని దృష్టిలో వుంచుకునే ఈ వర్గం అభివృద్ధికి నిర్దిష్టమైన ఉప ప్రణాళిక (సబ్ ప్లాన్)ను రూపొందించాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించాలి. తగిన నిధుల కేటాయింపులు లేకపోతే ఇటువంటి కార్యక్రమాలు కేవలం కాగితాలకే పరిమితమవుతాయి. ఈ స్థితిలో మహిళోద్ధరణ జరగాలంటే ఎన్నికల అవసరాల కోసం కుల, మత, వర్గ విభేదాలను రెచ్చగొట్టే బూర్జువా వర్గాల వైఖరిని ప్రతిఘటించాలి. అణచివేతకు గురవుతున్న దళిత, మైనార్టీ మహిళలతో సహా అన్నివర్గాల మహిళలనూ సమీకరించేందుకు ప్రజసంఘాలు నడుం బిగించాలి. ఇతరులకూ మనకూ వున్న మౌలికమైన వ్యత్యాసమిదే.

ప్రపంచవ్యాప్తంగా మానవుల కనీస అవసరాలను తీర్చటంలో పెట్టుబడిదారీ వ్యవస్థ ఘోరవైఫల్యం మన కళ్లముందు నిలుస్తుంది. సాంకేతిక, కమ్యూనికేషన్ల వంటి రంగాల్లో భారీ అభివృద్ధి సాధించినప్పటికీ అది కేవలం పెట్టుబడిదారుల లాభార్జనకు మాత్రమే అవకాశం కల్పిస్తుంది. అమెరికా ప్రయోజనాలకు కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వం అమ్ముడుపోతున్న ప్రస్తుత రాజకీయ పరిణామాలు ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటానికి కొత్త నేపథ్యాన్ని సంతరించాయి. భారత్-అమెరికా అణుఒప్పందం అంతర్జాతీయ పెట్టుబడిదారులకు భారత మార్కెట్లను తెరిచి వుంచేందుకు అనువైన మార్గాలలో ఒకటి మాత్రమే. ఈ స్థితిలో ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటం కూడా మరో స్వాతంత్ర్య సమరంగా మారాల్సిన అవసరముంది. ఈ పోరాటంలో వున్న ప్రతిఒక్కరూ దీనిని ప్రజల్లోని అన్ని వర్గాల్లోకీ తీసుకెళ్లాలి.

జర్నలిజం మత్తుమందు లాంటిదే ఓ పట్టాన వదలదు. -డాన్ రథర్

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

PREMCO RAIL ENGINEERS LIMITED

SITE OFFICE
17-5-3/1, aruna picture palace, complex,B.C.Road, pedagantyada, Gajuwaka, Visakhapatnam-530026(A.P.), telefax ; +91 8912517700

REGISTERED OFFICE : 30 -15 -158, city plaza, dabagardens, visakhapatanam-530020(A.P.)
Head Office : b-304, city center, Dc block, saltlake city, kolkatta -700064,
phone + 913323589100/01/10, Fax : + 91 3323589102. e mail ; info@premcogroup.com

---

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

పత్రికా రంగంలో 28సం॥లు పూర్తిచేసుకొని 29వ సం॥లోకి అడుగుపెడుతున్న శుభసందర్భంలో ప్రజాశక్తి విలేఖర్లకు, సిబ్బందికి శుభాకాంక్షలతో

షిరిడిసాయి
A/C-D.T.S

పర్తిసాయి
A/C-D.T.S

ప్రొప్రయిటర్ :
పూసర్ల సురేష్
శ్రీసాయిరామ్ మూవీలాండ్
అనకాపల్లి

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, అనధికారులకు, శ్రేయోభిలాషులకు, ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి ప్రజాశక్తి వార్షికోత్సవ శుభాకాంక్షలు...

K. RAJITHA
M.pharmcy
Drug inspector Anakapalli

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, అనధికారులకు, శ్రేయోభిలాషులకు, ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి ప్రజాశక్తి వార్షికోత్సవ శుభాకాంక్షలు...

పులిమెట్ల మోహనరావు
డి. ఎం.
జిపిసిఎం సొసైటీ చింతపల్లి

ఎన్.కిల్లోపతి
మేనేజర్

ఆర్.ఆర్ పాత్రుడు సూపరెంటెండ్

సిబ్బంది మరియు జి.పిసిఎం సొసైటీ గూడెం కొత్తవీధి

ప్రజాశక్తి 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

27 వసంతాలు పూర్తి
చేసుకుని 28వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
శుభాకాంక్షలతో...

మీ...
శ్రేయోభిలాషి.
మాకవరపాలెం, విశాఖ జిల్లా

ప్రైవేటు కంపెనీలకు లాభాలు కట్టబెట్టే చమురు విధానాలు

దీపాంకర్ ముఖర్జీ

ప్రపంచం మొత్తంమీద చూస్తే సింధుశాఖలో చమురు నిల్వలు అత్యధికంగా ఉన్నాయి. రానున్న రెండు దశాబ్దాలలో చమురు ఎగుమతులను పెంచాలని గల్ఫ్ దేశాలు నిర్ణయించాయి. ఈ పూర్వరంగంలో ఎలాగైనా ఈ ప్రాంతంపై అదుపును సాధించాలని అమెరికా నిశ్చయించుకున్నది.



చమురు, సహజవాయువులు లేకుంటే ఈనాటి పారిశ్రామిక సమాజానికి ఉనికే ఉండదు. యావత్ప్రపంచంలోనూ ఇంధన వనరుగా చమురు, సహజవాయువులను దాదాపు 62 శాతాన్ని వినియోగిస్తున్నారు. అంతేకాక అనేక వస్తువుల ఉత్పత్తితో ఇవి ముడిపడి ఉన్నాయి. మొత్తం మీద చూస్తే ప్రపంచంలో వినియోగిస్తున్న ఇంధనంలో 65 నుంచి 70 శాతాన్ని అమెరికా, జపాన్, ఐరోపా యూనియన్‌లే ఉపయోగిస్తున్నాయి. తృతీయ ప్రపంచంలో పారిశ్రామిక దేశాలుగా ఉన్న చైనా, భారత్‌లలో సైతం చమురు, సహజవాయువుల వినియోగం త్వరితగతిని పెరుగుతున్నది.

మధ్య ప్రాచ్యంలో అమెరికా వ్యూహాత్మక ప్రయోజనాలకు కేంద్ర బిందువుగా ఉన్న ఇరాక్, ఇరాన్, కువైట్, సౌదీ అరేబియాలు చమురు నిల్వలకు ప్రసిద్ధిగాంచాయి. మిగిలిన ప్రపంచ దేశాలలో ఉన్న చమురు నిల్వలకు సమానమైన నిల్వలు ఈ దేశాలలో ఉన్నాయి. ఈ ప్రాంతాన్ని అదుపులో ఉంచుకోవటం కోసమే, ఇరాక్‌లో సామూహిక మారణాయుధాలు ఉన్నాయని, ఇరాన్ అణ్వాస్త్రాలను తయారు చేస్తున్నదని అమెరికన్ సామ్రాజ్యవాదులు దుష్ప్రచారం చేస్తున్నారు.

ఒక దేశంలోని వార్తా పత్రికలన్నీ మంచి వార్తలు రాస్తే, ఆ దేశంలోని జైళ్లన్నీ మంచి వ్యక్తులతో నిండిపోతాయి.

- డేనియల్ మోయినిహాన్

రెండో ప్రపంచ యుద్ధానంతరం ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టిన అమెరికన్ చమురు కంపెనీలు నమ్మశక్యం కానంత లాభాలు సంపాదించాయి. 1954-1964 మధ్య పాశ్చాత్య కంపెనీలు ఏడాదికి 70% లాభాలు సంపాదించాయి! మధ్య ప్రాచ్యం విషయానికి వస్తే 1970లో అమెరికన్ చమురు సంస్థల నికర ఆస్తుల విలువ 150 కోట్ల డాలర్లుకాగా వాటి లాభాలు 120 కోట్ల డాలర్లుగా ఉన్నాయి. 1970లలో మొత్తం అమెరికన్ పెట్టుబడులలో 40 శాతం వర్ధమాన దేశాలలో పెట్టగా, లాభాలలో 60 శాతం ఈ దేశాల నుంచే వచ్చాయి. ముఖ్యంగా ఈ లాభాలు చమురుతో ముడిపడి ఉన్నాయి. ఇక్కడ లభించిన లాభాల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా అగ్రభాగాన నిలిచింది. 1973 నాటి సమాచారం ప్రకారం ప్రపంచంలో అతిపెద్ద కంపెనీలు 12 ఉండగా వాటిల్లో చమురు కంపెనీలు ఏడు ఉన్నాయి. వీటిని ఏడుగురు అక్కాచెల్లెళ్ళని పిలుస్తారు. ఇవి ఎక్సన్, మోబిల్, చెవ్రాన్, టెక్సాకో, గల్ఫ్, షెల్, బీపీలు. చెవ్రాన్ డైరక్టర్ల బోర్డులో అమెరికా విదేశాంగ మంత్రి కండోలిజా రైస్ సభ్యులుగా ఉన్నారు.

చమురుపై అమెరికా పెత్తనం

1960ల నాటికల్లా మధ్య ప్రాచ్య చమురు నిల్వలపై అమెరికా అదుపును సాధించింది.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల తహశీల్దారు శ్రీ పి. ధర్మచంద్రారెడ్డి గారికి,
సహచర సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు...
మా యొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు....

ఎస్.వి.ఎస్.ఆర్. భవాని శంకర్
డిప్యూటీ తహశీల్దారు

పి.ఎస్.సి.ఎస్. ప్రతాప్
ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు

ఎస్.వి.కె.బి.యు. రమణాజీ
మండల సర్వేయర్,
(జిల్లా సర్వే ఉద్యోగుల సంఘ కార్యదర్శి)

కె. సన్యాసినాయుడు
(సి.ఎస్.డి.టి)
మండల తహశీల్దారు కార్యాలయం, భీమునిపట్నం

బొంగా గురుమూర్తి
సీనియర్ అసిస్టెంట్,
మండల తహశీల్దారు కార్యాలయం, భీమునిపట్నం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

"విశ్వంలోనే విశిష్టం .... నా భారత దేశం అన్ని రంగాలలో మహోత్కృష్టం ...
మన భారత దేశం ... నేడు మన భారత దేశం స్వేచ్ఛగా గళమెత్తిన రోజు
వందేమాతరాన్ని దిగంతాలకు వినిపించేలా ఆలపించిన రోజు....
బానిస బంధాలు తొలగి జాతి మొత్తం ఏకతాటిపై నిల్చి గెల్చిన రోజు"....

August 15

జి. రాజా శ్రీధర్ వర్మ
మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, భీమిలి

మండల తహశీల్దారు
శ్రీ పి. ధర్మచంద్రారెడ్డి
గారికి, సహచర
సిబ్బందికి, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
మా యొక్క
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు

ఎం. మహేశ్వరరావు
మండల అడిషనల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, భీమిలి

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మండల ప్రజలకు, సహచర సిబ్బందికి....
నాయొక్క
62వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ఆర్.ఎం. గ్లాడ్స్
ఎం.పి.డి.ఓ., భీమునిపట్నం మండలం.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

భీమిలి మాజీ ఎమ్మెల్యే శ్రీ ఆర్.ఎస్.డి.పి.
అప్పలనర్సింహరాజు గారికి,ఎం.పి.పి
శ్రీ గాడు వెంకటప్పడు గారికి, టి.డి.పి.
కార్యకర్తలకు.....నాయొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు....

శీరపు రమణ
తెలుగు యువత మండల అధ్యక్షులు
భీమునిపట్నం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

భీమిలి ఎమ్మెల్యే శ్రీ కర్రి సీతారాం గారికి, 23 వ వార్డు ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ
కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నా యొక్క శుభాకాంక్షలు..

ఎం.ఎస్.కె. ఆంజనేయులు
23వ వార్డు కౌన్సిలర్, పురపాలక సంఘం, భీమునిపట్నం

భీమిలి ఎమ్మెల్యే శ్రీ కర్రి సీతారాం గారికి, కాపులుప్పాడ గ్రామ పంచాయితీ ప్రజలకు,
నా యొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

ఎరుసు అప్పలకొండ, సర్పంచ్
కాపులుప్పాడ గ్రామ పంచాయితీ, భీమిలి మండలం

భీమిలి ఎమ్మెల్యే శ్రీ కర్రి సీతారాం గారికి, భీమిలి మండలంలోని కాంగ్రెస్ పార్టీ
కార్యకర్తలకు, నా యొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

కోడిబోయిన రమణ
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, భీమునిపట్నం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

భీమిలి ఎమ్మెల్యే శ్రీ కర్రి సీతారాం గారికి, కాంగ్రెస్ పార్టీ సీనియర్
నాయకులు శ్రీ పెదబాబు గారికి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు....
నా యొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

బోని బంగారునాయుడు
మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, లక్ష్మీపురం, భీమిలి మండలం

భోగాపురం ఎమ్మెల్యే శ్రీ పతివాడ నారాయణ స్వామి నాయుడు గారికి, భీమిలి మాజీ
ఎమ్మెల్యే శ్రీ ఆర్.ఎస్.డి.పి. అప్పల నర్సింహరాజు గారికి, 6వ వార్డు ప్రజలకు, టి.డి.పి.
కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, నా యొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

చిలకా నర్సింగరావు
టి.డి.పి. కౌన్సిల్ ఫ్లోర్ లీడర్, మరియు 6వ వార్డు కౌన్సిలర్ పురపాలక సంఘం, భీమునిపట్నం.

భీమిలి మాజీ ఎమ్మెల్యే శ్రీ ఆర్.ఎస్.డి.పి. అప్పల నర్సింహరాజు గారికి, ఎం.పి.పి. శ్రీ గాడు వెంకటప్పడు
గారికి, రేఖవానిపాలెం గ్రామ పంచాయితీ ప్రజలకు ..... నా యొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

యరబాల లక్ష్మి, సర్పంచ్
రేఖవాని పాలెం గ్రామ పంచాయితీ, భీమిలి మండలం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు
శ్రీ కె. రామకృష్ణ గారికి, సహాయ సాంఘిక సంక్షేమాధికారిణి
శ్రీమతి వై. సుభాషిణి గారికి, సహచర వసతి గృహ
సంక్షేమాధికారులకు మా యొక్క
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...

జె. సత్యనారాయణ
హెచ్.డబ్ల్యు.ఓ.,
ఆనందనిలయం, భీమిలి

కె. నాగార్జున్
హెచ్.డబ్ల్యు.ఓ., ఎస్.సి. బాలుర
వసతిగృహం, తగరపువలస

కె. సత్యప్రసాద్
హెచ్.డబ్ల్యు.ఓ., ఎస్.సి
బాలుర వసతిగృహం, భీమిలి

ఎం.వై.సీతామహాలక్ష్మి
M.A.B.Sc. B.Ed
హెచ్.డబ్ల్యు.ఓ.,
ఎస్.సి గర్ల్స్ హాస్టల్, భీమిలి

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

భీమిలి మాజీ ఎమ్మెల్యే శ్రీ ఆర్.ఎస్.డి.పి.
అప్పలనర్సింహరాజు గారికి,ఎం.పి.పి.
శ్రీ గాడు వెంకటప్పడు గారికి, కె. నగరపాలెం గ్రామ
పంచాయితీ ప్రజలకు, నాయొక్క స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

గరికిన సుధ సర్పంచ్.
కె. నగరపాలెం గ్రామ పంచాయితీ భీమిలి మండలం

ప్రపంచ చమురు మార్కెట్‌ను అమెరికన్ కంపెనీలు హస్తగతం చేసుకుని విపరీతమైన లాభాలను ఆర్జించాయి. ప్రపంచంలోని చమురు నిల్వల్లో మూడింట రెండువంతులు అమెరికా అదుపులోకి వెళ్ళిపోయాయి. ఇందుకుగాను అది అనుసరించిన వ్యూహం ఏమిటి? ఈ వ్యూహాన్ని నిక్సన్ వ్యూహం అని పిలుస్తారు. చమురు నిల్వలున్న దేశాలను అమెరికా తన తాబేదారులుగా మార్చుకున్నది. ఈ ప్రాంతంలో అమెరికా విధానం మూడు అంశాలను ఆధారం చేసుకుని రూపొందింది. 1) సౌదీ అరేబియా: ప్రపంచం మొత్తంమీద ఇక్కడే చమురు నిల్వలు ఎక్కువగా ఉన్నాయి. 2) ఇరాన్: అమెరికా తొత్తు అయిన షాను అధికార పీఠంపై కూర్చోపెట్టేటందుకై 1953లో అమెరికన్ గూఢచారి సంస్థ సిఐఏ ఇక్కడ తిరుగుబాటును ప్రోత్సహించింది. 3) ఇజ్రాయెల్: ఇది 1948లో ఏర్పడింది. స్థానికులైన పాలస్తీనా వాసులను అత్యంత కిరాతంగా అణచివేసింది. ఇజ్రాయెల్‌కు అమెరికా నుంచి అపారమైన సహాయం అందుతున్నది.

ఒపెక్ : 1970లలో పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ (ఒపెక్) ఉనికిలోకి వచ్చింది. ఇరాక్, ఇరాన్, కువైట్, సౌదీ అరేబియా, వెనిజులాలు కలసి 1960లో బాగ్దాద్‌లో దీనిని స్థాపించాయి. ఖతార్, ఇండోనేషియా, లిబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అల్జీరియా, నైజీరియాలు తరువాత కాలంలో ఈ సంస్థలో చేరాయి. తమ చమురు అమ్మకాలపై బహుళజాతి కంపెనీలు ప్రతి డాలర్‌కు 10 నుంచి 15 సెంట్స్ మేరకు విపరీతమైన లాభాలు ఆర్జించకుండా హేతుబద్ధమైన వాటాను పొందవలసిందిగా కోరేటందు కోసమే ఈ సంస్థ ఏర్పాటైంది. సభ్య దేశాలు ఎవరెంత చమురును ఉత్పత్తి చేయవలసిందీ ఒపెక్ నిర్ణయిస్తుంది. ఈ నిబంధనలకు కట్టుపడి ఉన్నట్లయితే చమురు సరఫరాపై ఒపెక్ దేశాల పెత్తనమే సాగేది. కాని అలా జరగలేదు.

1979లో ఇరాన్‌లో సంభవించిన విప్లవం షా ప్రభుత్వాన్ని కుప్పకూల్చటంతో అమెరికాకు కష్టాలు ప్రారంభమయ్యాయి. అమెరికాకు వ్యతిరేకమైన ప్రభుత్వం అక్కడ ఏర్పాటైంది. 1980లో అమెరికా అధ్యక్షుడు జిమ్మి కార్టర్ ప్రత్యక్ష జోక్యానికి దిగాడు. రాపిడ్ డిప్లాయ్‌మెంట్ ఫోర్స్ (ఆర్‌డిఎఫ్)ను ఏర్పాటు చేశాడు. సింధుశాఖలో బయటి శక్తులు జోక్యం చేసుకుంటే దానిని అమెరికా కీలక ప్రయోజనాలపై దాడిగా భావిస్తామని కార్టర్ ప్రకటించారు. అంతేకాక, ఆఫ్రికా, కెనడా తదితర ప్రాంతాల నుంచి అమెరికాకు చమురు దిగుమతులు ప్రారంభమయ్యాయి. ఒపెక్స్ ప్రభావాన్ని తగ్గించేటందు కోసమే ఈ చర్యలను అమెరికా చేపట్టింది.

ప్రపంచం మొత్తంమీద చూస్తే సింధుశాఖలో చమురు నిల్వలు అత్యధికంగా ఉన్నాయి. అంతేకాక ఇక్కడ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుంది. ఒక బ్యారెల్ చమురు ఉత్పత్తి వ్యయం గల్ఫ్‌లో 1.5 డాలర్లుకాగా, అమెరికాలో 4.5 డాలర్లు, కెనడాలో 5.5 డాలర్లు, కాస్పియన్ సముద్ర ప్రాంతంలో 7 డాలర్లు వ్యయమవుతుంది. రానున్న రెండు దశాబ్దాలలో చమురు ఎగుమతులను పెంచాలని గల్ఫ్ దేశాలు నిర్ణయించాయి. ఈ పూర్వరంగంలో ఎలాగైనా ఈ ప్రాంతంపై అదుపును సాధించాలని అమెరికా నిశ్చయించుకున్నది. ఇందుకుగాను తన సైనిక, ఆర్థిక శక్తిని అది వినియోగిస్తున్నది. ఇరాక్‌ను స్వాధీనం చేసుకోవటంతో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ కంపెనీలు ఇక్కడ పెత్తనాన్ని సంపాదించాయి. ఇప్పుడు ఇరాన్‌ను కూడా స్వాధీనం చేసుకోవాలని అమెరికా చూస్తున్నది. ఇదంతా చూస్తుంటే "పూర్వకాలపు సామ్రాజ్యవాదం" తిరిగి ప్రాణం పోసుకున్నట్లుగా కనపడుతున్నది.

